# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
## OFFICIAL REPORT

Sixth Day of the – Third Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday, the 19th August, 1983.

The House met at Half Past- Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

## BUSINESS OF THE HOUSE

మిస్టర్ స్పీకర్:—నిన్న చాలా దురదృష్టకరమైన సంఘటనలు శాసన సభలో జరిగాయి. చాలా బాధాకరమైన విషయం. ఇక ముందు సభా గౌరవాన్ని మర్యాదను కాపాడుకుంటూ సభా కార్యక్రమాలు ఎట్లా నడిపించుకోవాలి, నిన్నటి సంఘటనలకు సంబంధించి ఏమి చేయాలి అనే విషయమై ప్రతిపక్ష నాయకులతోను పాలకపక్ష నాయకులతోను చర్చించాలని నేను అనుకుంటున్నాను. అందుకై నేను సభను 9-30 గంటల వరకు వాయిదా వేస్తున్నాను. ప్రతిపక్ష నాయకులను, పాలక పక్ష నాయకులను నా ఛాంబరులోనికి రావాలని కోరుతున్నాను.

(సభ వాయిదా పడినది)

(తిరిగి శాసనసభ గం. 9.40 లకు సమావేశమైనది.)

(స్పీకర్ అధ్యక్షస్థానములో వున్నారు)

మిస్టర్ స్పీకర్:— సభ్యులందరకు ఒక మనవి. నిన్న ఏదో దురదృష్టకరమైన సంఘటనలు జరిగాయి. ఆ విషయాన్ని మనమందరము కూడ ఒక పీడకలగా భావించి మరచిపోదాము. సభా సంప్రదాయాలను, హుందాతనాన్ని, గౌరవ మర్యాదలను కాపాడుకొంటూ వ్యవహరిద్దామని, సభ్యులందరి సహకారాన్ని అర్థిస్తున్నాను. ఆ విషయములో పాలకపక్ష నాయకులు, ప్రతిపక్ష నాయకులు ఒక అవగాహన నిర్ణయించుకొన్నారు. కనుక యిక ముందు మీ అందరి సహకారముతో ఈ సభాకార్యక్రమాలను హుందాగా నడుపుకొందామని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు:—అధ్యక్షా, ఎంతో బాధతో, ఆవేదనతో, బరువెక్కిన హృదయముతో మనముందు నిలిచివున్న మహోన్నతమైన ఈ సభ గౌరవానికి, ఘనతకు భంగము కల్గించే ఒక విషయం గురించి ప్రజల దృష్టిలో, ఈ సభాసభ్యుల దృష్టిలో అధ్యక్ష స్థానమువంటి ఉన్నత పదవిని దిగజార్చే ఒక అంశముగురించి ఇప్పుడు ప్రసంగించవలసి వుంది. నిన్న ఉదయం సుమారు 11.15 గంటల ప్రాంతములో ఈ సభలో జరిగిన దురదృష్టకరమైన సంఘటన గురించి



*An astrisk before the name Indicates Conformation by the Member

గౌరవసభ పవిత్రతను, ఈ సభా సభ్యుల గౌరవాన్ని ప్రతిబింబించేవిధంగా ఉన్నత ప్రజాస్వామిక సాంప్రదాయాలను పాటించడము, సభా మర్యాదను కాపాడడము ప్రతి ఒక్కరి విద్యుక్త ధర్మమని నేను భావిస్తున్నాను. ఆయా సమస్యల మీద గౌరవసభ్యులకు వేరు వేరు అభిప్రాయాలు వుండుట సహజము. కాని భిన్నాభిప్రాయాలను వ్యక్తీకరించటానికి నాగరికమైన పద్ధతి వుంది. ప్రత్యేకించి స్పీకరు - రికి పదవిరీత్యా, వ్యక్తిగతముగా ఎంతో ప్రాముఖ్యము. విశిష్టత వుంది. కనక ఈ సభలోని ప్రతి సభ్యునినూంచి మీకు అత్యున్నతమైన గౌరవము లభించవలసివుంది. నిన్న జరిగిన సంఘటనవల్ల మీకు ఎంతో అసౌకర్యయి కలిగినందుకు చింతిస్తూ ఈ సభానాయకుడిగా మీకు నా విచారాన్ని, క్షమాపణను తెలియచేస్తున్నాను. అధ్యక్షా నేను చదువవలసిన స్టేటుమెంటు చదివాను కాని ఏదో గందరగోళములో వుండుటవల్ల గౌరవ సభ్యులు చాలమంది అది వినలేదు. దానికోసము చింతిస్తూ ఆ నాడు ఎం.ఎల్.ఎ క్వార్టర్సులో జరిగినదానిమీద స్టేటుమెంటు యివ్వటానికి అనుమతినివ్వాలని కోరుతున్నాను.

గౌరవ సభ్యులకు నా మనవి. ఏ అభిప్రాయభేదాలున్నప్పటికి కూడ శాసన సభ్యుల గౌరవాన్ని, శాసనసభ్యుల విడిదిగృహ పవిత్రతను కాపాడడము నా ప్రత్యేక ధర్మముగా భావిస్తున్నాను. జరిగినదానికి చింతిస్తు, ఏవిధమైన చర్య తీసుకొన్నామో సభ్యులకు వివరిస్తు ఇకముందు యిటువంటి దురదృష్టకరమైన సంఘటనలు ఆ ప్రాంగణములో జరగకుండా చూడటానికి నాశాయశక్తులా ప్రయత్నిస్తాము. ఏడుగురు వ్యక్తులు కారులో వచ్చి తనను కొట్టారని, తన జేబులో నుంచి సొమ్ము గుంజుకుపోయారని శాసనసభ్యుడు శ్రీ బి.గోపాల్ నిన్న 17-8-83న పోలీసు కంట్రోల్ రూముకు ఫోన్ చేసి తెలియచేశారు. కంట్రోల్ రూముకు యిచ్చిన సందేశముపైన సైఫాబాదుపోలీసు ఇన్‌స్పెక్టరు న్యూ ఎం.ఎల్.ఏ క్వార్టర్సుకు వెళారు, శ్రీ గోపాల్ ఇన్‌స్పెక్టరుకు లిఖిత పూర్వకమైన ఫిర్యాదును అందచేస్తూ మధ్యాహ్నము గం.1-15-1-30ల మధ్యకొజ్జాలవలె దుస్తులు ధరించిన 5నుంచి 7మంది తనపై దౌర్జన్యము జరిపారని, అసభ్యముగా మాట్లాడారని, తన వద్ద నుంచి బలవంతముగా రు.700లు తీసుకొన్నారని తెలిపారు. ముఖ్యమంత్రిని అనుకరించడము ద్వారా తాను అవలంభిస్తున్న దానికి తనను చంపుతామని బెదిరించి ఎడిబి 1278 కారులో వెళ్లిపోయారని శ్రీ గోపాల్ తన ఫిర్యాదులో ఆరోపించారు. ఆయన ఫిర్యాదు సైఫాబాదు పోలీసుస్టేషనులో క్రైమ్‌నం 31083/. భారతశిక్షాస్మృతి సెక్షన్ 147, 448, 382 మరియు 323 క్రింద నమోదుఅయినది కేసుపై దర్యాప్తు జరుగుతున్నది. లెజిస్లేచర్ సెక్రటేరియట్‌ని సంప్రదించి లెజిస్లేటర్స్ హాస్టల్ వద్ద తగిన బందోబస్తు ఏర్పాటు చేయవలసినదిగా పోలీసు అధికారులను ఆదేశించడం జరిగింది.

అందరకూ నేను మనవిచేస్తున్నాను. నేను ఏదో నా ఆధ్యాత్మచింతనతో ఈ దుస్తులు వేసుకున్నాను. ఈ దుస్తులు ఎవరు వేసుకున్నా నాకు బాధలేదు. ఎవరు కూడా ఈ విషయంలో బాధ పడనక్కరలేదు. ప్రతి ఒక్కరికి స్వాతంత్ర్యం వుంది. నా అభిప్రాయం ప్రకారం నాకిష్టమైన దుస్తులు నేను ధరించాను. ఇక

దీని విషయంలో ఏవిధమైన ఆవేశాలూ, అపోహాలు వద్దని అందరకూ వినయంగా మనవిచేస్తున్నాను.

డా॥ వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల) :—ఒక క్లారిఫికేషన్. గోపాల్ గారు తన ఫిర్యాదులో కారు నెంబరు ఇచ్చారు. వారు కంప్లయింట్ ఇచ్చి మూడు రోజులైంది. ఆ కారు దొరికిందా? దాని ఓనర్ ఎవరో తెలిసిందా?

శ్రీ ఎన్. టి. రామారావు :—కారు నెంబరు ఎ.డి.బి. 1278 అని మనవి చేశాను. మిగిలిన వివరాలు తెప్పిస్తాను.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి — ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసులో, రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఆ కారు ఓనర్ ఎవరో తెలుస్తుందికదా. మూడు రోజులు ఎందుకు ఆలస్యం అయింది?

శ్రీ ఎన్. టి. రామారావు:— పోలీసువారు కేసు నమోదు చేశారు. అది దర్యాప్తులో వుంది. ఆ వివరాలు తెలియచేస్తానని మరొకసారి మనవిచేస్తున్నాను.

Sri A. Madan Mohan (Siddipet):— Mr. Speaker, Sir, we all share the concern in this matter; it was really unfortunate yesterday in our Assembly certain incidents have taken place which by any stretch of imagination do not add to the dignity and decorum of this House. I am saying this with a heavy feeling. Right from 1952 to this day, till yesterday there were many occasions both in Andhra tradesh Legislative Assmbly as well as the former Hyderabad Legislative Assembly, when people and more particularly members of this House were surcharged with emotions. But even then such an ugly incident had never taken place. I would like to recall in 1952 when the Congress Government was formed the Government with Sri. B. Rama krishnarao as Chief Minister was running with one vote majority One can understand what would be the situation in the house but no such ugly incidents have taken place. Subsequent to the achievement of Andhra pradesh we had witnessed during emotional movements - one Telangana and the other Andhra - even then we have never met with such a situation. This will not add to the decorum of the House. You have arrived at an understanding; you have already decided that collectively we will try to ehhance the prestige of the House and we will make people forget what happened yeste day; we will behave and conduct in such a manner that it would give a better impression in the mindsofthe people.To that extent since theChief Minister Leader of the House has unreservedly extended the cooperation and also committed himself to see that his party members would also funtion in a manner which is befitting parliamentary dignity, we as members of the Opposition, I as the Leader of Opposition, I in my capacity as a a Leader of my party extend this cooperation provided this cooperation is recieved well and since it was suggested

by the chair that we should cooperate we will certainly extend our co-operation so that you in the presiding Chair would certainly conduct the business in the most objective and impersonal manner and not as a member of a particular party. We are prepared to forget this ,but only one aspect I would like to bring to your notice - since the Chief Minister has read out the statement, Mr. Gopal has an inherent right to give his personal explanation. I would like you to make an observation as to what direction the Chair is going to give.

Mr. Speaker:— During general discussion he will be given an opportunity.

Sri A. Madan Mohan :— It is not a question of an individual member or Mr. Gopal. It is something in the nature of inherent right of a Legislator and what the Speaker has suggested is not according to parliamentary convention. If this is the observation of the Chair, I will have to protest on behalf of my party.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రికల్ ):— అధ్యక్షా నిన్న జరిగిన ఘటన చాలా విచారించదగినది. ఏమైనా ప్రజలు మనలకు ఇక్కడకు తమ సమస్యలను చర్చించటానికి పంపించారు. మనం వాటిని వదలిపెట్టి తాత్కాలిక ఉద్రేకాలకు లోనై మన స్థాయిని మరచిపోయే పరిస్థితికి రావడం, సభలో ఇటువంటి పరిస్థితి చూడటం విచారించవలసిన విషయం. గతంలో ఎసెంబ్లీలో ఎప్పుడు జరగని దురదృష్టకరమైన సంఘటన జరగటం పట్ల మాపార్టీ తరపున విచారం వెలిబుచ్చుతూ ఇకముందు ఇటువంటి ఘటనలు జరకుండా చూస్తామని, అంతరం కలసికట్టుగా పనిచేద్దామనీ, సభా గౌరవాన్ని సంపూర్ణంగా కాపాడుతామని మనవిచేస్తున్నాను.

మహామద్ రజాబ్ ఆలి (సుజాతనగర్ ):— అధ్యక్షా నిన్న జరిగిన సంఘటన పైన వాస్తవంగా అది ఎవరివల్ల జరిగింది, ఎవరు ఏమి చేశారు అన్న వివరాలు లోలికి పోకుండ ఇకముందు భవిష్యత్తులో మన సభా గౌరవాన్ని, మన ఔన్నత్యాన్ని కాపాడుకుంటూ వుంటామని మనవి చేస్తున్నాను. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో వున్న హక్కును, ప్రభుత్వం చేసే మంచి పనులకు హర్షం తెలుపుతూ, నచ్చని విధానాలను విమర్శిస్తూ, ఆ హక్కును వినియోగించుకుంటూ నిన్న జరిగిన సంఘటన వంటివి ఇకముందు జరుగకుండా చూస్తామనీ మనవి చేస్తున్నాను. నిన్న జరిగిన సంఘటన ఒక పీడకలగా మర్చిపోదాము. ఆలిండియా లెవెల్ లో నిన్నటి సంఘటన వార్తగా రావడం దురదృష్టంగా భావిస్తున్నాను. ఇకముందు పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థకు అనుగుణంగా నడుచుకుంటామని మాపార్టీ తరపున మనవిచేస్తు అధికార పక్షం వారు కూడా అందుకు సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ పి. రామచంద్రా రెడ్డి (సంగారెడ్డి) :— గౌరవనీయ అధ్యక్షా, ఈ హౌస్ 1957 లో స్థాపితం అయిన తరువాత నుండి అంతకుపూర్వము కూడ ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీలో అయితేనేమి, పూర్వపు హైదరాబాదు అసెంబ్లీలో

అయితేనేమి—చాలా గౌరవంగా కార్యక్రమాలు జరుపుతూ వచ్చాము. గత అయిదు రోజులుగా ఏ సమస్యపైన ఏమి జరుగుతుందోననే వాతావరణం వుందని నేను యిదివరకే కాషన్ యిచ్చి వున్నాను. జరిగింది ఎవరికి మంచిది కాదు. చెడ్డ పేరు వచ్చింది ఈ హౌస్‌లో సోబర్ పీపులు, అనుభవజ్ఞులు వున్నారు. ఒకసారి టెన్షన్ వచ్చినప్పుడు సోబర్‌గా వుండేవారు తొందరపడేవారిని వెనక్కు లాగితే యిటువంటివి జరగవు. అందరు కూర్చుని యీ హౌస్ గౌరవాన్ని కాపాడాలనుకున్నాము. ముఖ్యమంత్రి గారిని కోరేది, వారి పార్టీలో సీనియర్ నాయకులు వున్నారు చీఫ్ విప్, వున్నారు. ఎప్పుడైనా హౌస్‌లో ప్రత్యేకమైనటువంటి సమస్య వచ్చినప్పుడు చీఫ్ విప్, విప్ వారి మెంబర్సును కంట్రోలు చేసుకోవడం చాలా అవసరం. మేము అపోజిషనులో వున్నవారము చాలా మంది వుద్రేకానికి రాని వారము వున్నాము. ప్రత్యేకంగా లీడరు ఆఫ్ ది అపోజిషను. పుట్టుకతోనే చాలా సోబర్, ఓపిక గల మనిషి, నాకు చిన్ననాటి నుండి తెలుసు. వారి సహకారముతో యిన్‌ఫ్లూయెన్సుతో మా సైడ్‌న వున్న వ్యక్తులు వుద్రేకానికి రాకుండా ఆపగలము. కనుక ముఖ్యమంత్రిగారు సీనియరు కేబినెట్ మంత్రులు చీఫ్ విప్, విప్, వారి మెంబర్సు తెలిసో, తెలియకనో ఏదో మాట్లాడడానికి లేస్తే వారిని కంట్రోలు చేయడం చాలా అవసరం. ఈ హౌస్ బాగా నడిస్తే మీ ప్రభుత్వం బాగా నడుస్తుందని పేరు వస్తుందని. మీరు అంటే మాకు గౌరవం పెరుగుతుంది. మేము యిక్కడ నుండి ఏదైన మాట్లాడడానికి లేస్తే అటువైపు నుండి పోట్సు చేయడం మంచిది కాదు. స్పెషల్‌గా కాల్ అటెన్షన్ యిచ్చినవారికి మాట్లాడే హక్కు వుందని మన రూల్సులో వుంది. ఇటువైపు నుండి ఆ పార్టీపైన ఎటాక్ చేస్తూ వుంటే వారు వుద్రేకపూర్వకంగా యిన్‌వాల్వ్ కావద్దు. గౌరవ మంత్రిగారు గాని స్పీకరుగారు గాని చెబుతారు. ఇకముందు ఆ విధంగా నడవకూడదని పదే పదే కోరుతూ నేను మా సభ్యులు తప్పకుండా యీ హౌస్ డిగ్నిటిని, డీసెన్సీని మెంటేన్ చేయడమేగాకుండా ప్రభుత్వం చేసే ప్రతీ పనిని తప్పకుండా మెచ్చుకుంటూ తప్పులు చేస్తే విమర్శిస్తూ మా సహకారం అందిస్తాము. ఈ హౌస్‌లో అటువంటి సంఘటనలు తిరిగి జరగకూడదని కోరుతూ మన డిసిప్లిన్ పైన, బిహేవియర్ పైన అది ఆధారపడి వుంటుందని చెబుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీని నడుపుకుంటున్నారనే పేరు తెచ్చుకోవాలని చెబుతూ మా సహకారం సంపూర్ణంగా వుంటుందని హామీ యిస్తున్నాను.

Sri S. Jaipal Reddy (kalwakurthi):—Mr. Speaker, Sir, I share the sense of profound grief and shock expressed by the Leader of the House and members of Opposition. It is a matter of gratification that about such an unfortunate and indecent incident we could sit together and settle the whole affair amicably under your guidance. All is well that ends well. In this connection, I would like to make a few observations. In the heat of parliamentary debate cuts and shouts are not only natural but, in fact add beauty to the debate itself. Unless the beauty and the sense of democratic debate are appreciated, it is difficult for

the House to function smoothly. Secondly, I would like to bring to your notice the functional disinctttion between the presidential form of democracy and the parliamentary form of democracy. In the presidential form of democracy, the members of all the parties are basically members of the House as in American Senate. The member of the Ruling Party is as much a member in the House and as free as a member of the Opposition. There were occasions in the history of American Senate that members of the Ruling Party or the members of the majority party vote against the Bills piloted by the majority party itself But such a freedm is not enjoyed, much less exercised in countries where the system of parliamentary democracy obtains. Why it is so? Beacuse, in a parliamentary democracy, the executive and parliament and legislature or the Parliament as the case may be, are organically inter-linked. The party which has the majority in the House becomes the executive. Therefore, even the Ruling Party with 290 members in its ranks in a House of 294, their moral responsibilty is to listen to the remaining 4, not to ridicule the remaining 4 or only 4. The remaining 4 refer to the other side of the picture. In a democracy it is more important to note and listen to the other side of the picture. I therefore would like to appeal to the members of the Ruling Party to appreciate this nicety and give and show this consideration to the members of the Opposition and if such approach can be evolved from these incidents unfortunate, though they were, these incidents, if I may venture to say so, could be a blessing in disguise.

శ్రీ యం. వెంకయ్యనాయుడు(ఉదయగిరి) :— అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటన ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ పార్లమెంటరి చరిత్రలో ఒక నల్లని పుటగా మిగిలి పోతుందని మనవి చేస్తున్నాను. చాలా దురదృష్టకర మైనటువంటి సంఘటన జరిగింది. దానికి బాధ్యులు ఎవరు అనే విషయం మనం యీనాడు చర్చించు కోవడం కూడ వుచితం కాదు. తమరు సకాలములో యివాళ అయినాసరే ప్రతిపక్షనాయకులను, ప్రభుత్వపక్ష నాయకులను అందరిని సమావేశపరిచి యీ సభ యొక్క ఉత్తమ సాంప్రదాయాలను నిలబెట్టడానికి చొరవ తీసుకున్నారు. ఆ సమావేశములో యీ సభ యొక్క హుందాతనాన్ని మునుపటి స్థాయికి తీసుకుపోవడానికి కలసి పని చేయాలని ప్రభుత్వ పక్షము ప్రతిపక్షాల వారం అందరము కలసి నిర్ణయం తీసుకున్నాము. ఈ నిర్ణయము ప్రకారం అయినా యిటువంటి సంఘటనలు పునరావృత్తం గాకుండా యీ శాసన సభ యొక్క గౌరవాన్ని, హుందాతనాన్ని ఔన్నత్యాన్ని పెంచుకునే విధంగా మనమందరము మసలుకోనలసిన అవసరం ఎంతైనా వుందని వకునవి చేస్తున్నాను. అధికారగా పక్షము గాని, ప్రతిపక్షము గాని, ఏకైక సభ్యుడున్నా, పది మంది సభ్యులు వున్నా, వందమందిసభ్యులు వున్నా, వారి అభిప్రాయాలను వారుచెప్పుకునే స్వేచ్ఛ, హక్కు వారికి వున్నదనేనగ్న సత్యాన్ని సభలో అందరూ గుర్తించవలసిన అవసరం

వుందని మనవి చేస్తున్నాను. ఉద్రేకాలు రావడం చాలా సహజం. ఉద్రేకం రాకుండా వుండడం చాలా గొప్పదనము. మదన్ మోహన్ గారు గాని రామచంద్రారెడ్డిగారుగాని చాలా తీవ్రమైనటువంటి విషయాలలో కూడ ఉద్రేకపడకుండా ఎంతో సహనంగా వుంటారు. మాలాంటి యువకులకు సహజంగా వుద్రేకం వస్తూ వుంటుంది. అన్యాయం జరిగినప్పుడు ఆవేశం రాడడం, వుద్రేకం రావడం లక్షణం, అట్లా వుండి కూడ పార్లమెంటరి ప్రజాస్వామ్య సాంప్రదాయాలను మనము నెరవేర్చుకోవచ్చునే విషయం గతము చూస్తే తెలుస్తుంది. ఉద్రిక్తత వున్నంత మాత్రాన మనము మన యీ సాంప్రదాయాలను చెడగొట్టుకోవలసిన అవసరం లేదు. అందుకని ముఖ్యంగా అధికారపక్ష సభ్యులకు ఒకే ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. చాలా మంది యువకులు, కొత్తవారు, ప్రజాజీవితములో మొదటిసారిగా అడుగుపెట్టినవారు. వున్నారు, చాలా అనుభవం వున్న వారు కూడ యిక్కడికి కొత్తగా వచ్చినవారు వున్నారు మనమందరము కలిసి శాసనసభ హుందాతనాన్ని పెంచే విధంగా పోట్లాడుకుందాము, మాట్లాడుకుందాము, కలిసి చర్చించుకుందాము. మేము విమర్శిస్తాము. మా తప్పులు వుంటే మా పార్టీ చేసిన తప్పులు వుంటే మమ్ములను విమర్శించండి. ఆ హక్కు వుంది. ఆ హక్కులు సక్రమంగా వినియోగించుకోవాలని మనవి చేస్తూ ఈ సభా సాంప్రదాయాలను నిలబెట్టడానికి మా భారతీయ జనతా పార్టీ తరపున మేము సభాధ్యక్షులకు, సభా నాయకులకు సహకరిస్తామని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

10-00 a.m.

شری محمد امان اللہ خان :- جناب اسپیکر صاحب کل جو واقعات اسمبلی میں ہوئے وہ شرم کی بات ہے آجتک آندھرا پردیش کے اسمبلی میں بالخصوص میں تجربہ کے لحاظ سے گذشتہ ۶ سال کے عرصہ میں دیکھنے میں نہیں آیا - واقعات جو کچھ ہوئے اس کو نظر انداز کرنے کیلئے تقریباً سب ہی پارٹی کے لوگ کہہ چکے ہیں - میں بھی اس سے اتفاق کرتا ہوں - لیکن اسکے پس پردہ جو حرکات ہیں آئندہ اس کا تدارک نہ کیا جائے تو میں سمجھتا ہوں کہ اسمبلی کی کی روأداد چلانا بہت مشکل ہوگا - غور کیا گیا تو تلگو دیشم حکومت جو آندھرا پردیش میں بھاری اکثریت سے منتخب ہوکر آئی ہے اسمیں شک نہیں کہ اسکا پچھلا کوئی ریکارڈ نہیں ہے - لیکن سائنس ووٹ حاصل کرکے آئی ہے - کیونکہ لوگ کانگریس سے بیزارگی کا اظہار کرتے ہوئے تلگو دیشم کو برسر اقتدار لائے - اسکی یہاں بھاری اکثریت ہے اگر وہ یہ سمجھے کہ اکثریت میں ہوکر اپوزیشن کو بولنے کا موقع نہیں دیا جائیگا - تو یہ شرم کی بات ہوگی - آج ہر ایک کو جس پارٹی سے بھی منتخب ہوکر آئے ہیں اس کو اس حلقہ کی نمائندگی کرنے کا پورا پورا حق ہے اس لحاظ سے گذشتہ اسمبلی کی روأداد سے ظاہر ہوتا کہ اپوزیشن کا کوئی ممبر بولنے کیلئے کھڑا ہوتا ہے تو تلگو دیشم کی جانب سے گڑبڑ کرنے کی کوشش کی جاتی ہے میں ٹریژری بنچس سے درخواست کرونگا کہ اس ہاؤز کے تمام ممبروں کو سابقہ ریکارڈ کو برقرار رکھتے ہوئے

جو کچھ واقعات ھوچکے ھیں آئندہ ایسے واقعات نہیں ھونا چاھیئے - میں چیف منسٹر صاحب سے گذارش کرتا ھوں کہ آپ اپنے پارٹی کے ممبروں کو کنٹرول میں رکھے - اگر کوئی اپوزیشن ممبر کچھ کہنا ھے تو آپ سنجیدگی سے غور کریں کہ یہ تعمیری یا تخریبی ھے ڈیفکٹر ھوتا ھے تو مشتعل ھونے کے بجائے آپ اتنی بڑی تعداد میں ھیں آپ اسمبلی کے اندر ڈفیکٹیو بل لاسکتے ھیں - اس بل کو پاس کرسکتے ھیں - اگر اسمبلی کا کوئی ممبر کسی دوسری پارٹی میں شریک ھوتا ھے تو اسے پارٹی سے نہیں بلکہ اسمبل کی رکنیت سے مستعفی ھوکر پارٹی سے بھی مستعفی ھوجائیں ۔ اس لحاظ سے میں گذارش کرتا ھوں کہ آئیندہ سے ایسے واقعات نہ ھونے پائیے - جب ایک یہ عزت شہری کی حیثیت سے جب نمائندگی کرتے ھیں - آندھرا پردیشں کے تمام ممبرس یہاں بیٹھکر یہ سونچے کہ آندھرا پردیشں کی ترقی کیلئے کام کریں - اور ھاؤز کے وقار کا خیال کریں - میں مشکور ھوں جو آپ نے موقع دیا -

శ్రీ పి. గంగయ్య (కామారెడ్డి) :—అధ్యక్షా, నిన్న జరిగిన దుస్సంఘటన పట్ల విచారాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఈ సభా సాంప్రదాయాలను నిలబెట్టడానికి మా పార్టీ తరపున మేము సహకరిస్తామని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల్) :— అధ్యక్షా, ఈ విషయంలో అంతా సామరస్యంగా పరిష్కారం అయింది, సంతోషం. మనకు ఓట్లు వేసి గెలిపించిన ప్రజలు చాలామంది అసెంబ్లీలో ఏమి జరుగుతున్నదో చూడడానికి వచ్చి ఉన్నారు. కాని ఈవేళ అసెంబ్లీ లోని గాలరీస్ లోనికి ఎవరూ రాకుండా బాన్ చేసారు. అందుచేత ఆబాన్‌ను లిఫ్ట్ చేయాలని కోరుతున్నాను.

మిస్టరు స్పీకరు: — అలాగే లిఫ్ట్ చేస్తాము.

శ్రీ మహమ్మద్ రజాబ్ అలీ :— అధ్యక్షా, ఈ వేళ మధ్యాహ్నం వరకే కట్ మోషన్సు ఇవ్వడానికి టైము ఉంది. అది రేపటి వరకు ఎక్స్టెండు చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

మిస్టరు స్పీకరు :— రేపటి మధ్యాహ్నం ఒంటి గంటవరకు ఎక్స్టెండు చేస్తున్నాను.

## ORAL ANSWERS TO QUESTIONS

మిష్టర్ స్పీకర్:— మెంబరు యొక్క రిక్వెస్ట్ మీద పోస్ట్ పోన్ చేస్తున్నాను.

### DIVIDING OF A.P.S.R.T.C. INTO DIVISIONS

42—

* 350 —Q. arvasri Vasantha Nageswara Rao (Nandigama) and G. Muddu Krishnama Naidu (puttur):— Will the Minister for Transport be pleased to state;

(a) whether there is any proposal before the Government to divide the A.P.S.R.T.C. into four or five divisions in order to have better efficiency and more income; and

(b) if so, the stage at which the mattei now stands ?

రవాణా శాఖ మంత్రి (శ్రీ ఎస్. సత్యనారాయణ):—

(ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వి. నాగేశ్వరరావు:-ఎ.పి.యస్.ఆర్ టి.సి లో 6 500 బస్‌లు, 60 వేల మంది కార్మికులు పని చేస్తున్నారు. ఇది అన్ హెల్దీగా ఉందని దానిని విభజించాలని ఏమైనా కమిటి వేసారా? వేస్తే ఆ కమిటి ఏమైనా రిపోర్టు ఇచ్చిందా ? గత ప్రభుత్వానికి అటువంటి ఆలోచన ఉంటే ఈ ప్రభుత్వం దానిని విరమించుకున్నదా? ఇప్పుడు ఆ ప్రతిపాదన ఏమైనా ఉందా?

శ్రీ ఎస్. సత్యనారాయణ:—డాక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణతో 1981లో కమిటి వేసారు. వారు 1982 నవంబరులో రిపోర్టు ఇచ్చారు. దాని మీద కూర్చొని ఆలోచించాము. కొన్ని నిర్ణయాలకు ఇంకా ఆలోచనలో ఉంది.

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్ నగర్):—దీనిని విభజించాలని నాలుగు జనరల్ మేనేజరు పోష్టులు క్రియేట్ చేసారని తెలుస్తున్నది. అది నిజమా?

శ్రీ ఎస్. సత్యనారాయణ:—అది వేరే ప్రశ్న వేస్తే వివరంగా సమాధానం చెబుతాను.

శ్రీ డి. కె. సమర సింహా రెడ్డి:—మంత్రి గారు వేరే ప్రశ్న వేయమని అంటున్నారు. వేరే ప్రశ్న ఎలాగౌతుంది. ప్రొఫెసరు సత్యనారాయణ రిపోర్టు వచ్చిందని చెప్పారు. ఆ రిపోర్టుకు అనుగుణంగా చేయడానికి ఆదేశాలు జారీ చేసారా? లేకపోతే ఆ రిపోర్టుకు విరుద్ధంగా 4 జనరల్ మేనేజరు పోష్టులను క్రియేట్ చేస్తున్నారా? అక్కడ జరుగుతున్న వ్యవహారానికి మంత్రిగారు ఏమీ చర్యలు తీసుకొంటున్నారు?

శ్రీ ఎస్. సత్యనారాయణ:—ఇంకా చర్చలలో ఉన్నాయి. దానికి దీనికి ఏమీ సంబంధం ఉండి ఉండదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి(మలక్ పేట):—ఆ రిపోర్టుకు విరుద్ధంగా పోతున్నారా అంటే సమాధానం చెప్పలేదు. 4 జనరల్ మేనేజర్సు పోస్టులు క్రియేట్ చేసారు అంటే అది వేరే సబ్జక్టు అంటున్నారు. ఇప్పుడు 4 జనరల్ మేనేజర్సుకు అప్పాయింట్ మెంట్సు ఇస్తున్నారని తెలిసింది. దానికి సంబంధించి హైకోర్టులో కేసు ఉంది. అందుచేత అది అవుతామని హామీ ఇస్తారా?

శ్రీ ఎస్. సత్యనారాయణ :—ఆ విషయం గురించి వేరే ప్రశ్న వేస్తే సమాధానం చెబుతాను.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :—దీనిలో నుంచి విడతీసి చేస్తున్నారు కదా. దానిని గురించి చెప్పండి.

శ్రీ ఎస్. సత్యనారాయణ:— అది వేరే ప్రశ్న వేస్తే చెబుతాను.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :—కోర్టు డెసిషను వచ్చేవరకు ఆపుతామని చెప్పండి.

శ్రీ ఎస్. సత్యనారాయణ :— కోర్టు తీర్పు వచ్చేవరకు ఆపవలసి వస్తే ఆపుతాము.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :—కోర్టులో కేసు పెండింగులో ఉంది. ప్రొఫెసరు సత్యనారాయణ గారి రిపోర్టు ఉంది. ఆ రిపోర్టుకు అనుగుణంగా అయినా చేయండి, లేకపోతే కోర్టుడెసిషను వచ్చేవరకు అయినా వేచి ఉండండి.

శ్రీ ఎస్. సత్యనారాయణ :—కోర్టులో ఉండి స్టే ఉంటే దానికి వ్యతిరేకంగా చేసి ఉండేవారు కాదు. దానికి వేరే ప్రశ్న అడిగితే సమగ్రంగా సమాధానం చెప్పగలను కాని ఇప్పుడేమీ చెప్పలేను.

శ్రీ పి. గోవర్ధన రెడ్డి (మునుగోడు):— అధ్యక్షా, ఆర్. టి. సి. కి సంబంధించిన అన్ని వ్యవహారాలు సరిగా చర్చించి దానిని పరిశీలించిన తరువాత ఆర్. టి. సి. ఎక్స్‌పాన్‌షన్ అంటే పోస్టులు క్రియేట్ చేయడం విషయంలో గాని ఆర్. టి. సి. ని విభజించే విషయములో గాని, ఆర్. టి. సి. ని సక్రమంగా తీర్చి దిద్దడానికి ఒక కమిటీ వేసినారు. ఆ కమిటీవారు రిపోర్టు ఇచ్చినారు. ఆరిపోర్టు ప్రభుత్వం వారి పరిశీలనలో ఉంది. ఆ పరిశీలనలో ఉన్నప్పుడే దానిని రిజెక్టు అయినా చేయకుండా, యక్సెప్టు అయినా చేయకుండా అది గవర్నమెంటు పరిశీలనలో ఉండగానే What was the necessity for the R.T. C. to have four additional posts, which is burden for the R. T. C. ?

ప్రొఫెసర్ సత్యనారాయణ కమిటీలో చాల క్లియర్‌గా మెన్షన్ చేసినారు. జనరల్ మేనేజర్ కి రీజనల్ మేనేజర్ మధ్య ఇక ఏ పోస్టులు ఉండకూడదని ఉంది కదా. అది నిజమేనా? నేను కూడా మినిష్టరుగారికి రిప్రజెంటు చేశాను.

It is immaterial for us because our people are not there and I am not recommending anybody for the same. I only request the Minister to verify the report and after rejecting or accepting the report, a decision should be taken. Whether the Government will allow the R. T. C. to fill up the posts ?

శ్రీ ఎస్ సత్యనారాయణ:— రిపోర్టుకి ఈ పోస్టులకు సంబంధం ఉండి ఉండదు. ఒక వేళ ఈ పోస్టులు ఆ రిపోర్టుకి విరుద్ధమైనవి అయితే మనం ఈ పోస్టులను తీసివేసుకోవచ్చు.

Sri P. Goverdhan Reddy :—Once you have promoted, how can you withdraw the post ? what is this urgency ? why not you wait till a final decision is taken on the report and after that have the expansion programme ? After appointing a person to the post how can you withdraw the post ?

శ్రీ ఎన్. సత్యనారాయణ :అది పరిశీలిస్తాను.

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) :— మంత్రిగారు కూడా సహకరిస్తే సైముకలిసి వస్తుంది. సమస్య ఏమిటంటే ఇది చెన్నారెడ్డి ప్రభుత్వ హయాము నుంచి ఆలోచన ప్రారంభం అయింది. ఆర్. టి. సి. నాలుగు భాగాలుగా విభజించాలని. అప్పుడు అపోజిషన్ లో ఉన్నటువంటి వారమందరము కూడా ముక్తకంఠంతో దానిని వ్యతిరేకించాము, ఆర్. టి. సి.ని విభజించకూడదు; అది ఒకే సంస్థగా ఉండాలి అని అన్నాము. మరి ఇప్పుడు ఆ పాలసీలో ఏమైన మార్పు వచ్చిందా ? అది ఒకే సంస్థగా ఉంటుందా ? లేదా ? రెండవది, ఇండిపెండెంటు కార్పొరేషనుగా ఉంటేనే జనరల్ మేనేజరు ఉంటాడు. లేకుంటే జనరల్ మేనేజరు ఉండడానికి వీలు లేదు. అందుచేత ఇప్పుడు ఈ ఎడిషనల్ జనరల్ మేనేజర్నువేయడంలో ఉద్దేశంవేరు వేరుగా ఆర్. టి. సి.ని విభజించడం కోసమే అవుతుంది. ఒక వారము క్రితమే ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా మాకు నమ్మకం అయిన సమాచారం అందింది. ఆ రకంగా ఎడిషనల్ జనరల్ మేనేజరు పోస్టులుగాని జనరల్ మేనేజరు పోస్టులుగాని వెంటనే క్రియేట్ చేయకుండా అవుతారా, లేదా ?

శ్రీ ఎన్. సత్యనారాయణ :— సెపరేటు చేయడమా లేదా అన్న విషయం పరిశీలిస్తాను. అది ఇంకా ఎంక్వయిరీ లోనే ఉంది. విభజించే ఆలోచన ఇప్పుడు లేదు. ప్రపోజల్ ఉంది అది చర్చలలో ఉంది.

Sri D. K. Samara Simha Reddy:—We want a specific answer from the Minister or an assurance saying that till this report is either accepted or rejected or the matter is settled in the Court, no expansion or no appointment will be made contrary to the recommendations contained in the Satyanarayana Committee report.

శ్రీ ఎన్. సత్యనారాయణ :— గౌరవ సభ్యుల సూచన దృష్ట్యా పరిశీలిస్తాను.

Sri D. K. Samara Simha Reddy :—Though we express our concern, the R. T. C. would be issuing orders. We request the Minister to take note of these things and see that such orders are not issued in the R. T. C.

శ్రీ ఎన్. సత్యనారాయణ :—గౌరవ సభ్యుల ఆవేదన తప్పకుండా నేను దృష్టిలో ఉంచుకొని పరిశీలిస్తాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :—ఆర్.టి సి.ని విభజన చేయకూడదని చాలా సార్లు చెప్పడం జరిగింది. ఈ ఆర్.టి.సి.ని విభజించిన మద్రాసులో కూడా వారు ఏమి లాభం సంపాదించడం లేదు. ఈ హవుసుకి తెలియకుండా ఈ ఆర్.టి.సి.ని విభజన చేయము అని మంత్రిగారు ఎస్యూరెన్సు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణ:—సరేనండి.

శ్రీ ఎ.జి.కృష్ణ (ఇబ్రహింపట్నం) :—ఈ ప్రమోషనులు ఇచ్చే విషయంలో ట్రాన్సుపోర్టు సెక్రటరి, ఫైనాన్సు సెక్రటరి, చైర్మన్‌గారు, చీఫ్ సెక్రటరి వీరంతా వ్యతిరేకంగా వ్రాసినా కూడా ముఖ్యమంత్రిగారు ఆ ఫైలు తెప్పించుకొని ఈ ప్రమోషన్సు ఇవ్వడం జరిగిన మాట వాస్తవమేనా ?

శ్రీ ఎస్.సత్యనారాయణ:— నాకు తెలిసినంత వరకు ఏమీ లేదు.

Sri D.K. Samara Simha Reddy :—With regard to the General Manger's posts, there is a specific objection taken by the concerned secretaries and departmental officials. Yet, the file was taken directly to the Chief Minister without the concern of the Minister orders were passed by the Chief Minister. This is what the Member says. Does the Chief Minister know about it or the Minister know about ? we would like to know this. Has it been done like that ?

శ్రీ ఎస్.సత్యనారాయణ:—పరిశీలిస్తాను.

శ్రీ డి.కె.సమరసింహారెడ్డి:—అధ్యక్షా, తమరు స్పెసిఫిక్‌గా చెప్పించండి.

మిష్టర్ స్పీకర్:—వారు అడుగుతున్నదానికి అవునా కాదా చెప్పండి.

శ్రీ ఎస్.సత్యనారాయణ:—లేదని ఎట్లా చెబుతాను. అసలు ఆ ఫైలులో ఉన్న విషయాలు గురించి చూడాలి.

శ్రీ ఎం.మాణిక్యరావు (తాండూరు) :—గౌరవ సభ్యులు స్పెసిఫిక్ గా ప్రశ్న అడిగారు. సత్యనారాయణగారు సత్యం చెబుతారని అనుకుంటే ఆలోచన చేస్తామని అంటున్నారు. తమకి తెలియకుండా సెక్రటరీగారు ఫైలు తీసుకుపోయి ముఖ్యమంత్రిగారు ఆర్డర్సు తీసుకున్నారా ?

శ్రీ ఎస్. సత్యనారాయణ:— అట్లా వేసినట్లుగా ఆ ఫైలు నేను ఇంతవరకు చూడలేదు.

Sri N.Manik Rao —Sir, we know the administration since we have also ruled. Even if the Chief Minister has got the right, the file will come to the concerned Minister for information. We are only asking whether he is having knowledge about or not or all the Minister like this, and all the transfers are like this· If that is the practice,

it is all right. But it is not the practice. Under the rule, though the Chief Minister has got the power the file comes to the Minister. Whether it has been done or not ?

శ్రీ ఎస్. సత్యనారాయణ:—అది ఇంకా నా దృష్టికి రాలేదు. అది నా సంతకానికి ఎట్లాగు రావలసినదే, ఇంకా రాలేదు. అయినా ఈ ప్రశ్నకు దానికి సంబంధం లేదు. మనం ఎక్కడికో వెళ్లిపోతున్నాము.

మిస్టర్ స్పీకర్:—వారికి తెలియదంటున్నారు.

శ్రీ ఎం. ఓంకార్:—కన్‌సరన్డ్ మినిష్టరు సరిగా చెప్పలేనప్పుడు ముఖ్యమంత్రి గారు జోక్యము చేసుకొని చెబుతారు. ముఖ్యమంత్రి అట్లా ఆర్డర్సు వేశారా ? అది నిజమో అబద్ధమో చెప్పమనండి. ఇటువంటివి దాచకూడదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఇటువంటివి దాగవు. రేపైనా బయటికి వస్తాయి.

శ్రీ ఎన్. సత్యనారాయణ :—రేపు ఎట్లాగు బయటికి వచ్చేదానికి ఇప్పుడెందుకు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :—ఎవరు ఎక్కడ సంతకం పెట్టారు అనేది ఎడ్మినిస్ట్రేటివ్ మేటరు. దానికి దీనికి సంబంధం లేదు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :—(కొల్లాపూర్) పాయింట్ ఆఫ్ ఆర్డరు. దీనికి సంబంధించిన రిలవెంటు ఇన్‌ఫర్మేషను ఇచ్చే బాధ్యత మినిష్టరు మీద ఉంది. మినిష్టరుగారి దగ్గర లేకపోతే లేదని చెప్పాలి. చీఫ్ మినిష్టరుగారు హౌసులో ఉన్నారు. సమాచారము దాచకూడదు. అది హౌసు యొక్క ప్రివిలేజి దయచేసి దీనిమీద రూలింగు ఇవ్వండి.

శ్రీ ఎన్.టి. రామారావు:—ఆ ఫైలులో యెవరు యేమి ఆర్డరు వేశారనేది ప్రశ్నించదగిన సమస్యకాదు. ఏ విధంగా జరిగిందనేది వేరే ప్రశ్న. వేరే ప్రశ్న వేయవలసిందిగా కోరుతున్నాను. 10-20 a. m.

మిస్టర్ స్పీకర్ :—వేరే ప్రశ్న వేయండి.

శ్రీ ఎ.జి. కృష్ణ:—నాకు యిన్ఫర్మేషన్ వచ్చింది. అదేమిటంటే పనిభారం ఎక్కువగా ఉండడంవల్ల యీ పోస్టులు శాంక్షను చేయబడినదని ముఖ్యమంత్రిగారి చేతితో వ్రాయబడింది. అది వాస్తవమేనా?

Mr. Speaker :—Now, I will go to the next question. You might put a separate question. When the Minister denies knowledge but a separate question.

శ్రీ ఎ జి. కృష్ణ:—ముఖ్యమంత్రిగారు వ్రాశారా ? లేదా?

మిస్టర్ స్పీకర్:—ఆ మినిష్టరుగారు తెలియదంటున్నారు. సెపరేట్ ప్రశ్న వేయండి.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి:—ముఖ్యమంత్రిగారి మీద మాకు పరిపూర్ణమైన విశ్వాసంఉంది. వారు అబద్ధం చెప్పరని చెబుతున్నారు. చాలా సంతోషం. అబద్ధం చెప్పరని మాకు కూడా విశ్వాసం ఉంది. దానిమీద కన్సరెన్డ్ సెక్రటరీ కాని కన్సరెన్డ్ మినిష్టరు కాని గవర్నమెంటులో ఉన్న అధికారులకు ఎవరికీ తెలియకుండా ఆర్.టి.సి.కి సంబంధించిన మేనేజింగ్ డైరెక్టరు డైరెక్టుగా ఫైలు ముఖ్యమంత్రిగారి దగ్గరకు తీసుకొనిపోయి ఆర్డరు వేయించుకొని వచ్చినారు ముఖ్యమంత్రిగారు అది నిజమా? అబద్ధమా? చెప్పాలి.

మిస్టర్ స్పీకర్:—అది జ్ఞాపకం ఉందో, లేదో ఎట్లా చెబుతారు?

శ్రీ డి.కె. నరసింహా రెడ్డి:—ఇది సత్యనారాయణ రిపోర్టుకు విరుద్ధంగా అయింది. దీనిని వాయిదా వేయండి, లేకపోతే ముఖ్యమంత్రిగారు కనుక్కొని చెప్పమనండి.

Mr. Speaker: You put a separate question. ప్రతిది వాయిదా వేసుకుంటూపోతే ఎట్లా?

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి:—మేము ప్రతిది వాయిదా వేయమని అడగము. వారిని కనుక్కొని చెప్పమనండి.

Mr. Speaker:—Why postpone the question when there i sufficient information ? (Looking to the Minister) Does the Ministe want postponment of the question?

శ్రీ ఎస్. సత్యనారాయణ:—వారేదేదో అనుకుని ఊహించి అడిగితె ఎట్లా చెప్పాలి? ఇంకొక ప్రశ్నకు వెళ్ళి మరల వెనక్కు వస్తే ఎట్లా?

Mr. Speaker:—A separate question might be put under Shor Notice Question. ఆన్సరు వస్తుంది. నేను తెప్పిస్తాను.

## Construction Of Girls Hostel In Vijayanagaram

43—

660-Q— Sarvasri P. Ashok Gajapathi Raju (Vijaya Nagaram) P. Narayana Swamy (Bhogapuram) and J. Satyanarayana Raju (Gajapathi nagaram):—Will the Minister for Social Welfare be pleased t state:

(a) whether it is a fact that over ten years back an assuranc was given by the then Social Welfare Minister that a girls hostel will b

constucted in Vijayanagaram and the Minister laid a foundation stone for the proposed building; and

b) the reason as to why the construction of the said building has not yet been started and by what time it will be started and completed?

సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి కె. ప్రతిభా భారతి):—

ఎ) విజయనగరంలో సాంఘిక సంక్షేమ బాలికల హాస్టలు భవనం 1977లో మంజూరు చేయడమైనది. అదే సంవత్సరంలో అప్పటి మంత్రిగారు శంకుస్థాపన చేశారు.

బి) విజయనగరంలో సర్వేనంబరు 71-1లో 0.50 సెంట్లుభూమి సేకరణపై హైకోర్టు స్టే ఉత్తరువు మూలంగా పని ప్రారంభించ వీలుకాలేదు. రెవిన్యూ అధికారులు ఇచ్చిన అవార్డును అంతిమంగా హైకోర్టు 30-6-78న కొట్టి వేసింది. కలెక్టరు కొత్తగా సేకరణ ప్రొసీడింగులుప్రారంభించి 30-4-80నాటికిలాంచనాలు అన్ని పూర్తి చేసేశారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (పంచాయతి రాజ్) కు స్థలం 12-2-82 తేదీన స్వాధీన పరచడమైనది. రు. 2 లక్షలు అంచనా వ్యయంతో బాలికల హాస్టలు భవన నిర్మాణానికి 8-10-1983 తేదీన పరిపాలన మంజూరు ఇచ్చారు. 16-12-82 తేదీన జిల్లా కలెక్టరుకు ఆ మొత్తం విడుదల చేశారు. ఎగ్జిక్యూటివు ఇంజనీరు (పి.ఆర్) టెండర్లకు పిలుపు ఇస్తున్నారు. తొందరలో పని ప్రారంభించి సాధ్యమైనంత త్వరలో పూర్తి చేయడం జరుగుతుంది.

Sri P. Ashok Gajapathi Raju (Vizianagaram):— Sir, it has been a long pending problem. The present Girls Hostel is situated in a very unhygienic condition. There is no water and toilet facilities. Not more than 3 Sq. ft. of space per child is provided. A poultry shed gives more space. This is the present situation. There is urgency and this should be completed at the earliest. All formalities are over and it has been pending for a long time. I request the Minister to see that it is completed atleast by the end of the financial year.

* శ్రీమతి కె. ప్రతిభా భారతి :—అధ్యక్షా, యీ పని సాధ్యమైనంత తొందరలో పూర్తి చేయడం జరుగుతుంది. ఇంతలోపల బిల్డింగు కండిషన్ బాగా లేదని తోస్తే యేదైనా యింకొక బిల్డింగ్ రెంట్‌కు చూడమని సోషల్ వెల్ ఫేర్ డిప్యూటీ డైరెక్టరుకు చెబుతాను.

* శ్రీ బి. సమ్మయ్య (పర్కాల్):— అధ్యక్షా, అప్పటి సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు యీ రాష్ట్రంలో వివిధ జిల్లాలలో కొన్ని సాంఘిక సంక్షేమ హాస్టల్ భవన నిర్మాణాలకు హామీ యిచ్చిన సందర్భం ఉంది. అటువంటి హామీ యిచ్చిన భవన నిర్మాణాల సంఖ్య యెంత ? ఇప్పటి వరకు పని యెక్కడెక్కడ చేపట్టినారు. ఇంకా చేపట్టవలసినవి ఉన్నాయా ?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :—వేరే ప్రశ్న వేస్తే బాగుంటుంది. [illegible] కాని, గరల్స్ హాస్టల్స్ మొత్తం 382 ఉన్నాయి. అందులో [illegible]

లో 288 ఉన్నాయి. గవర్నమెంటు బిల్డింగులో 96 ఉన్నాయి. మన రాష్ట్రంలో వివిధ దశలలో బాలికల వసతి భవనాలు నిర్మాణంలో 137 ఉన్నాయి.

శ్రీ కె. పాపయ్య (రామన్నపేట) :—ప్రతి తాలూకాలో బాలికల వసతి గృహాలు నిర్మించాలని ఆలోచిస్తున్నారా?

*శ్రీమతి కె. ప్రతిభా భారతి:—అటువంటి ఆలోచన యేమీ లేదు. అయితే యీ బాలికల హాస్టలు నిర్మాణం కోసం 1983–84లో రూ. 3 కోట్లు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. దీనికి ఎసిస్టెన్స్ సెంట్రల్ గవర్నమెంటు నుంచి 50 పర్సంటు, స్టేట్ గవర్నమెంటు 50 పర్సంటు ఉంటుంది. రెండున్నర లక్షల రూపాయలు వ్యయంతో ఒక్కొక్కొక్క బిల్డింగ్ నిర్మాణం చేయడం జరుగుతుంది. ఆ విధంగా బిల్డింగ్ నిర్మాణం చేస్తాము కాని తాలూకాకు ఒక్కొక్కటి చేయాలనే ఆలోచన లేదు.

కుమారి టి. వెంకటరత్నం (చీపురుపల్లి) :—క్రితంసారి మంత్రిగారిని ప్రతి గవర్నమెంటు హాస్టల్‌లో రెసిడెన్షియల్ వార్డెన్స్‌ను పెట్టాలని కోరడం జరిగింది. పరిశీలిస్తామని చెప్పినారు. బాలికల హాస్టల్స్‌లో యేవో జరుగుతున్న దుస్సంఘటనల గురించి పేపర్లో చదువుతున్నాము. అది ఎవాయిడ్ చేయడానికి అన్ని హాస్టల్స్ కాకపోయినా కనీసం బాలికల హాస్టల్స్‌లో రెసిడెన్షియల్ వార్డెన్స్ ఉండాలని కోరడం జరిగింది. దాని మీద ప్రభుత్వం యే చర్య తీసుకున్నది?

*శ్రీమతి కె. ప్రతిభా భారతి:—గౌరవ సభ్యులు ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే జవాబు చెప్పడం జరుగుతుంది.

కుమారి టి. వెంకటరత్నం:—ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉందా అని అన్నాము. దీనికి ప్రత్యేకమైన ప్రశ్న వేయవలసిన అవసరంలేదు. ఈ ప్రశ్న యింతకు ముందే వచ్చింది. ఈ సభలోనే అడగడం జరిగింది. దీనిని యేమైనా పరిశీలిస్తున్నారా?

*శ్రీమతి కె. ప్రతిభా భారతి:—అధ్యక్షా, తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ యమ్. నారాయణరావు (సోంపేట):—ఈ 83—84 సంవత్సరానికి ఎస్.సి. బి.సి. హాస్టల్స్ శాంక్షన్ చేయడానికి, మరియు యీ సంవత్సరం ఎస్.సి. బి.సి. హాస్టల్స్‌లో సీట్సు పెంచడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా?

*శ్రీమతి కె. ప్రతిభా భారతి:—సభ్యులు ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే బాగుంటుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు(ఉదయగిరి):—ఇప్పుడు విజయనగరంలో బాలికల హాస్టల్ శంకుస్థాపన విషయం అడుగుతూ మనకు మనము లిమిట్ పెట్టుకోకపోతే లైను అయిపోతుంది. మాకు కూడా సోషల్ వెల్ ఫేరుకు సంబంధించి చాలావరకు అడ్మిషన్స్ వగైరా వీటిమీద అడగాలని ఉంది మంత్రిగారు సర్వజ్ఞులు కావచ్చును. అన్ని విషయాలు చెప్పవచ్చును.

మిస్టర్ స్పీకర్:—సభ్యులు ముందు ఏమి అడుగుతారో నాకు తెలియదు కదా. వారు లేచి జనరల్‌గా అడుగుతున్నారు. అందువల్ల I request the Members not to put general questions as supplementaries.

Sri M. Venkaiah Naidu:—I do not mean any disrespect to any Member also. ప్రత్యేకంగా అపీల్ చేస్తున్నాను. లేకపోతే మిగిలిన ప్రశ్నలు కోసం వెయిట్ చేస్తున్నాము కనుక వాటికి అవకాశం రాదు.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:—అధ్యక్షా, సభ్యులు చెప్పకపోతే చెప్పలేదంటారు చెబితే చెప్పారంటారు.

మిస్టర్ స్పీకర్:—మీ విషయం కాదు.

Continuance of Practice of Boycotting Harijans by Caste Leaders

44—

*419-A-Q.-Sarvasri M. Ratna Bose (Gannavaram), B.S. Jaya Raju (Vijayawada west), Divineni Rajasekhar (Kankipadu), Thammineni Seetaram (Amadalavalas) and Miriyala Purnand (Thiruvru) : —Will the Minister for Social Welfare be pleased to state:

(a) Whether it is a fact that the evil practice of boycotting Harijans is still continuing even after 36 years of independence;

(b) whether it is a fact that boycotting (Velivetha) is being forced on the Harijans in the Harijanawada of Kothapalam village, Vakadu taluk, Nellore district by the Caste Leaders (Kulu Peddalu;

(c) if so, whether it is also a fact that the Village Officer and the Police yielded to the pressures of the Caste Leaders (Kula Peddalu) and are not doing justice to the boycotted persons ; and

(d) the steps being taken by the Government in this matter?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:—

(ఎ) దురదృష్టవశాత్తు ఈ దురాచారం ఇంకా అక్కడక్కడ వుంది.

(బి) అవునండి. అదీ హరిజనులలోనే.

(సి) కాదండి.

(డి) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ ఎం. రత్నబోస్ (గన్నవరం):— నెల్లూరు జిల్లా, వాకాడు తాలూకా, కొత్తపాలెం గ్రామంలో హరిజనులను వెలివేయడం ఇప్పటికీ జరుగుతూ వుండడం దురదృష్టకరం అని మంత్రి గారు ఇపుడు ఒప్పుకున్నారు. ఆ గ్రామంలో ఏమి జరిగినా, కులపెద్దలు, హరిజన యువకులను గాని, వేరే 10-30 a.m

రకంగా ఎన్నిక సందర్భములోను, మిగతా సమయాలలోనూ గ్రామ ప్రజలు ఏమి చెబితే నివారణ నిర్ణయిస్తున్నారు. గ్రామ మునసబు గాని, పోలీసు స్టేషన్‌లో గాని రిపోర్టు యిచ్చినా ఏమి చర్య తీసుకోవడం లేదు. గ్రామ పెద్దలు గ్రామాధికారులు ఆ రకంగా అక్కడ యువకులపైన తమ పెత్తనాన్ని చెలాయిస్తున్నారు. వెలివేయబడుతున్న హరిజన యువకులను రక్షిస్తారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:—సాధారణంగా గ్రామ మునసబులు, పెద్దలు గ్రామంలో వున్న అధికారులు యిచ్చిన రిపోర్టును బట్టి చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బి. సుబ్బయ్య:—'బి' కి సమాధానము చెబుతూ 'ఔను' అన్నారు. 'సి' కి 'నో' అన్నారు. 'డి' కి సమాధానము చెబుతూ ప్రశ్నకు తావులేదని అన్నారు. ఈ సమాధానము పరస్పర విరుద్ధమైనదిగా వుంది. 'బి' లో హరిజనులపై వెలివేతను బలవంతంగా అమలు పరుస్తున్నమాట వాస్తవమా, అని అంటే 'ఔను' అని అన్నారు 'సి' లో న్యాయం చేయనిమాట వాస్తవమా అంటే కాదని అన్నారు. అలాంటప్పుడు ఏమి న్యాయం చేశారో చెప్పలేదు. ఇప్పటికైనా ఏమి చర్యలు తీసుకున్నారో తెలియజేస్తారా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- నెల్లూరుజిల్లా పల్లె అను గ్రామంలో హరిజనులకు హరిజనులకు మధ్య తగాదా వచ్చింది. తప్పుచేసిన వారిపై జరిమానా వేయడం జరిగింది. ఆ విచారణ కాలములో ముగ్గురు వ్యక్తులు అమర్యాదగా కులపెద్దలను దూషిస్తూ మాట్లాడడం జరిగింది. ఆ దూషించినందుకు, గాను వారిపై జరిమానా విధించారు. వారిలో ఒకరు ఆ గ్రామ మునసబుకు, కోట పోలీసు స్టేషనుకు వెళ్లి రిపోర్టు యిచ్చారు. దానివల్ల హరిజనుల మధ్య తగాదాలు వచ్చాయి. దానిమీద కుల పెద్దలు తదితరులు వారిని బహిష్కరించారు. గ్రామ మునసబు పోలీసు వారు ఈ విషయంలో జోక్యము చేసుకొని రాజీ చేయటానికి ప్రయత్నించారు. కాని రాజీ కుదరలేదు. కోట మునసబు అయిన గోపాల్ రెడ్డి జోక్యము కల్గించుకొని రు. 800 ను జరిమానా విధించడం జరిగింది ఆ విధంగా కాకుండా వారిలో ఒకరికి రు. 70 లు, యింకొకరికి రు. 40 లు జరిమానా వేయడం జరిగింది. అంతటితో తగవు అంతమయింది. వారంతా ఐకమత్యంగా ఉన్నారు. కలెక్టరుఆదేశాలమీద సబ్ కలెక్టరు అక్కడకు వెళ్ళి విచారణచేసి, ఈ రిపోర్టను పంపారు.

శ్రీ టి. సీతారాం :— ఇది చాలా తీవ్రమయిన విషయం. ఈ నాగరిక సమాజములో కూడా, విద్యావంతులు ముందుకుపోతున్న ఈ ప్రపంచములో యువతరం అన్యాయాన్ని ఎదిరించవలెననే ఆశయంతో ముందుకు వస్తే, కులపెద్దలు దాన్ని అట్టిపెట్టి వారి ఆచారాన్ని అడ్డుగా పెట్టి, వాళ్లు పోలీసు అధికారులతో కుమ్మక్కయి యువకులను ఈవిధంగా హింసిస్తున్నారు. అలాంటి పోలీసు అధికారులు, గ్రామ పెద్దలు, కులపెద్దలు వాళ్ళపైన ప్రభుత్వము ఏమి చర్య తీసుకొంటున్నది.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:— సబ్ కలెక్టరు పంపిన రిపోర్టును బట్టి చూస్తే గొడవలు ఏమి లేనట్లు సామరస్యంగా వున్నట్లుగా తెలుస్తున్నది. ఎటువంటి చర్య తీసుకోడానికి ఏమి లేదు.

శ్రీ టి. సీతారాం:— అది సాంఘిక దురాచారము కాబట్టి, దాన్ని తుదముట్టించేందుకు ఒక విధాన నిర్ణయం ఏమయినా ప్రభుత్వము తీసుకొంటున్నదా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి:— అక్కడ సాంఘిక దురాచారం ఏమీ జరగలేదు. ఒక స్త్రీ విషయంలో వాళ్లు దెబ్బలాడుకోవడం జరిగింది. పెద్దలు కల్పించుకొని జరిమానా వేశారు.

శ్రీ టి. సీతారాం:— కులం నుండి వెలివేశారు. అది సాంఘిక దురాచారం క్రిందకు వస్తుందా రాదా? మంత్రి గారు చెప్పాలి?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఒకే కులానికి మధ్య జరిగిన వివాదమిది. వేరొక కులం వారు హరిజనులపై దౌర్జన్యంచేసి తొలగిస్తే అది దురాచారం అవుతుంది. ఒక కులంలో పెద్దలు కులంలోని వారిపై తప్పులుండగా వెలివేయడం జరిగింది. కాబట్టి సాంఘిక దురాచారం కాదు.

### Complaints against Etikoppaka Sugar Factory, Vizag District

45—

*415-(Z)-Q.-Sri Ch. Ayyanna Patrudu (Narsipatnam):—Will the Chief Minister be pleased to state :

(a) the reasons for the failure to take up any action inspite of the complaints made to the Government against the Etikoppaka Sugar Factory, Visakhapatnam district ;

(b) whether any action has been taken to vacate the stay orders issued by the previous Government relating to the appointment of the Managing Director;

(c) the profit derived or loss sustained by the Etikoppaka Sugar Factory ; and

(d) In case of loss, whether the Government have decided to abolish the Managing body and to appoint the Managing Director, whether the Government also enquire into the matter and take necessary action ?

ముఖ్యమంత్రి (శ్రీ ఎన్. టి. రామారావు)

(ఎ) ఏటికొప్పాక సహకార వ్యవసాయ, పారిశ్రామిక సంఘంపై చేసిన ఆరోపణలపై దర్యాప్తు జరపటానికి 1988, మార్చిలో చక్కెర శాఖ, డైరెక్టరు, చెరకు కమీషనరు విశాఖపట్టణం, జాయింటు కలెక్టరుకు ఆధికార

మిచ్చారు. దర్యాప్తు నివేదిక విశాఖపట్టణం జాయింటు కలెక్టరు నుండి అంద వలసివుంది ?

(బి) అవునండి. ప్రభుత్వం, రిట్ పిటిషను త్రోసివుచ్చి, స్టే తొల గించింది.

(సి) 1980–81 సంవత్సరానికి ఆడిటు చేసిన ఫాక్టరీ జమా ఖర్చు పట్టిక ప్రకారంగా 30–9–1981 తేది నాటికి వచ్చివున్న మొత్తం నష్టం రూ. 3 కోట్ల 3 లక్షల 20 వేల 763–01, 1981–82 సంవత్సరానికి ఫ్యాక్టరీ తయారు చేసిన తాత్కాలిక జమా ఖర్చు పట్టిక ప్రకారంగా సంవత్సరంలో సంభవించిన నష్టం రూ. 47.35 లక్షలు. 30–9–82 తేదీ నాటికి వచ్చివున్న మొత్తం నష్టం రూ.350.56 లక్షలు.

(డి) 1964, ఆంధ్రప్రదేశ సహకార సంఘాల చట్టంలోని 34 వ విభాగం క్రింద ఫ్యాక్టరీకి నష్టం వస్తునంత మాత్రాన నిర్వాహక సంస్థను తొలగిం చేందుకు అది తగిన కారణం కాదు. రిట్ పిటిషను పరిష్కారమైన మీదట, ఫ్యాక్టరీ నిబంధనావళి సవరణలు రిజిస్ట్రేషను అయిన తరువాత ఈ సహకార చెక్కెర ఫ్యాక్టరీకి ప్రభుత్వం మేనేజింగు డైరెక్టరును నియమించగలదు. ఫ్యాక్టరీ వ్యవహారాలపై దర్యాప్తు ఇది వరకే ప్రారంభించడమైనది.

శ్రీ కె. భాస్కరరావు (ఆచంట):—విశాఖపట్టణం జాయింట్ కలెక్టరు ఎంక్వయిరీ చేసి మూడు నెలలయింది. ఇంత వరకు ఏమీ రిపోర్టు రాలేదు. కారణమేమి ? అక్కడ మానేజిమెంటు వారు రైతులను చాలా యిబ్బందులకు గురిచేస్తున్నారు. రాష్ట్రములో వున్న పంచదార ఫ్యాక్టరీకి మన ప్రభుత్వము వారు మ్యానేజింగ్ డైరెక్టర్లను నియమించారు. విశాఖపట్టణం ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీకి ఇప్పటి వరకు ఎం. డి. సి. ఎందుకు వేయలేదు ? వేసే ఉద్దేశము ప్రభుత్వానికి ఉందా ?

శ్రీ ఎన్. టి. రామా రావు :—కలెక్టరు నుండి రిపోర్టు నిన్ననే అందినది. ఇంకమా చూడలేదు. దానిని పరిశీలన చేసి, దాని విషయంలో తగు చర్య తీసు కొంటాము. 1964 ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల నియమావళిలో చెక్కెర డైరెక్టరు మోడల్ బైలాస్‌ను రూపొందించారు. దాని ప్రకారం ప్రతి చెక్కెర ఫ్యాక్టరీలో సహకార సంస్థలకు సంబంధించినంతవరకు ఎం. డి. వుండాలి. కాని ఏటికొప్పాక చెక్కెర ఫ్యాక్టరీలో వారు, సర్వసభ్య సమావేశములో ఎంపిక కాబడిన ఒక డైరెక్టరును సెక్రెటరీగా అంటే మేనేజింగ్ డైరెక్టరు స్థానములో నియమించుకొని మేము వ్యవహరిస్తున్నామని అన్నారని, వారి నిర్ణయం తెలియ జేశారు. అది సరియైనది కాదని మాడల్ బైలాస్ క్రింద ఎం. డి. నే వుండాలని దాన్ని అమలుపరచవలసిందిగా అక్కడి అధికారులకు ఆదేశాలివ్వడం జరిగింది. ఆ ఫ్యాక్టరీ వాళ్లు ఆ ఉత్తరువులను సవాలు చేస్తూ, ప్రభుత్వానికి ఒక అపీలును దాఖలు చేసుకొని, ఆ అపీలు పరిష్కారమయ్యే వరకు తదుపరి ప్రొసీడింగ్స్ స్టే యివ్వాలని కోరింది. ఇది ప్రభుత్వము పరిశీలించి ఆ అపీలును 7–6–83 వ త్రోసివుచ్చింది. చెక్కెర ఫ్యాక్టరీ వాళ్లు వెంటనే దీని విషయంలో హైకోర్టులో

4820-83 రిట్‌ను వేసి, 24-5-83న తాత్కాలిక స్టే ఉత్తరువులు పొందారు. ఈ రిట్ మీద ప్రభుత్వము కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసింది. ఈ విషయం పెండింగులో వుంది.

Appointment of Management Consultant for Singareni Colleries Ltd., By Paying Salary of Rupees Sixty Thousand,

46—

*656-Q.-Sarvasri G. Mallesh (Asifabad and) V. Abbaiah (Burgampahad) Will the Chief Minister be pleased to state :

(a) whether t is a fact that Sri Krishna Pennathoor, Management Consultant of Singareni Colleries Limited is being paid the salary of Rs. 60,000 (Sixty Thousands) per month apart from a Car and free accommodation and other facilities;

(b) the basis on which he was appointed and by whom; and

(c) whether it is a fact that the number of strikes has increased after the said appointed ?

శ్రీ ఎన్. టి. రామారావు :—

(ఎ) అధ్యయనాలు పూర్తి చేయడానికి కన్సల్టెంట్లకు నెలకు రూ. 17,500-ల చొప్పున రూ. 70,0 0-ల ఏక మొత్తం ప్రతిఫలం చెల్లించారు. దీనికి తోడు ఉచిత వసతి సదుపాయం, కాలరీ ప్రాంతం లోపల ఉచిత రవాణా సౌకర్యాలు గత ఒప్పందంలో మాదిరిగా విస్తరింప చేయడం జరిగింది.

(బి) 1981 అక్టోబరు నుండి కన్సల్టెంట్లు ఈ కంపెనీకి సహాయ పడుతూ 40 నివేదికలు సమర్పించారు, మరికొన్ని అధ్యయనాలు నిర్వహించే నిమిత్తం, వీరిని కొనసాగించవలసిన అవసరం వున్నందున గత ఒప్పందం ముగిసిన అనంతరం 1983 ఫిబ్రవరిలో మరల నియమించడం జరిగింది. తనకు అప్పగించిన అధికారాల క్రింద చెయిర్మను మేనేజింగు డైరెక్టరు, రూ. 70,000- ఏక మొత్తం ప్రతిఫలం మీద ఈ నియామకం చేశారు.

(సి) గత మూడు సంవత్సరాలలో జరిగిన సమ్మెల వివరాలు ఇలా వున్నాయి.

| సంవత్సరం | సమ్మెల మొత్తం సంఖ్య | పెద్ద సమ్మెల సంఖ్య |
|---|---|---|
| 1980—81 | 368 | 4 |
| 1981—82 | 212 | 4 |
| 1982—83 | 448 | 5 |
| 1983—84 జూన్ వరకు | 144 | 3 |

సమ్మెల పెరుగుదల లేదా తరుగుదలకు కన్సల్టెంట్ల నియామకంలో ఎటువంటి సంబంధం లేదు.

శ్రీ జి. మల్లేశ్ :— ఈ సింగరేణి కాలరీస్‌లో అదిలాబాదు, కరీంనగర్, ఖమ్మం, వరంగల్ జిల్లాలకు సంబంధించిన 75,000 మంది బొగ్గు గనులలో కార్మికులుగా పనిచేస్తున్నారు. వారు చేసే సమ్మెల విషయం పరిశీలన జరపడానికి కంపెనీ మేనేజిమెంటువారు కన్సల్‌టెంటు శ్రీ కృష్ణ పెన్నతూరు గారిని నియమించారు. వారి విధులు, బాధ్యతలు ఏమిటి? రెండవది ఏమిటంటే సింగరేణి కాలరీస్ మేనేజిమెంటువారు, కార్మికులమధ్య జరిగిన అగ్రిమెంట్లు మేనేజిమెంటువారు అమలు జరపకపోవడంవల్ల సమ్మెలు ఎక్కువ అవుతున్నమాట వాస్తవమేనా?

శ్రీ ఎన్ టి. రామారావు:— అక్కడ అవకతవకలు చాలా జరుగుతున్న మాట వాస్తవమే. ఆ అవకతవకలను పరిశీలించి సమగ్రమైన నివేదికను అందజేయాలని మైనింగు విషయంలో తెలిసిన పెద్దలు క్రిష్ణాపెన్నతూర్ గారిని అక్కడ ఉన్న మేనేజింగు డైరక్టరు, చైర్‌మెన్‌గా కూడా వ్యవహరిస్తున్నవారు అయిన శ్రీ సంతానంగారు అపాయింటు చేయడం జరిగింది. ఆయన 40 అంశాలమీద ఒక నివేదిక తయారుచేసి సుప్రసిద్ధులైనవారు, అనుభవం గలవారు అయిన మెసర్స్ కృష్ణపెన్నతూర్ అండ్ అసోసియేట్స్ వారిని సమగ్రమైన నివేదిక అందజేయాలన్నారు. ఆ కన్‌సల్‌టెంట్సు 40 అంశాలమీద నివేదిక ఇచ్చారు. ఇంకా కొన్ని అంశాలను అంటే మొత్తం 70 అంశాలలోనూ మిగిలిన 30 అంశాలమీద నివేదిక అందించాలని వారికి ఆ పని అప్పగించటం జరిగింది. ఆ కన్‌సల్‌టెంట్సు 4 నెలల కాలంలో ఆ పని పూర్తిచేసి నివేదిక సమర్పిస్తారని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ఆ నివేదికను పరిపూర్ణంగా పరిశీలించి ఎటువంటి దురదృష్టకరమైన సమ్మెలు రాకుండా నివారించడానికి వీలు అవుతుంది. అతి ప్రాముఖ్యమైన యీ సమ్మెలను నివారించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వున్నది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— అసలు యీ సమ్మెలు జరగడానికి యీ కన్‌సల్‌టెంట్సు నివేదికలకు సంబంధంలేదు. సింగరేణి కాలరీస్‌లో అపాయింటు అయిన వారి చాకచక్యంమీద, సమయస్ఫూర్తిపైన ఆ సమ్మెలు నివారణ ఆధారపడి ఉంటుంది. ఇప్పుడు సమస్య ఏమిటంటే పెద్దమొత్తాలు యీ కన్‌సల్‌టెంట్సుకి యిచ్చి నియమించు కొనేపవర్‌ను ఒక ఆఫీసరుకు యివ్వడం ఎంతవరకు సమంజసం. ఒక కమిటీకిగాని, ఒక బోర్డుకుగాని, లేదా గవర్నమెంటు గాని ఆ పవర్‌ను తీసుకొని అపాయింటు చేయడం మంచిదేమో ముఖ్యమంత్రిగారు ఆలోచించి సమాధానం చెబుతారా? మొత్తం యీ కృష్ణస్వామి పెన్నుతూర్ గారికి యిచ్చిన టోటల్ ఎమౌంటు ఎంత? వారికి యిచ్చిన ఎమౌంటుకు పనిచేస్తామని యింకా ఎవరు అయిన ముందుకు వచ్చారా?

శ్రీ ఎన్.టి. రామారావు:— దీనికి టెండర్లు పిలిచి యిచ్చే సాంప్రదాయం లేదు. ఎవరు అయిన నిపుణులను, అనుభవజ్ఞులను పిలిచి నివేదికను సమర్పించవలసినదని అడగవచ్చును. ఎంత మొత్తం వారికి యివ్వాలో నిర్ణయించే

అధికారం కూడా సింగరేణి కాలరీస్ చేతుల్లో ఉంటుంది. వారే యీ కన్సల్టెంట్సుకు ఎంత పారితోషికం యివ్వాలో నిర్ణయించడం జరుగుతోంది. కాని భవిష్యత్తులో యీ పారితోషకం యివ్వడం విషయంలో ఏ విధంగా ప్రభుత్వం సౌకర్యం కలుగచేసుకోవాలో కూడా పరిశీలన చేస్తానని మనవిచేస్తున్నాను.

శ్రీ భూపతిరావు(పాలేరు):—ఇప్పుడు సింగరేణి కాలరీస్ మేనేజిమెంటు వారు 1983 ఫిబ్రవరి వరకూ అగ్రిమెంటు లోగడ చేసుకున్నారు. ఆ మధ్య కాలంలో జరిగిన పెద్దసమ్మెల విషయంలో ముఖ్యమంత్రిగారు జవాబులో లెక్కలు యిచ్చారు. అసలు యిక్కడ ప్రధానమైన విషయం ఏమిటంటే గత ప్రభుత్వకాలంలో చాలామంది అధికారులు సింగరేణి కాలరీస్ వ్యవహారంలో లక్షల రూపాయలు ఫ్రాడింగు చేయడం జరిగింది. అది ఇప్పటికే అనవాయితీగా వస్తున్నది. 75,000 కార్మికులు సమ్మె చేస్తు ఉంటే దీనివల్ల రైళ్లు, యితర వాహనాలు ఆగిపోవడం జరిగి చాలా నష్టం వస్తున్నది. ఇదంతా కూడా కార్మికులకు మేనేజిమెంటువారు సరైన బెనిఫిట్స్ యివ్వకుండా పోవడవల్ల జరుగుతోంది. మన రాష్ట్రప్రభుత్వం మాజీ ప్రధాన కార్యదర్శి రామన్‌గారు అక్కడ ఎం.డి గా అనాడు ఇంగ్లండులో కొన్న కారుల విషయంలో లక్షల రూపాయల ఫ్రాడ్ జరిగిందని తెలుస్తున్నది. అందువల్ల యిప్పుడు అయినా భవిష్యత్తులో అటువంటి అవకతవకలు జరగకుండా; మేనేజిమెంటు వారు, కార్మికులు నెగోషియేషన్స్ చేసుకునేటప్పుడు ఎటువంటి నష్టాలు రాకుండా కార్మికులతో ఎగ్రిమెంట్సు చేయించుకునేట్లు ప్రభుత్వం చూడాలి.

శ్రీ ఎన్.టి. రామారావు:—మనకు ఉన్న నిక్షేపాలతో ముఖ్యమైన సింగరేణి కాలరీస్‌ను ప్రజోపయోగం కొరకు రాష్ట్రప్రభుత్వం ఉపయోగించుకోవాలి. అది వరకూ ఆ కాలరీస్‌లో ఆఫీసర్లవల్ల ఏమైనా నష్టాలు జరిగితే గౌరవనీయులైన సభ్యులు చెప్పిన దానిమీద నేను పరిశీలన చేస్తాను. ముఖ్యంగా కార్మికులు, శ్రామికులు పనిచేయడానికి వారికి జీవనోపాధి కలుగజేయడం కోసం ఉన్న యీ. కాలరీస్‌లో అవకతవకలు తొలగించడానికి ప్రయత్నం చేస్తారని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. మల్లేష్:—ఈనెల 6వ తేదీన స్వల్ప సమస్యపైన రామకృష్ణాపురంలో ఉండే కార్మికులు సమ్మెచేస్తే అక్కడ లాకౌట్ చేయడం జరిగింది. దాని మీద వేలాదిమంది కార్మికులు జీవనోపాధి కోల్పోయే పరిస్థితి ఉంది. దానిమీద ముఖ్యమంత్రిగారు ఏమి ఆలోచన చేస్తున్నారు.

మిష్టర్ స్పీకర్:—దానికి వేరే ప్రశ్న వేయాలి.

శ్రీ బి. పమ్మయ్య:— పి. ప్రశ్న అయిన సదరు నియామకం తరువాత సమ్మెలు ఎక్కువైన మాట వాస్తవమా? అంటే ముఖ్యమంత్రిగారు మూడు సంవత్సరాల లెక్కలు ఇచ్చారు. 81. అక్టోబరులో నియామకం జరిగింది. ఆ తరువాత అందు వలననే ఈ సమ్మెలు జరిగావా? లేక వారి సలహా మేరకు మేనేజిమెంట్ వ్యవహరించడం వలన కార్మికులకు అసంతృప్తి కలిగి సమ్మెలు జరిగాయా?

మిస్టర్ స్పీకర్:—నియామకానికి, సమ్మెలకూ సంబంధం లేదన్నారు కదా?

శ్రీ కె. శ్రీనివాసరావు: (ఉంగుటూరు):— సింగరేణి కాలరీస్ గురించి ఇక్కడ చర్చించడం వింతగా వుంది. శ్రీమడోలు సొసైటీ వారి వద్దకు వెడితే దీనిలో ప్రభుత్వానికి గానీ ముఖ్యమంత్రికి గానీ సంబంధం లేదని మార్కెటింగు, ఆఫీసరు చెప్పారు. మరి ఈ విషయంలో చర్చ ఎందుకు జరుగుతున్నట్లో తెలి యడం లేదు. అసలు ప్రభుత్వానికి సంబంధం ఉందా? లేదా?

శ్రీ ఎన్.టి. రామారావు:— ప్రశ్నకు, దీనికి సంబంధం లేదు.

**Purchasing of Huge Quantity of Rice by A. P. Civil Supplies Corporation at Higher Price in Open Market.**

47—

*418 -(J)Q.-Sarvasri A. G. Krishna, Jalagam Prasada Rao (Sathupalli), S. Santhosh Reddy (Armoor), Y. S. Rajasekhara, Reddy, (Pulivendlla) Will the Chief Minister be pleased to state:

(a) whether it is a fact that the Government allowed A. P. State Civil Supplies Corporation Ltd., to buy 50,000 tonnes of rice in open market at Rs.245 and Rs. 255 per quintal;

(b) whether it is also a fact that the rice price in open marke was Rs.2.30 and Rs. 2.50 per K.G. ; and

(c) if so, why the A. P. S. C S- Corporation paid higher price than the prevailing price in retail market ?

శ్రీ ఎన్. టి. రామారావు:—(ఎ) మధ్యాహ్న భోజనపథకం ఉపయోగం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ 1981–82 పంట సంవత్సరపు లెవీ స్టాకులో మిగిలిపోయిన మామూలు బియ్యం క్వింటాలు ఒక్కింటికి రూ.245 లెక్కన, మేలురకం, సన్నరకాల బియ్యాన్ని క్వింటాలు ఒక్కింటికి రూ. 255 – చొప్పున కొనడానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది.

(బి) లేదండి.

(సి) ఇది ఉత్పన్నం కాదు.

శ్రీ ఎ. జి. కృష్ణ :— అధ్యక్షా, ఈ మధ్యాహ్న భోజన పథకం గురించి ముఖ్యమంత్రి గారు సెలవిచ్చారు. అసలు ఈ ఆంధ్రప్రదేశ్‌లో ఇది ఎక్కడ ఉందనేది అర్థం కావడం లేదు. దీనిలో రు. 245 లకు ముతక బియ్యం కొన్నట్లుగా ముఖ్యమంత్రి గారు చెప్పారు. రు. 255 లకు సన్న బియ్యం మార్కెటులో దొరకుతుండగా, రు. 245 లకు ముతక బియ్యం కొనడం జరిగింది. బహుశా ముఖ్యమంత్రి గారికి తెలిదేమో కానీ భాస్కరరావు అనే వ్యక్తి వేర్ హౌసింగ్ కార్పొరేషను నుండి సివిల్ సప్లయిస్ కార్పొరేషనుకు డెప్యుటేషన్ మీద వచ్చి, ఈ యొక్క బియ్యాన్ని రు. 245 - రు. 255 లకు కొన్నట్లు మాకు ఇన్ఫర్మేషన్ వచ్చింది. దయచేసి ముఖ్యమంత్రి గారు ఫైలును మరోసారి చూసి జవాబు ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు:— బహిరంగ మార్కెటులో రు. 245-255 కంటే ధరలు ఎక్కువగా ఉన్నాయని తెలుపడానికి ధరల సూచికా పట్టికను సభ ముందు ఉంచుతున్నాను. దీని ప్రకారం ఫైన్ రైస్. రు. 285.47, ముతక బియ్యం రు. 258.04 ఉంది. కాగా మన ప్రభుత్వం వారి ధర కె. జి. రు. 2 55 రు. 2.45 కైట ధర కంటే చాలా తక్కువగా ఉందని తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:—రేటు బయట ఎక్కువగా ఉందనే మాట వాస్తవమే. సివిల్ సప్లయిస్ వారు కొని మధ్యాహ్న భోజన పథకానికి సప్లయి చేసే బియ్యం నాసి రకంగా ఉన్నాయి. దీనిలో చాలా గోల్‌మాల్ ఉంది. శ్రీనివాసులు రెడ్డి గారి నియోజక వర్గంలోని వేగూరు గ్రామంలో గల ఒక పాఠశాలలో ఈ పథకానికి ఇచ్చిన బియ్యం శాంపిల్ తెచ్చాను. దీనిని తమ ద్వారా ముఖ్యమంత్రి గారికి అంద చేస్తున్నాను. ఇంత నాసి రకం పురుగుల బియ్యాన్ని చిన్న పిల్లల భోజనానికి ఇస్తే ఎట్లా ఉంటుందో ముఖ్యమంత్రి గారే, చూసి చెప్పాలి, ఇది చాలా తీవ్రమైన విషయం. దీనిని గురించి తీవ్రంగా చర్య తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, ఇవి చాలా దారుణంగా ఉన్న మాట వాస్తవమే నిజంగా ఇవే బియ్యాన్ని అందచేస్తున్నారంటే, స్వార్థం కోసం ఏ విధంగా మన వ్యక్తిత్వాన్ని అమ్ముకుంటున్నామో వ్యక్తం అవుతోంది. ఈ విషయంలో తగిన శ్రద్ధ తీసుకుంటామని, వెంటనే పరిశీలిస్తామని తమ ద్వారా తెలియ చేస్తున్నాను.

## Construction of Bridge Across Akeru River Near Gudur.

48—

*411—(J)Q.- Sarvasri M. Omkar (Narasampet) N. Raghava Reddy, M. Ram Kishan Rao (Khammam) M. Yerraiah Reddy and Smt. M. Swarajyam (Thungathurthy):-Will the Minister for Works be pleased to state:

(a) whether it is a fact that a bridge across Akeru river near Gudur in Guduru taluk, Warangal district linking the agency area with non-agency area has not been taken up as yet, despite several representations;

(b) if so, the reasons therefor ;

(c) whether it is also a fact that the said bridge was included in the 6th Five-year plan but dropped subsequently; and

(d) if sof the reasons therefor ?

నిర్మాణాలశాఖ మంత్రి (శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి):—

(ఎ. బి.) నిధుల కొరత వల్ల ఆకేరు నదిపై వంతెన పనిని చేపట్ట లేదు.

సి. ఈ వంతెన పనిని 1983-84 బడ్జెటు అంచనాలలోనే చేర్చారు కానీ 6వ పంచవర్ష ప్రణాళికలో కాదు.

డి. పై (సి) ప్రశ్నకు ఇచ్చిన సమాధానందృష్ట్యా ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:— బడ్జెటు అంచనాలలో చేర్చిన తరువాత డబ్బు లేక పోవడం ఎట్లా అవుతుంది? ఇది ఎట్లా సంభవం?

శ్రీ నల్లపు రెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— లేనండి. రూ. 15 లక్షలతో 24/38 కి. మి. అంచనాతో అడ్మినిస్ట్రేషన్ అప్రూవల్ ప్రభుత్వానికి వచ్చింది. అందులో లక్ష రూపాయలను ఈ సంవత్సరం బడ్జెటులో కేటాయించినాము. అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇవ్వడం జరుగుతుంది. గూడూరు తాలూకాలో మున్నేరు అనే చోట బ్రిడ్జి కట్టాలి. సభ్యులు అడిగేరు అన్నారు. దీనికి కూడా అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇచ్చాము. టెండర్లను పిలిచాము. టెండర్లు వచ్చాయి. నెగోషియేషన్స్ జరుగుతున్నాయి. రెండు చోట్ల వంతెనలు నిర్మించడం జరుగుతుంది.

## Undertaking Of Survey For Balplagand. At Yapatila Village, Mahabubnagar District.

49—

*700-Q.—Sri Indrasena Reddy (Malakpet):— Will the Minister for Works be pleased to state.

(a) whether any survey was undertaken for the Balpalagadt Project, Yapatla village, Kollapur taluk, Mahaboobnagar district in view of the fact that 14 village are going to be suhmerged from the Srisailam Project; and

(b) if so, when the Government propose to takeup the Paoject?

శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి:—

(ఎ) యాపట్ల గ్రామం దగ్గర ఉన్న బలపాలగండి అనకట్ట ప్రదేశం లోనూ, నర్సపూర్ గ్రామం దగ్గర ఎర్రగట్టువాగు వద్ద రిజర్వాయరును నిర్మించ డానికి ప్రాథమిక పరిశోధనలు జరిగాయి. వివిధ కాల్వలపై ప్రత్యామ్నాయ మళ్ళింపు పథకాలకు గాను పరిశోధనలు జరపాలని ప్రతిపాదించడం జరిగింది.

(బి) సవివరమైన పరిశోధనలు జరిపిన తరువాత ఈ పనిని చేపట్టడమవుతుంది.

శ్రీ ఇంద్రసేనా రెడ్డి:— అధ్యక్షా, ఎస్టిమేట్స్ ఎప్పుడు ఆర్డర్ వేశారు? ఇంకా ఎన్ని రోజులు అవుతుంది. ప్రాజెక్టు కట్టాలని ప్రభుత్వానికి నిర్ణయం ఉందా లేదా? లేక సర్వే పేరుతోనే కాలం గడుపుతారా?

శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి:— ఈ యాపట్ల గ్రామం వద్ద గల అనకట్ట క్రింద 873 ఎకరాలు సాగు అవుతుంది. దీనిని రిజర్వాయర్ గా మారిస్తే ఫారెస్ట్ ఏరియాలకు సబ్మర్షన్ అవుతుంది. దీనికి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒప్పుకోవడం లేదు. దీని మీద రిజర్వాయరు నిర్మించాలని, వద్దని రకరకాల అర్జీలు వస్తున్నాయి. నర్సపూర్ గ్రామం వద్ద ఎర్రగట్టు వాగు వద్ద కూడా రిజర్వాయర్ నిర్మాణం చేయాలనే ప్రతిపాదన ఉంది. ఇది మంచిదే. ఇక్కడ కూడా ఫారెస్టు ఏరియాలకు సబ్మర్షన్ అవుతుంది. దీనికి కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఒప్పుకోదు. ఎక్కడెక్కడ వీలయితే అక్కడక్కడ పరిశీలన చేయమని కోరడం

జరిగింది. యావల్ల వద్ద చాకలి రేవు అనకట్ట రు. 9 లక్షల ప్రతిపాదనతో వచ్చింది. డిస్ట్రిక్ట్ రూరల్ డెవలప్ మెంట్ ఏజన్సీ పరిశీలనలో ఉంది. అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ వారు ఇవ్వాలి.

శ్రీ ఎస్. ఇంద్రసేనా రెడ్డి:—శ్రీశైలం ప్రాజెక్టు క్రింద కొన్ని గ్రామాలు 11-00 a.m.
మునిగిపోతున్నాయి కనుక మిగతా గ్రామాలకు ఆ నీటి యుటిలిటి ఉండదు కనుక ఆయా గ్రామాలకు ఉపయోగపడేటట్లు ఒక ప్రాజెక్టు కట్టాలనే ఆలోచన వచ్చింది. 1976లోనే సర్వే చేయాలని ఉత్తరువులు ఇచ్చారు. ఏడు సంవత్సరాలైనా, నేటి వరకు, వాటిని తీసుకోకపోతే ఎట్లా? కొన్ని గ్రామాలు సబ్ మెర్జ్ అయినప్పుడు ప్రభుత్వం వారి విషయం కన్సిడరేట్ గా చూస్తుంది. పర్మిషన్ తెప్పించి ఈ ప్రాజెక్టు నిర్మాణం విషయం ఆలోచిస్తారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—కర్నూలు జిల్లాలో వరదరాజస్వామి ప్రాజెక్టు ఫారస్టుకు సంబంధించిన క్లియరెన్స్ కారణంగానే నిలిచిపోయింది. ఫారెస్టు భూమి ఉంటే భారత ప్రభుత్వం వారు ఒక్క సెంటైనా క్లియరెన్స్ ఇవ్వడం కష్టంగా ఉంది. ట్రిబ్యుటరీ ఉండే ఇతర చోట్ల స్కీములు చేపట్టడానికి వీలుంటే పరిశీలన చేయాలని చెప్పాము. తప్పకుండా చేస్తారు. ఫారెస్టు సబ్ మెర్జ్ అయ్యే చోట కష్టమైన విషయం. బలపాలకొండ విషయంలో డిస్ప్యూట్ ఉంది. ఎక్కువ సబ్మర్షన్ ఉంది. చాకలిరేవు వద్ద 9 లక్షలు ఖర్చు అయ్యే స్కీము డి ఆర్ డి ఏ వద్ద పెండింగ్ గా ఉంది. అది మంజూరు అయ్యే అవకాశం ఉంది.

శ్రీ ఎస్. ఇంద్రసేనా రెడ్డి:—భారత ప్రభుత్వం ఫారెస్టు భూమి ఉంటే ఒప్పుకోవడం లేదు అంటున్నారు. ఈ సిద్ధాంతం ఈ ప్రాజెక్టుకేనా, మొత్తం రాష్ట్రంలో అమలు చేస్తున్నారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—ప్రతి ప్రాజెక్టుతోను ఇటువంటి పేచీ భారత ప్రభుత్వం వారు తెస్తున్నారు. వ్రాయడానికి అభ్యంతరం లేదు. ప్రతి చోట ఈ ఇబ్బంది ఉంది.

శ్రీ కె. వేంకటేశ్వర రావు:—వరదరాజస్వామి ప్రాజెక్టుకు పట్టిన గతి మా ప్రాజెక్టుకు పట్టకూడదని మా కోరిక. ఎర్రగడ్డ వాగుపై రెండు మూడు ట్రిబ్యుటరీలు వేరే ఉన్నాయి. చాకలిరేవు విషయం వారే చెప్పారు. శాంక్షన్ అయ్యే స్టేజిలో ఉందని చెప్పారు. దానితో పాటు అదనంగా రెండు మూడు స్కీములు సిద్ధం చేయడానికి నేను ప్రతిపాదనలు ఇంజనీరింగు డిపార్టుమెంటుకు ఇచ్చాను. ప్రాథమిక సర్వే పూర్తి చేసి డిటైల్డ్ సర్వే టేకప్ చేయలేదు. శ్రీశైలం ప్రాజెక్టు క్రింద నీటి మునక ప్రదేశం కనుక తక్షణం చర్య తీసుకుంటారా,

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—వేంకటేశ్వర రావు గారు నా వద్ద రిప్రెజెంటేషను ఇచ్చినట్లు గుర్తు లేదు. ఇంజనీరింగు డిపార్టుమెంటుకు ఇచ్చారట, దానిని నా వద్ద కూడా ఇస్తే పరిశీలన చేయడానికి ఏర్పాటు చేసాను.

శ్రీ సి. జంగారెడ్డి (శ్యాంపేట):—కొంత మంది వద్దంటున్నారు, కొంత మంది కావాలంటున్నారు అన్నారు.

శ్రీ కె. వేంకటేశ్వర రావు:—ఈ స్కీము విషయంలో ఎవరూ అభ్యంతరం చెప్పలేదు. అట్లా చెప్పటం నిజం కాదు.

శ్రీ సి. జంగారెడ్డి:—మీ టెక్నికల్ రిపోర్టు బట్టి చేస్తారా? వద్దనడం, కావాలనడం బట్టి చేస్తారా?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—టెక్నికల్ ఫీజిబిలిటి బట్టి పోతాం కాని వద్దన్నారని ఆపడం ఉండదు. ముఖ్యమంత్రి గారికి ఒక అర్జీ ఇచ్చారు. అది నాకు పంపారు. దీనిపై డిస్‌ప్యూట్ ఉందని చెప్పాను కాని అంత మాత్రం చేత డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ ఆగే ప్రశ్న లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజాబాలీ:—ఇందులో పాలసీ ఇన్‌వాల్వ్ అయినది. ఫారెస్టు ఉండే చోట భారత ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వరు, కట్టబడిన చోట బెనిఫిట్ రావడం లేదు. కట్టబోయే దానికి పర్మిషన్ లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేదు. కేంద్ర ప్రభుత్వం పర్మిట్ చేయాలి. ఫారెస్టు ఏరియాలో ట్రైబల్సును ఉద్ధరించే ఉద్దేశంతో కొన్ని కట్టారు. ఒక ఎకరం కూడా సాగుకు రాకుండా చాలా ఉన్నాయి. వాటి విషయంలో ఏమి శ్రద్ధ తీసుకుంటున్నారు?

శ్రీ నల్లపు రెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—కట్టిన వాటి విషయం ఎందుకు? చూద్దాం. ఇప్పుడు నేను చెప్పింది కట్టబోయే వాటి విషయం.

## Construction of 212 Minor Irrigation tanks with the Assistance of E.E.C.

50—

*472 Q.-Smt. K. Prabhavatamma.(Rajampet):-Will the Minister for Works be pleased to state:

(a) whether it is a fact that a sum of Rs. 82.5 crores assistance is being given by E.E.C. to A.P. Government to construct 212 Minor irrigation tanks;

(b) in which year this scheme was prepared and sent to E.E.C. (European Economic Community) for acceptance;

(c) the names of the 212 tanks be placed on the Table of the House; and

(d) whether this amount of 82.5 crores is given as loanor as free aid?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి :—

(ఎ, బి) 87,604 హెక్టార్ల భూమికి నీటిపారుదల సౌకర్యం కల్పించే ఏర్పాటు చేసేందుకు రూ. 82.21 అంచనా వ్యయం కాగల 205

చిన్నతరహా చెరువుల నిర్మాణం ప్రాజెక్టును ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహాయం పొందకోరుతూ కేంద్రప్రభుత్వానికి 1982 అక్టోబరులో సమర్పించారు. ఈ ప్రాజెక్టుకు ఐరోపా ఆర్థిక సంఘంవారి సహాయం కోరినట్లు కేంద్ర ప్రభుత్వం నుండి 1983 జనవరిలో తెలుసుకోవడమయింది.

(సి) 205 చిన్న తరహా నీటిపారుదల చెరువుల పేర్లు తెలియజేసే వివరణ సభాసమక్షంలో ఉంచడమయింది.

(డి) సహాయక నిబంధనలు కేంద్రప్రభుత్వం నుండి ఇంకా అందవలసి వున్నాయి.

STATEMENT SHOWING THE NAMES OF THE MINOR IRRIGATION SCHEMES PROPOSED TO BE TAKEN UP WITH THE EXTERNAL ASSISTANCE (E.E.C.)

| Sl. No. | Name of the District / Taluk | Name of the Scheme |
|---|---|---|
| (1) | (2) | (3) |
| 1. | WEST GODAVARI | |
| | Polavaram | 1. Formation of a Gangamma tank A/c local vagu Kamsali Kunta village. |
| | | 2. Formation of a tank across Gummadi gandi Kalva near Puliramudugudem village. |
| | | 3. Formation of a tank across Pacharlalotta Kalva near Pedrala village. H/O .L.N.D. Peta. |
| | | 4. Formation of a tank across Saakurubandala Calva near Udatapalli village. |
| | | 5. Formation of a tank across localvagu near Kandrikagudem village H/o Kannapuram. |
| | | 6. Formation of tank across Gedala Kalva near Korsavarigudem village (Budduru). |
| | Chintalapudi | 7. Construction of an anicut across Jalavagu near Kollivarigudem village. |
| | Eluru | 8. Formation of a tank across local vagu, near Ratnalakunta village H/o Rayannapalem. |
| | Kovvur | 9. Formation of a new tank across local vagu near Kondagudem village. |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 2. | KRISHNA | |
| | Nuzvid | 10. Formation of a new tank across Donavagu near Venkatapalem village |
| 3. | GUNTUR | |
| | Macherla | 11. Construction of an anicut acros Veeraswamygudi vagu near Gottis palli tank scheme. |
| | Guntur | 12. Construction of a tank across Thota vagu near Malapalli village H/o Enamadala. |
| | Palanadu | 13. Formation of a Reservoir A/c Naguler Patasannigandla village. |
| | Vinukonda | 14. Formation of a new tank across Kondaleruvagu near Marrivemula villlage. |
| 4. | EAST GODAVARI | |
| | Prathipadu | 15. Format'on of a Reservoir across hill stream near Latchireddypalem village. |
| | | 16. Formation of a reservoir across Latchibandakalva near Bowravanka villlage. |
| | Yellavaram | 17. Formation of a reservoir across hill stream near Gangavaram village. |
| | | 18. Formation of a rescrvoir across hill stream near Vemulova village. |
| | R. C. Varam | 19. Formation of a resservoir across Palakalva near Mulapadu village. |
| | | 20. Formation of a reservoir across hill stream near Burgubonda village. |
| | | 21. Formation of a reservoir across Gangigeddakalva near Gangampalem village. |
| | | 22. Construction of a tank across hill stream near Tallapalem village. |
| 5. | PRAKASAM | |
| | Podili | 23. Construction of an anicut across Podili Musi river and excavation of supply channel to feed the tanks of Chilamakarapalem. |
| | Darsi | 24. Formation of a new tank across Fajjaleru near Kalivollapalli village. |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 5. | PRAKASAM--Contd. Kanigiri | 25. Formation of a reservoir across Palem near Paletipalli village. |
| | | 26. Formation of a new tank across Tungavagu near ustamvaripalli village. |
| | | 27. Formation of a new tank across Odalakuntavagu near Cheerladinne village. |
| | | 28. Formation of a new tank across Aluguvagu near Immidicheruvu village. |
| | Giddalur | 29. Formation of a new tank across Edullavagu near Turumella village. |
| | | 30. Formation of a new tank across Addavagu near Konapally village. |
| | Markapur | 31. Formation of a reservoir across Teegaleru near Gantivaripally village. |
| 6. | SRIKAKULAM Amadalavalasa | 32. Formation of a reservoir across hill stream near vennelavalasa village. |
| | Palakonda | 33. Formation of a reservoir across Kumbidigedda near Kumbidi Ichapuram village. |
| | Kottura | 34. Formation of a reservoir across Lovagudagedda near Haddubangi village. |
| 7. | VISAKHAPATNAM Yellamanchili | 35. Formation of a reservoir across Sheshugedda near Peddapalli village. |
| | Bhimili | 36. Formation of a reservoir across Jagammagedda near Kusulavada village. |
| | Madugula | 37. Formation of a reservoir across Thacheru river near Thatiparti village. |
| | | 38. Construction of an anicut across Urkagedda Vontikompa village. |
| | | 39. Construction of an anicut across Urakagedda near Sankaram village. |
| | Paderu | 40. Construction of an anicut across Tabelugummigedda near Machipuram village. |
| | Chintapalli | 41. Construction of an anicut across Sankarapukalva near Jajupalem village. |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 7. | VISAKHAPATNAM—Contd. | |
| | Narsipatnam | 42. Formation of Reservoir across Kasimigedda near Kasimi village. |
| | | 43. Formation of a reservoir across Kamulagedda near Dharmavaram village. |
| | | 44. Formation of a new tank Palagedda near Rajupeta village. |
| | | 45. Construction of an anicut across Kamikagedda near Pathabalaram village. |
| | | 46. Formation of a reservoir across Verrigedda near Marripalem village. |
| 8. | VIJAYANAGARAM | |
| | Parvathipuram | 47. Construction of ananicut across Muradagedda to feed a new tank to be formed near Murada village. |
| | | 48. Formation of a reservoir across Varahalagedda near Chinnamariki village. |
| | | 49. Formation of a reservoir across Saradugudagedda near Saraduguda village |
| | | 50. Formation of a reservoir across Vankabadigedda near Battumugavalasa. |
| | Saluru | 51. Formation of a reservoir across Cherukupalligedda near Panasapaddi Konavalsa (V). |
| | Ranastalam | 52. Formation of a reservoir across Mallagedda near Marugedda village. |
| 9. | NELLORE | |
| | Kavali | 53. Formation of a new tank a/c local vagu near Veerareddipalem village. |
| | | 54. Formation of a new tank across local vagu near Gandireddipalem village. |
| | | 55. Formation of a new tank across Kandrigavagu near Brahmanapalli village. |

| (1) | (2) | (3) |
|---|---|---|
| | NELLORE-(Contd.) Kavali | 56. Formation of a new tank across localvagu near Kummarakonduru village. |
| | | 57. Formation of a new tank across Dakshinapuvagu near Krakutur. |
| | Atmakur | 58. Formation of a new tank across Beeraperu near Gudipadu village. |
| | | 59. Formation of a new tank across Pallalu vagu near Gowravaram and excavation of supply channel to feed Gowravaram and Chuttuguntapalli lands. |
| | | 60. Formation of a new tank across local vagu near Bukkapuram village. |
| | Rapur | 61. Formation of a new tank across local vagu near Linganapalem village. |
| | | 62. Formation of a new tank across Cheekattivagu near Vadlapudi village. |
| | | 63. Formation of a new tank across local vagu near Jogipalli (V). |
| | Udayagiri | 64. Formation of a new tank across local vagu near Ramachandrapuram village. |
| | | 65. Formation of a new tank across Kethamanneru near Kadirinaidupalli village. |
| | | 66. Construction of an anicut across Nerellavagu and excavation of a supply channel to feed new tank to be formed across localvagu near Rampally village. |
| | | 67. Construction of an anicut across Boggeru river an excavating a supply channel to feed the proposed new tank across Pallavagu n.ar Vengampally village. |
| | | 68. Formation of a new tank across Rankulamari vagu near Chilakapadu near Setty Samudram village. |
| | | 69. Construction of an anicut across Boggeru river and excavation of a supply channel to feed the tanks of Khadarpur, Kudirinetipalli tanks. |

| (1) | (2) | (3) |
|---|---|---|
| | NELLORE—(Contd.) | |
| | Udayagiri | 70. Formation of a new tank across local vagu near Bandakindapalli village. |
| | | 71. Formation of a new tank across Chebdupaya neat Yenepalli village. |
| | | 72. Formation of a new tank across Malabandavagu near Dekurapalli village. |
| | | 73. Formation of a new tank across Zuvuimanuvagu near Brahmeswaram. |
| | | 74. Formation of a new tank across Atlavagu near Turupurompidodla village. |
| | | 75. Formation of a new tank across Suddamala vagu near Appasamudram village. |
| | Sullurpet | 76. Formation of a new tank in S. No. 1 of Thippakandriga village. |
| | Podakalur | 77. Formation of a new tank across local vagu near Peddagopavaram village. |
| | Vinjamur | 78. Formation of a new tank across Gollavarikunta near Battinavaripalli(V). |
| 10. | CHITTOOR | |
| | Bangarupalyam | 79. Restoration of breached Vadiyala cheruvu of Edamavaripalli village H/o Mallekunta. |
| | | 80. Formation of a new tank Krishnasagaram near Madhavaram village. |
| | | 81. Restoration of breached Patrivani Cheru near Kompally village. |
| | Srikalahasti | 82. Formation of a reservoir across vagu near Adavaram village. |
| | Puttur | 83. Formation of a new tank across Vepakona vanka near Venkataramaraju, Kandriga village. |
| | Sathyaveedu | 84. Formation of a new tank across Aletikona vanka near Siddirajula Kandriga village. |
| | Chandragiri | 85. Formation of a new tank across Chintalakonda vanka near Geddanki village. |

| (1) | (2) | | (3) |
|---|---|---|---|
| 10. | CHITTOORE—(Contd.) | | |
| | Chandragiri | 86. | Formation of a new tank across Kanugulavanka near Bachinivanipally H/o Geddanki village. |
| | | 87. | Formation of a new tank across Kanugulavanka Ootalavanka near Voddupalli village. |
| | Yoyalpad | 88. | Formation of a new tank across Palem vanka near Mandamvaripalli H/o Nawabpet village. |
| | Chandragiri | 89. | Formation of a reservoir across Kanithimaduguvagu near Bheemavaram village. |
| | | 90. | Formation of a new tank across Paletikona vanka near Moravapalle village. |
| 11. | CUDDAPAH | | |
| | Badvel | 91. | Formation of a new reservoir across Gudivagu near Thandrasila vagu near Varikunta village. |
| | | 92. | Formation of a new tank across Vanka near Reddipalli village. |
| | | 93. | Formation of a new tank across Bakkaneru near Kondrajuapalli village. |
| | Siddout | 94. | Formation of a new tank across Uddimadugu vanka near Bakarampet village. |
| | Rayachoti | 95. | Formation of a new tank across Nutikona vanka near Edabapalli village. |
| | Rajampet | 96. | Formation of a tank across Bandirevu vanka near Nukanepally. |
| | | 97. | Formation of a new tank across Vegulapalligunta near Mallimadugu village. |
| | L. R. Palli | 98. | Formation of a new tank across Kondaraju vanka near Idulapaya village. |
| | Cuddapah | 99. | Formation of a new tank across Paya vanka Maddimadugu village. |
| | Pulivendla | 100. | Formation of a reservoir across Mangamarreru near Nallacheruvupally village. |

| (1) | (2) | | (3) |
|---|---|---|---|
| 11. | CUDDAPAH—(Contd.) | | |
| | Proddatur | 101. | Formation of tank a/c Vanka near Oblapuram village. |
| 12. | ADILABAD | | |
| | Asifabad | 102. | Formation of a tank across stream at Gunjara village. |
| | | 103. | Formation of a new tank across Parda H/o Dhanora village. |
| | | 104. | Reservoir across stream Mitapepri village. |
| | Sirpur | 105. | Formation of a tank across Vempalli vagu Chintaguda village. |
| | | 106. | Formation of a tank across Serapallivagu Karbena, H o Ranevelli(V) |
| | Boath | 107. | Formation of a new tank across local stream near Enkampalli, H o Patnapur village. |
| | Adilabad | 108. | New tank across Peddavagu near Nandigam village. |
| | | 109. | Formation of a reservoir across Yapalgudastream, Yapalaguda (V) |
| | | 110. | Formation of a new tank across Kothur stream Kothur village. |
| | Luxettipet | 111. | Reservoir across stream Sonapurnala village. |
| 13. | KARIMNAGAR | | |
| | Manthini | 112. | Formation of a new tank across Marrivagu, Bhatpally village. |
| | | 113. | Reservoir across branch of Peddavagu, Bommena project Posanipeta village. |
| | Metpally | 114. | Reservoir across Rangapur stream Mohanraopet vagu, Rangapur village. |
| | | 115. | Reservoir across Thallacheruvu Gumbirpur village. |
| | Karimnagar | 116. | Singarayya project Korella village. |
| | Sircilla | 117. | Reservoir across Nakkavagu Jillella village. |
| | | 118. | Proposed Thatipally vagu project Thatipally village. |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 14. | NIZAMABAD | |
| | Nizamabad | 119. Construction of a reservoir across Yornathvorry Gannaram (village) |
| | | 120. Construction of Chinnarao Talab Donkal village. |
| | | 121. Restoration of L.A.B. Tank Errakunta Indalwal village. |
| | Armoor | 122. Construction of Laxmapur reservoir across Rathoduvagu Choutpalli village. |
| | | 123. Construction of Kup Kanti Project Kupkanti village. |
| | | 124. Construction of Tank across Ethipothala vorrey Onnajipet village. |
| | Bheemgal | 125. Construction of a reservoir across Muthyalvagu Onnajipet village. |
| | Banswada | 126. Construction of reservoir across Siddapurvagu Paidmal village. |
| | | 127. Construction of Laxminagar Project Laxmapur village. |
| | | 128. Construction of reservoir across Gajalvagu Gandhari village. |
| | Yellareddy | 129. Restoration of L.B. Tank Chintaj cheru Boppajiwadi village. |
| | Domakonda | 130. Restoration of L. B. Tank Mysamma cheru Somiwarpet village. |
| 15. | MEDAK | |
| | Narayanakhed | 131. Proposed tank across local stream near Chapta (B) village. |
| | Zaheerabad | 132. Construction of tank across local stream near Yenkapalli village. |
| | | 133. Reservoir across Maikalvagu near Safwar village. |
| 16. | WARANGAL | |
| | Parkal | 134. Tank formation across Mangaloaivorry and Dunukudu vorrey near Bollamallaiah pally village. |
| | Mulug | 135. Restoration of Gudi Gunta Jangaharnagar village H/o Venkatapur |
| | | 136. Formation of tank across Vottivagu near Kachapur village. |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 16. | WARANGAL—(Contd.) | |
| | Mulug. | 137. Tank formation across Giajianlcunta Peddapur village. |
| | | 138. Tank formation across Stream near (Regulaacunta) Sarvapur village. |
| | | 139. Tank formation across streem Ka-nugu Vorrey Narlapur village. |
| | | 140. Tank formation across stream near Muthapur village. |
| | | 141. Construction of Pacca anicut across Moranchavagu near Dharmaraopet. |
| | E. Nagaram | 142. Restoration of Madugulacunta Eni-gala village. |
| | | 143. Tank formation across stream near Gajulagattucheru, Panchaythulapally village. |
| | | 144. Tank formation across stream near Chowledu village. |
| | | 145. Tank formation across stream near Notlagudem village. |
| | | 146. Tank formation across stream near Rajannapet village. |
| | | 147. Restoration of Usika cunta near Annaram village. |
| | | 148. Restoration of Juttiwani cunta near Gonepally village. |
| | | 149. Tank formation A/c sream near Dodla village. |
| | | 150. Tank formation a/c Gudivagu near Oorattam village. |
| | | 151. Tank formation A/c Radharapuvagu Damervai village. |
| | | 152. Tank formation across stream near Alligudem village. |
| | | 153. Tank formation across Thimmapur Thogu-Thimmapur village. |
| | | 154. Restoration of L. B. Pothanacheru Polaram village. |
| | Warangal | 155. Tank formation across stream near Kothagunta Srinagar H/o Mallampally (V) |

| (1) | (2) | | (3) |
|---|---|---|---|
| 16 | WARANGAL—(Contd.) | | |
| | Gudur | 156. | Reservoir a / c Munnoru River Penugodu village. |
| | | 157. | Tank formation A/c Gorrevagu near Mahadevunigudem village. |
| | Cherial | 158. | Anicut a/c stream near Gurujacunta Nala to feed Krishnavenamma tank Dommat village. |
| 17. | KHAMMAM | | |
| | Nugur | 159. | Tank formation A/c Cherripothulavagu Dosillapalli (V) |
| | Kothagudem | 160. | Tank formation A/c Tekulavagu Sunkaravari Bonjar village. |
| | | 161. | Tank formation A/c Padamativagu Ganugapad village. |
| | | 162. | Restoration of Chintalacheroo Ravikampad village. |
| | Yellandu | 163. | Tank formation across Buggavagu Padmapur village. |
| 18. | RANGAREDDY | | |
| | Vikarabad | 164. | Constructing Komsetpally Project Komsetpally village. |
| | | 165. | Constructing Ooracheru Haridaspally village. |
| | | 166. | Restoring L. B. Tank Pathacheruvu across Peerlavagu near Madgul Chitampally village. |
| | | 167. | Restoring L. B. Tank Mysammacunta Zaidpally village. |
| | | 168. | Formation of a new tank across Bavulawadka near Guttumukula (V) |
| | Tandur | 169. | Formation of reservoir across Kakarwanivagu Yalal village. |
| | | 170. | Formation of a new tank across Manthlapurvagu near Navalga (V) |
| | Pargi | 171. | Restoring L. B. Tank Raghavapur village. |
| | | 172. | Restoring L. B. Soodarammacheruvu Dongasunkapally village. |
| | | 173. | Formation of a new tank Baskatpally village. |
| | | 174. | Restoring L. B. Nadmicheroo Mujahidpur village. |

| (1) | (2) | | (3) |
|---|---|---|---|
| 18. | RANGA REDDY—(Contd.) | | |
| | Marapally | 175. | Formation of new tank across Sangamvagu near Arkatala village. |
| 19. | MAHABUBNAGAR | | |
| | Atmakur | 176. | Formation of a new tank across Ullivagu near Raikode |
| | Mahaboobnagar | 177. | Restoring L. B. Kothacheruvu Vepur village |
| | Shadnagar | 178. | Restoring L. B. Gollawanicunta Eklaskhanpet village. |
| | Achampet | 179. | Restoring L. B. Thallacheru Ummapur village. |
| | Kollapur | 180. | Restoring L. B. Burriah cunta Mahasamudram village. |
| 20. | NALGONDA | | |
| | Nalgonda | 181. | Formation of new tank across Peddavagu near Bangarigedda village. |
| | | 182. | Formation of a new tank Kodatkal village. |
| | Deverkonda | 183. | Restoring L. B. Tank Dever Cherla Elmalmanda village. |
| | | 184. | Formation of new tank across Pothulamadugnvagu near Keshrajpally village. |
| | | 185. | Formation of new tank across Neersalavagu Kothapally village. |
| | | 186. | Formation of reservoir across Pedda vagu Parvail village. |
| | Miryalaguda | 187. | Restoring L. B. Naikonicunta Chintalapalem village. |
| | | 188. | Restoring L. B. Venkatannacunta Chintalapalem village. |
| | Huzurnagar | 189. | Restoring L. B. Yerra cunta Peddaveedu village. |
| 21. | KURNOOL | | |
| | Atmakur | 190. | Formation of a new tank across Padmarajuvagu near Indreswaram village. |
| | Ariagadda | 191. | Formation of a new tank across chandravagu near Chinnabodanam village. |

| (1) | (2) | (3) |
|---|---|---|
| 21. | Kurnool—Contd. | |
| | Aluru | 192. Formation of a new M. I. tank a/c Vanka near Chinna Hothur. |
| | Dhone | 193. Formation of a new tank a/c Nanabhayamma vanka Munimadugu (V) |
| | | 194. Formation of a new tank A/c Utmalla vanka near Veldurthi village. |
| | Adoni | 195. Formation of a new tank Across Gundlamma vanka near Rangapuram |
| | Aluru | 196. Formation of a new tank across Gongi vanka near Naganahalli village. |
| 22. | ANANTHAPUR | |
| | Tadiparthi | 197. Formation of a new tank a/c Buggavagu near Bhogasamudram (V) |
| | | 198 Formation of a new tank A/c Vanka near Varadayapalli H/o Chukkalur village. |
| | Urvakonda | 199. Formation of a new tank A/c stream near Renumakulapalli village. |
| | Rayadurg | 200. Formation of a new tank near Madanapalli village. |
| | | 201. Formation of a new tank near Pulakunta village. |
| | | 202. Formation of a new tank near Veerapuram village. |
| | Kalyandurg | 203. Formation of a new tank near Pebbarahalli H/o Kodipalli (V). |
| | Kadiri | 204. Formation of a new tank A/c Vanka near Nigidi village. |
| | | 205. Formation of a new tank A/c Vanka near Muthukupally village. |

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:—వేదికపై పెట్టిన నివేదికలో చెరువులు కొన్ని ఇదివరకే వచ్చినట్లు ఉన్నాయి. నల్గొండ జిల్లాకు సంబంధించి నేను చెబుతున్నాను. ఇదివరకు చేసినవి మరల ప్రారంభించినట్లు చూపుతున్నారా? వచ్చే డబ్బు మధ్యలో మాయం చేయాలనా?

*శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—1982 ఆఖరున పంపిన ప్రతిపాదనలు. సాధ్యమైనంతవరకు క్రొత్త ప్రతిపాదనలు అనుకుంటాను. అటువంటివి ఎక్కడైనా ఉంటే నా దృష్టికి తీసుకురావచ్చును. తొందరగానే ఇది మంచి క్లియరెన్స్ వస్తుందనే నమ్మకంతో ఉన్నాము.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు:—ఇది చాలా ప్రధానమైనది. ఇదివరలో మైనరు ఇరిగేషను స్కీములకు ఇచ్చే డబ్బు చాలదంటే ఈ సంవత్సరం కొంచెం పెంచారు. అది కూడా నామకహా పెంచారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మంత్రిగారు ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ అధికారులతో మాట్లాడి వీలైనంత తొందరలో ఇటువంటి గ్రాంట్లు వచ్చేట్లు చేస్తే బాగుంటుంది. ఆ విధమైన ప్రయత్నం చేస్తారా?

*శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:- వెంకయ్య నాయుడుగారి నియోజకవర్గంలో ఉదయగిరి తాలూకాలో నాలుగు, వింజమూరు తాలూకాలో ఒకటి మొత్తం ఐదు ఉన్నాయి. ఇటీవలనే ఇటువంటి తరఫున డెవలప్‌మెంట్ అని కన్సల్టెంటు వచ్చి మన అధికారులతో చర్చించారు. తొందరగా క్లియరెన్స్ వస్తుందనే నమ్మకం ఉంది.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి:—ఇటువంటి సహాయం లభించడం సంతోషకరమైన విషయం. ఈ 205 స్కీములలో కరువు పీడిత ప్రాంతంనుంచి తక్కువ స్కీములు తీసుకున్నట్లు జాబితా వల్ల తెలుస్తుంది. డ్రౌట్ ఎఫెక్టెడ్ జిల్లా అయిన మహబూబ్‌నగర్ లో ఐదు మాత్రమే ఉన్నాయి. ఈ వర్క్స్ ఎంపిక చేసే ముందు ఎలాంటి ప్రమాణాలు వర్తింపచేసారు?

*శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—ఆ నాటి ప్రభుత్వం పంపారు. 1982 అక్టోబరులో పంపారు. క్రైటీరియా అంటూ ఏమీ లేదు అనుకుంటాను. మొత్తం మీద అన్ని జిల్లాలు, హైదరాబాదు సిటీ తప్ప, కవర్ అయినాయి. ఇది అందరూ తొందరగా రావాలని కోరుకునే స్కీము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:—మంత్రుల ఇండ్ల చుట్టూ ఉన్నాయి తీసుకున్నవి. కరవు విషయం చూడలేదు.

*శ్రీ నల్లపు రెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—ఆ నాటికి రెడీగా ఉన్నవి పంపారని నాకు అనిపిస్తుంది.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి:— ఈ 205 స్కీములు మనకు వెంటనే రావాలి. అవి ఏ జిల్లాలో వున్నా స్వాగతమివ్వటానికి సిద్ధముగా వున్నాం. దానిలో రెండో అభిప్రాయానికి ఆస్కారం లేదు. కరువుపీడిత ప్రాంతాలలో మేజర్ ఇరిగేషన్ స్కీములు అసలే లేవు. అలాంటిచోట మైనర్ ఇరిగేషన్ స్కీములకు ఎక్కువ ప్రాధాన్యమివ్వాలనే దృష్టి, ఆలోచన వుండాలి. దీనిలో సవరణ సాధ్యమైతే చేయాలి. లేకపోతే అలాంటి అవకాశము వచ్చినపుడు ఈ విధాన దృష్టి వుండాలని కోరుతున్నాను.

*శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి —భవిష్యత్తులో తప్పక జైపాల్ రెడ్డిగారు చెప్పిన సూచనను దృష్టిలో పెట్టుకొని చేయడం జరుగుతుంది

శ్రీ కె. వెంకటేశ్వరరావు:—అనాటి ప్రభుత్వం చేసినదానినే ఇప్పటి ప్రభుత్వం తుది నిర్ణయంగా భావిస్తున్నారా? దానిని ఈ ప్రభుత్వం మార్చటానికి అవకాశం లేదా?

*శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— ఇ. ?. సి. కి పోతోంది. ప్రస్తుతం మరల మార్చడమంటే జాప్యము అవుతుంది. భవిష్యత్తులో ఇంకొకసారి ప్రయత్నము చేద్దాము.

L. A. Q. Postpond from 12-8-1983.

5—

Breaches To Lower Bund of Krishna River In Krishna District.

*370 Q.—Sri K.P. Reddiah (Vuyyur):—Will the Minister for Works be pleased to state:

(a) whether it is a fact that many breaches and erosion are caused to the lower bund of the Krishna river near almost all the villages right from Valluru to Srikakulam in Krishna District;

(b) whether the Government will take immediate steps for providing revetment to the bund as a permanent remedial measure; and

(c) if not, the reasons therefor?

Sri Nallapureddy Srinivaslu Reddy:—

(a) No Sir. There are no breaches to the Krishna river lower bund i.e., left bank of Krishna Eastern Bank canal in the reach from Valluru village to Srikakulam village (i.e.,) from M. 14/7 to M.28/6 of Krishna Eastern Bank Canal. But the banks are eroded at certain places due to cattle tresspass at the village sites.

(b) The eroded portions of the bank at certain places have already been strengthened during 1982-83 and the balance protective works are proposed to be taken unifor the eroded banks during 1983-84 closure period. Providing revetment will be examined and works taken up in a phased manner depending on availability of funds.

(c) Does not arise.

శ్రీ కె.పి. రెడ్డయ్య:—(ఉయ్యూరు) వల్లూరునుంచి శ్రీకాకుళం వరకు గండ్లు పడలేదని మంత్రిగారు చెప్పారు. ప్రతి గ్రామములో దాదాపు 100 గజాలవరకు చొచ్చుకు పోయిన పరిస్థితి వుంది. కాటన్ దొర నిర్మించిన కాల్వపైన యింతవరకు మెయింటెనెన్స్ క్రింద ఒక్క నయాపైసా కూడా ఖర్చు పెట్టలేదు. గండ్లు పడితే పూడ్చడం కాక శాశ్వతప్రాతిపదికపైన ఏదైనా ఏర్పాటు చేయడం అవసరం. రివెట్‌మెంట్ కడుతున్నారు. గేదెలు దిగడము వల్ల అది పోతున్నది. అక్కడ బాగు చేయడమంటే రికరింగ్ ఎక్స్‌పెండిచర్ అవుతున్నది. అందువల్ల ఒక స్పెషల్ డిజైన్ ఏర్పాటుచేసి గ్రామాలలోకి చొచ్చుకుపోకుండా వుండేదానికి ఆలోచిస్తారా?

*శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—1982-83 లో రు. 69,460 లు ఖర్చు పెట్టి కల్వవారిపాలెం, మల్లిదేవరపల్లి, లింగంపల్లి శ్రీకాకుళం గ్రామాలదగ్గ ఇరిగేషన్ అయిన బండ్స్‌ని బాగుచేయడం జరిగింది. 1983-84 లో వల్లూరు దగ్గ 30 వేలు వల్లూరు దగ్గర యింకొక చోట 46,000 తరువాత రు 50,8[illegible]0 కురువిందవ దగ్గర మొత్తము లక్ష 26 వేలు ఖర్చు పెట్టి ఇరిగేషన్ అయిన దగ్గర బాగు చేయ టానికి నిర్ణయించడం జరిగింది మే 1984 నాటికి పూర్తి అవుతుంది. ఫీల్డ్ వారి గిరివెట్ మెంటు చేయడానికి ఆలోచన వుంది. వారు మంచి సలహా యిచ్చారు తప్పక దాని విషయంలో శ్రద్ధ తీసుకొంటాము.

## Short Notice Questions And Answers

### Renewal Of Licence Of Tyre Factory at Mangalagiri.

50—A

S. N. Q. No. 2579—T : Kumari K. Prasuna (Sanathanagar):- Will the Chief Minister be pleased to state:

a) Whether it is a fact that the licence of tyres factory a Mangalagiri is being lapsed due to the negligence of previous Stat Government.

b) Whether the present Government sought for renewal of th licence; and

c) if so, what is the latest position?

శ్రీ యన్. టి. రామారావు:—

(ఎ,బి) ఆటో మొబైలు టైర్లు, ట్యూబులు తయారు చేయడానికి గాన ఆంధ్రప్రదేశ ఆటో మొబైల్ టైర్లు, ట్యూబుల లిమిటెడ్ 28-7-75 పారిశ్రామిక లైసెన్సు పొందింది. ఈ లైసెన్సు చెల్లుబడి 28-7-83 ముగిసింది. ఈ లైసెన్సు ముగిసే తేదీకి చాలా ముందుగానే దీనిని నవీకరించవలసిందిగా భారత ప్రభుత్వా నికి వ్రాయటం జరిగింది.

(సి) ఈ విషయం భారత ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

కుమారి కె. ప్రసూన:—ప్రతి 3 సంవత్సరాలకొకసారి ఈ పారిశ్రామిక లైసెన్స్ రెన్యూవల్ చేసూ ఇప్పుడు చేయకపోవటానికి కారణము కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాల వల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఈ టైర్ల ప్రాజెక్టును యివ్వటాని కేంద్రప్రభుత్వం అంత సముఖత చూపడము లేదంటూన్నారు. అది నిజమా! ఈ టైర్లకు గిరాకీ తగ్గడం వల్ల యితర రాష్ట్రాలలో వున్న టైర్ల, ఫ్యాక్టరీలకు నష్టము వస్తుందనే ఉద్దేశ్యముతో వారి టైర్ల ఫ్యాక్టరీల క్షేమము దృష్ట్యా మన రాష్ట్రానికి యిచ్చిన వాగ్దానానికి భిన్నముగా దీని నిర్మాణమునకు, లైసెన్స్ రెన్యూ వల్‌కి అలస్యము చేస్తున్నదంటున్నారు అది ఎంతవరకు నిజము?

శ్రీ ఎన్.టి.రామారావు:— 28 జులై నాటికి అంతకుముందున్న లైసెన్స్‌ని రెన్యూ చేయాలని కేంద్రప్రభుత్వానికి పంపడం జరిగింది. కేంద్రము ఇటువంటివి ఏమైనా మనస్సులో ఉద్దేశ్యాలు పెట్టుకొని రాష్ట్రాభివృద్ధిని కుంటుపరుస్తారని నేను భావించడములేదు. ఒక అనుకూలమైన సమాధానము కేంద్రమునుంచి అందుతుందని భావిస్తున్నాను.

శ్రీ ఎన్.రాఘవరెడ్డి :— ఈ మంగళగిరి మైర్ల ఫాక్టరీని భారతదేశములో పుట్టి అమెరికా పౌరసత్వము వున్న నాన్ రెసిడెంట్ ఇండియన్‌కి 69 శాతము వాటా యిస్తున్నట్లుగా పత్రికలలో వచ్చింది. అది వాస్తవమా? ప్రభుత్వ రంగములో పెట్టే ఈ ఫ్యాక్టరీని నాన్ రెసిడెంట్ ఇండియన్‌కి యివ్వడానికి గల కారణమేమిటి?

శ్రీ ఎన్.టి.రామారావు:—(ఈ మైర్ల ఫ్యాక్టరి 1970 లో అనుమతి పత్రము సంపాదించినది. ఆదిలో తయారుచేద్దామనుకొన్న నమూనా వేరు. అప్పుడు ఎ.పి. పారిశ్రామిక సంస్థ 23.06 శాతం, ఎ.పి. రోడ్ ట్రాన్సుపోర్టు సంస్థ 26.06 శాతం, శ్రీ ఎ.పి.రెడ్డి 0.01 శాతముతో ప్రారంభించాడు. వరల్డ్ బ్యాంక్, ఇతర ఆర్థిక సంస్థలను ఆర్థిక సహాయంకోసము అర్థించినప్పుడు 4 లక్షల మైర్లు ఉత్పత్తి చేస్తే గిట్టుబటు కాదు, 10 లక్షల వరకు దాని ఉత్పత్తిని పెంచాలని సూచించినప్పుడు దాని పెట్టుబడి ఎక్కువ చేయవలసిన అవసరం కల్గినది. అప్పుడు రెడ్డిగారికి వుండడానికి యిష్టము లేక పోవడం జరిగింది. మూతపడిన ప్రాజక్టు విషయంలో తిరిగి యిప్పుడు ఒక విధమైన అవగాహనకు రావడం జరిగింది. అమెరికాలో వున్న నాన్ రెసిడెంట్ శ్యాంవర్మ అనే ఆయన యిక్కడకు వచ్చి మైర్ల ఫ్యాక్టరీ పెడతామని చెప్పడముతో, అక్కడ వారి వలుకుబడి, నిపుణత బాగావున్నవి, వారికి తగిన సహాయము యివ్వవచ్చునని అక్కడకు వెళ్ళివచ్చిన బృందము చెప్పిన మీదట అగ్రిమెంట్ పైన సంతకం చేయడంజరిగింది. అమెరికానుంచి 644 లక్షలు ఆయనే తీసుకువస్తామన్నారు. ఎ.పి. పారిశ్రామికాభివృద్ధి సంస్థ 26 శాతం, 323 లక్షల పెట్టుబడి వుంది. శాంక్రాన్ కంపెనీ శ్రీ శ్యాంవర్మ 69 శాతం అంటే 748 లక్షలు పెట్టుబడి పెడుతున్నారు. ప్రజల నుండి వసూలుచేసేది 15 శాతం ఆ పెట్టుబడి రు. 190 లక్షలు వుంది. మొత్తము రు. 18 కోట్ల 5 లక్షలతో ఈ ప్రాజక్టు నిర్మించటానికి ఏర్పాటు జరిగింది.)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ఈ ఫ్యాక్టరీకి కావలసిన పెట్టుబడి రు. 5 కోట్లు భరించే స్థితిలో ఈ ప్రభుత్వము లేదా? లేక ఆంధ్రప్రదేశ్‌లోనే ఎవ్వరూ లేరా? విదేశీయులకు ఎందుకు ఎక్కువ వాటా యివ్వాలి?

శ్రీ ఎన్. టి. రామారావు:—ఆయన స్వదేశీయులైన విదేశీయుడు. ఇక్కడ నుండే వెళ్లారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—అక్కడ పౌరసత్వం పొందిన తరువాత స్వదేశీయుడు ఎలా అవుతారు?

శ్రీ ఎన్. టి. రామారావు:—ఎక్కడ పౌరసత్వం పొందినా భారతీయుడే నాన్ రెసిడెన్షియల్ ఇండియన్, మనవారెవరూ ఈ టైర్ ఫ్యాక్టరిని నిర్వహిస్తామని ముందుకు రాలేదు పరిశ్రమ పరిశ్రమగానే. ప్రణాళిక ప్రణాళికగానే వుండిపోయాయి. దీనికి ఒక రూపం తేవాలి. నాన్ రెసిడెన్షియల్ గా వున్న భారతీయుడు, శక్తి సామర్ధ్యాలు వున్న వ్యక్తి ఆర్థికంగా శక్తి వున్న వ్యక్తి అని గాను. మాకు నమ్మకం కలిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—మన పెట్టుబడి మీద ఆయన పెత్తనం ఏమిటండీ? 51 పర్సెంటు వారికి ఇవ్వడం ఏమిటి? ప్రభుత్వం తన ఆధిపత్యం కోల్పోవడం ఏమి సమంజసం? ఆధిపత్యం వారికి అప్పగించి మనం దాసులుగా వ్యవహరించే పద్ధతి ఏమి బాగుంటుంది?

శ్రీ ఎన్. టి. రామారావు:— నేను ఇదివరకే మనవి చేశాను. బ్యాంకింగ్ వ్యవస్థలో 10 లక్షల షేర్లకు తక్కువ చేస్తే అది వయబుల్ గా వుండదని, మేము రుణాలు ఇవ్వము అని చెప్పగా ఇతర వ్యవస్థ నుండి రావలసింది అమెరికా నుండి తెచ్చుకొంటాను అని ఆయన చెప్పారు. ప్రజలు జారీ చేసే వాటా 15 పర్సెంటు, ప్రభుత్వం సంస్థలలో 26 పర్సెంటు వుంది. ప్రభుత్వానికి నష్టం లేదు అని మనవి చేస్తున్నాను.

Sri A. Madan Mohan:—Sir We have been hearing about the Mangalagiri Tyres Factory not only in this regieme but evan during our regime also. Unfortunately we were rather concerned with some problem or the other and we could not really go ahead. In fact, recently I have seen my Courter-part (I think I had made a mention on earlier occasion) in the Legislative Council Sri K. Rosaiah speaking to Mr. N, D. Tiwari for extension of Licence Time. We are equally concerned about it. What is surprising to us is how can the Government loose its own monopoly over it and trying to pass it on and giving to somebody who is an outsider? He might have been once upon atime a citizen of his country but to-day he hs taken the citizenship elsewhere. Is there any extraneous circumstances or factors that have motivated this Government to get tempted and give it to the outsider than putting under its own control?

శ్రీ ఎన్. టి. రామారావు:—పారిశ్రామిక సిద్ధాంతాలలో ప్రభుత్వం తీసుకున్న విషయం ముందు మన రాష్ట్రీయులు, వారు వుంటే వారికి ప్రాధాన్యత ఇవ్వాలి. వారు లేకపోతే తరువాత మన దేశీయులకు ప్రాధాన్యత ఇవ్వాలి. వారూ లేనప్పుడు అంతరాతీయంగా వున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలి. అప్పటి నుండి ఇప్పటివరకూ ఆ ఫ్యాక్టరి ప్రణాళికా రూపంలోనే వుందనీ, ఏ విధమైన రూపకల్పనా జరగలేదని అందరికీ తెలుసు. మన వారు ఎవరూ ముందుకు రానప్పుడు వారు ధైర్యంగా ముందుకు వచ్చి ఈ పరిశ్రమను నేను నిర్వహిస్తాను అని అన్నప్పుడు ప్రభుత్వం వారి విన్నపమును వినకపోతే ఏవిధంగా మనం

పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతామనే ఆలోచించాము. ఏవిధంగానైనా సరే ఆసంస్థను రూపొందించాలి అన్న ఉద్దేశ్యంతో విదేశంలో వున్న మన భారతీయుడికి ప్రాధాన్యం ఇవ్వడం మంచిదనే భావంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

Sri A. Madan Mohan:—Sir, has the Government taken pains to advertise in the news paper calling for the investors withtin the country?

శ్రీ ఎన్. టి. రామారావు:— మంగళగిరి టైర్ల ఫ్యాక్టరి గురించి అందరకూ తెలుసు. మాకు ఈ ఫ్యాక్టరి కావాలి అని మన రాష్ట్రంవారికే కాకుండా మొత్తం దేశానికే తెలిసే విధంగా ఎంత ఉద్యమం, ఎన్ని సత్యాగ్రహాలూ జరిగాయో అందరకూ తెలుసు. అయినా ఎవరూ ముందుకు రాలేదు. మన అభీష్టాలకు అనుగుణంగా రూపొందించాలన్న ఉద్దేశ్యంతో ఈ నిర్ణయం చేయడం జరిగింది.

శ్రీ ఎ. మదన్ మోహన్:—అందరకూ తెలుసునన్నది విషయం వేరు. ప్రభుత్వం ఎడ్వర్టైజ్‌మెంట్ ద్వారా కానీ, ఇంకో పద్ధతి ద్వారా కానీ అప్లికేషన్స్ కాల్‌ఫర్ చేసిందా? ఎవరైనా ముందుకు రావడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నం ఏమిటి? దీనిపై చాలా అపోహలు వున్నాయి. అమెరికాకు అమ్మేశారన్న అపోహలు వున్నాయి. ఇటువంటి అపోహలను నివారణ చేయటానికి ఈ ప్రభుత్వం చేసిన ప్రయత్నం ఏమిటి? చేయకపోతే ఎందుకు విఫలం అయింది?

శ్రీ ఎన్. టి. రామారావు:—ఈ సమస్య ఈనాటిది కాదు. పది పన్నెండు సంవత్సరాల క్రితం ఉత్పత్తి అయినటువంటిది. అప్పటి నుండి దీనిని నిర్వహిస్తామని ఎవరూ ముందుకు రాలేదు. వచ్చిన ఎ. వి. రెడ్డిగారు కూడా వదలి వెళ్లిపోయారు. ఏవిధంగా దీనికి రూపకల్పన చేయాలి అన్న ఆలోచనలో వున్న, ప్రభుత్వం వద్దకు వారే ముందుకు వచ్చి నేను డబ్బు పెడతాను అని హామీ ఇవ్వడం ఏ. పి. ఐ. డి. సి. 26 పర్సెంటు వాటా వుండటం, 15 పర్సెంటు ప్రజల మూలధనం వుండటం వల్ల మామూలు పరిస్థితికి భిన్నంగా వుండదనే భావంతో దానిని ఆమోదించడం జరిగింది. మేము ప్రత్యేకంగా ఎవరిని ఇన్వైట్ చేయలేదు. వారు ముందుకు వచ్చారు.

శ్రీ ఎ. మదన్ మోహన్:—వారు రాకముందు వారిని పిలవక ముందు భారతదేశంలోని, ఆంధ్రప్రదేశ్‌లోని పెద్దలను పిలిచి, వారు కాదంటే, వారు నిరాకరిస్తే వీరికి ఇస్తే అది వేరే విషయం. ఏమైనా అధ్యక్షా, ఇది చాలా ముఖ్య విషయం కనుక దీనిపై మీరు అరగంట చర్చకు అనుమతించవలసిందిగా కోరుతున్నాను.

## Beating Of Executive Officer Of Kanala Panchayathi By Panchayat Officer. Adilabad District.

50-B--

S. N. Q No. 2580-K— Sri G. Mallesh (Asifabad) :—Will the Minister for Panchayat Raj be pleased to State:

(a) whether it is a fact that the District Panchayat officer of Adilabad district beat the Executive Officer of Kannala Panchayathi

(b) If so, whether public have become perturbed thereon and

(c) if so action taken by the Governament thereon;

పంచాయితీ రాజ్ శాఖ మంత్రి శ్రీ కె. రామచంద్రరావు:—(ఎ) లేదండి.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జి. మల్లేష్ :—అదిలాబాద్ జిల్లా పంచాయితి ఆఫీసర్ మీద అనేకమైన ఆరోపణలు వున్నాయి. మన అసెంబ్లి సమావేశాలకు రెండు రోజుల ముందు కన్నాల పంచాయితి కార్యనిర్వాహక అధికారిని కొట్టిన మాట వాస్తవం, మంత్రిగారికి సరైన రిపోర్టు రాలేదు. అక్కడ వుండే పంచాయితి సిబ్బంది, ఆ ఆఫీసుకు పని మీద వచ్చిన ప్రజలు అంతా చూశారు. మా కార్యకర్త జోక్యం కల్పించుకుని వారిని విడిపించడం జరిగింది. అతనిపై చాలా ఆరోపణలు వున్నాయి. అతనికి ట్రాన్స్‌ఫర్ ఆర్డర్స్ కూడ ఇక్కడ నుండి వెల్లాయి కాని జిల్లా కలెక్టరు రిలీవ్ చేయడం లేదు. దీనిపై మంత్రిగారు ఏమి చెబుతారు?

శ్రీ కె. రామచంద్రారావు :—డి.పి.వొ. కన్నాల గ్రామ పంచాయితికి వెల్లిన మాట వాస్తవమే కాని ఘర్షణ పడినట్లు నిన్న నేను కలెక్టరుతో మాట్లాడినప్పుడు కూడ చెప్పలేదు. సబ్ కలెక్టరు చేత విచారణ చేయించి రిపోర్టు పంపుతాను అని చెప్పారు. ట్రాన్స్‌ఫర్ చేసినమాట వాస్తవమే. రిలీవ్ చేయాలని చెప్పటం జరిగింది. తర్వాలో రిలీవ్ చేయడం జరుగుతుంది.

మిస్టర్ స్పీకర్ :—క్వశ్చన్స్ ఆర్ ఓవర్.

## Announcement.

Mr. Speaker: I am to announce to the House that all papers that Were to have been placed on the Tabe the agenda for 18-8-1983 are deemed to have been placed on the Table of the House.

(See Appendix of the Proceeding dated 18-8-1983)

## MATTERS UNDER RULE 329

re : Attack on R. T. C. bus in Kurnool by armed gangs killing three persons on 11-8-1983.

శ్రీ ఎన్. టి. రామారావు :—అధ్యక్షా, చెంచు ఎర్రగుడి అనే గ్రామం కృష్ణగిరి పోలీసుస్టేషన్ పరిధిలో వుంది ఈ గ్రామానికి చెందిన సర్వ శ్రీ ఇ. పెద్ద మద్దయ్య, వి. వెంకటరెడ్డి గారల మధ్య చాలా కాలముగా వైషమ్యాలు కొనసాగుతున్నాయి. చెంచు ఎర్రగుడి ఎరుకల చెరువు గ్రామ నివాసులు వెంకటరెడ్డి వర్గానికి చెందినవారు అయిన కురువ సంగెళ్ల దొడ్డ శేటి మరి 14 మందికలసి ద్రోణాచలంలోని జ్యుడిషియల్ ఫస్టు క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుకు హాజరు అయినారు. కోర్టునుండి వారు తమ గ్రామాలకు ఆర్.టి.సి. బస్సులో బయలుదేరినారు. ఇద్దరు పోలీసు కానస్టేబుల్సు కూడ ఆబస్సును రక్షిస్తు ఆ బస్సులోనే బయలుదేరారు. మద్దయ్య కుమారుడు కరణం ప్రకాశ్ మరి కొంత మంది బస్సులోని తమ ప్రత్యర్థి వర్గం మీద దాడి జరప దలచి రోడ్డుకు అడ్డంగా ఎద్దుల బండిని పెద్ద పెద్ద రాతి బతడలను వుంచారు. పోలీసు కానిస్టేబుల్సు రోడ్డు మీద వున్న అండంకులను చూశారు. బస్సుదిగివాటిని తొలగించవలసినదిగా వారి గుంపులను హెచ్చరించారు కాని పోలీసుల హెచ్చరికను వారు ఖాతారు చేయలేదు. అందువల్ల కానిస్టేబుల్సు గాలిలో 4 రౌండ్లు కాల్పులు జరిపారు. గుంపు ముందుకు వురికి బస్సు మీదకు పరిగెత్తారు. మద్దులేటి మరి 14 మంది కలసి తమ ప్రాణాలకు ముప్పు వాటిల్లిందని భయపడి బస్సు దిగి పరుగెత్త ప్రారంభించారు. వారిని ప్రకాశ్ అయన మనుష్యులు 39 మంది కలసి ఒక కిలో మీటరు వరకు వెంబడించారు. మద్దులేటి కురువ చిన్నరాముడు, జమాన్‌సాహెబ్ ఇంకా అయిదుగురిని పట్టుకొని యిష్టం వచ్చినట్లు గొడ్డండ్లతో కర్రలతోకొట్టారు. మద్దులేటి కె. చిన్నరాముడు అక్కడికక్కడే మరణించాడు. జమాల్‌సాహెబ్ మాత్రం 11–8–83 వ తేదీన పులయం ద్రోణాచలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చనిపోయాడు, గాయపడిన మిగతా అయిదుగురిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు, వారు క్రమంగా కోలుకుంటున్నారు. కృష్ణగిరి పోలీసువారు యీ సంఘటనను ఐ, పి, సి 147,148,324,326 307,302,109, సెక్షన్ల క్రింద నేరాలకుగాను క్రైం నెంబరు 13 నుండి 15/83గా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితులు అయిన శ్రీనివాసులు మిగతా 19 మందిని 16–8–83 నాడు అరెస్టు చేసి రిమైండ్‌కు పంపించారు. మిగతా 20 మంది నిందితులను పట్టుకోడానికి చర్యలు తీసుకుంటున్నారు. శాంతిభద్రతలు నెలకొల్పడానికి వీలుగా చెంచుఎర్రగుడి, ఎరుకల చెరువు గ్రామాలలో సాయుధ పోలీసు గస్తీని ఏర్పాటు చేశారు. పరారీలో వున్న నిందితులను పట్టు కోడానికి ఫాక్ట్స్ అండ్ జోన్స్ సర్కిల్ యిన్‌స్పెక్టరు ఆధ్వర్యములో ఒక ప్రత్యేక బృందాన్ని నియమించారు. గ్రామములో ప్రశాంతతా నెలకొని వుంది. పరిస్థితిని జాగత్తగా గమనిస్తున్నారు. పోలీసు కానిస్టేబుల్స్ శ్రీ మహమ్మద్, కృష్ణరాజులను తుపాకులు సరిగా వుపయోగించలేకపోయారనే కారణముతో సస్పెండు చేశారు. ఈ సంఘటన గురించి కర్నూలు సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు విచారణ జరుపవలసినదిగా జిల్లా కలక్టరు ఆదేశించారు. ఆ నివేదిక యింకా అందవలసి వుంది. 5-00 p.m.

శ్రీ ఎస్ రాఘవరెడ్డి:—ఇక్కడ గమనించవలసిన అంశం ఏమంటే, ఏదో జరిగిన సంఘటన గురించి ముఖ్యమంత్రిగారు చదువాలనే కోరికతో కాదు మేము యిది పెట్టింది. వారు ఎవరు ఏమిటీ అనే నిమిత్తం లేకుండా ఇది పెట్టడం జరిగింది. ఎందుకంటే పట్టపగలు బస్సులో పోతూ వుంటే అది కూడా పోలీసులు కోర్టుకు తీసుకుపోతూ వుంటే హత్య చేయబడడం అనేది అంటే యిక రక్షణ అనే సమస్య ఎక్కడ ఉత్పన్నం అవుతుంది, శాంతి భద్రతలు అనేవి ఎలా వుంటాయి? వారు చెప్పినదాని ప్రకారం వురిమి వురిమి పూరమంగళం మీద పడ్డట్లు యిద్దరు కానిస్టేబుల్స్‌ను సస్పెండు చేశాను తుపాకులు సరిగా వాడలేదని. అక్కడ రెండు గ్రూపులమధ్య ఘర్షణ వున్న దృష్ట్యా వారు కోర్టుకు పోయినప్పుడు ఎంత బందోబస్తు వుండాలి, ఏమి చర్య తీసుకోవాలనేది అక్కడ ఆఫీసరుకు ఏమి బాధ్యత లేదా? కేవలం యిద్దరు కానిస్టేబుల్సును యిచ్చి పంపితే తే కానిస్టెబుల్సు విషయం మిగతా చోట చూడండి, టంగుటూరులో గాని మిగతా చోట్లగాని రైతులు ప్రదర్శనలు చేస్తే సూటిగా పెట్టి కాలుస్తారు. యిక్కడేమో గాలిలో కాల్చారు. వారు మాత్రం వీరిని చంపివేయడం జరిగింది. ఇటువంటి పరిస్థితులలో వారి కొల్యూజన్ వుందనుకోవాలా లేదా? దాని సారాంశం ఏమిటి? ఈ విషయాన్ని మెజిస్టీరియల్ ఎంక్వయిరికి పంపించామన్నారు, ఆ ఆర్.డి.ఒ. ను పెట్టుకుంటే ఆపని కూడా అయిపోతుంది. ఎంక్వయిరి వుండదు, రిపోర్టు వుండదు. కనీసం ఒక బాధ్యత గల అధికారి చేత మొత్తం దర్యాప్తు చేయించండి. లేకపోతే జుడిషియల్ ఎంక్వరి చేయించండి. ఎందుకంటే అక్కడి అధికారుల బాధ్యత వుంది. కేవలం యిద్దరు కానిస్టేబుల్స్ రెస్పాన్సిబులిటి కాదు. అంతవరకున్న ఘర్షణ భావాన్ని బట్టి వారిని కోర్టుకు తీసుకుపోతున్నప్పుడు రిజర్వు పోలీసుతో తగినంత బంధోబస్తు పెట్టకుండా యిద్దరు కానిస్టేబుల్స్ పోవడంఏమిటి? బస్సును ఆపి మధ్యలో ముగ్గురిని చంపే పరిస్థితి రావడం ఏమిటి? ప్రభుత్వం ఎక్కడ వుంది? ఇది అడవా? మధ్య యుగాలనాటి పరిస్థితి ఎందుకురావడం అనేది ముఖ్యమంత్రి గారి దృష్టికి తెస్తున్నాను. ఆ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని యికముందు యిలాంటివి జరగకుండా కర్బ చేయాలంటే జరిగినదానికి కారకులైన వారిని శిక్షించాలి. లేకపోతే ఇటువంటివి ముందు ఆగవు. దానితో ఎవరికైన తేలిక భావం ఏర్పడుతుంది. బస్సులోనే కాదు ఎక్కడైన చంపివేయవచ్చు. చంపిన తరువాత ఒక కేసు వస్తే యీసెక్షను క్రింద నమోద్ చేశామంటే ఆ నమోదు చేయడం, రిజిస్టరు చేయడమే మనకు కనబడును. కేసు ఆఖరి దశకు వచ్చే సరికి దాని జాగలా అది పోతుంది. ఇటువంటి పరిస్థితులను గమనించి కఠినంగా యాక్షను తీసుకునేట్లు చూడండి. దానికి బాధ్యులైన అధికారుల మీద కూడ చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ వెంకయ్యనాయుడు:— పోలీసువారు యిద్దరు వచ్చారు గదా, ఆ మహానుభావులు ఏమి చేస్తున్నారు ఆ సమయములో. వారు యీ సంఘటనను అంత పరిశీలించిన తరువాత వెళ్లి పోలీసు స్టేషనులో రిపోర్టు యిచ్చారా? ఆ

స్టైములో వారు చేయవలసిన డ్యూటి ఏమి చేస్తున్నారు? వారి తుపాకుల్లో తూటాలు లేవా? మనుష్యులను చంపివేస్తువుంటే గాలిలో కాలవడంయిదేమైనా కొత్త పద్ధతా? జనం వూరేగింపు చేస్తే గాలిలో కాల్చకుండా జనం మీద కాలుస్తారు, చంపి వేస్తూవుంటే గాలిలో కాలుస్తారు. యిదేమి పద్ధతి వారినిసస్పెండు చేశారు ప్రాథమికంగా మంచి పని చేశారు. ముగ్గురు చని పోయిన తరువాత సస్పెండు చేయక పోతే ఏమి చేస్తారు? కాని అసెంబ్లీ అయి పోయిన తరువాత వారిని రీయిన్‌స్టేటు చేస్తారు. పోలీసు డిపార్టుమెంటు ఎడాప్టు చేసేది లేక యిదొక టెక్నిక్. అసలు ఎస్కార్ట్ యిద్దరు సరిపోతారా? అంత కంటే ఎక్కువ యివ్వవలసి వుండెను. వారి అధికారి ఎవరు? వారి బాధ్యత ఎంత వరకు వుంది. విల్‌ఫుల్‌గా బిహేవ్ చేశారా లేదా అనే విషయం సమగ్రంగా దర్యాప్తు చేయించాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఫాక్షనల్ ఓరి యంటెడ్ గ్రామాల్లో పోలీసు బంధోబస్తు పెట్టామన్నారు, వారు చాలా విజిలెంటుగా పని చేయవలసిన అవసరం వుంది. ప్రభుత్వం మారింది అనే విషయం వారికికూడా తెలిసేటట్లు మీరు ప్రవర్తించండి అని మీ ద్వారా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— ప్రత్యేకంగా ఫాక్షన్‌రిడ్జన్ గ్రామాల్లో రాయలసీమ జిల్లాలో ప్రతి రోజు ఏదైనా ఒక ఘాతుకం చేస్తున్న దౌర్జన్యపూరిత దుర్ఘటనకు గురి కావడం హత్య జరగడం, యీ విషయం వార్తలకు ఎక్కడం చాలా శోచనీయమైనటువంటి విషయం. ఇది నిరంతరం కొనసాగుతూ వుంటే మనం నిర్లక్ష్యం చేసినట్లు ప్రవర్తించడం సమంజసం కాదు. ప్రభుత్వం తమ విద్యుక్త ధర్మాన్ని విస్మరించినట్లు కనబడుతూన్నది. ఈ ప్రత్యేక వ్యవహారాన్ని దృష్టిలో పెట్టుకొని కాదు చెప్పేది. ఇటీవలి కాలములో బస్సులో ప్రయాణం చేస్తున్నటువంటి ప్రయాణీకులను దోపిడీలు చేయడం. కక్షలు సాధించుకోడానికి హోటళ్లలో బస చేసినవారిని పొడిచి చంపడం చూస్తున్నాము. మరి లేటెస్ట్‌గా అందిన ఈ వార్తవల్ల చాలా భయానక పరిణామాలు ఏర్పడుతున్నాయి. మనిషి చనిపోయిన తరువాత చికిత్స చేసే ప్రయత్నం చేస్తే అది సమంజసము కాదు. ప్రివెంటివ్ యాక్షను ఏమి తీసుకుంటున్నారు? పోలీసు డిపార్టుమెంటు యింత వుదాసీన వైఖరి అవలంభించకుండా అమిషనరీని మీరు యాక్టివేట్ చేసి ఎఫెక్టివ్‌గా పని చేయడానికి తగిన చర్య ఏ పద్ధతిలో తీసుకోబోతున్నారో దయ చేసి సెలవిస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. టి. రామారావు:—అధ్యక్షా, వారికి యిద్దరుపోలీసులను ఎస్కార్టు గా ఇవ్వడం జరిగింది వారి దగ్గర తుపాకులు ఉన్నాయి, తూటాలు ఉన్నాయి. ఆ పోలీసులిద్దరూ తమ విధులను సరిగా నిర్వహించలేదు. దుండగులు కారు మీదికి వచ్చినప్పుడు ఆయుధాలు ఏవిధంగా ఉపయోగించాలో వారికి తెలియక పోవడంవల్ల వారిని సస్పెండు చేయడం జరిగింది. అది గ్రామ కక్షలవల్ల జరిగిందని తెలిసింది. ఆ విషయంలో విచారణ జరుగుతున్నది కనుక ఆ విచారణ

ఫలితం చూసిన తరువాత ఏవిధమైన చర్యలు తీసుకోవాలి, ఇద్దరు పోలీసులు సరిపోతారా, లేక ఇంకా ఎక్కువ మంది కావాలా అనే విషయం గుర్తిస్తామని మనవిచేస్తున్నాను.

**re : Delay in Finalisation of Admissions of S.T.'S C. and B.C. Students in Hostels.**

శ్రీ ఎమ్. ఓంకార్:—ఇది రాష్ట్రంలోని జనరల్ సమస్య. జూన్ నెలలో స్కూళ్లు తెరిచారు. ఈరోజువరకు అనేకచోట్ల ఎస్.సి. ఎస్.టి. బి.సి. హాస్టల్సులో లిస్టుల ఫైనలైజు కాలేదు. నా నియోజక వర్గంలో 9వ తేదిన మాత్రమే ఫైనలైజు చేసారు. మా దగ్గర ఉన్నటువంటి హాస్టల్సులో 40 మంది ట్రయిబల్ పిల్లలకు సీట్లు దొరకలేదు; 40, 50 మంది హరిజన పిల్లలకు సీట్లు దొరకలేదు, 120 మంది బి. సి. పిల్లలకు సీట్లు దొరకలేదు. నానియోజక వర్గంలోనే 200 మంది మొత్తం పిల్లలకు హాస్టల్సులో సీట్లు లేకపోతే మిగిలినచోట్ల పరిస్థితి ఏ విధంగా ఉంటుందో చెప్పడానికి లేదు. అందుచేత వెంటనే అడ్మిషన్సు పూర్తి చేయాలి, ఇంకా ఆలస్యం చేయడానికి వీలులేదు. ఎస్.సి., ఎస్. టి., పిల్లలకు ఎట్టి పరిస్థితులలోను సీట్లు లేవని పంపించము అని ఇదివరకటి ప్రభుత్వాలు వాగ్దానం చేసాయి. ఆ విధంగా చేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత బి.సి., లకు కూడా సీటు లేకుండా పంపించము అనే వాగ్దానం చేసారు ఆ వాగ్దానాన్ని వారునిలబెట్టుకోవాలి. 10% సీట్లు పెంచడమనే ఆనవాయితీ ఉంది. ఈనాడు ఆ విధంగా చేస్తే సమస్య పరిష్కారం కాదు. ఎకనామికల్లీ బ్యాక్‌వర్డు క్లాసెస్ వారికి ఎస్.సి., ఎస్.టి., పిల్లలకు తప్పకుండా సీట్స్ వచ్చే విధంగా బడ్జెటు పెంచండి, సీట్స్ పెంచండి. ఆ విధంగా ఉత్తర్వులు ఇచ్చే ఏర్పాటు మంత్రిగారు చేయాలని ఆ విధంగా ప్రకటన చేయాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎమ్. స్వరాజ్యం (తుంగతుర్తి):— అధ్యక్షా, ఈ సమస్య చాలా తీవ్రంగా ఉంది. పిల్లలు ఆందోళన చెందుతున్నారు. వారు ఆందోళన చేసే పరిస్థితి ఉంది. నా నియోజక వర్గంలో 8 హాస్టల్సు ఉన్నాయి. ఒక్కొక్క హాస్టలులో 10 మంది చొప్పున తీసుకోవాలని అన్నారు. అక్కడ కమిటీలు ఉన్నాయి వారిని తీసుకోడానికి. ఆ 10 మందిని వార్డెన్ అడ్మిట్ చేసుకున్నారు. ఆర్.డి.ఒకు తెలియచుండానే వారిని అడ్మిట్ చేసుకున్నారు. అప్పుడు అక్కడ ఒక్కొక్క హాస్టలులో 50 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. మార్కులను ఆధారంగా తీసుకుంటామని అంటున్నారు. ప్రతి వానికి నిర్బంధ విద్యావిధానం గరుపుతామని చెపుతూ మరల మార్కులనుబట్టి ఇస్తామని చెప్పడం మంచి పద్ధతి కాదు. ఎన్ని అప్లికేషన్సు వస్తాయో వారందరికి వారి ఆర్థిక పరిస్థితిని ఆధారం చేసుకొని సీట్స్ యిచ్చే ఏర్పాటు చేయాలి. ఒక్కొక్క సమితిలో దాదాపుగా ఇంకా 200 సీట్లు అయినా పెంచవలసిన అవసరం ఉంది. కనుక దీని మీద వెంటనే చర్యలు తీసుకొని ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:— అధ్యక్షా, ఆలస్యం కాకుండా యోగ్యత గల షెడ్యూల్డు కులాల విద్యార్థులందరికి అడ్మిషన్లు పూర్తి చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరు ఆదేశాలను సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్లందరికి ఇప్పటికే జారీ చేశారు. ప్రస్తుతమున్న హాస్టళ్లలో సీట్లను 10 శాతం పెంచాలనే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

వెనుకబడిన తరగతులకు సంబంధించి వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ డైరెక్టరు 601 వెనుకబడిన తరగతుల ప్రభుత్వ హాస్టళ్లను నిర్వహిస్తున్నారు. 4వ తరగతి నుండి పై చదువులు చదివే ఉన్నత పాఠశాల విద్యార్థులు బోర్డర్లుగా 54,097 మంది ఉన్నారు. మంజూరయిన సంఖ్య మేరకు బోర్డర్లను చేర్చుకోవడం పూర్తయింది. హాస్టళ్లలో యోగ్యులైన వెనుకబడిన తరగతుల విద్యార్థుల నుండి ప్రవేశానికై చాలా రద్దీ ఉన్న విషయం వాస్తవమే. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఇంకా 5000 మంది విద్యార్థుల అవసరాలు తీర్చడానికి ప్రస్తుత సంవత్సరంలో 100 క్రొత్త హాస్టళ్లను తెరవాలని ప్రతిపాదించబడింది.

షెడ్యూల్డు తెగలకు సంబంధించి, తాను జారీ చేసిన మార్గదర్శకసూత్రాల ప్రకారం పాఠశాలలు ప్రారంభించిన నెలలోగా షెడ్యూల్డు తెగల హాస్టళ్లలోకి విద్యార్థులను చేర్చుకోవడం పూర్తవుతుందని ఆదివాసి సంక్షేమ శాఖ డైరెక్టరు తెలియచేశారు. ఆదివాస సంక్షేమ హాస్టళ్లలో యోగ్యులయిన షెడ్యూల్డు తరగతుల విద్యార్థులను చేర్చుకోలేదని జిల్లా అధికారుల నుండి గాని లేక ప్రజలనుండి గాని ఎట్టి ఫిర్యాదులు రాలేదు. హాస్టళ్ల సామర్థ్యానికి మించి 10 శాతం చొప్పున అదనపు విద్యార్థులను చేర్చుకోవటానికి వారు అనుమతించబడ్డారు.

షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగల, వెనుకబడిన తరగతుల హాస్టళ్ళలో 5 శాతం మంది బోర్డర్లు వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగలవారు కాకుండా ఇతర కులాల వారిని చేర్చుకోవాలనే ఏర్పాటు ఉంది. ఆర్థికంగా వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం సాంఘిక సంక్షేమ శాఖ ఎట్టి ప్రత్యేక హాస్టళ్ళనూ నిర్వహించడంలేదు.

షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల, వెనుకబడిన తరగతులకు చెందిన కళాశాల విద్యార్థుల కోసం సాంఘిక సంక్షేమ శాఖ ఎట్టి హాస్టళను నిర్వహించడం లేదు. విద్యా సంస్థలకు అనుబంధించబడిన హాస్టళలో ప్రవేశాలు సంబంధించిన విద్యా సంస్థలే చేస్తాయి. విద్యార్థులచే నిర్వహించబడే హాస్టళ్ళలో సంబంధించిన కలెక్టర్లచే అడ్మిషన్లు ఇవ్వబడతాయి. కళాశాలలలో విద్యార్థులను చేర్చుకోవడం ఇంకా కొనసాగుచున్నందున ఆ హాస్టళ్లలో చేర్చుకోవటం, కాలేజీలలో అడ్మిషన్లు పూర్తయిన తర్వాత జరుగుతుంది.

శ్రీ ఓంకార్ గారి నియోజక వర్గంలో ఇంకా లిస్టు ఫైనలైజు కాలేదని అన్నారు. ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే తగు చర్య తీసుకుంటామని మనవి చేస్తున్నాను. సీట్లు పెంచడం జరుగుతుంది. శ్రీమతి మల్లు స్వరాజ్యం

గారు అడ్మిషన్సులో అవకతవకలు జరుగుతున్నాయని, వార్డెన్ తీసుకున్నారని అన్నారు. దానిపైన వెంటనే తగు చర్య తీసుకుంటానని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్:—స్కూలు ఎడ్యుకేషను, కాలేజి ఎడ్యుకేషను అని ఉన్నాయి. స్టూడెంట్సు మేనేజిమెంటు హాస్టల్సుకు — వారికి స్కాలర్ షిప్స్ ఇవ్వడం జరుగుతుంది. అన్ని హాస్టల్సులోను వెంటనే మొత్తం ఎస్.సి., ఎస్.టి., బి.సి. విద్యార్థులను చేర్చుకునేట్లు చూడండి. ఈనాడు నా నియోజక వర్గంలో దాదాపు 250 మందికి హాస్టల్సులో సీట్లు దొరకలేదు. ఆగస్టు 8న లిస్టు ఫైనలైజు చేసారు. మీరు 10 % ఇంక్రీజు చేసినా చాలదు. ఇంకా పెంచవలసిన అవసరం ఉంది. వారికి ఇంకా అదనపు బడ్జెటు ఇవ్వాలి.

*శ్రీమతి కె. ప్రతిభా భారతి:—అప్లికేషన్సు అధికంగా వస్తున్న దృష్ట్యా హాస్టల్సును 83–84 సంవత్సరంలో అధికంగా మంజూరు చేయడం జరిగింది. అందుకని బి. సి. స్టూడెంట్సుకి సంబంధించి 5000 స్టూడెంట్సు వరకు అధికంగా ఎడ్మిషన్సు పొందుతారన్న ఉద్దేశంతో వంద హాస్టల్సుని శాంక్షన్ చేయడం జరిగింది.

శ్రీమతి మల్లు స్వరాజ్యం:—మొత్తం ఎన్ని సీట్లు పెంచుతారు? ఇప్పుడు ఉన్నటువంటి కొరత తీరే వరకు పెంచమని కోరుతున్నాము. పెంచుతారా?

*శ్రీమతి కె. ప్రతిభా భారతి:—10 పర్సెంటు చొప్పున పెంచుదామని అనుకుంటున్నాము.

శ్రీమతి మల్లు స్వరాజ్యం:— చాలదు, 25 శాతమైన పెంచాలి.

*శ్రీమతి కె. ప్రతిభా భారతి:— పరిశీలిస్తాను.

re : Construction of 750 houses for weaker section people in Nakrekal Panchayat Samithi, Nalgonda District during 1983—84

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ఈ సంవత్సరం పది వేల ఇళ్లు జిల్లాకి కట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. 10,000 ల్లో 7,000 ఏమో రూ. 6,000/— చొప్పున అంటే ఒక ఇల్లుకి ఆరు వేల చొప్పున వున్నవి. వెయ్యి ఇళ్లు మూడు వేల రూపాయలవి. రెండు వేల ఇళ్లు పది వేల రూపాయలవి అట్లా మొత్తం పది వేల ఇళ్లు జిల్లాకు కట్టి ఇస్తామని కట్టమని ఆర్డరు ఇచ్చారు. ఇది ఏప్రిల్ లో జరిగింది, వెంటనే నిర్మించాలి అన్నారు. మే లో కలెక్టరు గారు, పట్టణాలవి అటు పెట్టి గ్రామాలకు ఇచ్చే 7000 ఇళ్లలో రూ. 312 లు అంటే రూ. 250 కంట్రిబ్యూషను రూ. 62–50 సభ్యత్వం అంటే ఈ ఎ. పి. బి. సి. కార్పొరేషను యొక్క మెంబరుషిప్పు, వాటా ధనము. ఇది కట్టినట్లయితే కట్టిన వారికే ఇస్తాము

కట్టని వారికి ఇవ్వము అని ప్రకటించారు. అట్లా ప్రకటించిన తరువాత నకరెకల్ సమితి ప్రాంతంలో చాలా మంది తమ దగ్గర డబ్బులు లేకపోతే పాలేర్లుగా చేరి ఆ డబ్బు తీసుకువచ్చి ఆ డబ్బు కట్టారు. అట్లా ఒక వెయ్యిమంది కట్టారు. వాటిలో 750 మందికి ఇల్లు శాంక్షను చేసి ఇంకో 250 మందికి రిజెక్టు చేసి వెంటనే ఆ ఇల్లు ప్రారంభించనున్నారు. సూపర్ వైజర్లు వెళ్లి మార్కు చేశారు. 465 ఇళ్లకు పునాదులు తవ్వడం కొంత కంకర, రాళ్లు, ఇసుక అన్నీ చేర్చుకోవడం జరిగింది. ఈ లోపల ప్రభుత్వం నుంచి మళ్లీ ఒక ఆర్డరు వచ్చింది. 7000 నుంచి 4000 లకు రెస్ట్రిక్టు చేయమని. ఆ ఆర్డరు ఇచ్చిన కలెక్టరు పోయారు. కొత్త కలెక్టరు వచ్చారు. ఆయన వచ్చిన కాడికి సమానంగా పంచుతాము 280 కాడికి ఇస్తామని అన్నారు. 465 మంది అప్పటికే ఉన్న ఇళ్లను కూల్చుకుని పునాదులు తీసుకొని పెట్టుకున్నారు. నేను ఆయనకి వ్రాస్తే, ఆయన గవర్నమెంటుకి వ్రాస్తే నేను జూన్ నుంచి ఇప్పటివరకు తిరుగుతూనే ఉన్నాను. కమీషనరుగారిని అడిగితే నేను ఏమి చేస్తాను అన్నారు. నేను మంత్రిణి గారిని కలిస్తే నాకు తప్పనిసరిగా పునాది తీసిన వరకైన ఇస్తామని చెప్పారు. సెప్టెంబరు లోపల ఈ ఇళ్లు పూర్తి అవుతాయా? ఇప్పుడు 4000 కడతారట, అక్టోబరుతరువాత 3000లట. నేను ముఖ్యమంత్రిగారికి ఒక మెమోరాడం కూడా ఇచ్చాను. సెప్టెంబరు కాదు డిసెంబరు వరకు అవకాశంఉన్నా అవి కావు. ప్రభుత్వం వారు బడ్జెట్ లో చెప్పిన ప్రకారం 58 కోట్లకు 42 కోట్లు కేటాయించినప్పుడు మరి అది ఇస్తే అసలు నాలుగింట మూడు వంతుల పని జరగవలసిన అవకాశం ఉంది. అన్ని ఇళ్లకు పని మొదలు పెట్టినా కూడా రు.42 కోట్లు ఖర్చు పెట్టలేరు. ఎందుకని అంటే పోయిన సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా ఇచ్చిన 4000 రూపాయలు ఇళ్లే సమితి ఒక్కంటికి 308 ఇళ్లు ఇస్తే వీటిలో—మనకు బడ్జెట్ స్పీచ్ లోనే కనబడుతు ఉంది—లక్ష ఇళ్లకు గాను అశలు 30 వేల 40 వేలు ఇల్లు కూడాపూర్తి కాలేదని కనబడుతూ ఉంది. మరి దీనిని ఈ విధంగా రిస్ట్రిక్టు చేస్తే అసలు మీరు అనుకున్న 4000 కూడా పూర్తి కావు న రంలో ఆపితే అర్థము లేదు. దయచేసి 750 ఇల్లు మొదలు పెట్టించండి. అప్పటికప్పుడు డబ్బులు ఇవ్వవలసిన అవసరం రాదు. డిసెంబరు వరకు పనులు జరుగుతాయి. అందువల్ల ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదు. అట్లా ప్రభుత్వం వారు ఆర్డరు వేస్తారని ఆశిస్తున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:— అధ్యక్షా శాసన సభ్యులు శ్రీ ఎస్. రాఘవ రెడ్డిగారి 14–7–1983 నాటి విజ్ఞప్తి పై బలహీన వర్గాల వారి గృహ నిర్మాణ కార్యక్రమం డైరక్టరు హైదరాబాదు వారినుండి, నల్గొండ కలెక్టరు నుండి వివేదికలు కోరడమైంది. నక్ రెకల్ పంచాయతి సమితిలో 22 కాలనీలలో రు.6000 యూనిట్ వ్యయంగా 750 ఇళ్ల నిర్మాణానికి అప్పటి కలక్టరు మంజూరు చేసిన మాట వాస్త్రవమే. ఆ దరిమిలా 23–5–83వ మొదటి దశలో గృహాలసంఖ్యను

వోట్ ఆన్ ఎక్కవుంటు బడ్జెట్‌లో కేటాయించిన రూ. 40 పరిమితం చేయాలని నిశ్చయించారు. ఇపుడు వివరమైన బడ్జెట్‌లో సూచించిన కేటాయింపు కూడా 40 కోట్ల రూపాయలే. కలెక్టరు ఈ ఉత్తర్వును బ్లాకు అభివృద్ధి అధికారికి పంపేసరికి 12 కాలనీలలో 489 ఇళ్లు ప్రారంభించడం జరిగింది. వాటిలో కేటాయించిన స్థలాల మొత్తం సంఖ్య 476. కాగా సవరించిన ప్రభుత్వం ఉత్తర్వులను తెలియజేయక ముందు నకరికల్ పంచాయతి సమితికి 22 కాలనీలు కలెక్టరు మంజూరు చేసిన ఇల్లు 750. ప్రయోజనం పొందేవారు పక్కా ఇండ్లను కట్టుకోడానికి గాను ఇది వరకే 129 గుడిసెలను తొలగించారు. తొలగించిన గుడిసెల సంఖ్య 129 మాత్రమే కాని 465 గుడిసెలు కాదు. 439 ఇండ్ల నిర్మాణం త్రవ్వకం, పునాది బేస్‌మెంటు మొదలైన వివిధ దశలలో ఉంది. ఆ స్థలంలో సామాగ్రి విలువతో సహా ఇప్పటివరకు అయిన పని విలువ రు. 3 లక్షలు. ఈ 1.8 లక్షలు విలువచేసే 180 మెట్రిక్ టన్నుల సిమెంటు, రు. 1.3 లక్షల నగదును మొదటి దశలో ఇండ్ల నిర్మాణాన్ని 280కే పరిమితి చేయమని కలెక్టరు ఉత్తర్వు జారీ చేసినప్పటికి 129 గుడిసెలు తొలగించిన 12 గ్రామాలలో కాలనీలలో 439 ఇండ్ల పని చురుకుగా సాగుతున్నది. అయినప్పటికి మిగిలిన ఇండ్ల విషయాన్ని ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లోనే రెండవ దశలో పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:— ఇప్పుడు మంత్రి గారు చెప్పిన దాంట్లో అసలు ఈ 465ఇండ్లను కొనసాగించమని ఆదేశించామని సూచనలు కూడా లేవు. 750 ప్రక్కన పెట్టి 465 అమలు పెట్టిస్తారా? 250కి ఎట్లా దిగుతాయి. 465 అయినా అమలు పెట్టించి పని చేయనివ్వమనండి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:— అవి 465 కాదు. 439 వాటిని గురించి పని ప్రారంభం చేయమని కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు నా దగ్గరకి వచ్చిన వెంటనే నేను కలెక్టరు గారికి ఫోన్ చేసి పని ప్రారంభం చేయమని చెప్పడం జరిగింది.

శ్రీ ఎస్. రాఘవ రెడ్డి:— వారు ఓరల్‌గా చెబితే వినడం లేదు. ఓరల్‌గా చెబితే తరువాత డబ్బులు ఇవ్వరు అని అంటారు.

## CALLING ATTENTION MATTERS

Re : Winding up of the Andhra Pradesh Construction Corporation.

12-00 noon *శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— ఈ ఆంధ్రప్రదేశ్ కనస్ట్రక్షన్ కార్పొరేషన్ ఆనాడు 1973లో యీ కంట్రాక్టర్స్ యొక్క రింగ్‌ను బ్రేక్ చేయాలని. ప్రభుత్వానికి పొదుపుతో పనులు చేపట్టాలని సదుద్దేశంతో ఆ నాడు ప్రారంభించ బడింది. దురదృష్టవశాత్తు అది యే ఆశయాలతో లక్ష్యాలతో ప్రారంభించ బడిందో ఆ ఆశయాలకు లక్ష్యాలకు భిన్నంగా పని చేయడం మొదలు పెట్టింది. ఈ నాటికి రూ. 17 కోట్లు నష్టంలో ఉంది. పిస్‌వర్కర్స్ అనే పేరుతో పెద్ద

కాంట్రాక్టర్లు దీని ద్వారా వర్క్స్ నవ్ కాంట్రాక్ట్ తీసుకొని, వీరు 100 పర్సెంటు పైన తీసుకున్నటువంటి సందర్భాలు ఉన్నాయి. ఏలూరు రిజర్వాయరు వగైరా యీ విధంగా యిది సక్రమంగా పనిచేయలేక పోయింది, నష్టాలకు గురి అయింది. ఇప్పటికి రూ. 17 కోట్లు నష్టం వచ్చింది. కృష్ణస్వామి కమిటీ రిపోర్టు యీ శాసన సభలో అనేకసార్లు ప్రస్తావనకు రావడం జరిగింది. ఇది యిన్విటబుల్ అయింది. విధి లేని పరిస్థితిలో గత్యంతరం లేక యీ కార్పొరేషన్‌ను వైండప్ చేయాలని నిర్ణయించడం జరిగింది. ఉద్యోగులు సుప్రీం కోర్టుకు వెళ్లినారు. 5-8-1983న సుప్రీంకోర్టు రిట్ అడ్మిట్ చేసుకొని స్టే యిచ్చింది. ఇప్పుడు స్టే ఉంది. నవంబరు మొదటి వారంలో హియరింగ్ ఉంది. ఈ పరిస్థితిలో సుప్రీం కోర్టులో వ్యవహారం ఉంది. ఏ పరిస్థితిలోను ఎంప్లాయీస్‌కు అన్యాయం చేయాలనేది రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్యం కాదు. అందువల్లనే వీలుఅయినంత మందిని రీఎంప్లాయి చేయాలనే పదం నేను వాడుతున్నాను. ఎందుచేతనంటే వారిని రిట్రెంచ్ చేసి ప్రభుత్వం తెలుగుగంగలాంటి క్రొత్త పథకంలో కాని లేక పబ్లిక్ సెక్టార్ వంటి అండర్ టేకింగ్స్‌లో కాని వారిని సాధ్యమైనంత మందిని రిఎంప్లాయి చేయాలనే ఉద్దేశ్యంతో చేసినాము. వారికి అన్యాయం తలపెట్టాలనే ఉద్దేశ్యం యే మాత్రం లేదు. ఇప్పుడు సుప్రీంకోర్టులో వ్యవహారం ఉంది. సుప్రీంకోర్టు జడ్జిమెంటు తర్వాతనే యిక తదుపరి చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. స్టేట్‌మెంటు చాలా పొడుగుగా ఉంది. కనుక బ్రీఫ్‌గా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— మంత్రిగారు యీ మాటనే గత సమావేశంలో కూడా చెప్పినారు. వారు చెప్పిన తర్వాత జరిగింది దీనికి విరుద్ధంగా ఉంది. వారినందరిని అక్కడ నుంచి టర్మినేషన్ లేక రిట్రెంచ్ చేసి పంపించినారు. దీనికి ఆల్టర్‌నేటివ్ ఎంప్లాయిమెంటు చూపించలేదు. మంత్రి గారి దగ్గరకు పోతే న్యాయం చేస్తామని ఆర్థికశాఖామంత్రిగారి దగ్గరకు పోతే వీలైనప్పుడు చూస్తామని, కనీసం వారికి సరియైన సమాధానం చెప్పకుండా పోయిన సందర్భంగా ఉద్యోగస్థులు సుప్రీంకోర్టుకు వెళ్లడం, సుప్రీం కోర్టు స్టే యివ్వడం వల్ల యిప్పుడా పరిస్థితి కనపడుతున్నది. ఇందులో రెండు విషయాలు ఉన్నాయి. అసలు నష్టం యెవరి వల్ల వచ్చింది? ఆ నాడు అధికారంలో ఉన్నవారు, ప్రభుత్వంలో ఉన్నవారు కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్‌ను మిస్ యూజ్ చేసుకొని వారి చేతిలో పావుగా ఉపయోగించుకొని కంట్రాక్టర్లకు వారి యిష్టం వచ్చినవారికి యివ్వడానికి ప్రయత్నం చేయడం వల్ల నష్టం వచ్చింది కాని కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ సామర్థ్యం లేక అక్కడ పని చేసే ఇంజనీర్లకు కాని ఉద్యోగస్థులకు కాని సామర్థ్య లోపం వల్ల యీ నష్టం రాలేదని మంత్రిగారు అంగీకరిస్తారని అనుకుంటాను. ఏ కారణం అయినప్పటికి కూడా గవర్నమెంటు దీనిని వైండప్ చేయాలనే ఒక కంక్లూజన్‌కు వచ్చింది. ఈ ప్రభుత్వం అట్లా ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాత కనీసం యీ ఉద్యోగస్థుల గురించి ముందుగా ఆలోచించవలసిన బాధ్యత యీ ప్రభుత్వం మీద లేదా? ఏదో

చూస్తాము, ఆలోచిస్తామని చెప్పడం యెంతవరకు సమంజం అని మంత్రిగారిని అడుగుతున్నాను, వారికి ఉన్నటువంటి సర్వీసు కండిషన్స్ ఇతర సౌకర్యాలు, లాభాలు ఏమీ లేకుండా వారిని తెలుగుగంగలో తీసుకుంటారో, ఇంకొక ప్రాజెక్టులో అబ్జార్బ్ చేస్తారో, వారికి ఉన్నటువంటి లాభాలకు యిబ్బంది లేకుండా చూస్తామని హామీ యిస్తున్నామని శాసన సభా పూర్వకంగా చెబితే వారికి కొంతవరకయినా అశాంతి తగ్గడానికి అవకాశం ఉంటుంది. కనస్ట్రక్షన్ కార్పొరేషన్‌ను వైండప్ చేసే విషయంలో ఆల్ రేడీ యెవరయితే ఆ పని చేసినారో వారి ఎకౌంట్ సెటిల్ చేసి యివ్వవలసిన డబ్బులు ఇవ్వడానికి సంబంధించిన లావాదేవీలు లేకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది ఆ యేర్పాటు మంత్రిగారు చేసినారా? ఉద్యోగస్థుల విషయంలో యిప్పటివరకు ప్రభుత్వం ముందు ఉన్న ఆలోచన యేమిటి? సుప్రింకోర్టు జడ్జిమెంటు యేవిధంగా వస్తుందనేది మెరిట్స్‌లోకి పోదలచుకోలేదు. We don't want to prejudice the case. Even now the Government has the liberty. మేము యీ విధంగా చేయబోతున్నామని సభకు చెప్పడానికి యే విధమైన అభ్యంతరం ఉండవలసిన అవసరం లేదు. ఎందుకు నష్టాలు వచ్చినాయనేది నా దగ్గర కూడా ఉంది. పెద్ద పుస్తకం ఉంది. అదంతా చదవాలంటే చాలా టైము పడుతుంది. అదంతా అనవసరం. వారికి కూడా బాగా లేదు. వారి సర్వీసెస్‌కు యే విధమైన భంగకరం లేకుండా చూస్తామని చెప్పడానికి మంత్రిగారు సిద్ధంగా ఉన్నారా? వారికి ఉన్నటువంటి ఎరియర్స్, ఎసెట్స్ యివన్నీ యెప్పటిలోగా పూర్తి చేస్తారు?

శ్రీ ఎం. ఓంకార్:— వెంకయ్యనాయుడుగారికి చెప్పిన దానికి భిన్నమయిన ప్రతిపాదనతో మా పార్టీ ప్రతిపాదించింది చెబుతున్నాను. ఏ ఉద్యోగస్థులను యెక్కడ అబ్జార్బ్ చేసుకోవాలనేది ప్రధానం కాదు. ఈ కార్పొరేషన్‌ను యెట్టి పరిస్థితులో కూడా రద్దు చేయకూడదు. ఈ కార్పొరేషన్ పెట్టిన ఉద్దేశ్యం యేమిటంటే ప్రయివేటు కంట్రాక్టర్ల యొక్క మొనాపలీని దెబ్బతీయాలి. రెండవది యేమిటంటే ప్రభుత్వం యొక్క పనులు యేవైతే ఉన్నాయో వాటి క్వాలిటీని మెయిన్‌టైన్ చేయాలి. పొదుపుగా ప్రభుత్వానికి లాభం వచ్చేటట్లు చూడాలి. మూడవది నిరుద్యోగులయినటువంటి ఇంజనీర్లకు, స్కిల్డ్ అన్ స్కిల్డ్ లేబరర్స్‌కు పని కల్పించాలి. ఇవి దాని యొక్క ప్రధాన ఉద్దేశ్యాలు. కాంగ్రెసు-ఐ ప్రభుత్వం ధర్మమా అని పీస్ రేటు వర్కర్స్ అని పేరు పెట్టి సుబ్బరామిరెడ్డిలాంటి మహానుభావులకు కోటీశ్వరులకు ఆ పీస్ రేట్ వర్క్ పెట్టి మొత్తం యిచ్చినారు. పైగా ఎక్కడయితే ప్రయివేటు కంట్రాక్టర్లు పని చేయకుండా డబ్బులు మింగి అన్నీ వదిలిపెట్టిపోయినారు, అటువంటి పనులు యీ కార్పొరేషన్‌కు కావాలని యిచ్చి దానిని ముంచివేశారు. అది ఉద్దేశ్య పూర్వకంగా జరిగింది. ఇదే కనుక కేవలం నష్టం వచ్చిందని ప్రాతిపదిక మీద చూస్తే ఆర్.టి.సి. కూడా చాలా నష్టాల మీద నడుస్తోంది. అందువల్ల అది కూడా రద్దు చేయాలన్న మాట అంటే ప్రభుత్వం వైఖరి యెక్కడికి పోతుంది. పబ్లిక్ రంగాన్ని బలపరచే వైపు కాకుండా ప్రయివేటు సెక్టార్‌కు పూర్తి స్వేచ్ఛ యిచ్చే వైపుకు

పోతున్నారు. ప్రమాదకరమైన ధోరణి యిందులో ఉంది. ఇదివరకు ఇరిగేషన్ డిపార్టుమెంటుకు సంబంధించిన సెక్రెటరీ నటరాజన్ గారు చెప్పిందేమంటే The losses for the Corporation were mainly on account of interest payable to the Government for the advance grants He pleaded that the abolition of the Corporation is not the only solution, but it can function better with sound management, reduction in overheads, staff and other selective improvements. కాబట్టి దీనిని యే రకంగా బాగుచేయాలనేది చూడాలి. నష్టం రూ. 17 కోట్లు, 20 కోట్లు యేదయితే చూపిస్తున్నారో సరిగా దీని లెక్కలు చూపించాలంటే మెషనరీ మీద ఉన్నటువంటి వేస్టేజ్, గవర్నమెంటు యిస్తున్నటువంటి హై యింటరెస్ట్ రేటు యివన్నీ పోతే నష్టం యెంత అంటే రూ. 63 లక్షలు. దీనికి మా 12 కోట్లు, 22 కోట్లు కోట్లు అని యేము పేరు పెట్టి జనాన్ని గాబరా పెడుతున్నారు. నేను చెప్పేదేమిటంటే యీ కార్పొరేషన్‌ను రద్దు చేయకుండా యీ 46 కార్పొరేషన్‌లలో ఫిలిం డెవలప్ మెంటు కార్పొరేషన్‌ను రద్దు చేసిన లేక యింకొక దానిలో కలిపినా అభ్యంతరం లేదు. కాని స్టేట్ యిం్రటెస్ట్‌తో తెలుగుగంగ లాంటి పెద్ద ప్రాజక్టు ఉంది. అట్లాగే ఇచ్చంపల్లి ప్రాజెక్టు యింకా కట్టవలసి ఉంది. పోలవరం ప్రాజెక్టు ఇంకా కట్టవలసి వుంది. ఇంకా అనేకమయిన పనులు మనము తీసుకోవలసి ఉన్నాయి. పైగా రోడ్డు భవనాల శాఖలో చాలా పనులు ఉన్నాయి. ఇలాంటి వాటికి దాదాపు యింకా కోట్ల ఖర్చు పెట్టి నిర్మించుకోవలసిన పనులు మన చేతిలో చాలా ఉన్నాయి. ఈ సందర్భంలో దీని ఉనికి చాలా అవసరం. కాబట్టి దీనిని సమర్థవంతంగా నడపాలి, లోపాలుఉంటే తొలగించండి. అదనంగా ఎంప్లాయిమెంటు పొటన్షియాలిటీ కల్పించండి. దురదృష్టవశాత్తు యీ డిపార్టుమెంటులో ప్రిజుడెసెస్ పని చేస్తున్నాయి. అదే నర్తించే డిపార్టుమెంటు పెడ్ ప్రయివేటు కంట్రాక్టరులను ఒక విధమైన సానుభూతితో చూస్తారు. నేను, పి. ఎ. సి. చైర్మన్‌గా ఉండి తిరిగి చూసిన అనుభవం ఉంది. అదే సమయంలో యీ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ వారు తీసుకొనే పని దగ్గరకు వచ్చేప్పటికి బిల్లులు యిచ్చేప్పుడు త్రిప్పి త్రిప్పి చావగొడతారు. తొందరగా మెజర్‌మెంటు చేయరు. తొందరగా బిల్లులు యిస్యూ చేయరు. రేట్స్ క్రిందిమీదికి చేస్తారు. అదే వర్క్‌కు ప్రయివేటు కంట్రాక్టరుకు అయితే బిల్లులు తొందరగా వస్తాయి. రేట్లు కూడా యెక్కువగా యిస్తూ ఉంటారు. కనుక జరిగిన అక్రమాలను అరికట్టండి. ఎట్టి పరిస్థితిలోను యీ కార్పొరేషన్‌ను రద్దు చేయకండి. అందులో ఉద్యోగస్తులు 2,600 మందిని అబ్జార్బ్ చేసుకోవడం అన్నది యెట్లా అన్నది కాదు. ఈ కార్పొరేషన్‌ను యేదో రకంగా ఉంచితే వారు ఉంటారు. పైగా ఒక ముఖ్యమైన విషయం తమ దృష్టికి తీసు వస్తున్నాను. కోన ప్రభాకరరావు గారు ఫైనాన్స్ మినిష్టరుగా ఉండగా మన వనరులను యెట్లా సమకూర్చుకోవడం అనే దానిమీద ఒక సెమినార్‌ను అర్గనైజ్ చేస్తే ఎమినెంట్ ఎకనమిక్ ప్రొఫెసర్ వచ్చి యేమి చెప్పినారంటేమీరు చేసే పబ్లిక్ వర్క్సులో ఎస్టిమేట్స్ రేట్స్ పెంచి, రివైస్డ్ ఎస్టిమేట్స్ చేసి ఎన్‌హాన్స్‌చేసి యిచ్చేదితంతా తగ్గిస్తే సంవత్సరానికి ఖర్చుపెట్టేదానిలో ఆ వర్కు మీద సగం ఆదాయం వస్తుందని అన్నారు. ఇది చాలా ముఖ్యమైన 12-10 p. m.

విషయమని దానిని మరచిపోవద్దని మనవిచేస్తున్నాను. మనము ఖర్చు పెట్టే దానిలో సగం వేస్ట్ అవుతున్నది. ఆ లాభం కూడా కలుగుతుంది. కనుక కార్పొరేషన్స్‌ని రద్దు చేయవద్దు. వర్కర్స్, ఉద్యోగస్తులు పెద్దెత్తున ఆందోళన చేయబోతున్నారు. కార్మిక వర్గము కూడా పాల్గొంటున్నది. ఇదివరకే మనం వ్రేలు పెట్టి చేయికాల్చుకున్నాము. తిరిగి అపని చేసి, చిక్కును తెచ్చుకోవద్దని మనవి చేస్తున్నాను. ఎలుకలున్నాయని ఇంటిని తగలబెట్టుకోవద్దు.

శ్రీ కె. వెంకటేశ్వర రావు:—అధ్యక్షా, కార్పొరేషన్స్ ఎగ్జిస్టెన్స్‌లోకి వచ్చినపుడు, ఆనాటి ప్రభుత్వము రాష్ట్రములో చేపట్టిన బృహత్‌పథకాలు అమలు జరుగుచున్న తీరును పరిశీలనచేసి, కేవలము కంట్రాక్టర్లని రింగ్‌ఫారమ్‌చేసి, ప్రజా నిధులను కొల్లగొట్టుకొనే పద్ధతి వుండి, వారు నిర్వహిస్తున్న పనులలో సామర్థ్యము లోపించి క్వాలిటీ దెబ్బతిన్న కారణముచేత కార్పొరేషన్స్‌ని మధ్యన ఒక బ్రేక్‌గా, ఒక చెక్‌గా వుండాలనే వుద్దేశముతో ఏర్పాటు చేశారు. అది అందరికి తెలుసు. కార్పొరేషన్స్ ఎంతవరకు తన పనిని పూర్తి చేసిందనేది ఒక ప్రశ్న. కార్పొరేషన్స్ చాలా భాగము వారు చేపట్టిన ప్రధానమైన కీలకమైన ప్రాజెక్టులను చాలా సమర్థతతో నిర్వహించినవని మనవి చేస్తున్నాను. ప్రధానంగా, శ్రీశైలం ప్రాజెక్టు డ్యామ్‌లో ఎన్నో పనులు చేశారు. కోట్లాది డబ్బు ఖర్చుపెట్టి కార్పొరేషన్స్ తరపుని ప్రభుత్వము ఆనాడు మెషిన్స్ కూడా తెప్పించారు. ఈ రోజు కార్పొరేషన్స్ ఇన్ ఆల్ రెస్పెక్ట్స్ చాలా కట్టుదిట్టమైన ఆర్గనైజేషన్‌గా మన రాష్ట్రంలో ఉన్నత స్థాయికి చేరుకొనే దశలో, కేవలము నష్టాలు కనబడుతున్న కారణంచేత వివిధ ఇతర సంస్థలను కూడా కొత్త ప్రభుత్వము అధికారంలోకి వచ్చిన తరువాత రద్దుచేస్తున్న ప్రభుత్వం రద్దుల ప్రవాహములో ఈ కార్పొరేషన్స్‌లను కొట్టుకొనిపోయేట్లు చేశారు. రాష్ట్రములో కాంట్రాక్టర్ల మోనాపలిని బ్రేక్ చేయటానికి ఉద్దేశించిన ఈ కార్పొరేషన్స్‌ని, ఈ ఆర్గనైజేషన్ కాన్సెప్ట్‌ని కూడా దృష్టిలో పెట్టుకోకుండా, కృష్ణస్వామి కమిటి వారు యిచ్చిన రిపోర్టులో కూడా వారిది ఇనెవిటబుల్ అని చెప్పినా ఎందుకు రద్దు చేస్తున్నారో అర్థము కావడం లేదు. జాతీయ దృష్ట్యా, జాతీ భద్రత దృష్ట్యా ఇది సక్రమమైన నిర్ణయం కాదని, ప్రభుత్వము తీసుకొన్న చర్యను గర్హిస్తున్నాను. ఈ సందర్భంలో యింకొక విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఈ కార్పొరేషన్ యాజమాన్యము ఆ రోజుల్లో కొన్ని పొరపాట్లు చేసింది తాము చేపట్టిన పనులు తాము సమర్థతతో నిర్వహించలేక కొన్ని సందర్భాలలో పీస్ రేట్ల వర్కర్స్ పేరుతో కంట్రాక్టర్ల ఏజెన్సీని రంగములోకి తెచ్చింది. ఆ పద్ధతికి స్వస్తి చెప్పాలంటే ప్రభుత్వము జోక్యము చేసుకొని సరిదిద్దవలసి వుంటుంది. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఈ కార్పొరేషన్స్ వైండప్ చేసే ప్రపోజల్ వారి దృష్టికి వచ్చింది. కాని ప్రభుత్వము అంగీకరించలేదు. ఆ పిరియడ్‌లో కార్పొరేషన్స్‌కు నష్టాలు రాలేదు. లాభాలు గడించింది. అలాంటి ఈ కార్పొరేషన్స్ ఉపాధి పొందిన వారు 8 వేల మంది వున్నారు. నైపుణ్యం గడించిన వారున్నారు. అనుభవం వున్నవారున్నారు. వాళ్ల జీవితం భారమై ఆవేదనకు గురైంది. వాళ్ల

కోర్టుకు వెళ్ళే దుస్థితి వచ్చింది. కోర్టు నుండి స్టే వచ్చింది. ఆ స్టే వల్ల ప్రభుత్వం విధి లేని పరిస్థితిలో వారికి జీతాలు కదలిక లేని పరిస్థితిలో లక్షల రూపాయలు చెల్లిస్తున్నది. ఎంతవరకు ఈ భారాన్ని ప్రభుత్వము మోయగలము? దీనిని పునరాలోచనచేసి, కార్పొరేషన్‌ని పునరుద్ధరణ చేయాలని, ఎన్.టి.రామారావు రాజ్యములో అక్రమాలు జరగకుండా, మొనాపలిస్టును తిరిగి ప్రారంభించేదానికి స్వస్తి చెప్పవలసిందిగా కోరుతున్నాను

శ్రీ కె పి. రెడ్డయ్య (పుయ్యూరు):—అధ్యక్షా, పి.డబ్ల్యు.డి.మినిష్టరు గారు ఏమి చెప్పారంటే 17 కోట్ల రూపాయలు లాస్ వచ్చిందని అన్నారు. ఈ రు. 17 కోట్లు లాస్ ఏ విధంగా వచ్చిందో వారు చెప్పలేదు, గత ఐదు సంవత్సరాల క్రితం శ్రీశైలం మాప్‌నరీడ్యామ్‌కు టెండర్లుపిలువగా, ప్రయివేటు కాంట్రాక్టర్లు మాన్‌వరీ పనికి క్యూబిక్ మీటరుకు రు.75 లు కోట్లు చేశారు. When they were about to finalise the tenders, the then Chief Minister got a rethinking over the subject and ordered for fresh tenders. Then the Andhra Pradesh Construction Corporation entered into competition and quoted Rs.5 per cubic metre. By this transaction alone, the Corporation saved Rs.30 lakhs for the entire work. Is it not a profit to the Government? These vested interests and right reactionaries have infiltrated in all States and will stall works taken up either by the Telugu Desam or the Congress Governments I do agree and admit that some of the Congress leaders have committed mistakes. But I appeal to the Minister to kindly go in depth into the report submitted by the expert where he has given comparative statements from all the points. It should also be seen whether there is any hidden hand working behind these things. On these aspect. I request them to think twice before they act.

శ్రీ బి హెచ్. భూపతి రావు:—అధ్యక్షా, గత అసెంబ్లీ లో ఈ సబ్జెక్టుపైన మాట్లాడినపుడు ఇరిగేషన్ మంత్రిగారు సమాధానము ఇస్తూ, ఈ మూడు వేల మంది నిరుద్యోగులు కాకుండా చూచే బాధ్యత నాదని అన్నారు. భయపడవలసిన అవసరం కూడా లేదని అన్నారు. ఈ మధ్య అసెంబ్లీలో మంత్రి గారు దానికి విరుద్ధమయిన స్టేటుమెంట్ ఇచ్చారు. ఆ కార్పొరేషన్ రద్దుచేయవద్దని, దానిని పునరాలోచన చేయాలని మా అభిప్రాయము. తెలుగు దేశం పార్టీ పాలసీ కానివ్వండి, ఎన్నికల వాగ్దానాల తీరు ఎలా వుంది ఇక్కడ అప్రస్తుతం. 15 పాయింట్ల ప్రోగ్రాములో దీనికి సంబంధించి, నిరుద్యోగము లేకుండా ప్రభుత్వము చేస్తుందని, నష్టము వస్తున్నందున రద్దు చేస్తున్నామని అన్నారు. నష్టము ఎలా వస్తున్నది? ఈ సంశయములో ఒకటి దృష్టిలో పెట్టుకోవాలని కోరుతున్నాను. అక్కడ 20 కోట్ల మెషినరీ వుండి, దీన్ని రద్దుచేసి ఎవరికి అప్పచెప్పగలరు? ఓంకార్ గారు చెప్పినట్లుగా వాస్తవంగా లక్షలు మాత్రమే నష్టము వస్తున్నది. ఈ విషయంలో ఆర్ అండ్ బి. పి.డబ్ల్యు డి. ఆఫీసులో చూస్తే కొన్ని వందల కోట్లు రూపాయలు అభివృద్ధి చేసే మెషినరీ

ఖాళీగా వున్న పరిస్థితి కనబడుతున్నది. అందువల్ల ఇరిగేషన్ డిపార్టుమెంటును రద్దు చేస్తామా? ప్రభుత్వానికి, ఇరిగేషన్ మంత్రి గారికి తెలియజేసేది ఏమిటంటే దీనిలో ఈ 46 కార్పొరేషన్స్‌లో కొన్నిటిని క్లబ్ చేస్తూ 36–38 కార్పొరేషన్స్ చేశారు. ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్స్‌న్ని రద్దు చేశారు. దానితో దీన్ని
12-20 p.m. పెడతామని అంటున్నారు. ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ రద్దు చేయడం అనేది వాస్తవంగా యిదివరకు మంత్రిగారు చేసిన వాగ్దానములకు భిన్నంగా ఉంది. కాబట్టి దానిని రద్దుచేయడం మంచిదికాదని మనవిచేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన 16 పాయింట్ల ప్రోగ్రాములకు భిన్నంగా కూడా యిది ఉంది. ఇంకొకటి ఏమిటంటే పబ్లిక్ రంగాన్ని అశ్రద్ధ చేయబోమని మంత్రిగారు చెప్పారు. ఇంతకుముందు ముఖ్యమంత్రిగారేమో మంగళగిరిలో టైర్స్ ఫాక్టరీ పబ్లిక్ రంగంలో స్థాపిస్తామని చెప్పారు. కాని దానిని యిపుడు వేరొకరికి అప్పచెప్పారు. ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌ను రద్దు చేస్తే యీ కాలువలు, పరిశ్రమలు అభివృద్ధి విషయంలో కూడా ప్రయివేటువారిచేతనే చేయించుకోవాలి. లేకపోతే ప్రభుత్వమునకు వేరొక మెషనరీ ఏమైనా ఉందా. మరి అట్లాగ అప్పగిస్తే ప్రభుత్వ పాలసీకి, ఇదివరకు మంత్రులు చేసిన వాగ్దానాలకు విరుద్ధం అవుతుంది. ఆ పద్ధతి బాగాలేదు. ఈ కార్పొరేషన్‌కు వచ్చేనష్టంతో పోలిస్తే యీ ఉద్యోగులు గాలిలో వదలడం వల్ల యింకా నష్టం అవుతుంది. ఈ వ్యవహారం సుప్రీమ్ కోర్టులో ఉంది. కానీ ఎన్.ఎం.ఆర్. వర్కర్సు ప్రభుత్వ ఉద్యోగులు కాకుండా 2,000 మంది దాకా కార్పొరేషన్‌లో పనిచేస్తున్నారు. వారికి రక్షణ లేదు. ఇపుడు యిట్లా యీ కార్పొరేషన్ పని ప్రయివేటు కాంట్రాక్టర్సుకు వప్పజెపితే గత ప్రభుత్వానికి యీ ప్రభుత్వానికి చేసే పనులలో తేడా ఏమీ ఉండదు. అందువల్ల యీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌ను రద్దు చేయకుండా యథాతథంగా వుంచడం మంచిదని మాపార్టీ తరపున తెలియజేస్తూ శలవు తీసుకుంటున్నాను.

*శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌ను రద్దు చేసి ఉద్యోగులను యిబ్బంది కలిగించాలని మాకు లేదు. ఇది విచారకరం గానే ఉంది. అది గత్యంతరం లేక చేసిన పని. ఆ కార్పొరేషన్‌లో ఉద్యోగాలు విపరీతంగా యిచ్చారు.

శ్రీ టి. అంజయ్య (రామాయంపేట):—మంత్రిగారికి యీ విషయంలో ఏమీ తెలియదు కాబట్టి ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌లో నియామకాలు ఎక్కువ అయినట్లు మాట్లాడకుండా ఉంటే మంచిది.

*శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:— ఐ యామ్ సారి. అంజయ్యగారు పెద్దలు. వారు యీ కార్పొరేషన్‌లో ఎక్కువమందిని నియమించారని చెప్పడం లేదు. కార్పొరేషన్ వారు యిచ్చారు. 27,000 మందికి అందులో ఉద్యోగాలు యిచ్చినపుడు వారిని పోషించే భారం మామీద పడింది. 80 లక్షల రూపాయలు బిల్స్ పే చేయడానికి విడుదల చేస్తే ఆ డబ్బు రెండు నెలల జీతాలు యివ్వడానికి సరిపోయింది. ఈ పరిస్థితులలో ఎంతకాలం యీ కార్పొరేషన్‌ను

కొనసాగించాలి? తరువాత ఏలూరు రిజర్వాయరు పనికి షెడ్యూల్ ఆఫ్ రేట్లు ప్రకారం ప్రభుత్వము వద్దనుండి తీసుకొని తరువాత దానిని 100 పెర్సెంట్ కంటే ఎక్కువ యింకర పీస్ మీల్ రేటున కాంట్రాక్టర్లుకు వారు అప్పగించారు. కార్పొరేషన్ వారు ఎవరి కన్‌సెంటు లేకుండా, ఏ క్రైటీరియామీద ఆ పని చేసినదని అడుగుతున్నాను.

*శ్రీ ఎం. ఓంకార్:—మంత్రులను, ముఖ్యమంత్రులను వదలిపెట్టి యీ కార్పొరేషన్ గురించి పడితే ఎట్లాగు? ఉద్యోగస్థులు దీనికి నష్టం కలిగించలేదు. అసలు కీలు ఎరిగి గాని చెప్పాలి అన్నాను. అందువల్ల దీని వెనుక ఎవరు ఉన్నారనేది చూడాలి.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—దీని వెనుక ఉన్న వ్యక్తులు వారి హృదయాలు అందరికీ తెలుసు. వారు ఎవరో కూడా యిక్కడ అందరికీ తెలుసు. ఇపుడు దురదృష్టకరమైన పరిస్థితులలోకి యీ కార్పొరేషన్ దిగజారిపోయింది. ఇంకా కార్పొరేషన్‌ను కొనసాగిస్తే నష్టాలు ఎక్కువ అవుతాయి. అందువల్ల కార్పొరేషన్‌ను రద్దు చేయడం ఇన్‌విటబుల్ అవుతుంది. తరువాత వెంకయ్య నాయుడుగారు కార్పొరేషన్‌కు ఉన్న లయబిలిటీస్, ఏసెట్స్ విషయం చెప్పారు. లయబిలిటీస్ విషయంలో ప్రభుత్వం వెనుకంజవేయదు. దానిని ప్రభుత్వమే భరించాలి. తరువాత సేమ్ టెరమ్స్ అండ్ కండిషన్స్ మీద కార్పొరేషన్ ఉద్యోగస్థులను కొనసాగించాలన్నారు. సుప్రీమ్‌కోర్టు వారు కూడా అన్నది ఏమిటంటే తీసుకో గలిగితే అవి సుప్రీమ్‌కోర్టువారి ఇంటరిమ్ ఆర్డర్‌లోనే అన్నారు. కాని సేమ్ కండిషన్స్‌తో ఉద్యోగస్థులను తీసుకోవడం ఎట్లాగు? పబ్లిక్‌వర్క్స్ శాఖలోని ఉద్యోగస్థులు ఏమి అవుతారు? ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌లో కొందరికి డబుల్ ప్రమోషన్స్ వచ్చాయి కాబట్టి అది కుదరదు. రిట్రెంచిచేసిన ఎంప్లాయీస్ కొరకు 50 లక్షల రూపాయలు కాంపెన్‌సేషన్ కొరకు డిపాజిటు చేశాము. ఆ ఉద్యోగస్థులను రి ఎంప్లాయ్‌చేయడానికి ప్రయత్నం చేస్తాము. ప్రభుత్వమునకు ఉన్న పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్స్‌లోనూ, తెలుగు గంగ ప్రాజెక్టు పనులలోనూ వారికి మరల ఉద్యోగాలు యివ్వడం జరిగింది. ఆ ఉద్యోగులకు అన్యాయం చేయాలనేది ప్రభుత్వం ఉద్దేశం కాదు. కార్పొరేషన్ రద్దు నిలిపి వేయాలని ఓంకార్‌గారు అన్నారు. ఆ దశ దాటిపోయింది. ఇప్పుడు సుప్రీమ్ కోర్టు నిర్ణయం కొరకు ఎదురుచుస్తున్నాము. నవంబరు మొదటి వారంలో యీ విషయమై కోర్టులో ఆర్గ్యుమెంట్సు ఉంటాయి కాబట్టి దీనిమీద యిపుడు ఏమి మాట్లాడినా అది సబ్‌జుడిస్ అవుతుంది. ఇంతకంటే వేమ మనవి చేసేది ఏమీ లేదు.

శ్రీ ఎం. ఓంకార్:—ఇది ప్రభుత్వము నిర్ణయించిన పాలసీ సమస్య. ఈ ప్రభుత్వం వారు పబ్లిక్ రంగమును బలపరచుతున్నారా? లేక ప్రయివేటు రంగమును బలపరచుతున్నారా? ప్రభుత్వ రంగమును బలపరచ దలచుకుంటే యీ కార్పొరేషన్ వ్యవహారాలను చక్క చేయాలి. ఇప్పుడు సుప్రీమ్ కోర్టులో

యీ విషయం ఉంది కాబట్టి సబ్ జుడిస్ అవుతుందని మంత్రిగారు అంటున్నారు. కాని ఎన్.జి.ఓ.ల విషయంలో కూడా సుప్రీమ్‌కోర్టులో వ్యవహారం ఉండగానే యిక్కడ పరిష్కారం చేసుకున్నాము, కొన్ని కార్పొరేషన్స రద్దు విషయంలో మేము చేయాలనే అన్నాము. ఎందుకంటే అక్కడ చైర్మన్ పోస్టులు దండగ రాజకీయ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడానికి ఆ కార్పొరేషన్ ఉపయోగించుకున్నారు కాబట్టి వాటిని రద్దు చేయడంతో మేము ఏకీభవిస్తున్నాము కాని యీ కనస్ట్రక్షన్ కార్పొరేషన్ విషయం అలాంటిది కాదు. కాబట్టి దానికి ఆర్థిక వనరులు సమకూర్చాలి. ఇది వరకు వారికి యిచ్చిన డబ్బుతో 150 కోట్ల రూపాయలు పని చేస్తే అందులో 110 కోట్ల రూపాయల పని కేవలం గిట్టుపాటు కాని, కాంట్రాక్టర్ల వదలిన పనులు చేపట్టడం వల్ల వారికి ఆ నష్టం వచ్చింది కాబట్టి దీనిని ప్రభుత్వ పాలసీగా నిర్ణయించి ప్రయివేటు రంగము అభివృద్ధి చేయాలా? పబ్లిక్ రంగాన్ని అభివృద్ధిచేసుకులా అనేది తేల్చుకొండి. పబ్లిక్ రంగం ఉంచదలచుకుంటే యీ కార్పొరేషన్ రద్దును ఉపసంహరించుకుంటామని హామీ యివ్వాలని కోరుతున్నాను.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—నేను ఇదివరకు చెప్పినదాని కంటే చెప్పేది ఏమిలేదు.

**Re: Partial Attitude in Supply of water to the fields under Nagarjuna Sagar Left canals.**

శ్రీ ఎన్. శ్రీనివాసుల్ రెడ్డి:—1983 ఖరీఫ్ సీజనుకు 15-7-83న నాగార్జునసాగర్ ఎడమ కాలువ లోనికి నీరు వదిలారు. ఇది 31-12-83వరకు కొనసాగుతుంది. 23-7-1983 తేదీ నాటికి దేవులపల్లి, పాలేరు రిజర్వాయర్లు రెంటిలోను నీటి మట్టం బాగా పెరిగాయి.

15-7-1983 వరకు కాలువలలో లైనింగు పని కొనసాగు తున్నందువలన, లైనింగు క్యూరింగ్ అయి, గట్టి పడటానికి వీలుగా నీటిని క్రమేణా వదలవలసి వచ్చింది. ఈ విధంగా కాలువల లోనికి నీటి సరఫరా క్రమక్రమంగా పెరిగింది. అనగా 16-7-83న 1612 క్యూసెక్కులు వుండగా 16-8-83 నాటికి 9,500 క్యూసెక్కులకు పెరిగింది.

15-7-83 తర్వాత ఎన్. జి. ఓ. ల సమ్మె జరుగుతున్నప్పటికీ, నిరంతరాయంగా నీటి సరఫరా కొనసాగటానికి, నీటిని క్రమబద్ధీకరించడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరిగింది.

దురదృష్ట వశాత్తు 99వ మైలు వద్ద అకస్మాత్తుగా నీరు కారి పోతున్నట్లు కనుగొనడం జరిగింది. అందువలన, 99వ మైలుకు దిగువన అనగా 12, 13, 14 బ్లాకులకు నీటిసరఫరా నిలిపి వేశారు. మరమ్మత్తు చేయడానికి మూడు రోజులు పట్టింది. నీటి మట్టం స్థాయి పెరగడానికి ఇంకో మూడు రోజులు పట్టింది.

చుట్టుపట్ల గల ఎగువ ప్రవాహం బ్లాకులోని పరిస్థితిని పోల్చి చూచినపుడు 9, 10, 11 బ్లాకులలో గల 52, 866 ఎకరాల అభివృద్ధి చేసిన ఆయకట్టుకు గాను 7,340 ఎకరాల విస్తీర్ణంలో నాట్లు పూర్తి కాగా, 12, 13, 14 బ్లాకులలో గల 9, 17, 463 ఎకరాల అభివృద్ధి చేసిన ఆయకట్టుకుగాను 7, 348 ఎకరాల విస్తీర్ణంలో నాట్లు పూర్తి అయ్యాయి. ఈ క్రింది కారణాలవలన ఆ విధంగా స్వల్పమైన తేడా కనుపించింది.

1. 12, 13 14 బ్లాకులకు నీరు చేరడానికి దాదాపు 5 రోజులు పడుతుంది.

2. నీటిని పాలేరు రిజర్వాయరు లోనికి వదిలే ముందుగా దేవులపల్లి రిజర్వాయరు లోనికి వదిలి దానిని నింపాల్సి వుంటుంది. అప్పుడే నీటిని 5 నుండి 14 వరకు గల బ్లాకుల లోని పంపిణీ కాల్వల లోనికి విడుదల చేయడానికి వీలు అవుతుంది.

3. 9, 10, 11 బ్లాకులు ఎగువ ప్రవాహపు ప్రదేశంలో ఉన్నందున, దేవులపల్లి రిజర్వాయరు నుండి నేరుగా నీటిని తీసి కొన్నందువల్ల ముందుగానే నారుమళ్లను వేస్తే ప్రయోజనం చేకూరింది. ఈ విధంగా 12, 13, 14 బ్లాకులతో పోల్చినపుడు నాట్లు ముందుగా మొదలయ్యాయి.

99వ మైలు వద్ద లీకేజి కారణంగా 12, 13, 14 బ్లాకులకు నీరు సరఫరా చేసే కాలం తప్పని సరిగా ఒక వారంపాటు తగ్గింది. నాట్లు ప్రారంభించే ఒక నెల కాలంలో మొదటి 5 రోజులు నీటి ప్రయాణానికి సరిపోయింది.

12, 13, 14 బ్లాకులకు 2'57 క్యూసెక్కుల నీరు అవసరం కాగా 1నుండి 11 వరకు గల బ్లాకులకు 2446 క్యూసెక్కుల నీరు అవసరం అనే విషయాన్ని ప్రత్యేకంగా గుర్తించవలసి ఉంటుంది. నీటి అవసరాలు ఇలా ఉండగా 1 నుండి 11వరకు గల బ్లాకులకు 2,435 క్యూసెక్కులు, 12, 13, 14 బ్లాకులకు 2286 క్యూసెక్కుల నీరు వదలడం జరిగింది. ఈ రీతిగా బ్లాకులకు సరిపడ నీరు సరఫరా చేయడానికి అన్ని విధాల కృషి జరిగినట్లు గ్రహించ వచ్చును.

3,4 వారాల లోపల ఇతర బ్లాకులతో సమానంగా 12, 13, 14 బ్లాకులలో కూడా నాట్లు పూర్తి చేయడానికి వీలుగా నీటిని సరఫరా చేసే నిమిత్తం ప్రత్యేక మైన ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.

శ్రీ వి. లక్ష్మీనారాయణ (కోదాడ) :—అధ్యక్షా, దాదాపుగా 12 సంవత్సరాలుగా జరుగుతున్న ఘోష ఇది. నాగార్జునసాగర్ ఆనకట్టు క్రింద, ఇది కట్టిన తరువాత, కుడి, ఎడమ అని రెండు కాలువలున్నాయి. ఈ ఎడమ కాలువకు అంతవరకూ జోన్ లో నీరు వదలడం ఎప్పుడూ జరుగలేదు. ప్రతిసారి అన్నా ప్రకారం వారు నీటిని పెట్టడం, మహాజర్లు ఇవ్వడం జరుగుతోంది కాని జోన్ లోనివ్వు 12-30p

వదలడంజరుగలేదు. జూలైలోనే వదులుతున్నారు. ఈసారి జూలై 27వ తారీకున వదిలారు. దీని వలన ఆగస్టు 4, 5 తారీకులు వచ్చినా నీరు చాలా కొద్దిగానే ఉంది. కొన్ని చోట్ల వరదలు వస్తున్నా. కోదాడ నియోజక వర్గంలో ప్రస్తుత పరిస్థితి ఎట్లా ఉందంటే వారు మడులు ఎండి పోతున్నాయి. ప్రత్యేకంగా ఈ 13వ బ్లాకుకే నీరు రావడం లేదు. ఛీఫ్ ఇంజనీరు, ఇతర లోకల్ ఇంజనీర్లకు పదే పదే విజ్ఞప్తి చేయడం జరిగింది. 1, 17,463 ఎకరాలకు గాను, 7,848 ఎకరాలలో నాట్లు పూర్తి అయినాయని వారన్నారు. ఈ నెలాఖరు కల్లా నాట్లు పెట్టకపోతే, కోట్లాది రూపాయల పెట్టుబడి అంతా గంగపాలు అవుతుందని వారికి తెలుసు. అయినా ఇంకా నాలుగు వారాలలో చేస్తామంటున్నారు. పెట్టుబడి అంతా ఏమవుతుంది? ఇది ఈ సంవత్సరం సమస్య కాదు. ప్రతీ సారి ఇదే రకంగా ఉంది. ఇందుకుగాను శాశ్వతమైన ఏర్పాట్లు చేయకపోతే పరిస్థితి చాలా దారుణంగా ఉంటుదని తెలియచేస్తున్నాను. పోయిన సారి కూడా ఇదే జరిగి, పంట దిగుబడి పాడైపోయింది. ఈ పరిస్థితి కొనసాగితే రైతులు ముందు ముందు ఏమిచేయాలో అర్థం కావడంలేదు. పంట నష్టం అయినా కూడా బ్యాంకులు, సహకార బ్యాంకులు, కోపరేటివ్ సొసైటీలు రైతులకు ఇచ్చిన అప్పులను తీర్చమంటున్నాయి రైతు పరిస్థితి క్లిష్టంగా ఉంది. ఈ ఎడమ కాలువ నీరువదలడంలో జాప్యం జరగడం గత 12 సంవత్సరాలుగా వస్తోంది. కుడి కాలువకు అంతా సక్రమంగానే ఉంది. ప్రతిసారి జూన్ 10 వ తేదీ కల్ల నీరు వస్తుంది కాని ఈ సారి మాత్రమే తైనింగు పేరుతో నీరువదలని మాటవాస్తవమే. కుడి కాలువకు వదలడం, ఎడమ కాలువకు జాప్యం చేయడం ఎందుకు జరుగుతోంది? ఈ సంవత్సరం తైనింగు అన్నారు. ప్రతిసారి ఏదోకారణం చెబుతుంటారు. ఇంకో ముఖ్యమైన విషయమేమంటే 13వ బ్లాకుముందు, వెనుకలకు ఏ మార్పు లేదు. మరి దీనికి మాత్రమే ఎందుకు? నందిగాములో నాట్లు పూర్తి అయినాయి. ఈ 13వ బ్లాకుకే నీరురావడం లేదు. ఇది మధ్యలోఉంది. ఎందుకు ఈ అన్యాయం జరుగతోంది? పైన, క్రింద బ్లాకులలో నాట్లు పూర్తి అయినాయి. మధ్యలోగల కోదాడలోనే కాలేదు. ఛీఫ్ ఇంజనీరును కూడా అడగడం జరిగింది. పని ప్రారంభం చేయిస్తామని అన్నారు. ఈ కాలువల పరిస్థితి చాలా అస్తవ్యస్తంగా ఉంది. 99 మైలుకు గండి పడిందన్నారు. 99 మైలు కాదు. 13 వ బ్లాకులో ఇది 72 వ మైలులో ఉంది. దీనికి నీరు పంపడానికి బాధలేదు. రెండు లక్షల ఎకరాల భూమి ఎఫెక్ట్ అయింది. నాలుగు లక్షల కుటుంబాలు దీనితో ముడిపడి ఉన్నాయి 10 సంవత్సరాల నుండి జరుగుతున్న కార్యక్రమం ఇదే. దీని గురించి మంత్రి గారికి కూడా చెప్పాము. టెయిల్ ఎండ్ ఏరియాల సమస్యను పరిష్కరించకపోతే ఇంకా అన్యాయం జరుగుతుంది. దాదాపు రెండు లక్షల ఎకరాలలో ఈ 10 — 15 బ్లాకుల వరకూ 60 వేల ఎకరాన టేలెండ్ ఏరియాగా ట్రీట్ చేయబడుతోంది.

ప్రాజెక్టు మొదలు పెట్టినప్పుడు 1,64,000 ఎకరాలు లెక్క వేశారు. సగం జరుగుతున్నా, 40 ఎకరాల కన్నా పెరగడం లేదు. ఈ రెండు లక్షల ఎకరాలలో 50 ఎకరాలు టేలెండు ఏరియాలుగా ట్రీట్ చేయబడాయి. అచ్చట రైతులు చాలా నష్టపోతున్నారు. ఇప్పటికే భూములను అమ్ముకుని వేరే చోటకు వెళ్లిపోయారు. కనుక ముఖ్యంగా నేను కోరేదేమంటే డైవర్షన్ స్కీమును వెంటనే మొదలు పెట్టాలి. వెంటనే నీరు వదిలే ఏర్పాట్లు చేయాలి. ఎక్కువ మొత్తంలో నీరు వదలాలి.

శ్రీ వల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—అధ్యక్షా, కొంత ఇబ్బంది జరిగిన మాట వాస్తవం. లైనింగ్ కొంత కారణం. 88 వ మైలు వద్ద బొక్క పడడం కొంత కారణం. నిన్ననే ఎక్స్-అఫిషియో సెక్రటరీ రాజారావు గారితోను నాగార్జునసాగర్ చీఫ్ ఇంజనీరు రామోహనరావు గారితోను మాట్లాడాను. 20 రోజుల లోపల నారు చేయడానికి ఎంత నీరు సరిపోతుందో అంత నీరు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని 20 రోజుల లోపల నాట్లు వేయడానికి పని పూర్తి చేస్తామని చెప్పారు. టెయిల్ ఎండ్ కమిటీ రిపోర్టు ప్రభుత్వ పరిశీలనలో ఉంది. శ్రీశైలం నుంచి నాగార్జునసాగరుకు నీరు వచ్చినప్పుడు పరిస్థితి ఇంకా ఇంప్రూవ్ అవుతుంది. జూలై మొదటి వారంలో కుడి కాలువ అయినా ఎడమ కాలువ అయినా నాగార్జునసాగరు క్రింద నీరు రావడం జరుగుతూంటుంది. ఎడమ కాలువ విషయమై చిన్న చూపు చూసే పరిస్థితి లేదు. భవిష్యత్తులో ఇంకా ఎక్కువ జాగ్రత్త తీసుకుంటామని మనవిచేస్తున్నాను.

## PAPERS LAID ON THE TABLE

1. re: amendments to the A.P. Public Service Commission Regulations, 1963.

Sri N. Sreenivasul Reddy:—Sir, on behalf of the Chief Minister, I beg to lay on the Table a copy of the Notification issued G.O. Ms. No.363, General Administration (Services-A) Department, dated 15-7-1982, containing an amendment to the Andhra Pradesth Publ.c Service Commission Regulstions, 1963 in compliance with the requirements of clause (5) of Article 320 of the Constitution of India.

2. re. Andhra Pradesh Silk Worm Seed and Cocoon (Control) Rules, 1983.

Sri N. Sreenivasul Reddy: Sir, on behalf of the Chife Minister, I beg to lay on the Table a copy of the Andhra Pradesh Silk Worm Seed and Cocoon (Control) Rules, 1983 issued in G.O.Ms. No. 101, Industries and Commerce (SP&S) dated 28-2-1983, as required under sub-section (3) of Section 13 of the Andhra Pradesh Silk Worm Seed and Cocoon (Control) Act, 1956.

Mr. Speaker: Papers laid.

## GOVERNMENT BILLS

1. The Andhra Pradesh Marriages Validation (Repeal) Bill, 1983.

Sri N. Sreenivasul Reddy: Sri, on behalf of the Chief Minister, I beg to move for leave to introduce the Andhra Pradesh Marriages Validation Repeal Bill, 1983.

Mr. Speaker: Motion moved.

The question is;

"That leave be granted to introduce the Andhra Pradesh Marriages Validation Repeal Bill, 1983."

The Motion was adopted and the Bill was introduced.

3. The Andhra Pradesh Public Premises (Eviction Of Unauthorised Occupants) Amendment Bill, 1983.

Sri N. Sreenivasul Reddy: Sir, I beg to move for leave to introduce the Andhra Pradesh Public Premises (Eviction of Unauthorised Occupants) Amendment Bill, 1983.

Mr. Speaker; Motion moved.

The question is:

"That levave be granted to introduce the Andhra Pradesh Public Premises (Eviction of Unauthorised Occupants) Amendment Bill. 1983."

The Motion was adopted and the Bill was introduced.

Mr. Speaker: We shall take up the General Discussion on the Budget for 1983-84 in the evening at 4.00 p.m. Now, let us take up the non-official Resolutions.

శ్రీ ఎం.ఓంకార్ :—సాయంత్రం సమావేశం ఉంది కనుక నాన్ అఫిషియల్ కార్యక్రమంలో రెండు గంటలకు తక్కువ టైం సాయంత్రం సమావేశంలో ఇచ్చి తరువాత బడ్జెటు చర్చకు పోతే బాగుంటుంది. ఇటువంటి సాంప్రదాయం ఇదివరలో ఉన్నది. తిరిగి బాలెటు తీయడం అనే ప్రశ్న లేకుండా ఇప్పుడున్న ఎజెండానే ఇన్‌కంప్లీటుగా ఉన్న దానిని తరువాతి శుక్రవారాల్లో తీసుకుంటారు. ఆ సాంప్రదాయాన్ని కూడా ఇదివరకు అనుసరించినదే. శ్రీనివాసులరెడ్డి గారికి తెలుసు. ఆ విధంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:—ఇప్పుడే బడ్జెట్ చర్చతీసుకుని సాయంత్రం నాన్-అఫిషియల్ కార్యక్రమం తీసుకుంటే బాగుంటుదని నేను సూచిస్తున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులరెడ్డి :— ఈ మంత్రులందరూ మరల సాయంత్రం నాన్-అఫీషియల్ కార్యక్రమానికి రావలసి ఉంటుంది. ఇప్పుడు ఆర్థిక మంత్రి గారు కౌన్సిలులో ఉన్నారు. అందుచేత సాయంత్రం బడ్జెట్ చర్చ తీసుకుంటే బాగుంటుంది. మరల బాలెటు అక్కర లేకుండా ఇదే ఏజెండాను తీసికోవచ్చును కాని తీర్మానాలను ఎప్పటికప్పుడు మూవ్ చేయవలసి ఉంటుంది.

## NON OFFICIAL RESOLUTION

Recommending the Government to make suitable Amendments to the Andhra Pradesh Agricultural Land Ceiling Act, empowering the District Collectors

శ్రీమతి ఎం. స్వరాజ్యం :— అధ్యక్షా, నేను ఈ క్రింది తీర్మానాన్ని సభ ముందు ప్రవేశ పెడుతున్నాను :—

" భూస్వామికి చెందిన భూమి ఏ విధముగా నైనను దాచిపెట్టబడినప్పుడు ఆ కేసులనన్నింటిని తనకు తానుగా కాని లేదా ఎవరైనా వ్యక్తి చేసిన దరఖాస్తుపైన కాని తిరిగి ప్రారంభించుటకు జిల్లా కలెక్టర్లకు అధికారమిచ్చుటకు వీలు కల్పించుటకై ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూగరిష్ఠ పరిమితి చట్టమునకు తగు సవరణలను తీసుకొని రావలసిందిగా ప్రభుత్వమునకు ఈసభ సిఫారసు చేయుచున్నది. ఇంకను, సదరు చట్టమును అమలు చేయుటకు సమర్థవంతమైన చర్యలను గైకొనవలసిందిగా సిఫారసు చేయుచున్నది.

మిస్టర్ స్పీకర్ :—తీర్మానం ప్రవేశపెట్టడమైనది.

శ్రీమతి ఎం. స్వరాజ్యం :— అధ్యక్షా, ఈ తీర్మానాన్ని సభవారు చాలా లోతుగా ఆలోచించి పాస్ చేయాలని కోరుతున్నాను. ఇందులోని ప్రతి పాదనకు సంభంధించిన సూచనలను గౌరవ సభ్యులు సూచించాలని కోరుతున్నాను. ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో చేసిన ఏ వాగ్దానాలైనా అమలు చేయడానికి మొదటి దశగా సమాజంలో అట్టడుగున ఉన్న వ్యవసాయ కూలీల ఆర్థిక పరిస్థితి మెరుగు పరిస్తేనే కాని సమాజానికి మేలు చేసినట్లు కాదని చెబుతున్నాను. మనదేశంలో, ముఖ్యంగా మన రాష్ట్రంలో 70-80 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి వున్నప్పుడు వ్యవసాయానికి సంబంధించి ఏ రకమైన విప్లవాత్మకమైన మార్పులు తలపెట్టకుండా గ్రామాలలోని పేద జనానికి, హరిజన, గిరిజన, ఇతర బలహీన వర్గాలకు మేలు చేకూర్చలేము. అంటే మన సమాజ విధానంలో ఏ మార్పు తలపెట్టాలన్నా భూసమస్య అనేది మౌలికమైన ఇరుసు లాంటి సమస్య.

ఈ సమస్యను పరిష్కరించలేని ఏ ప్రభుత్వమైనా పల్లెలలో [illegible] నో ఉద్యోగాలు చూపిస్తామని అంటే జరిగేటట్టు కల్ల: గత 30 సంవత్సరాలుగా

కాంగ్రెస్ పాలనలో ఋజువైనది. కాంగ్రెస్ పాలనలో కూడా భూసంస్కరణలను అమలుచేస్తామని ఆశ చూపించి అమలుచేయకుండా దిగజార్చారు. 11 లక్షల ఎకరాలు సేకరించామని చెప్పి సాగుకు పనికిరాని 2లక్షల ఎకరాల భూమిని పంపకము చేయడం జరిగింది. చల్లపల్లి భూముల సమస్య ప్రభుత్వానికి ఒక సవాలుగా వుంది. పరకముగాను వారు ఖజ్జాను కల్గివుండటానికి వీలులేదని మద్రాసు హైకోర్టు తీర్పు యిచ్చినది. ఆ భూమిని పేదవారికి పంచటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. రాష్ట్రము మొత్తము మీద పేదవారు భూ సమస్యపైన విపరీతమైన ఆందోళన చేస్తున్నారు. పల్లెలలోని పేద ప్రజలకు భూమి పంపకము జరగనందువల్ల పట్టణాలకు తరలివస్తున్నారు. ఏదో ఫుట్‌పాత్స్ మీద జీవించవలసిన పరిస్థితి కల్గుతున్నది పట్టణాలలో జీవనోపాధి దొరకక. తెలుగు దేశం పార్టీ ప్రభుత్వమైనా ఈ సమస్యను చాల లోతుగా పరిశీలించాలి. ఈ భూ సమస్యను పరిష్కరించకుండా ఏదో చేస్తామనుకోవడం వట్టి కల్ల. కొద్దిమంది చేతులలో భూమి కేంద్రీకృతమై వుంది. జండారామవంలో ఒక భూస్వామి ఇద్దరు కొడుకులు, 3 పేర్లతో మూడు సీలింగ్స్ వుంచుకొన్న విషయాన్ని కలెక్టరు దృష్టికి తీసుకువచ్చాము. అయినా 5 సంవత్సరాలనుంచి పెండింగ్‌లో వుంది. గొట్టిపల్లి భూసామికి 1100 ఎకరాలు వుంది. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చాము. దీనిని పంచలేదు. దున్నేవారికి భూమి అనేది అమలుచేయనంత కాలము పేదవారి భూ సమస్యను తీర్చటానికి వీలుకాదు. ఈ భూమి యజమాని అనుకొన్న రోజున దున్నేవాడు ఎక్కువ పంటను పండించగలుగుతాడు. ఏవో వృత్తి కేంద్రాలు పెట్టినందువల్ల ప్రయోజనము లేదు. అటువంటి కేంద్రాల విషయం ఏమయినదో తెలుసు. ఒక్కొక్క భూస్వామికి 25 ఎకరాలు మాత్రమే వుంచి మిగిలినభూమిని పేదప్రజలకు పంచడానికి ప్రభుత్వం ముందుకురావాలి. దానికి తగిన సవరణలు భూసంస్కరణల చట్టములో తీసుకురావాలి. చల్లపల్లి రాజా భూముల సమస్యను వెంటనే పరిష్కరించటానికి పూనుకోవాలని చెబుతూ ఈ తీర్మానమును సభవారు ఏకగ్రీవముగా ఆమోదించాలని కోరుతూ శలవుతీసు కుంటున్నాను.

(శ్రీ ఎస్. వెంకటరత్నం ఇన్ ది చైర్)

శ్రీ ఎస్. రాఘవరెడ్డి : —చాలమంది భూస్వాములు బినామీ పద్ధతిలో తప్పుడు పేర్లతో సీలింగ్‌కి మించిన భూమిని వుంచుకొంటున్నారు. అటువంటి కేసులు కలెక్టరు దృష్టికి వచ్చినప్పుడు వాటిని తిరగదోడడానికి అవకాశం లేకుండా వుంది. దానికి అవసరమైన సవరణ చట్టములో చేయాలనేది ఈ తీర్మానపు సారాంశము. కలెక్టరు సూ మొటోగాని, లేక వారి దృష్టికి తెచ్చినపుడు గాని తిరగదోడి భూమిపైన పేదవారికి హక్కు కల్గించాలని ఉద్దేశ్యము. ఇంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వాలు చేయకున్నా మాటలైనా చెప్పేది, కాని తెలుగుదేశం

పార్టీ మాటలు కూడా మారింది. అసలు భూసంస్కరణల పైన వీరి అభిప్రాయము ఏమిటి? ఏమి చేయబోతున్నారు? ముఖ్యమంత్రిగారు ఎక్కడో అన్నట్లుగా వుంది కాని వారి వైఖరి ఏమిటో స్పష్టముగా తెలియదు. చల్లపల్లి రాజాగారికి సీలింగ్ పైన 8000 ఎకరాల భూమి వుంది. ఈ భూమిని తీసుకోడానికి వీలులేదని మద్రాసు హైకోర్టుకు పోతే మన ప్రభుత్వ జూరిస్‌డిక్షన్‌లోనే వుంది కాని తమిళ నాడు స్టేటుకు సంబంధములేదని తీర్పు చెప్పింది. దానిపైన మన ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనంచేసుకొని పంచలేదు. భూస్వామి కౌలుదారులు అనే పేరుతో పేదప్రజానీకముమీద దాడి చేయిస్తున్నారు. ఆ భూమిని స్వాధీనము చేసుకొనటము లోనే ప్రభుత్వ ఉద్దేశము ఋజువైనది. తాతమ్మకల సినిమాలో చెప్పిన అభిప్రాయమే ముఖ్యమంత్రిగారికి వుందా? లేక ప్రభుత్వములోకి వచ్చినతరువాత వారి అభిప్రాయము మారినదా? పేదలపట్ల వారు ఎట్లా వ్యవహరిస్తారనేది వుంది. స్వాధీనపర్చుకొన్న భూమిని పంచకుండా వుండడానికి గల కారణమేమిటి? చిన్న లిటిగేషన్ వచ్చినపుడు దాని పరిష్కారానికి చర్య తీసుకొనకపోయేటప్పటికి ఆ భూస్వామి మైనర్ పిల్లలు మేజర్స్ అవుతున్నారు. దానితో ఆ భూమి వారికే దక్కుతున్నది. సీలింగ్ పైన వున్న భూమికి సంబంధించిన కేసులను కలెక్టరు తిరుగ తోడి, ఆ భూమిని స్వాధీనము చేసుకొని పంచడానికి చర్యలు తీసుకోవాలి. సీలింగ్ యాక్టును సవరించ డానికి చర్యలు తీసుకొంటే వారు పేదవారి పక్షమా లేక పెద్దవారి పక్షమా అనేది తేలుతుంది. ఈ చట్ట సవరణకు పూనుకొని పేద వారికి భూమి యివ్వాలని మనవిచేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజబలి:-- అధ్యక్షా. ఈ తీర్మానమును బలపరుస్తున్నాను భూసంస్కరణలు ఒక విప్లవనినాదంగా ఆంధ్రరాష్ట్రములో ఆవిర్భావము చెంది వున్న సంగతి మనకందరకు తెలుసు. ఫ్యూడల్ వ్యవస్థకు వ్యతిరేకముగా జరిగిన పోరాటములో ప్రధానిని ప్రధానాంశముగా తీసుకున్నారు. స్వాతంత్ర్యము వచ్చిన తరువాత, అంతకుముందు నవాబు కాలములోను చారిత్రిక అనుభవాలు కల్గిన మనము ఇంతవరకు భూసంస్కరణలను అమలుచేయలేని స్థితిలో వున్నాము. పోని మొన్నటి వరకూ మన రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వాలే అధి 1-00 p.m.
కారంలో వున్నాయి. వారు కొన్ని చట్టాలు తీసుకువచ్చారు. వాటి ద్వారా వచ్చిన మిగిలిన భూములు ముందు పది లక్షలు అని అన్నా చివరకు కాగితం మీద 4 లక్షలు చూపించారు. ఆ నాలుగు లక్షల ఎకరాల మిగులుభూమిని అయినా భూమి లేని నిరు పేదలకు పంచటానికి ప్రయత్నించలేదు. ప్రభుత్వ పాలసీ లోప భూయిష్టంగా వుంది. ప్రభుత్వ యంత్రాంగం కూడా ముందుకు రావడంలేదు. ముఖ్యంగా మా జిల్లా కలెక్టరు స్పష్టంగా తేలిన భూమిని స్వాధీనం చేసుకొని పంచ టానికి ముందుకు రావడం లేదు. ఇప్పుడు రాఘవరెడ్డిగారు చెప్పినట్లు చల్లపల్లి జమీందారుకు కృష్ణా జిల్లాలో రెండు తాలూకాలలో పది 20 గ్రామాలలో భూమి మిగిలి వుంది. హైకోర్టు తీర్పును కూడా పరిపాలించడం లేదు. 2700,8

వేల ఎకరాల భూమిని పంచటానికి ప్రభుత్వం తాత్సారం చేస్తున్నది. దానిని బట్టి భూసంస్కరణ పట్ల ప్రభుత్వ వైఖరి అనుకూలంగా లేదని అర్థమవుతున్నది. భూస్వాములకు అనుకులంగానే అధికారులు కూడా ప్రవర్తిస్తున్నారు. మిగులు భూమిని పేద ప్రజలకు ఇస్తామని అనేక వాగ్ధానాలు చేస్తున్నాము. ఇప్పటికైనా మిగులు భూమి తేలిన చోట వెంటనే స్వాధీనం చేసుకుని భూమి లేని నిరుపేదలకు కలెక్టరు అజమాయిషి క్రింద పంపకం చేయాలి. ఏ విధంగా పంపకం చేయలో సిలింగ్ యాక్టులో గైడ్‌లైన్స్ వున్నాయి. వెంటనే ప్రభుత్వ యంత్రాంగాన్ని కదిలించి మిగులు భూమిగా తేలిన దానిని భూమిలేని నిరుపేదలకు పంచాలి. ఈ తీర్మానాన్ని పార్టి విభేదం లేకుండా అందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ కె. పాపయ్య(రామన్నపేట):—అధ్యక్షా, శ్రీమతి మల్లు స్వరాజ్యం గారు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానాన్ని బలపరుస్తూ కొన్ని విషయాలు తెలియ చేయదలిచాను. ఈ తీర్మానం సబబుగా వుంది, మనం రాజుల పాలన నుండి, జాగీర్దార్ల పాలన నుండి ప్రజాస్వామ్య పరిపాలనలోకి వచ్చాము. ఈ ప్రజాస్వామ్య పరిపాలనలో దున్నేవాడికే భూమి అన్న నినాదం ప్రతి ఎన్నికలలో ప్రతి ప్రభుత్వం ప్రజలకు వాగ్ధానం చేస్తూనే వస్తున్నది. దానిని పురస్కరించుకొనే భూ సంస్కరణ చట్టం తీసుకు రాబడింది. కాని దానిని చిత్తశుద్ధితో అమలు చేయలేదు. వాస్తవంగా చూస్తె భూస్వాముల భూమి పోలేదు. వారు బంధువుల పేర, పాలేర్ల పేర పెట్టుకొని తమ భూమిని తామే వుంచుకున్నారు. సీలింగ్ ఫారాలు ఎలా నింపాలో తెలియని వారు, కొందరు అమాయకులు మాత్రం భూమిని కోల్పోయారు. నిజంగా వారికి భూమి తక్కువగా వున్నా, కుటుంబ సభ్యులు ఎక్కువ మంది వున్నా ఫారమ్ నింపటం తెలియక తమ భూములు కోల్పోయారు. అది అన్యాయం. వారికి కూడా న్యాయం చేయాలి. భూ సంస్కరణ నుండి తప్పించుకున్నా పెద్ద పెద్ద భూస్వాములనుండి భూమి స్వాధీనం చేసుకోవడమే కాక ఇలాంటి అమాయకులకు కూడా న్యాయం కలుగ చేయాలి: వీరు విషయాని కలెక్టరు తిరిగి పరిశీలించి వారికి న్యాయం కలుగచేసే అవకాశం కల్పించాలి. ట్రిబ్యునల్ నిర్ణయించిన తరువాత ఏమీ చేయటానికి వీలులేదని ప్రభుత్వం అనకుండా ఫారమ్ నింపటం తెలియని అమాయకులకు న్యాయం కలుగచేయటానికి అవకాశం కల్పించాలి. కేంద్రంలో వున్న కాంగ్రెసు ప్రభుత్వం కూడా తమ 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమంలో సీలింగ్ లో వచ్చిన భూములను సత్వరం పరిష్కరిస్తామని వాగ్దానం చేశారు కనుక దానిని కూడా దృష్టిలో పెట్టుకొని వెంటనే వాటిని పరిష్కరించాలనే సదుద్దేశ్యమే వుంటే చట్టాన్ని సవరించి కలెక్టర్లకు అధికారాలు ఇచ్చి మిగులు భూములు వున్న వారి నుండి స్వాధీనం చేసుకోవడమే గాకుండా తక్కువ భూమి వుండి కోల్పోయిన వారికి న్యాయం చేయటానికి పూనుకోవాలని కోరుతు సెలవు తీసుకుంటున్నాను.

(శ్రీ) పి. జంగారెడ్డి:— అధ్యక్షా, ఈ భూసంస్కరణల చట్టాలు 1952 నుండి 53, 54 లలో గాని తరువాత గాని ఆంధ్ర తెలంగాణ ప్రాంతాలలో టెనెన్సీ యాక్టు వచ్చింది. 1961 లో భూసంస్కరణల చట్టం వచ్చింది. ఇటీవల ఒకటి వచ్చింది. అయితే ఎవరైతే భూసంస్కరణల చట్టం వస్తుందని పసిగట్టిన భూస్వాములు వున్నారో వారు తమ భూములను కుక్కల పేర నక్కల పేర పెట్టుకున్నారు. అంతేగాక భార్యకు విడాకులు యిచ్చి భార్యకు ఒక మతం తనకు ఒక మతం తెచ్చుకున్న విషయాలు మనకు తెలుసు. మనం ఎన్ని చట్టాలు చేసినా ఆ చట్టాలను వమ్ము చేయడానికి ఆధారాలను పుట్టించుకొని విడాకుల పేరుతో రకరకాల పేర్లతో భూములు దక్కించుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఉయ్యూరు చల్లపల్లి రాజాల భూముల సందర్భములో గాని మిగతా చోట్ల ఎక్కడ చూచినా గాని భూస్వాములు మాత్రం చట్టం క్రింద చాలా తక్కువ భూములను యిచ్చారు. పాపయ్యగారు చెప్పినట్లుగా అమాయకులు ఎవరైనా 60, 70 ఎకరాలు వున్నవారు ముగ్గురు కొడుకులు వున్నారు గదా, వారు మైనరు అయినా, వారి హిస్సా ఎక్కడ పోతుందన్న ఆలోచనతో వున్నవారి భూమి పోయింది తప్ప ఎలా తప్పించుకోవాలని ఆలోచన వున్నవారు ఎలాగు తప్పించుకున్నారు. అందుకే చివరకు లెక్క వేస్తే భూసంస్కరణలను అమలు చేయడానికి మనము అధికారుల కొరకు భూమిని వెలికి తీయడానికి ఎంత అయితే ఖర్చు పెట్టాము ఆ డబ్బు పెడితే అంత కంటే ఎక్కువ భూమి వచ్చేది అనే అనుమానం కలిగించే పరిస్థితిని భూస్వాములు కలుగ జేశారు. భూసంస్కరణల చట్టం వచ్చింది, భూములు వస్తాయని ఆశపడిన నిరుపేదలకు నిరాశ మిగిలింది. వాటి వల్ల ఆఫీసర్లు భూస్వాములు అయినారు, ధనవంతులు అయినారు. కొన్ని లక్షల రూపాయలు ట్రిబ్యునల్ అధికారులు సంపాదించిన ఉదంతములు మనకు కనబడుతున్నాయి. వాస్తవానికి గ్రామీణ జీవితములో భూమి మీద ఎక్కువ మందికి కన్ను వుంటుంది. హైదరాబాదు బొంబాయి నగరాల్లో వున్నట్లుగా పది అంతస్తుల మేడలు వుండే కాదు. భూసంస్కరణల రాజకీయ స్లోగన్ 52 నుండి యిప్పటి వరకు వింటున్నాము. 52 నుండి భూసంస్కరణల పేర ఉద్యమాలు జరుగుతున్నాయి. దానిని అంతం చేయాలంటే చేసిన భూసంస్కరణల చట్టాన్ని చిత్తశుద్ధితో అమలు చేయవలసిన నైతిక బాధ్యత ప్రభుత్వం మీద అయినా వుంది. ఇటీవల మనం చూస్తున్నాము. వరంగల్, నిజామాబాదు, కరీంనగరంలలో రాడికల్ విద్యార్థులు గాని యూత్ లీగ్ గాని భూసంస్కరణల చట్టము మేరకు దక్కించుకున్న భూస్వాముల భూములను అక్రమంగా పోయి దున్నిన సందర్భములో లా అండ్ ఆర్డరుకు కారణమై అశాంతికి కారణభూతం అవుతున్నాయి. భూములను చట్టబద్ధంగా వెలికి తీయాలి. ఒక వేళ మనము వెలికి తీయకపోతే యువకులే ముందుకు వచ్చి వెలికి తీసే పంచి పెట్టే రోజులు వస్తున్నాయని మనవి చేస్తున్నాను. ఇటీవల నా నియోజకవర్గములో మల్లారెడ్డిపల్లె అనే గ్రామములో 250 ఎకరాల భూమిని

భూస్వాములు చట్టాన్ని ధిక్కరిస్తూ దొంగతనంగా పాలేర్ల పేరుతో, కుక్కల నక్కల పేరుతో కాపాడుకుంటుంటే, అక్కడ వున్న యువకులు రాడికల్ యూత్ లీగ్ చేరి ఆ భూమిలో వున్న తుమ్మ చెట్లను, వేపచెట్లను కొట్టివేసి వారే స్వయంగా పంచితే కనీసము వారి భయానికి శాంతిభద్రతల కారణంగా అక్కడ వున్న భూస్వాములు కంప్లేంటు యిచ్చే పరిస్థితి ఏర్పడలేదు. దాని ప్రభావం యింకొకరి మీద పడుతుంది. ఇది రాజకీయ ప్రభావానికి దారి తీస్తుంది. దానికి కారణం మనం భూమిని సక్రమంగా పంచకపోవడమే, అది సక్రమంగా జరిగివుంటే వారికి ఆసరా దొరికేది కాదు. నిజామాబాదు, కరీంనగరం, సిరిసిల్లా, జగిత్యాలలో లా అండ్ ఆర్డరుకు యివే కారణాలు అని మనవి చేస్తున్నాను ఎక్కువ జనం నివసిస్తున్న గ్రామీణ జనానికి కనబడే భూస్వాముల భూమి తప్ప వేరు కాదు కాబట్టి ఆ భూమిని నీవు పోయి దున్నుకో అది నీకే వస్తుంది అంటే ఆకలితో అలమటిస్తున్న రైతులు దున్నుకుంటారు. దానివల్ల ప్రభుత్వం వారి మీద చర్య తీసుకున్నప్పుడు లా అండ్ ఆర్డరు ప్రాబ్లం ఏర్పడుతుంది. కాబట్టి శాంతి భద్రతలు కాపాడడానికి కేవలం వారిని పోలీసులతో అణచడం అంటే తప్పు. భూస్వాముల మీదకు యువకులు గాని నిరుపేద కూలీలు గాని ఎందుకు పోతున్నారనేది మౌలికంగా ఆలోచించినప్పుడు స్పష్టంగా మనకు తెలుస్తుంది. ఇలాంటి వుదాహరణలు చెప్పాలంటే ఎన్నో వున్నవి. ఎవరైనా భూస్వాములు యితరుల పేరుతో పెట్టుకొని దున్నుతున్నాడని కలక్టరుకు కంప్లేంటు యిచ్చినప్పుడు దానిని రెఫ్యూజ్ చేసే పవరు కలక్టరుకు యివ్వండి. ట్రిబ్యునల్ గాకుండా ఐ ఎ ఎస్. అధికారి ద్వారా పునరాలోచన చేయించండి. అది జరిపించనప్పుడు మనం జరిపే కార్యక్రమం యితరులు వేయడానికి సిద్ధంగా వున్నారు. వారికి ఆసరా యిచ్చినట్లు అవుతుంది. శాంతిభద్రతలు కాపాడడానికి చూడాలి. వరంగల్ పరిస్థితి చూచినప్పుడు కాకతీయ కెనాల్ వస్తుంది. రైతాంగం తట్టుకో లేని పరిస్థితి వచ్చి లా అండ్ ఆర్డరు సమస్య వస్తుంది. కాబట్టి ఎవరైతే భూస్వాములు మిగులు భూమిని దక్కించుకున్నారో, వారి మీద కంప్లేంటు వస్తే రీఓపెన్ చేసి మళ్లీ చేయడానికి యీ ప్రభుత్వం సవరణ తీసుకు రావాలి. గత ప్రభుత్వమే ఎగ్జిక్యూటివ్ ఆర్డరు యిస్తుందని చెప్పింది గాని యివ్వ లేదు. కాబట్టి మౌలిక దృష్టితో ప్రభుత్వం ఆలోచించి శాంతిభద్రతలు కాపాడడానికి అది చేయాలి. దానివల్ల పేదలకు భూములు రావడానికి వీలుంటుంది. కెనాల్ వాటరు వచ్చింది గాబట్టి వరంగల్, కరీంనగరం, నిజామాబాదులలో ఇప్పుడు కమతం తగ్గించే అవకాశం వుంటుంది. గత ప్రభుత్వం ఎగ్జిక్యూటివ్ ఆర్డరు యిస్తామని చెప్పింది యిచ్చిందో లేదో తెలియదు. కనుక యీ ప్రభుత్వం అయినా ముందుకు వచ్చి చేయాలని సోదరి శ్రీమతి మల్లు స్వరాజ్యం గారు పెట్టినటువంటి తీర్మానమును అన్ని ప్రతిపక్షాలతోపాటు ప్రభుత్వం కూడ బలపరిచి ఎగ్జిక్యూటివ్ ఆర్డరు యిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వర రావు:— అధ్యక్షా, శ్రీమతి మల్లు స్వరాజ్యం గారు ప్రవేశపెట్టిన యీ తీర్మానమును నేను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. భూసంస్కరణల చట్టం గురించి అఖిల భారత స్థాయిలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక విధాన నిర్ణయం చేసి ప్రతీ రాష్ట్రములో కూడ వత్తిడి చేస్తే ఆ రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా భూకమతాల పరిమితిని నిర్ణయిస్తూ చట్టాలు తీసుకు రావడం జరిగింది. రాష్ట్ర మన ప్రభుత్వం కూడ ఆనాడు సీలింగు యాక్టును తీసుకువచ్చింది. సీలింగు లెజిస్లేషను పాసు అయిననాడు అప్పుడున్న రాష్ట్ర అసెంబ్లీలో పతిపక్షాల నుండి కూడ ప్రతిఘటన తీవ్రముగా వచ్చింది. అప్పుడున్న ట్రెజరీ బెంచెస్‌లోని ఒక సెక్షను పతిఘటన చేసింది మొత్తం రాష్ట్రములో వుండే ల్యాండులార్డ్స్ సెక్షను. చాలా ఆవేదనతో ఒక అలజడిని సృష్టించింది, అనంతరం కాంగ్రెస్ పార్టీ ఓటమికిగల కారణాలలో యీ భూకమతాల చట్టం ఒకటి అయింది. ఈ భూకమతాల చట్టం ప్రవేశపెట్టిన తరువాత అలజడి విపరీతంగా పెరిగింది కాని వ్యవసాయ కూలీలతో సంతృప్తి పెరిగి ఆశలు చిగురించిన మాట కూడ వాస్తవము. కాని దురదృష్టవశాత్తు బ్యూరోక్రటిక్ మెషనరీ భూస్వాములతో కుమ్మక్కయి ఆచరణలో ఆ చట్టం నీరు కారే పద్ధతిని అవలంబించారు ఈ సీలింగు ఏక్టు ఇంప్లిమెంటేషను స్టేజిలో ఆయా తాలుకాలలో ఉండేటటువంటి రివెన్యూ ఆఫీసర్సు తీసుకుని డిక్లరేషన్సు ట్రిబ్యునల్సుకు సమర్పించినపుడు జరిగిన ఆవకతవకలు తతంగాలు ఈ లాండు లార్డ్సు సృష్టించినటువంటి అక్రమ రికార్డులు, కృత్రిమ రికార్డులు వాటి ఫలితంగా ప్రభుత్వానికి తేలిన మిగులు భూములు చూస్తే చాలా భయంకరముగా ఉంది. మనకు చట్టము ద్వారా న్యాయము చేయలేక పోయినాము అనేటటువంటి అసంతృప్తి అన్ని పార్టీలలో కూడ ఆ అసంతృప్తి మిగిలిపోయింది. ఈ చట్టము తీసుకువచ్చిన పార్టీలో కూడా ఆ అసంతృప్తి మిగిలిపోయింది. అప్పుడు అవలంబించినటువంటి పద్ధతులను మనం గమనిస్తే ఈ భూస్వాములు మైనర్సుని కూడా మేజర్సుగా కన్వర్టు చేయడం కాగితాలమీద, లేకపోతే లేని వారి పేర్లు వ్రాయించి వారికి వారి పేర్లతో విభజించి డిక్లరేషన్సు ఇవ్వడం తప్పుడు డిక్లరేషన్సు మీద విచారణ జరపకపోవడం సంభవించింది. నానియోజక వర్గంలో తాలూకా మొత్తానికి పెద్ద భూస్వామి పలుకుబడి కలిగినటువంటి వ్యక్తి ప్రయిమరీ స్టేజిలో డిక్లరేషను ఇచ్చినప్పుడు డిక్లరేషనులో తన పేరుతో ఏమీ భూమి లేనట్లు ప్రకటన చేశారు. మొత్తం తాలుకా అంతటికి పెద్దభూస్వామి, ఆయన పేరిట మిగులు భూమి లేనట్లుగానే ప్రకటన చేయడం జరిగింది. ట్రిబ్యునల్ కూడా దానికి అంగీకరించడం జరిగింది. ఆ స్టేజిలో ప్రముఖమైన వ్యక్తులకు వాళ్ల డిక్లరేషను కాగితాలను స్క్రూటినీ నిమిత్తం డైరెక్టుగా కలెక్టరుకి పంపించమన్నప్పుడు కలెక్టరుగారి పరిశీలనలో ఈ ప్రత్యేకమైన భూస్వామి పేరిట డిక్లరేషన్సు అవి అన్నీ తెప్పించి చూశారు. ఆయనకు రెండు యూనిట్లు అదనంగా ఉన్నట్లు తేలినది. యూనిట్‌కి 60 ఎకరాలు. అంటే 120 ఎకరాలు ఎక్కువగా ఉన్నట్లు తేలింది.

ఆ మిగులు భూమి సరెండరు చేయుమని నోటీసు ఇస్తే ఆ వ్యక్తి కోర్టుకు వెళ్లడం జరిగింది. కోర్టులో ప్రభుత్వం నిర్వహించిన పాత్ర ఏమిటి? గవర్నమెంటు ప్లీడరుతో భూస్వాములు కుమ్మక్కు అయి కోర్టులలో వారికి అనుకూలంగా తీర్పు వచ్చే ఏర్పాటు చేసుకున్నారు. హైకోర్టుకు వెళ్లినా అదే గతి పట్టింది. నేను కేవలం శాంపిల్ కేసులు మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. అయితే నా నియోజక వర్గం మొత్తానికి మిగులు భూమి ప్రకటించిన వారు, నిజాయితీగా, మాబోటి వారు ఒక ఐదారు గురు ఉన్నారు. మొత్తం మా కుటుంబంనుంచి 80 ఎకరాలు మేము సరెండరు చేశాము. కాని నాకంటే ఎన్నో రెట్లు అధికంగా భూములు ఉన్నటువంటి, కమతాలు ఉన్నటువంటి వారు భద్రముగా దాచి పెట్టుకున్నారు. కోర్టులకు పోయిన కేసులు వందలాదిగా ఉన్నాయి. హైకోర్టు పరిశీలనలో ఉన్నటువంటి కేసులు ఎన్నో ఉన్నాయి. అలాంటి కేసులలో ప్రభుత్వం చేసిన పొరబాటు ఫలితంగా ప్రభుత్వ ప్లీడర్లు ప్రోపరుగా ప్లీడు చేయని కారణంగా ఒక వేళ మిగులు భూములుగా కోర్టులు పరిగణించక పోతే వాటిని తిరగండి ఈ చట్టములో ఎమెండుమెంటు ద్వారా వాటి విషయం ఇప్పుడు పరిశీలించడానికి మీరు ప్రయత్నం చేస్తే బాగుంటుంది. ఈనాడు ప్రభుత్వం నాకు ఈ విషయంలో ఖచ్చితమైన అభిప్రాయానికి వచ్చి సీలింగు లెజిస్లేషన్ వల్ల జరిగిన అక్రమ ప్రవర్తనలను వ్యతిరేకంగా జరిగినటువంటి ఇన్‌జస్టిస్‌ను రెక్టిఫైచేయడానికి కరెక్టివ్ స్టెప్పు ఏమైనా ఉంటే ఒక పరిశీలక సంఘాన్ని ఏర్పాటు చేసి ఒక హావుసు కమిటీ అయినా వేసి మీరు ఎమెండుమెంటు ప్రతిపాదించాలి. వీటిని లెజిస్లేషన్ రూపములో తీసుకువస్తే బాగుంటుంది. నేను మల్లు స్వరాజ్యంగారు ప్రవేశ పెట్టిన ఈ తీర్మానాన్ని బలపరుస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. కిషన్ రావ్ (సికిందరాబాదు):— అధ్యక్షా, మీ ప్రభుత్వము ఈ లాండు సీలింగ్సును చిత్త శుద్ధితో అమలు చేయాలి అనే విషయాన్ని మేము పదే పదే తెల్పడం జరిగింది. ఈ తీర్మానం వల్ల కొన్ని సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశం లేకపోలేదు. అది ఏమిటంటే ఈ నాడు వ్యక్తి గతమైనటువంటి స్వాతంత్ర్యాన్ని కాపాడవలసిన బాధ్యత మా ప్రభుత్వం మీద ఉంది. అందులో కోర్టుకి వెళ్లేటటువంటి అధికారం హక్కు ఉన్న తరువాత దానిని పనిదంగా చేయాలి అనే దానికి కాన్‌స్టిట్యూషనల్ ప్రొవిజన్సు ఉన్నాయి అన్న సంగతి మనకు తెలుసు. కాబట్టి ప్రతి వ్యక్తికి ఉండేటటువంటి హక్కును హరించేటటువంటి విధానాన్ని ఏ ప్రభుత్వం కూడా అమలు చేయడం న్యాయమైనది కాదు అన్న సత్యం కూడా ఉంది అంత మాత్రాన ఏదో లాండు లార్డ్సును సపోర్టు చేసే విధానం మా ప్రభుత్వానిది కాదు. కాబట్టి ఈ నాడు కలెక్టరుకి ఇది ఎంతవరకు ఇవ్వవచ్చు ఇవ్వకూడదు అనేది లోగలుగా ఆలోచించవలసిన విషయం. ఈనాడు

కలెక్టర్లుకి కనుక వెంటనే అధికారం ఇస్తాము అంటే నిజానికి ఒక పౌరుడి స్వతంత్రము హక్కు ఎంతవరకు కలెక్టర్ల చేతిలో పెట్టవచ్చు పెట్టకూడదు అనేది కూడా ఆలోచించాలి.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :— దొంగతనంగా భూమి దాచుకోడానికి అవకాశం ఉండాలనా?

శ్రీ ఎం. కిషన్ రావు :— చట్టబద్ధముగా పౌరునికి హక్కు ఉండాలి ఆ హక్కును ఎంత మాత్రము మా ప్రభుత్వము కృషి చేయదు అని మనవి చేస్తున్నాను. కలెక్టరు గారికి ఇచ్చే అధికారాలు ఎంతవరకు కరెక్టు ఎంతవరకు కరెక్టు కాదు అనేటటువంటి విచారణ చేయవలసిన అవసరం ప్రభుత్వానికి ఉంటుంది. దానికి సరి అయిన లీగల్ ఒపినియన్ కూడా రావలసి ఉంటుంది. వెంటనే ఎమెండుమెంట్స్ పెట్టుకునే దానికి లీగల్‌గా వేలిడిటీ ఉందా లేదా అనేటటువంటి ఒపినియన్ రావలసిన అవసరం ఉంటుంది. ఇది ఆస్తి హక్కుకి సంబంధించినటువంటిది. సోషల్ జస్టిస్‌కి సంబంధించింది. కనుక ఒక విధంగా సోషల్ జస్టిస్ రెండవ విధంగా పౌరుని హక్కు. ఈ రెండింటిని దృష్టిలో పెట్టుకుని సమన్వయ పూర్వకమైనటువంటి ఒక అభ్యుదయమైనటువంటి పద్ధతును చేయవలసినటువంటి బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. కాబట్టి ఈలాంటి రిజల్యూషన్ వల్ల ఏమి ప్రయోజనం ఉండదని నేను భావిస్తున్నాను. అందుకొరకు ఈ రిజల్యూషను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మాత్రం సరి అయినటువంటి విధానంతో సర్ప్లస్ లాండు దొంగ తనముగా దాచుకో పెట్టడం గాని అధికారులచేత దొంగ డిక్లరేషన్సు ఇచ్చినటువంటివి అవి ఏవైతే ఉన్నాయో వాటి మీద సరి అయిన విధానాన్ని ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము చిత్త శుద్ధితో ఉన్నదని మనవి చేస్తూ ఇలాంటిది రిజల్యూషన్ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మాత్రం దీనిని ఏమి చేయాలో ఆలోచిస్తుందని, ఈ విధమైన ఎమెండుమెంటు వల్ల లాభము లేదని కాబట్టి వారు ఈ రిజల్యూషను విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. ప్రభుత్వం దీనిని చిత్త శుద్ధితో పరిశీలించుతున్నది కూడా మనవి చేస్తున్నాను.

శ్రీ జి. మల్లేశ్ :— అధ్యక్షా, మన భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి ౩౬ సంవత్సరాల సుదీర్ఘకాలం అవుతూ ఉన్నది. మనకందరికి తెలుసు. వాక్ స్వాతంత్ర్యం వచ్చినమాట వాస్తవమే అయినప్పటికీ ఆర్థిక స్వాతంత్ర్యము మాత్రము భారత దేశంలో ఉండేటటువంటి అట్టడుగున ఉండేటటువంటి సామాన్య ప్రజానీకానికి చేతికి రాలేదు అనేటటువంటి విషయాన్ని మనం అర్థంచేసుకున్నప్పుడు సమగ్ర భూసంస్కరణ చట్టాల కోసం దేశంలో రాష్ట్రంలో అనంతకాలంగా అయినప్పటికీ సామాన్యమైనటువంటి ప్రజలు పెద్ద తిరుగుబాటు పోరాటాలను ఈ రాష్ట్రంలో జరిపినటువంటి విషయాన్ని మనం గమనంలోనికి తీసుకోవలసినటువంటి అవసరం ఉంది. భూసంస్కరణ చట్టాల కోసం దున్నే

వారికి భూమి ఉండాలి అనేటటువంటి దాని కోసం ఈ రాష్ట్రంలో చారిత్రాత్మకమైనటువంటి తెలంగాణా సాయుధ పోరాటం లాంటి పోరాటాలు జరిగినటువంటి విషయ లను చూసుకుంటూ ఈ చట్టాలనుంచి తప్పుకోవడానికి భారత దేశంలో ఉండేటటువంటి ఏవైతే కోర్టు అధికారాలు ఉన్నాయె ఈ కోర్టు అధికారాలను వినియోగించుకుని పెద్ద పెద్ద భూస్వామ్య వర్గాలు గతములో ఏమైతే ఈ భూసంస్కరణల చట్టంనుంచి తప్పుకోవడానికి భార్యలు భర్తలు కోర్టులకు వెళ్లి విడాకులు చేసుకున్నటువంటి ఆస్తిని కాపాడుకోవడానికి చేసినటువంటి ప్రియత్నములు మరి ఈ కోర్టులు ఆ భూస్వాములకే అనుకూలంగా ఉండేటటువంటి విధానాలు చేయడం వల్ల మన రాష్ట్రంలో సీలింగు చట్టము ప్రకారము ఉండేటటు వంటీది కూడా అమలు జరగకుండా ఉంది. అంతే కాకుండా ప్రభుత్వానికి తప్పుడు మార్గంలో పట్టించెటటువంటి భూస్వామ్య వర్గాలు ఒకపథకం ప్రకారం చేస్తూ వచ్చారియో మరి ఆ పరిస్థితులలో మార్పు తెచ్చేటటువంటి ప్రజానీకం మంచి సంస్కరణలు రావాలి. అనేటటువంటి దాని కోసం, ప్రజలకు సంబందించినటు వంటి సమస్యలు ఈ శాసన సభలో పథకాల ద్వారా ప్రజలకు సంబంధించినటు వంటి విషయాలను ఈ భూసంస్కరణల లాంటి ప్రజోపయోగ కరమైనటువంటి విధానాలను రూపొందించే దాని కోసం రాష్ట్రంలో మన అందరినీ లెజిస్లేటర్సుగా ఎన్నుకుని ఇక్కడకు పంపించడం అనేటటువంటిది జరిగింది. కమ్యూనిష్టులు అనో కాంగ్రెస్ అనో, భారతీయ జనతా పార్టీ అనో రాజకీయ విబేధాలతో నిమిత్తంలేకుండా ప్రజాహితమైనటువంటి ఒక సవరణగా ఈ గౌరవ సభ్యులందరు ఏకగ్రీవముగానే బలపరిచి బిల్లుకి మద్దతును ఇవ్వాలని నేను కూడా ఈ సవరణ బిల్లుకి సంపూర్ణమైనటువంటి మద్దతు ప్రకటిస్తున్నాను.

1-30 p.m. చైర్మన్:— ఈ సమావేశాన్ని సాయంత్రం 4-00 గంటలకు వాయిదా వేస్తున్నాము. సాయంత్రం సమావేశం చర్చతో ప్రారంభం అవుతుంది.

The House then adjorned till 4-00 P. M

The House Reassembled at 4.00 PM.

(Mr. Speaker in the Chair)

Annual Financial Statement (Budget) for 1983-84.
(General Discussion)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, యిప్పుడు, యీబడ్జెట్టును చూస్తే, మొట్టమొదట యీరాష్ట్రంలో 36 సంవత్సరాల కాంగ్రెసు పరిపాలన పోవడం, తర్వాత తెలుగు దేశం ప్రభుత్వం యేర్పడడం, యీ తెలుగుదేశం ప్రభుత్వం యేర్పడిన తర్వాత వారు ప్రకటించిన ప్రకటనలు, కొన్ని విధానాలు యివన్నీ చూస్తే కాంగ్రెసు కన్నా యీపరిపాలన భిన్నంగా ఉంటుందని ప్రజలందరూ. ఆశించినారు మేమందరం కూడా ఆశించినాము. అదేవిధంగా అవినీతిని అరికడతామన్ని, కేపిటేషన్ ఫీజు రద్దు చేస్తామని, కార్పొరేషన్లను రద్దు చేస్తామని రద్దు చేయడం, అర్బన్ డెవలప్ మెంటు అథా

రిటీస్‌ను కూడా రద్దుచేయడం, అదేవిధంగా చిన్న మంత్రివర్గాన్ని యేర్పాటు చేయడం యివన్నీ హర్షించదగిన పరిణామాలుగా వచ్చినాయి. వీటన్నిటిని చూసి ప్రజలు కొన్ని ఆశలు పెంచుకున్నారు. మేమందరం యీ ప్రభుత్వం కాంగ్రెసు బాటన కాకుండా క్రొత్త బాటన నడుస్తుందని అనుకున్నాము. కాని దీని పరిస్థితిని బట్టి చూస్తే తిరిగి కాంగ్రెసు పద్ధతిలోనే నడుస్తున్నట్లు కనపడుతోంది. ఆ నాటి ఓట్ ఆన్ ఎక్కౌంటును ప్రవేశపెట్టినప్పుడు మీరు క్రొత్త పన్నులు వేయలేదని, యీ లోటును పొదుపు చర్యలద్వారా అదేవిధంగా ఎగవేసిన పన్నులు వసూలుచేయడం ద్వారా పూడ్చబోతున్నామని చెప్పినారు. ప్రజాస్వామ్యాన్ని పటిష్టంగా ఉండేవిధంగా నడిపిస్తామని చెప్పినారు. కాని ఓట్ ఆన్ ఎక్కౌంట్ ప్రవేశపెట్టిన నాటి నుంచి యీ నాటివరకు జరిగిన పరిణామాలు మీరు చెప్పిన దానికి భిన్నంగా నడుస్తోంది. ఆర్డినెన్స్‌లు ద్వారా పన్నులు విధించడం, ఆర్డినెన్స్‌ల ద్వారా పరిపాలన చేపేటటువంటి పద్ధతి అసలు ఎన్. టి. ఒల సమ్మెఉంది. ఈనాడు తీసుకున్నది హర్షించదగిన విధంగా పరిష్కరించినారు. కాని అది ముందుగా చేసి ఉంటే యీ కలతలు వచ్చేవి కావు. ఈ సమస్య యింతవరకు వచ్చేది కాదు. కాని దీనివల్ల కొంత నష్టం కాని కష్టం కాని జరిగిన తర్వాత అనుభవం నుంచి నేర్చుకోవడం, అది కాదు. అట్లా జరగకుండా ముందుగా పరిష్కారం అయితే యీ సమస్య యింతవరకు వచ్చేది కాదు. కాబట్టి యిది ఒక విధమైన పరిణామాలకు, వైషమ్యాలకు దారితీసింది. ఇప్పుడు యీ బడ్జెట్టును చూస్తే కాంగ్రెసు బడ్జెట్టుకు యీ బడ్జెట్టుకు తేడా కనపడడం లేదు. మాటలలో తేడా ఉన్నా మౌలికంగా మార్పు లేదు. కాంగ్రెసు బడ్జెట్టులో కూడా పన్నులు వేయబోవడం లేదని చెప్పేవారు. కాని పన్నులు ముందు అయినా వేసే వారు లేకపోతే తర్వాత అయినా వేసే వారు. అదే పద్ధతిని మీరు కూడా అనుసరించినారు. వినోదపు పన్ను, సరుకులపై రవాణా పన్ను, వృత్తి పన్ను యీ లోటును పూడ్చడానికి యీ బడ్జెట్టులో వేయబోతున్నామని ఆర్థికశాఖామంత్రిగారు చెప్పినారు, దీనికి వేయబోతున్నామని అని ముందే బడ్జెట్టులో వేసిచూపించినారు. లెక్కల ప్రకారం వినోదపుపన్ను క్రింద రు.20 కోట్లు, వస్తువుల పై రవాణా పన్ను క్రింద రూ.30 కోట్లు అట్లాగే వృత్తి పన్ను క్రింద రూ.14 కోట్లు మొత్తం రూ.69 కోట్లు ఆదాయం వస్తుందని యీ బడ్జెట్టులో చూపించడం అసలు అసంబ్లీ ముందు రాకుండా, యే ఆర్డినెన్స్ లేకుండా యీ పన్నులు విధించడం ఆయా శాఖలలో యింత ఆదాయం వస్తుందని బడ్జెట్టులో చూపించడం అన్నది చెప్పకుండా సభను మభ్యపెట్టే పద్ధతిగా ఉంది. మీ ఉపన్యాసంలో పన్నులు యేమీ విధించబోవడం లేదని చెప్పినారు. తర్వాత దీని ద్వారా లోటును పూడ్చాలని ఆలోచిస్తున్నామని దీనిలో చెప్పి, లెక్కవేసి మొత్తం జమ చేసి చూపించినారు. ఈ విధంగా సభను మభ్యపెట్టే పద్ధతిలోకి పోతే యీ పరిపాలన యెక్కడకి పోతుందో ఆలోచించాలి. అందులో పేదల మీద భారం పడకుండా చూస్తామని చెప్పినారు. రూ.100 కోట్లు పన్నులు వేశారు. పోయినసారికి యిప్పటికి లెక్క చూస్తే రూ. 150 కోట్లు తేడా అదనపు ఆదాయం కనపడుతోంది. రూ. 150 కోట్లు ప్లస్ రూ. 69

కోట్లు మొత్తం రూ.200 కోట్లకు పైన అయింది. రూ.200 కోట్లకు పైన వేసి సామాన్య ప్రజలకు కిలో రూ. 2లు చొప్పున 25 కిలోలు బియ్యం యిస్తున్నామని అంటే 25 అర్ధ రూపాయలు అంటే నెలకు పన్నెండు రూపాయాలు అయితే సంవత్సరానికి రూ. 150లు యిచ్చి రూ 210లు నుంచి పన్నులు ద్వారా తీసుకుంటున్నారు. దీనిని బట్టి చూస్తే పేదరికం పెరుగుతున్నదో, తరుగుతున్నదో అలోచించాలి. పేదవారి మిద భారం పడలేదంటున్నారు. మీరు జనవరిలో అధికారంలోనికి వచ్చిన తర్వాత మందినూనె టోను ధరకిలో రూ.13–50 ఉన్నది యిప్పుడు రూ.16 లు అయింది. ఒక మోస్తరు బియ్యం కిలో రూ. 2-20 ఉన్నది యిప్పుడు రూ. 3-00 లకుపోయింది. కందిపప్పు కిలో రూ.5-0 ఉన్నది రూ.7-20 లకు, ఆట్లాగే పెసర పప్పు రూ.3-50లు ఉన్నది రూ.5–50లకు బెల్లం రూ.1-60 ఉన్నది రూ.2-30 లకు టీపొడి రూ.20 ఉన్నది రూ.34-50లకు పోయింది. యీ విధంగా యింకా వస్తువుల ధరల చెప్పాలంటే చాలా ఉన్నాయి. ఈ విధంగా 6 మాసాలలో పెరిగిన ధరలు చూస్తే ప్రభుత్వం వేసిన పన్నులు వల్ల సామాన్యుని మీద ప్రభావం యెట్లా ఉందన్నది అర్థం చేసుకోవడానికి వీలవుతుంది. అయితే యీ విధంగా పన్నులు పెంచూతూ సామాన్య జనం మీద భారం వేస్తా ఉంటే యిది కాంగ్రెసు ప్రభుత్వం అనుసరించిన దారి కాకుండా యే దారి అవుతుంది? ప్రణాళికలో ఆదాయం పెంచినామని ఆర్థికశాఖామంత్రిగారు చెబుతున్నారు అది కూడా చెప్పుకోదగినది కాదు. పైగా కేంద్ర ప్రభుత్వం నుంచి అదనంగా పెంచింది యెంత? రూ.630 కోట్లు నుంచి 886 కోట్లు పెంచిన ము అంటున్నారు. రూ.886 కోట్లు నుంచి మనకు వస్తున్న పన్నులలో వాటా యెంత? అసలు తరుగుతున్నదో పెరుగుతున్నదో వారి లెక్కలలోనే ఉంది చూడమని కోరుతున్నాను 1980–81 లో కేంద్రం మన రాష్ట్రం నుంచి వసూలు చేసే పన్నులలో 28.89 పర్సెంటు మనకు యిస్తే 1982-83లో 22 పర్సెంటు యిచ్చింది. 1983-84లో 18 పర్సెంటు యిచ్చింది. అంటే క్రమంగా తగ్గిస్తూ వచ్చింది. మన రాష్ట్రానికి రావలసిన భాగాన్ని కేంద్రం తగ్గిస్తూ వస్తున్నది. గ్రాంటు యిన్ ఎయిడ్ చూస్తే 1979-80లో 16.2 పర్సెంటు యిస్తే 1980–81లో 19.9 పర్సెంటు, 1981–82లో 11 పర్సెంటు, 1983–84లో 9 పర్సెంటు యిచ్చింది. యీ విధంగా రాష్ట్ర ప్రభుత్వం వాటా తగ్గిందికాని పెరగలేదు. అ పెరిగిందేదయితే వుందో దానిని కేంద్రము నుండి రాబట్టుకోవలసిన అవసరమున్నది. మన మంత్రిగారు బడ్జెటులో మేము ఇరిగేషన్‌కు రు. 65 కోట్లు పెంచామని అన్నారు. ఇప్పుడు పెంచామన్న 65 కోట్లలో తమిళనాడు ప్రభుత్వము యిచ్చినది 60 కోట్లు తీసివేస్తే, ఇక వీరు పెంచింది 5 కోట్లు మాత్రమే కదా. రు. 5 కోట్లు పెంచి బ్రహ్మాండమంటున్నారు. వాళ్ళు వేసిన పునాది రాళ్ళు అలాగే వున్నాయి. తెలుగు గంగ దానితోబాటు శ్రీశైలం ఎడమ గట్టు కాలువ, పోచెంపాడు, శ్రీరాంసాగర్ ప్రాజెక్టులకు వీరు రాళ్ళు వేశారు. పోలవరం ఇంకా ఎన్నో ప్రాజెక్టులకు ఆంధ్ర దేశములో పునాది రాళ్ళు వేసినవి చాలా వున్నాయి. ఈ పన్నుల బడ్జెటు చూస్తే ఎపుడు ఇవి పూర్తి అవుతాయో

తెలియదు. నాగార్జునసాగరుకు 1955లో పునాది రాయి వేశారు. 96 కోట్లతో 16 సం.లలో పూర్తి అవుతుందన్న ప్రాజెక్టు ఈనాడు 1985 వచ్చేవరకు కూడా జరిగేటట్టుంది. ఇప్పటికి మొత్తము 600 కోట్లకు దాటింది ఖర్చు. ఇంకా 2 1/2 కోట్లు అనగా 800 కోట్లు అయితే గాని పూర్తి కాదు. ఆ 800 కోట్లు సాధించేవరకు రు. 900 కోట్లు లేక 1000 కోట్లు వరకు వెళ్లవచ్చు. 35 ఏండ్లు జరిపిన శ్రీరాంసాగర్ దగ్గర అదే పరిస్థితి, శ్రీశైలం దగ్గర అదే పరిస్థితి వుంది. దాని కింత డబ్బు కేటాయించడం వల్ల కుండలో పాయసం వండి శతకోటి లింగాలకు పెట్టి నట్లుంది. దీనివల్ల వచ్చే లాభమేమి లేదు. పునాది రాయి వేశామంటే లాభముండదు. మీరు ఆరు ఏండ్లలో పూర్తి చేస్తామని అన్నారు. మీప్లాన్ ఏమిటి? మొత్తము గోదావరి నది నీళ్ళు మనం 1,500 శతకోటి ఘనపుటడుగుల వరకు వాడుకునే అధికారముంది. 800 శతకోటి ఘనపుటడుగుల నీరు కృష్ణా నుండి వాడుకోవచ్చు. మొత్తము 2800శతకోటి ఘనపుటడుగుల నీరు మనం వాడుకునేదానికి వీలుంది. తెలంగాణాలో కరువు ప్రాంతాలయిన మహబూబ్‌నగర్ వగైరా, రాయలసీమ లోని ప్రాంతాలు నీరులేక అనేక యిబ్బందులకు గురవుతున్నాయి. ఇన్ని వరదలు వచ్చినా నల్గొండ జిల్లాలో కనీసము త్రాగేదానికి కావలసినంత నీరు దొరకడం లేదు. అక్కడ 150 అడుగుల వరకు త్రవ్వినా నీరు పడటం లేదు. మంచినీరు కావాలన్నా, పారకం నీరు కావాలన్నా ఈ ప్రాజెక్టులు తప్పనిసరి. ఈ ప్రాజెక్టులు ఆరు ఏండ్లలో కావాలంటే రు. 5 వేల కోట్లు ఖర్చు చేస్తే గాని 2,800 శతకోటి ఘనపుటడుగులు నేకరించుకోలేము. ఏటా రు. 800 కోట్లు ఖర్చు అయితేగాని ఈ పని సాధ్యము కాదు. 10 ఏండ్లకు లెక్కవేసినా, ఏటా 500 కోట్లు కనీసము కావలెను. అయితే వీరు ఏమి చేయాలి? పన్నులు ఎక్కువ చేస్తారా? ప్రజలు తిరగబడతారు. కేంద్ర ప్రభుత్వం వసూలుచేసే పన్నుల నుండి వీరు పెద్ద వాటా సంపాదించటానికి ప్రయత్నిస్తేతప్ప యింకో మార్గము లేదు. నేను చెప్పడం కాదు ఇది. కేంద్రంములో నిష్ణాతులైన వారు బెంగుళూరు సమావేశములో చర్చలు చేశారు. వారు చెప్పిన భాగము నుండి కొన్ని మాటలు చెబుతాను:-

"కేంద్ర రాష్ట్ర సంబంధాలలో ఉద్రిక్తతకు కారణమవుతున్న అంశాలు స్థూలంగా ఇవి కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న వసూలు చేస్తున్న పన్నులలో రాష్ట్రాలకు తగినంత వాటా ఇవ్వక పోవడం, తత్ఫలితంగా రాష్ట్రాల కార్యక్రమాలకు తగినన్ని నిధులు అందుబాటులో ఉండక పోవడం, ప్రణాళికల గ్రాంట్లు, ఋణాలు తదితర తాత్కాలిక గ్రాంట్లు కోసం రాష్ట్రాలు కేంద్రం మీద ఆధారపడడం, బడ్జెటు వనరుల పరధిలో లేని అపారమైన ఆర్థిక వనరులలో జాతీయబ్యాంకుల డి.బి. యూనిట్ ట్రస్టు, జీవితభీమా కార్పొరేషన్, జనరల్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ప్రావిడెంట్ ఫండ్ తదితర సంస్థల ఆర్థిక వనరులు వాటా కోసం రాష్ట్రాలు కేంద్రం దయాదాక్షిణ్యాల మీద ఆధారపడటం, బడ్జెటు పరిధిలోని ఈ అపారమైన ఆర్థిక వనరులలో లోటు బడ్జెటు నిధులు విదేశీ ఆర్థిక సహాయం చేరి ఉన్నాయి. రాష్ట్రాల పంచవర్ష ప్రణాళికలను ఇతర రాష్ట్ర పథకాలను తప్పని సరిగా కేంద్ర

ప్రభుత్వపు ప్రణాళికా సంఘానికి నివేదించడం రాష్ట్రాల ప్రణాళికలు పథకాల మీద ప్రణాళిక సంఘం అదుపు, ఆర్థిక, పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించిన అంశాలలో ఎగుమతులు, దిగుమతులలో, ఋణవిధానాలలో రాష్ట్రాలమీద కేంద్రమే ప్రాబల్యం వహించడం. రాష్ట్రాల బాధ్యతలకు సంబంధించిన అనేక అంశాలు కేంద్ర ఆధీనంలో వుండడం, ఈ అంశాల మీద రాష్ట్ర శాసనసభల, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలను గమనించకుండనే పార్లమెంటు తన శాసనాలు చేయడం కేంద్రానికి మాత్రమే బాధ్యులయిన గవర్నర్ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాల నియామకంలో రద్దులో కేంద్ర ప్రభుత్వము జోక్యం చేసుకోవడం. కేంద్రానికి మాత్రమే బాధ్యులయిన అధికారుల ద్వారా రాష్ట్ర పరిపాలనా వ్యవహారాలలో కేంద్రం జోక్యం, ఆర్థిక వనరుల కొరతవల్ల రాష్ట్రాలు ఆర్థికంగా కేంద్రం మీద ఆధారపడవలసి వస్తున్నది. ఇది రాష్ట్రాలలో నిస్పృహకు, అసంతృప్తికి కారణమవుతున్నది. రాష్ట్రాల ఆర్థిక బాధ్యతారాహిత్యానికి సైతం ఈ పరిస్థితి దారి తీస్తున్నది. తత్ఫలితంగా రాష్ట్రాలు తమ ప్రాంతీయ అభివృద్ధిలో స్వతంత్ర ప్రతిపత్తితో వ్యవహరించలేక పోతున్నది." ఇది వి. కె. ఆర్. వి. రావు గారు చెప్పారు. ఇవన్నీ లెక్కలోకి తీసుకోవలసిన అవసరము వుందా లేదా? దీనికి మన ముఖ్యమంత్రి గారు విజ్ఞప్తులు చేశామని చెబుతున్నారు. ఈ తీర్మానాలకు, విజ్ఞప్తులకు — సంగీతానికి చింతకాయలు రాలవు. కేంద్ర ప్రభుత్వము తమకు తెలుసు కొండనాలుకకు మందు వేస్తే వున్న నాలుక పోయిందన్నట్టుగా వుంది ఇపుడు మన వ్యవహారము చూస్తే. మెదక్‌లో డిఫెన్సు ఫ్యాక్టరీ పోయింది. మంగళగిరి టైర్ల ఫ్యాక్టరీకి ఎగునామము పెట్టారు. ఎరువుల ఫ్యాక్టరీకి దిక్కు దివానా లేదు. ఆటోమిక్ విద్యుత్ కేంద్రానికి దిక్కు దివాన లేదు. విశాఖపట్టణము స్టీలు ఫ్యాక్టరీ సంగతి తెలుస్తూనే వుంది. ఇట్లాంటివి ఎన్నో నష్టపోతున్నాము. ఒకవైపు మాత్రమే వివక్షత చూపే పద్ధతులకు సిద్ధమవుతున్నాము. మీరొకరే పోరాడితే సరిపోదు. ఈ విషయం మీద మీరు రాష్ట్రములో వున్న ప్రతిపక్షాలన్నింటిని, ప్రజలందరిని కూడగట్టుకొని ఐక్యంగా పెద్ద ఆందోళన ద్వారా ప్రయత్నిస్తే తప్ప, కేంద్రము మీద వత్తిడి తెస్తే తప్ప, లాభం లేదు. ఈనాడు నీటి వనరులు వుపయోగించడం ఎంత ప్రాధాన్యత అంటే ఇన్ని ఏండ్లు స్వయం సమృద్ధిని సాధించామూ అంటే ఆహారధాన్యాల విషయంలో, చూస్తే ఒక ఏడు కరువు వస్తే మొత్తము వ్యవహారమంతా తల్లక్రిందులౌతాము. ఆర్థిక మంత్రి గారు బడ్జెటులో 81-82ను అదేపనిగా లెక్కలు చూపించారు. బాగా వుందని చెప్పడానికి శతప్రయత్నాలు చేశారు. ఎందుకంటే 82-83లో ఎందుకు తగ్గింది అని చెప్పటానికి అపుడు కాలము కలిసి వచ్చింది, బాగావుంది అపుడు తరువాత కాలము కలిసి రాలేదు. అందువల్ల చెడిపోయిందని చెప్పడానికి పాపం తంటాలు పడ్డారు. దానివల్ల అర్థమేమి వస్తుంది? కాంగ్రెసు ప్రభుత్వము వున్నపుడు బాగావుండె మేము వచ్చిన తరువాత క్షామం వచ్చి దివాళతీసె అనేకాడికి వచ్చింది. ఆ లెక్కలు ఎందుకు చెప్పవలసి వచ్చిందో నాకు అర్థము కాలేదు. కాలం సరిగా లేక చెడ్డామని ఒక మాట

చెప్పేబదులు 81-82 కొరకు పెద్ద నర్సను చేశారు ఆర్థిక శాఖ మంత్రి గారు. అంత అవసరములేదు. మొత్తము గందరగోళ పరిస్థితి ఎందుకు వచ్చింది? ఇది స్థిరమైన ఆర్థికమైన విధానము కాదని, తెలుస్తున్నది. ఈ కసువు పోవాలంటే, మన రాష్ట్రము ఆహారధాన్యాలలో మొదటి రాష్ట్రంగా వుండాలంటే ఈ నాటి మొత్తం నీటి వనరులు వుపయోగించాలి. ఈనాడు కేంద్రం ఒక కొత్త పద్ధతి కని పెట్టింది. మనకు వాటా వచ్చే పన్నులను తగ్గిస్తూ, మనకు వాటా రాని పన్నులను హెచ్చిస్తూ పోతున్నది అలాంటి వాటాలలో ఎక్సైజు డూటీలున్నాయి. అలాంటి పన్నులలో మనకు వాటాలేదు. ఇపుడు కార్పొరేషన్ ఫండు ఏదైతే ఉందో అందులో నుంచి యీ మునిసిపాలిటీలకు పంచాయతీలకు వాటాలేదు. కేంద్ర ప్రభుత్వం వారు అయితే మనకు నిధులు ఏమీ సమకూర్చడంలేదు. మన ముఖ్యమంత్రిగారు అయితే కేంద్రానికివచ్చే వనరులలో ఎక్కువ వాటా కావాలని అడుగుతున్నారు. కర్ణాటక ప్రభుత్వం వారు 60 శాతం కేంద్రం నుంచి వాటా అడిగితే బెంగాల్ ప్రభుత్వం వారు 70 శాతం కేంద్రవనరుల నుంచి వాటా కావాలని అడిగారు. మనము మాత్రం 25 శాతం అడుగుతున్నావాము. ఇక్కడ నాకు ఒక సామెత గుర్తుకు వస్తుంది. అడగందే అమ్మ యినా పెట్టదట. అట్లాగే అసలు తల్లి కూడా బిడ్డకు పాలు యివ్వక పని తొందరలో ఆలస్యం చేస్తే పిల్లవాడు ఏడుస్తాడు. తరువాత తల్లి బుగ్గలు పట్టి వేల్రాడతీస్తాడు. ఇవన్ని మేము పనిచేసేవారిని చూస్తూ ఉంటాము కాబట్టి తెలుస్తూంది. బుగ్గలు పట్టి వేల్రాడతీసిన తరువాతనే తల్లి పాలు యిస్తుంది. కన్న తల్లి ఆ విధంగా చేస్తే సవతి తల్లిలాటి కేంద్రం ఏ విధంగా చేస్తుంది? ఇక రెండు రూపాయల కిలో బియ్యం విషయంలో యిక్కడ ఏవో లెక్కలు చూపుతున్నారు. కాని నా అనుభవం ఏమిటంటే ప్రతి కుటుంబానికి 8, 10 కే.జిల బియ్యం కంటే ఎక్కువ రాలేదు. దానికి ఉదాహరణ నల్లగొండ జిల్లాలో వచ్చకార్డులకు 25 కిలోలు యివ్వాలంటే 8, 10 కేజీలు యిచ్చారు. వచ్చకార్డులవారికి యివ్వడానికి జూన్‌లో 6,000 టన్నులు జూలైలో 8,000 టన్నులు ఆగస్టులో 8,000 టన్నులు బియ్యం యిచ్చారు. అవి ఏమి సరిపోలేవు. ఇందువల్ల వేరే ఓపెన్ మార్కెటులో బియ్యం ధరకూడా పెరుగుతోంది. ఇకమిల్లర్సు ఇతర రాష్ట్రాలలో బియ్యం అమ్ముకుంటున్నారు. సాంఘీక సంక్షేమ పద్దుకు ప్రభుత్వం ఎక్కువ కేటాయించమన్నారు. కాని యిదంతామాయగారండి. ఎందు కంటే బియ్యం కొనుగోలు విషయంలో రు. 80 కోట్లు సబ్సిడి మిల్లిర్సుకు యిచ్చి ఎఫ్.సి.ఐ వారు 215 రుపాయలకు కొంటే వారిదగ్గరనుండి మనము 265 రూపాయలు క్వింటాల్‌కు కొంటున్నాము. అట్లాకాకుండా ప్రభుత్వంవారు వేరుగా రైతులనుంచి ధాన్యం ప్రొక్యూర్ చేస్తే యీ రు.80 కోట్ల సబ్సిడీ 20 కోట్ల రూపాలయలకు తగ్గించ వచ్చును. ఈ బియ్యం టోకు వ్యాపారం యీ ప్రభుత్వమే చేయవచ్చును. ఫుడ్ కార్పొరేషన్ వారు, మిల్లర్సు ధాన్యమును 120 క్వింటాల్ కంటే ఎక్కువ కొనలేదు. ఆ ఇస్తాను మిల్లర్సు యిప్పుడు 160 రూపాయలకు అమ్ముకుంటున్నారు. అందువల్ల ప్రభుత్వమే ధాన్యం విడుదల రోజులలో కళ్లంలోనే ధాన్యం కొనే ఏర్పాట్లు ప్రభుత్వమే చేసే యీ 80 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టం రాకుండా చేయలో 4-20 p. m.

వచ్చును. తరువాత గృహనిర్మాణముల విషయంలో ప్రభుత్వం స్కీములను ప్రకటించి జనవరిలో వారు అధికారంలోకి వచ్చినప్పటినుంచి మార్చి నెల వరకూ నిధులు స్థంభింపచేసింది. అందువల్ల గృహనిర్మాణానికి ఖర్చు పెట్టే డబ్బు అంతా కూడా ఖర్చు కాకుండా పోయింది. లక్ష యిళ్లు కట్టడానికి మొదలు పెడితే నిధుల స్థంభన వల్ల 40,000 యిళ్లు పూర్తి చేయగలిగారు. మిగతా యిళ్లు కట్టడానికి విడుదల కావలసిన డబ్బు లాప్స్ అయింది. అదే విధంగా బాక్‌వర్డు క్లాసువారికి స్కాలర్ షిప్స్ యిస్తున్నామని చెప్పుకుంటూ నిధులు స్థంభింపజేసి వారికి యివ్వ లేదు. తరువాత ఆ మొత్తాలను చెల్లించవలసి వస్తున్నది. మార్చి నెలముందు డబ్బును కూడబెట్టి తరువాత బడ్జటులో ఆ డబ్బును కేటాయిస్తూ ప్రభుత్వం ప్రతిరంగంలోనూ అంకెలగారడీ చేస్తున్నది తప్ప వేరొకటి కాదు. పోయినసంవత్సరం కట్ చేసి యిప్పుడు ఎక్కువ ఖర్చు చేస్తున్నామని చెప్పుకుంటున్నారు. తరువాత వృద్ధాప్య పింఛనులు ఏమైనా యీ బడ్జెటులో డబ్బు కేటాయింపు పెంచారా? జిల్లాలలో తిరుగుతున్న శాసనసభ్యులను యీ విషయంలో వారి అనుభవాలను చెప్పమనండి. ఎవరి నియోజకవర్గంలోనైనా వృద్ధాప్య పించనులు యిచ్చారేమో చెప్పమనండి. పోని కరువు కాలంలో కరెంటు కావాలని మొత్తుకుంటే, యిది వరకు ఉన్న పరిస్థితికూడా యిపుడు గ్రామాలలో లేదు. దానికొరకు యిచ్చే ఏ.ఆర్.డి.సి ఫండ్స్ లేకుండా చేసారు. రైతులు కరెంటు కావాలని పెట్టుకున్న 5,000 అప్లికేషన్లు పెండింగులో ఉన్నాయి. వారికి కనెక్షన్స్ యివ్వడానికి మొత్తం డబ్బు 8,000 లు ఖర్చు పెట్టినపుడు దాని కనక్షన్స్ యివ్వడానికి పన్నులు లేక 50 రూపాయలు ఖర్చు పెట్టలేక ఆ కనక్షన్స్ యివ్వలేకపోతున్నపుడు దానిమీద ఖర్చు పెట్టినది డెడ్ కాపిటల్‌గా ఉంటున్నది. ఇటువంటి పరిస్థితులలో యీరాష్ట్రంలో అభివృద్ధి ఏ విధంగా జరుగుతుంది? ఇక భూమి సీలింగు విషయం తీసుకుంటే పంచడానికి మిగులు భూమి లేదు. ఇందాకా కిషన్‌రావుగారు మాట్లాడిన విధంగా చూస్తే తెలుగుదేశం పార్టీకి యీ లాండుసీలింగు అంటే వ్యతిరేక మని అనిపిస్తున్నది. మంత్రిగారు బీదల పక్షము వారని, హరిజనుల పక్షము వారని అంటున్నారు. కాని నిజాంపట్నం, గుంటూరు జిల్లాలో ఉన్న ఆ గ్రామంలో మాజీ సైనికులకు 250 ఎకరాలు యివ్వడం జరిగింది. కాని అక్కడ రాజకీయ బాధితులకు యివ్వడానికి భూమి తక్కువ అయినందువల్ల మాజీ సైనికుల భూమి తీసుకొని యివ్వడానికి చూస్తున్నారు. కాని రాజకీయబాధితులకు యిచ్చిన 750 ఎకరాలు కూడా యీ మాజీసైనికుల 250 ఎకరాలు మినహాయింపు చేసి యిచ్చిన భూమిగానే ఉంది. ఏదో పోయిన కాంగ్రెసు ప్రభుత్వంవారు యిచ్చిన భూమిని నిజాంపట్నంలో మరల యిప్పటి ప్రభుత్వం ఎందుకు గుంజుకోవాలని చూస్తున్నది? అటువంటి పనులు యీ ప్రభుత్వం చేయ కూడదు. తరువాత విచిత్రమైన విషయం ఏమిటంటే తెలుగు దేశం పార్టీ వారు ముందుగా మేము ఏవరినీ తమ పార్టీలోనికి కలుపుకోమని చెప్పి యిప్పుడు అందరినీ కలుపుకుంటున్నారు. కాని అందరూ ఆ పార్టీ లోకి వచ్చినపుడు ఆ బోటు బరువు ఎక్కువయి మునిగి పోతుంది. అంతే కాకుండా అసలు తెలుగు దేశం, పార్టీ వారికి ఆ పార్టీలో

స్థానంలేకుండా పోతుంది. వారి పార్టీలో ముఠాలు ఏర్పడుతాయి. అందుకు ఉదాహరణ పూర్వం చెన్నారెడ్డిగారి ప్రభుత్వంలో జరిగిన అనుభవం మనకు ఉంది. అటువంటి పరిస్థితి రాకూడదనే నేను కోరేది. నిరుద్యోగుల సమస్య గురించి ఒక్క మాట కూడా చెప్పలేదు. ముఖ్యమంత్రి గారు ఎప్పుడూ యువతను గురించి మాట్లాడుతూ వుంటారు. మన రాష్ట్రంలో చదువుకున్న యువత రెండు లక్షలు మంది వున్నారు. 18 లక్షల మంది నమోదయిన నిరుద్యోగులున్నారు. వారికి చేయగలిగేదేమిటి? పరిష్కారమేమిటి? ఈ సమస్య రేపు ప్రభుత్వాన్ని వెంటాడుతుంది. మింగుతుంది. ఇటువంటి పరిస్థితులలో దీనికి చేయబోయే పరిష్కారం ఏమిటి? అటు బెంగాల్, ఇటు మహారాష్ట్ర కూడా నిరుద్యోగులకు కొంత సహాయం చేసింది. అదే రకమైన నిరుద్యోగ భృతి ఇవ్వడమో లేకపోతే ఇంకో రకమైన రూపంగానో ఉద్యోగం గ్యారంటీ చేయాలి. లేకపోతే ఈ సమస్య వెంటాడి, పెద్ద సమస్యగా తయారవుతుంది. ఇక చదువు సంగతి. దీనిలో మార్పేమీ లేదు. తెలుగు దేశం కాపిటేషన్ ఫీజును రద్దు చేస్తానంది. విద్యను బజారులో అమ్మే పద్ధతి ఉండ రాదు, సరస్వతిని అమ్ముకోకూడదు అంటే బాగుందని సంతోషించాము. అయినా జరిగింది ఏమిటి? ప్రయివేటు కాలేజీలు ఎంత తీసుకొంటున్నారో, ప్రభుత్వ కాలేజీలు అదే రకంగా ఉన్నాయి. ఈ డొనేషన్స్ రు. 300 నుండి రు 3000 కు పోతుంది. ఈ పరిస్థితులలో సామాన్యునికి చదువు వచ్చే పరిస్థితి ఎక్కడ ఉంది? సిద్ధార్థా కాలేజీలు సంగతి తీసుకొంటే, ఇది వరకు ఆదే మేనేజిమెంటు విద్యను ఆంధ్రప్రదేశ్‌లో అమ్ముకున్నారు. ఇప్పుడు అమెరికాలో అమ్ముకుంటున్నారు. 75 శాతం అంటే 15 పౌండ్ల చొప్పున సుమారు రు. 1, 50, 000 ఏడాదికి తీసుకొని సీట్లను అమ్ముకుంటున్నారు. దీనికి ఎందుకు పూనుకొంటున్నారు? పాఠశాలలో సీట్ల పరిస్థితి అట్లాగే వుంది. కాలేజీల సంగతి అంతే. దయాధర్మంగా ఏదో మూడు మార్కులు గ్రేస్ మార్కులిచ్చారు స్కూల్స్‌లో టీచర్సు లేరు. బడి లేదు. బడి కూలి పోతున్నా, మరమత్తులకు డబ్బులేదు. ఆఖరికి వూడ్చేవాడికి జీతమివ్వడానికి కూడ డబ్బులేదు. నిర్బంధ విద్య అంటే, ఇటువంటి పరిస్థితులలో ఎట్లా వీలవుతుంది? 4-30 p. m.

ఇక లా అండ్ ఆర్డర్ సంగతి. దోపిడీలు, హత్యలు, మానభంగాలు ఎన్ని జరుగుతున్నాయో అందరికి తెలిసిన విషయమే. దీనిని అరికట్టడానికి ఏవేవో మార్పులు జరుగుతున్నాయంటున్నారు. అయినా కూడా పరిస్థితి యథాతథంగానే ఉంది. ఈ 10 రోజులలోనే ఎన్ని నేరాలు జరిగాయి? నెల్లూరు జిల్లాలోని ఒక గ్రామంలో ఒక రైల్వే కళాసిని, ఇంట్లోకి జొరబడి, ముగ్గురు గూండాలు చంపారు. హనుమకొండలో 10 సంవత్సరాల మైనర్ బాలికను మానభంగం చేశారు. తూర్పుగోదావరి జిల్లాలోని అన్నవరంలో చంటబ్బాయి అనే అతను ఒక రజక బాలికను ఎత్తుకు పోయాడు. ఇంత వరకూ దాని సంగతి తెలియదు. 15-8-83 రాత్రి ఒక పసిపాపను మూసీ నదిలో వదేశారు. 10-8-83న ఒక రైల్వే ప్రొటక్షన్ జవానును హత్య చేశారు. కూకట్‌పల్లి హౌసింగ్ కాలనీలో ఒక వృద్ధురాలిని 11-8-83న హత్య చేశారు. అదే రోజు రాత్రి ఉప్పుగూడాలోని

బలరాం ఇంటిలో దొంగలు ప్రవేశించి భార్యాభర్తలను బలంగా కొట్టారు. ఆదోనిలో సహదేవ్ అనే వ్యక్తిని 4వ తేదీన హత్య చేశారు 8 నుండి 14వ తేదీ వరకూ చూస్తే, మొత్తం సుమారు 8, 10 హత్యలు, దోపిడీలూ, రెండో మూడో మానభంగాలు జరిగాయి. ఇది కేవలం 10 రోజుల ఆవరేజి మాత్రమే. దీనిని అరికట్టకుండా, ఈ శాంతి భద్రతల పరిస్థితి బ్రహ్మాండంగా ఉందంటే ఎట్లా నమ్మాలి? విజయవాడ నగరంలో రిక్షా మీద వెళ్ళే స్త్రీ మెడలోని పుస్తెలతాడును స్కూటర్ మీద వెళ్ళే వ్యక్తి తెంపుకు పోయాడు. ముఖ్యమంత్రిగారు ఆడపడుచు అర్ధరాత్రి నడిబజారులో క్షేమంగా తిరిగిరాగలిగినప్పుడే శాంతి భద్రతలు సంతృప్తికరంగా ఉన్నట్లు అని అంటారు. మరి అటువంటి రామారావుగారి రాజ్యంలోనే ఈ రకమైన దారుణాలు జరగడం వింతగా ఉంది. పోలీసులలో గతంలో మాదిరిగానే అదే స్టయిలు, అదే పద్ధతి ఉంది. దానిని అరికట్టకుండా శాంతి భద్రతల పరిస్థితిని పరిగణించలేరు. దానికి ముందుగా చర్య తీసుకోవాలి. అవినీతిని దూరం చేస్తామన్నారు. అందుకే అధికారులను మార్చడం జరుగుతోందన్నారు. కాని నిజాయితి గలిగిన ఐ. ఎ. ఎస్ అధికారులను, కలెక్టర్లను ఒక చోట ఉంచకుండా, ఏడాదికి రెండు మూడు సార్లు బదిలీ చేస్తున్నారు. దీనికి అర్థమేమిటో తెలియడం లేదు.

మదన్ మోహన్ గారు మన రాష్ట్రంలో 18 లక్షల నిరుద్యోగులున్నారని అన్నారు. నేను కూడా అదే అన్నాను. కానీ వారనడంలో ఒక ఇబ్బంది వుంది. వారు అంటే ఆ మాట కుదరలేదు. వారి ప్రభుత్వం ఉన్నప్పుడే సంఖ్య ఉంది. అది ఇప్పుడు మరో 5,6 లక్షలో లేదా మరో 10 లక్షలో పెరిగి ఉండవచ్చును. ఏదేమైనా కానీ ఈ అవినీతి, లంచగొండి తనం అప్పుడున్నాయి. అవే ఇప్పుడు కూడా కొనసాగుతున్నాయి. అమ్మగారేదో ఉద్యోగాలు ఇవ్వమందని వారన్నారు. అనడం కాదు కావలసింది చేతలు. ఇవ్వడం వేరు. ఇవ్వమనడం వేరు. భూసంస్కరణల మాటే ఈ ప్రభుత్వం అనలేదని మదన్ మోహన్‌గారు అంటున్నారు. నిజమే. ఆ మాట మాత్రం వారన్నారు కనీసం కాంగ్రెసు చేయకపోయినా మాట అనే వారు ఇప్పుడు ఆ మాట కూడా తెలుగుదేశం వారనడం లేదు. అదే వారికి, వీరికి వున్న తేడా. కనుక మేము చెప్పేదేమంటే, కాంగ్రెస్ పంథాలోనే పోతే, ఈ ప్రభుత్వం ఉండలేదు. ఈ 35 సంవత్సరాల నుండి ఇదే సమాధానాలు, మేము ఇదే స్థలంలో ఉండి ఈ రకంగానే పోరాడడం జరుగుతోందే కాని ఫలితం లేదు. ప్రజలు కూడా ఎప్పుడు విన్నా ఇవే వాగ్దానాలు అని విసిగిపోయి తెలుగు దేశాన్ని ఎన్నుకోవడం జరిగింది. అయితే వారనవచ్చును. ఏమంటే ప్రజలు తెలుగు దేశాన్నే ఎందుకు ఎన్నుకున్నారు? మీ పార్టీనే ఎన్నుకోవచ్చును కదా అని నేను చెప్పేదేమంటే వారి నాయకుడు రామారావు గారు ఆంధ్రప్రదేశ్ ప్రజలందరకూ తెలిసిన వారు. వారైనా ఈ పరిస్థితులను చక్కదిద్దగలరనే నమ్మకంతో ఆ పార్టీని గెలిపించడం జరిగింది. మేము కూడా ప్రజలందరి వద్దకూ వెళ్ళలేక పోయామని, తప్పు ఎక్కడుందోననే వెనక్కి తిరిగి చూసుకోవడం జరుగుతోంది.

మేము పదవిలోకి రాలేక పోయామనే బాధ లేదు ప్రభుత్వాన్ని విమర్శించాలనే ఉద్దేశం మాకు లేదు. దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఏర్పాటు చేశారు ఆల్ ఇండియా ప్రతిపక్ష నాయకుల సమావేశం జరగాలని గతంలో నుండే అంటే 1977 నుంచే బెంగాల్ కోరుతోంది. ఈ సందర్భంగా రాష్ట్రంలోని ప్రతిపక్షములన్నిటినీ కూడగట్టుకుని, కేంద్రం నుండి మనకు రావలసిన నిధుల కోసం పోరాడవలసిన అవసరం ఎంతైనా ఉంది. నేను ఢిల్లీలోని ఎం. పి లనూ పెద్దలనూ మన రాష్ట్రంలోని కాంగ్రెసు సభ్యులను కోరేదేమంటే, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో లేదు కనుక ఇక్కడ ఫ్యాక్టరీ ఉన్నా, పోయినా సంతోషపడతామనే దృక్పథంతో ఉండరాదు. అది కనుక జరిగితే చరిత్ర వారిని హర్షించదనే సంగతిని నేను మనవిచేస్తున్నాను.

Sri A. Madan Mohan:—Sir, as far as the Medak Ordinance Factory is concerned, I am already on record and I would like to go on record to say that this is nothing but attributing motives. I said that we are second to none to achieve as much as possible from the Central Govenment. What we have said is that this Engine unit was never intended to be located as an integral part of the Ordnance Factory in Medak district. That decision was taken subsequently and you know under what circumstances it was actually decided since the requisite infrastructure was available at Avadi they have decided to locate it there. As far as the financial aspect, is concerned, the Chief Minister asked that it should not be reduced and it should be of the order of Rs. 200 to 300 crores, in reply to which the Defence Minister had replied that it would be of the order of Rs. 275 crores. Subsequently the Technical Expert who came explained the whole matter and told me that it might even go upto Rs. 400 crores because of the inflationary trend and increase in the freight rates. Even the employment potential is not reduced and it is of the order of 7500. కాబట్టి అటు వారినే సంతోషపెట్టాలి. విశ్వదాభిరామ వినుర వేమ అనేరకంగా కాంగ్రెసు వారిని మాటలనే అలవాటు కనుక ఉంటే, వారి రికార్డ్ పోతుంది. ప్రజలు కూడా హర్షించరు. probably that becomes counter productive.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—ఎవరి రికార్డు పాత పడ్డదో ప్రజలే నిర్ణయిస్తారు. 4-40 p. m.
క్షమించాలి—— ఆ విషయం ఇప్పుడు అనవసరం. మెదకు ఆర్డినెన్సు ఫ్యాక్టరీ గురించి ఆ నాడు జగారెడ్డి గారు చేసిన ప్రచారం ఏమిటి? ఆయన నాతో స్వయంగా చెప్పారు. అదే నేను మొన్న స్పష్టం చేశాను. ఇప్పుడు 270 కోట్లు అంటున్నారు కదా, అంటే పోక మరేమిటి అంటున్నాము.

విశాఖపట్టణం స్టీలు ప్లాంటు విషయం కూడా అట్లాగే జరుగుతోంది. ఎప్పుడో 1970 లో రాయివేస్తే ఈ రోజుకు భూమి సేకరణ పూర్తి కాలేదు. సేలం ప్రాజెక్టు వంటివి రాలేదా? కేంద్ర ప్రభుత్వం వారు మిగతా రాష్ట్రాలకు ఇచ్చినంతగా మనకు ఇచ్చారా? ప్రణాళికలో భాగంగా ఇవ్వడం, ఇచ్చింది అప్పుగా ఇవ్వడం తప్ప జాతీయ బాధ్యతగా ఆహార ధాన్యాల ఉత్పత్తికి ఏమైనా ప్రాజెక్టులకు సహాయం చేసారా అంటే లేదు. మనయెడల సవతి తల్లి ప్రేమనే చూపిస్తూ వచ్చారు. రామారావు గారు జనాన్ని తీసుకుపోయి సాధిస్తాను అంటే మీరు కూడా మీ పాత్ర నిర్వహించండి. ప్రాజెక్టులు కావాలనే పోరాటంలో కలిసిరండి. రామారావు గారికి కూడా మేము చెప్పేది ఒకటే—మాతో సంప్రదించిన తమాత్రం చేత మీకు పోయేది ఏమీ లేదు, ప్రతి విషయంలోను సంప్రదించండి, మాకు తోచిన సలహాలు చెబుతాము, ఇష్టమైతే స్వీకరించండి, లేకపోతే వదిలివేయండి. సంప్రదించడం తప్పు కాదు, అందరి అనుభవం ఉపయోగపడుతుంది. రామారావు గారు ఒప్పు చేసినా, తప్పు చేసినా బలపరచాలనే అవగాహన కాదు. కాంగ్రెసు వారి పాలన 30 సంవత్సరాలుగా సాగింది. క్రొత్త ప్రభుత్వం వచ్చి ఎనిమిది మాసాలైనది. ఇప్పుడే బాగోగులు నిర్ణయించే పరిస్థితి రాదు. వారు చేసే దానిలో చెడ్డను చెడ్డగాను మంచిని మంచిగాను చూడదలచామే కాని మరొకటి కాదు. ప్రతి పక్షాలను కలుపుకుని వెళ్ళే పద్ధతి ఆలోచించండి. ఏ మాత్రం వీలున్నా తిరిగి అవకాశం తీసుకోడానికి కాంగ్రెసు పొంచి ఉన్నది. వీలునప్పుడు మీ నెత్తిన చేయి పెట్టాలనే ఆలోచన ఉంది. అందుకు అవకాశం కలిగించ వద్దనే మేము చెప్పదలచుకున్నాం. రాష్ట్ర అభివృద్ధికి తప్పకుండా అందరి సహకారం తీసుకోవాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. సత్యనారాయణ (నిజామాబాదు) :—అధ్యక్షా, రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు ప్రవేశ పెట్టిన బడ్జెటును నేను పూర్తిగా బలపరస్తున్నాను. ఒక పూటకు తిండి కూడా నోచుకోలేని బడుగు వర్గాలకు కనీసం ఒక పూటయినా తిన డానికి వీలుగా కిలో రెండు రూపాయలు చొప్పున బియ్యం అమ్మకానికి ఏర్పాటు చేయడం నిజంగా విప్లవాత్మకమైన చర్య. పాఠశాలల్లో చదువుకునే పేద పిల్లలకు మధ్యాహ్నం ఉచితంగా భోజనం ఏర్పాటు చేయడం మరొక విప్లవాత్మకమైన నిర్ణయం. ఈ దుమూలంగా పేదల బిడ్డలకు చదువు యెడల శ్రద్ధ కలిగి మంచి పౌరులుగా తయారయే వీలు కలిగించినట్లు అవుతుంది. తెలుగు గంగ ప్రాజెక్టు శ్రీరామసాగరుకు రెండవ దశ కార్యక్రమాను ఐదు సంవత్సరాల లోపల పూర్తి చేసే కార్యక్రమం చేపట్టారు. దీనిని అందరం సమర్థించవలసి ఉంది. రాఘవ రెడ్డి గారు పన్నులు పెంచకుండా పొదుపు చేయడం ద్వారా ఆదా చేస్తా మని వాగ్దానం చేసినట్లు చెప్పారు. ఆ విధమైన ప్రయత్నం చేయడం కూడా జరి గింది. పన్నులు వద్దంటారు, ఎన్. జి. వో.ల సమ్మెను బలపరచారు. ప్రతి పక్షం వారు సమ్మెను బలపరస్తూ ప్రభుత్వాన్ని కించపరచడానికి బలహీన పరచడానికి

ప్రయత్నం చేసారు. అందువల్ల 52 కోట్లు అదనంగా చెల్లించవలసి వచ్చింది. హరిజనులకు గిరిజనులకు బడ్జెటులో 100 శాతం పెంచారు. హాస్టల్సు ఎడ్మిషన్సు విషయంలో ఎటువంటి విచక్షణ లేకుండా అందరికి ఎడ్మిషన్సు దొరికేట్లు చేసారు. వెనుకబడిన తరగతులకు కొన్ని అసౌకర్యాలున్నాయి. హాస్టలు వసతులు పూర్తిగా లేవు. మెరిటు ప్రకారం కల్పించే సదుపాయాలు అందరికి లభించడం లేదు. వారికి తగిన సదుపాయాలు కల్పించాలని కోరుతున్నాను. 36 సంవత్సరాలుగా వెనుకబడిన తరగతుల వారికి ప్రతి సారి అన్యాయం జరుగుతోంది. చాకలి వారికి దోభిఘాట్లు లేవు. గ్రామాలలో చెడిపోయిన నీళ్లలో బట్టలు ఉతుక్కోవలసి వస్తున్నది. ప్రతి చోట దోభిఘాటులు నిర్మాణం చేయాలి. కంసాలి వారికి యాదవ కులస్థులకు సౌకర్యాలు లేవు. గొర్రెల మేపుకోడానికి ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారు. అటవీ ప్రాంతాలలో వారికి ఏ సౌకర్యాలు కలిగించడం లేదు. యాదవ కులస్థులకు అటువంటి సౌకర్యాలు కలిగించాలని కోరుతున్నాను. విద్యా విషయంలో ఎంతో ముందంజ వేసాం. నిజామాబాదు పట్టణంలో పి. జి. సెంటరు కోసం ప్రయత్నం చేసాం. 50 ఎకరాల స్థలం కూడా సేకరించడం జరిగింది. అయినా పి. జి. సెంటరు ఏర్పాటు జరుగలేదు. తొందరగా పి.జి. సెంటరు నిజామాబాదులో పెట్టే కృషి చేయాలని కోరుతున్నాను. అక్కడ మొక్కజొన్న, పసుపు ఎక్కువగా పండే పంటలు. వాటికి సంబంధించిన ఆగ్రో-బేస్డ్ పరిశ్రమను అక్కడ స్థాపించాలని కోరుతున్నాను. పరిశ్రమల విషయంలో అక్కడ చాలా వెనుకబడి ఉన్నాం. రా మెటీరియల్ తెప్పించి పరిశ్రమలు నెలకొల్పితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. పోచంపాడు ప్రాజెక్టు కారణంగా ఎన్నో వేల ఎకరాలు మునిగి పోయాయి. అర్జున్నారు తాలూకాలో అటువంటి వారికి ఏ సౌకర్యం కలిగించ లేదు. లక్ష్మి కెనాలు ద్వారా నీటి సౌకర్యం ఇస్తాం అన్నారు. అది ఇప్పించాలని కోరుతున్నాను.

ఎలక్ట్రిసిటీ విషయం లో ఓల్టేజి వల్ల నిజామాబాదు జిల్లాకు చాలా అసౌకర్యంగా వుంది. వేల కొద్ది కరెంటు మోటార్స్ కాలి పోతున్నాయి. పోచంపాడు నుంచి కాని రామగుండం నుండి గాని 220 కె. వి. లైను ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని నా మనవి.

శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డి (వెంకటగిరి):— అధ్యక్షా, ఈ బడ్జెట్ చాలా ఆదర్శవంతముగా వుంది. తెలుగు జాతికి గర్వకారణముగా వుందని మనవి చేస్తున్నాను. నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం రేవును ప్రణాళికలో చేర్చినందుకు ఆర్థికమంత్రి వారిని అభినందిస్తున్నాను. 36 సంవత్సరాలనుంచి జరగనిది ఈరోజుకైనా ప్రణాళికలో చేర్పించడానికి కృషి చేసినందుకు అభినందిస్తున్నాను. 200, 400, 2000 రూపాయలతో హరిజన, గిరిజనులకు గుడిసెలు వేస్తే అవి సైక్లోన్స్‌కి కూలిపోతున్నాయి. రామారావుగారు ముఖ్యమంత్రి కాగానే ఈ [illegible] రాదు, పక్కా యిళ్ళ నిర్మాణము చేయాలని 6 వేలు, 7 వేలు, 8 వేలు రూపాయలు ఖర్చు పెట్టి 2 లక్షల 20 వేల ఇళ్ల నిర్మాణానికి మంజూరు చేశారు. అది ఎంతో

చెప్పుకోవదగినది. కాంగ్రెస్‌కు ఏమి తీసిపోలేదు తెలుగుదేశంపార్టీ పన్నులు వేయడములో అని విమర్శ వస్తున్నది. దక్షిణాది రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్‌ని పోల్చినపుడు పెర్ కాపిటా సేల్స్ టాక్స్ ఈ విధంగా వుంది. తమిళనాడు రు.189.76, కేరళ రు. 107.86, ఆంధ్రప్రదేశ్ రు. 74.81 అంటే మద్రాసు కన్న సగము క్రింద వున్నాము. ఆదర్శముగానే వుంది: తెలుగుగంగను ఇన్‌క్లూడ్ చేయడమే కాకుండా భారతదేశములోనే ప్రతిష్టంచేకూరే విధంగా చేశారు. రైతుల గురించి బడ్జెటులో ఏమి లేదనే బాధ వుంది. రైతు కొనుక్కొనే వస్తువుల ధరలు పెరిగాయి. విద్యుచ్ఛక్తి రేట్లు తగ్గించే విషయం, ఎరువులపైన సబ్సిడీ యిచ్చే విషయం, పరిశీలన చేస్తే బాగుంటుంది. సైక్లోన్‌కు నిమ్మతోటలు, చెరుకు తోటలు, దెబ్బతిన్న రైతులకు 26 లక్షలు అందితే దాని పంపకము ఇంతవరకు జరగలేదు. ఇది కూడా వెంటనే పరిష్కరించాలని మనవిచేస్తున్నాము.

శ్రీ కె. పాపయ్య:—అధ్యక్షా, గత బడ్జెటుకన్న ఈ బడ్జెటు కేటాయింపులు కొంత పెంచినప్పటికి అన్ని రంగాలలో ప్రజలు కోరుకునేవిధంగా వ్యాయము చేయలేదని చెప్పకతప్పదు. సాంఘిక సంక్షేమానికి రెండింతలు కేటాయించారు. మంచిది. పేదవారి ఆర్థిక స్థితిని మెరుగుపరచటానికి ఈ రకమైన చర్య తీసుకొనడం జరిగినది. కేటాయింపులు పెంచినందువల్ల అప్పుడే మార్పులు వచ్చాయను కొనడానికి వీలులేదు. ఈ ప్రభుత్వం వచ్చినతరువాత సాంఘిక సంక్షేమ హాస్టల్స్ చూడడానికి గాను శాసనసభ్యులను కూడా జిల్లా కమిటీలో సభ్యులుగా వేయడం జరిగింది. ఆర్. డి. ఓ. చైర్మన్. హాస్టల్స్ లో ఇదివరకు వున్న సంఖ్య వరకే పూర్తి చేయడం జరిగింది. 50 మంది పిల్లలవరకే అవకాశం వుంది. 10 శాతము సీట్స్ అయినా పెంచవలసిన అవసరం వుంది. ఏ తాలూకాలో చూసిన పుల్ ఫ్లెడ్జెడ్ హాస్టల్స్ 2, 3 వుంటున్నాయి. ఇప్పుడు డబుల్ చేశారు. ప్రతి తాలూకాలో ఎన్నో హైస్కూల్స్ వున్నాయి. అన్ని హాస్టల్స్‌లో వసతులు కల్పించలేకపోవచ్చు కాని ప్రతి తాలూకా కేంద్రములో అన్ని వసతులతో ఎస్. సి, ఎస్.టి, బి. సి. వారికి, బాలికలకు హాస్టల్స్ పెడతామని పాలసీ నిర్ణయము తీసుకొన్నట్లయితే కొత్త ప్రభుత్వం వచ్చినతరువాత యిన్ని హాస్టల్స్ వచ్చాయని అన్పిస్తుంది. శాంక్షన్ చేసిన డబ్బు రిలీజ్ అయి సక్రమముగా వినియోగించబడాలి. ప్రతి హాస్టల్‌లో 50 సీట్స్ వున్నాయి. ప్రతి హాస్టల్‌లో 100 సీట్స్‌కన్న తక్కువ వుండకుండా నిర్ణయం తీసుకోవాలి. ఈ విధంగా కన్‌స్ట్రక్టివ్ డెవలప్‌మెంటు యాక్టివిటీస్ చూపిస్తే ఈ బడ్జెటును ఆమోదిస్తాము. సీసా కొత్తది కాని సారా పాతది అన్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన లోపాలేఈ ప్రభుత్వం కూడా చేయడం జరుగుతోంది. ప్రజాసామ్య ప్రభుత్వమని చెబుతున్నారు. ప్రజాసామ్యమ్యాన్ని పరిరక్షిస్తామని చెబుతున్నారు. 9 సంవత్సరాలనుంచి పన్నులు పెంచలేదని వారు ఒప్పుకుంటున్నారు. సేల్స్ టాక్స్ కొన్ని వస్తువులపైన 7 శాతం పెరిగింది. వినోదపు పన్ను పెంచారు.

ఆర్థికమంత్రిగారు ఈ టాక్స్ అంతా డబ్బు వున్నవారిపై పడుతుంది కాని సామాన్యపౌరునిపై ఈ భారం పడదు అని తను బడ్జెటు ఉపన్యాసంలో చెప్పారు. మన సమాజంలోని సంపద చాలా కొద్దిమంది ధనవంతుల చేతుల్లో వుంది. ఎక్కువ ప్రజలు సామాన్య ప్రజలే. ఈ టాక్సులు పెంచడం వల్ల సేల్స్ తగ్గిపోతూ వుంటాయి. రేట్లు పెరగడం వల్ల మార్కెట్టులో అమ్మకం జరగడం లేదు. కనుక వారు ఆశించిన మేరకు డబ్బు వస్తుందనుకోవడం సరైనది కాదు. టాక్స్ తక్కువగా వుంటేనే అమ్మకం ఎక్కువగా వుండి, టాక్స్ ఎక్కువగా వస్తుంది కాని టాక్స్ పెంచడం వల్ల అమ్మకాలు తగ్గి ఆదాయం కూడా తగ్గుతుంది. పన్నులు పెంచడం వల్ల ప్రజలలో కొనుగోలు శక్తి తగ్గుతుంది. దీనిని కూడా ప్రభుత్వందృష్టిలో వుంచుకోవాలని మనవిచేస్తున్నాను. త్వరలోనే శాసనసభా సమావేశాలు జరుగుతాయని తెలిసిన తరువాత కూడా ఏవో కొంపలు మునిగిపోతున్నట్లు రెండు ఆర్డినెన్సులు తీసుకువచ్చి టాక్స్ పెంచడం జరిగింది. అలా కాక బిల్లును శాసనసభ ముందుకు తీసుకువచ్చి, శాసనసభ్యుల అభిప్రాయాలు తెలుసుకున్న తరువాత నిర్ణయం తీసుకూంటే అప్పుడు పెంచినా దానిపై ఎలాంటి ప్రభావం వుంటుందో, మా అభిప్రాయాలు తెలుసుకోకుండా ముందుగానే ఆర్డినెన్స్ తేవడంవల్ల దాని ప్రభావం ఎలా వుంటుందో ప్రభుత్వం గమనించాలి. అలా ఆర్డినెన్స్‌ల రూపంలో పన్నులు పెంచడం మంచిదికాదని నేను చెప్పక తప్పడం లేదు. ఇకముందు అయిన టాక్సులు పెంచాలనుకున్నప్పుడు ప్రజాప్రతినిధులమైన మా అభిప్రాయం తెలుసుకున్న తరువాతనే పెంచే ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను.

మధ్యాహ్న భోజన పధకాన్ని పోయిన ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పధకం సత్ఫలితాలను ఇచ్చింది. ప్రైమరి పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెరిగింది. పిల్లల సంఖ్య పెరగడం వల్ల స్కూల్స్‌లో ఎకమడేషన్ చాలటం లేదు. ఈమధ్య ఈ కార్యక్రమాన్ని సర్పంచ్‌లకు అప్పగించారు. వారికి అప్పగించడం కూడా మంచిది. ఈ కార్యక్రమం ఫెయిల్ అయినా, జయప్రదం అయినా అది ప్రజాప్రతినిధుల మీదనే ఆధారపడివుంటుంది. సర్‌పంచ్ కూడా ప్రజాప్రతినిధి కనుకే వారు సక్రమంగా నిర్వహిస్తే మంచిదే కాని అది ఫెయిల్ అయితే మాత్రం ప్రభుత్వాన్ని నిందించవలసిన అవసరం లేదు. ఆ నింద ప్రజాప్రతినిధులే భరించవలసివస్తుంది. కాని వారికి కావలసిన సామగ్రి సప్లయిచేయలేదు. కొన్ని గ్రామాలలో పాత్రలు ఇవ్వకపోవడం వల్ల అక్కడ సక్రమంగా అమలు జరగడం లేదు కొన్నిచోట్ల పాకశాలలులేవు. వంట వారికి మూడు రూపాయలు, అయిదు రూపాయలు కూలి ఇస్తున్నారు. మినిమం వేజెస్ యాక్టు ప్రకారం మామూలు కూలికి రోజుకు 7 రూపాయలు ఇస్తు వుండగా వీరికి అయిదు రూపాయలు. మూడు రూపాయలు ఇస్తామంటే ఎవరూ రావడం లేదు. కనుక మినిమం వేజెస్ యాక్టుప్రకారం ఇస్తేనే ఈ మధ్యాహ్న భోజన పధకం సఫలీకృతం అవుతుందని మనవిచేస్తున్నాను.

మైనర్ ఇరిగేషన్‌ను ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నదని చెప్పకతప్పదు. ప్రభుత్వం రైతులకు చేయవలసినది ముఖ్యంగా పవర్, ఇరిగేషన్ కార్యక్రమాలు మాత్రమే. విద్యుచ్ఛక్తి సప్లయి చేయించాలి. నీటి సప్లయి జరగాలి. చెరువుల ద్వారా కాని, కాలువల ద్వారా కాని నీరు అందించాలి, రైతులకు పవర్ అండ్ ఇరిగేషన్ చాలా ముఖ్యమైనవి. కాని తెలంగాణ ప్రాంతంలో ఎలాంటి ప్రాజెక్టులూ లేవు. నాగార్జునసాగర్ వల్ల నల్గొండ జిల్లా కూడా మొత్తం ఇరిగేట్ కాదు. హుజూర్‌నగర్ తాలూకా మిర్యాలగూడ తాలూకాలో కొంత భాగానికి మాత్రమే అది ఉపయోగపడుతున్నది. పోచంపాడు ప్రాజెక్టు వల్ల తెలుగుగంగకు పోతుంది అని అంటున్నారు. తెలంగాణా లో చాలామంది మైనర్ ఇరిగేషన్ మీద ఆధారపడి వున్నారు. గత ప్రభుత్వం మైనర్ ఇరిగేషన్‌కు పది కోట్లు రూపాయలు మంజూరు చేస్తే ఈ ప్రభుత్వం పదిహేను కోట్లు కేటాయించారు వీరైతే ఇంకా ఎక్కువ కేటాయించి మైనర్ ఇరిగేషన్‌కు ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వాలని కోరుతున్నాను. 200 ఎకరాల ఆయకట్టు వున్న చెరువులను జిల్లా పరిషత్తులను అప్పగిస్తామంటు నట్లు తెలుస్తోంది. అటువంటప్పుడు వాటికి ఇచ్చే కేటాయింపు కూడా పెంచాలనీ కోరుతున్నాను. వర్షం లేకపోతే చెరువులు ఎండిపోతున్నాయి. వర్షం పడితే గట్లు తెగిపోతున్నాయి కనుక ప్రభుత్వం చాలా జాగ్రత్తగా గమనించాలని కోరుతున్నాను. విద్యుచ్ఛక్తి విషయంలో ప్రభుత్వం శ్రద్ధ తీసుకుంటూనే వుంది మమ్మల్ని కమిటీ చైయిర్‌మెన్‌గా వేశారు కాని ఎక్కడ అడిగినా మెటీరియల్ లేదు, ట్రాన్స్ ఫార్మర్స్ లేవు అని అంటున్నారు. కనుక బడ్జెటును ఎక్కువ చేసి వాటిని సప్లయి చేయించాలి. స్పెషల్ గ్యారెంటి అని పెట్టారు. అది ఎందుకు అని అడిగితె ఎస్టిమెట్ కాస్ట్ పెరిగిందని అంటున్నారు. కాస్ట్ ఎక్కువ అయితే ఏమిటి ? ఒకప్పుడు కాస్ట్ ఎక్కువ ఉండ వచ్చు ! ఎక్కువ వుండవచ్చు, కాని కొత్తవారికి పాతవారికి ఒకే రకంగా వుండేట్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. రామభూపాల్ చౌదరి (కర్నూలు):—అధ్యక్షా, 83–84వ సంవత్సరానికి 76.80 కోట్లడెఫిసిట్ బడ్జెటుతో ప్రవేశపెట్టిన శ్రీ నాదెండ్ల భాస్కరరావు గారిని అభినందిస్తూ యీ బడ్జెట్టును పూర్తిగా సమర్థిస్తున్నాను. ఈ బడ్జెట్టులో యింక్రిజ్డ్ ప్లాను ఎలోకేషనులో 80 కోట్లు యిరిగేషనుకు 50 కోట్లు పవరుకు కేటాయించారు. అంతేగాకుండా తెలుగు గంగ ప్రాజక్టుకు 64 కోట్లు కేటాయిస్తూ తమిళనాడు ప్రభుత్వం ద్వారా 30 కోట్లు సమకూర్చడం చూస్తూ వుంటే యీ ప్రభుత్వం యీ ప్రాజక్టులకు ఎంత ప్రోత్సాహం యిస్తుందో వేరే చెప్పనక్కరలేదు ముఖ్యంగా తెలుగు గంగ ప్రాజక్టు ద్వారా రాయలసీమ ప్రాంతానికి ఎంతో మేలు చేకూరుతుంది. అంతేగాకుండా మదరాసు సోదరులకు దాని ద్వారా నీరు సప్లయి చేయడం జరుగుతుంది. అభినందించదగిన విషయం. పోతే సోషల్ వెల్ఫేరు మెజర్సు కొరకు 165 కోట్ల

నుండి 33½ కోట్లకు కేటాయించారు అంటే డబుల్ చేసారు. దానివల్ల తెలుగు దేశం ప్రభుత్వం సోషల్ వెల్ఫేరుకు ఎంత ప్రాముఖ్యం యిస్తుందో వెనుకబడిన వర్గాలవారికి ఎంత ప్రాముఖ్యం ఇస్తుందో వేరే చెప్పనవసరం లేదు. అదే విధంగా తెలుగుదేశం పర్మనెంటు హౌసింగు స్కీం క్రింద దాదాపు ప్రతి జిల్లాకు 10 వేల గృహాలు నిర్మించడానికి కార్యక్రమాన్ని రెండు దశలలో చేపట్టింది. అది కూడా తెలుగుదేశము సాధించిన విజయాలలో యిది ఒకటి అని చెప్పకతప్పదు. కమ్యూనిస్టు పార్టీ సభ్యులు శ్రీ రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఏమి సాధించింది మెచ్చుకోడానికి అన్నారు. తెలుగుదేశం ప్రవేశపెట్టిన కిలో రెండు రూపాయల బియ్యం పథకం సాధించిన ప్రగతి కాదా అని రాఘవరెడ్డి గారిని అడుగుతున్నాను. అదే విధంగా మధ్యాహ్నభోజన పథకం అమలు చేస్తున్నదంటే అది తెలుగుదేశము సాధించిన ప్రగతి కాదా అని అడుగుతున్నాను. ప్రతి పక్షనాయకులు శ్రీ మదన్ మోహన్ గారు కిలో రు 1-90 పైసలకు మేము యిచ్చామన్నారు, కాని ఎన్ని కిలోలు యిచ్చారు ? నెలకు 5 కిలోలు యిచ్చారు. అది కూడా అన్ని ప్రాంతాలలో యివ్వలేకపోయారు. ఈ రోజు తెలుగుదేశం ప్రభుత్వము రెండు రూపాయలకు కిలో బియ్యం ఆరువేల రూపాయల కంటే తక్కువ ఆదాయం వున్న వారికి దాదాపు నెలకు 25 కిలోల బియ్యం యిస్తున్నదంటే అది హర్షించదగ్గ విషయం కాదా అని అడుగుతున్నాను. అదే విధంగా తెలుగుదేశము పార్టీ బడ్జెట్టు ద్వారా దాదాపు 30 వేల ఎడిషనల్ పోస్టులు క్రియేట్ అయినాయంటే అది కొంత వరకు నిరుద్యోగ సమస్య పరిష్కారం కాదా అని అడుగుతున్నాను. ఈ రోజు విద్యుచ్ఛక్తి అభివృద్ధి అయ్యి పవరు జనరేషను ఎక్కువగా వుండడం వల్ల యిండస్ట్రియల్ పీస్ వుంది. అందువల్ల ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందడం లేదా అని అడుగుతున్నాను. ముఖ్యంగా తెలుగు దేశము పార్టీకి కొన్ని సూచనలు ఏమి యిస్తున్నానంటే, పొదుపు పొదుపు అని అభివృద్ధి కార్యక్రమాలను ఆపవద్దు ముఖ్యంగా మంచినీటి కొరత వున్న మునిసిపాలిటీలలో పొదుపు అనే సాకుతో ఫండ్సును రిలీజ్ చేయడం లేదు. దానితో మంచినీటి సమస్య విపరీతంగా పెరిగిపోయింది. కాబట్టి యీ పొదుపు అనే దానిని మునిసిపాలిటీలలో తీసివేసి ఎక్కువ డబ్బు వాటికి కేటాయించాలని కోరుతున్నాను. అదే విధంగా టాక్సెస్ పెంచాము టాక్సెస్ పెంచడం వల్ల కొంత స్మగ్లింగు కూడా ఎక్కువ అవుతుంది. అంటే మన స్టేటులో ఎక్కువ టాక్సెస్ వుండి వేరే రాష్ట్రాలలో తక్కువ టాక్సెస్ వున్న ఆర్టికల్స్ మన రాష్ట్రములోకి వచ్చే అవకాశం వుంది. కాబట్టి ప్రభుత్వం దానిని స్ట్రింజెన్టు చేయాలని మనవి చేస్తున్నాను. రైస్ డిస్ట్రిబ్యూషన్ సిస్టంలో కొన్ని లోపాలు వున్నవి. వాటిని సరిచేయాలి. మిడ్—డే—మీల్స్ స్కీంలో కూడా కొన్ని లోపాలు వున్నవి, దానిని క్రమబద్ధం చేయాలని కోరుతున్నాను. పోతే నిరుద్యోగ భృతి కనీసం కుటుంబానికి ఒకరికి అయినా నిరుద్యోగ భృతి యివ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తెలుగుదేశము పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను

ప్రతిపక్షనాయకులు అందరు కూడా చేయూత యివ్వాలని విజ్ఞప్తి చేస్తూ, బడ్జెట్టును మరొకసారి సమర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. కాసిరెడ్డి (కనిగిరి):—అధ్యక్షా, 83-84 వ సంవత్సరానికి మన ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెట్టును హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. ఈ బడ్జెట్టు బలహీనవర్గాల వారికి హరిజన గిరిజనులకు ఎంతో వుపయోగకరమైన టువంటిది. వారి కొరకు మంచి పథకాలను ఎన్నింటినో చేపట్టారు. కిలో రెండు రూపాయల సబ్సిడీ బియ్యం పథకం ఎంతో విజయవంతం అయింది. గ్రామ సీమలలో పేదప్రజానీకానికి ఇది ఒక వరప్రసాదం లాంటిది అని చెప్పవచ్చు. ఈ బడ్జెట్టులో పొగడవలసిన విషయాలు ఎన్నో వున్నవి. వాటి గురించి పెద్దలు చెప్పారు. నేను కొన్ని సూచనలు చేస్తాను. నెయ్యి మీద టాక్స్ 4 పర్సంటు వుంటే 6 పర్సంటుకు పెంచారు. ఆగ్ మార్కు నెయ్యి మీద 2 పర్సంటు పెంచినందువల్ల మెట్ట తాలూకాల్లో వుండే ప్రజలకు తీరని దెబ్బ అని మంత్రి గారికి మనవి చేస్తున్నాను. డేరి డెవలప్‌మెంటు కార్పొరేషన్ అమ్మే వెన్న పైన టాక్స్ లేదు, కాని రైతులు రోజూ కొద్ది కొద్దిగా కూడపెట్టుకున్న నెయ్యిమీద—వారు పచ్చడి మెతుకులు తింటూ కూడబెట్టుకున్న దానిమీద యీ టాక్స్ విధించడం వల్ల మార్కెట్టు కాంపిటిషన్‌లో యీ నెయ్యికి డిమాండు పడిపోయి ధరలు కూడా పడిపోయే ప్రమాదం వుంది. డేరి డెవలప్‌మెంటువారు వుత్పత్తి చేసే నెయ్యికి డిల్లీలో డైరక్టుగా సేల్ చేసుకోడానికి అవకాశం వుంది. ఈ నెయ్యిమీద పెంచిన ప్రభావం మెట్టతాలూకాల రైతుల మీదచాలా ఎక్కువగా పడుతుంది. మాది ప్రకాశం జిల్లా కనిగిరి అయినప్పటికి, 7 మెట్ట తాలూకాలు వున్నవి. ఆ మెట్ట తాలూకాల ప్రజల పరిస్థితిని వివరిస్తాను. వారికి మిల్కు చిల్లింగ్ సెంటర్స్ లేవు. వారు వున్నటువంటి పాలను చిలికి మజ్జిగ చేసుకుంటారు. దానిలో వచ్చే వెన్నను అమ్ముకుంటారు. వారు వర్షాధారం మీద జీవించే ప్రజలు. ఒక సంవత్సరం వర్షాలు కురుస్తాయి, మరో సంవత్సరం కురవవు. నెయ్యి అమ్ముకుని వ్యవసాయములో వచ్చే నష్టాలను పూడ్చుకుని బ్రతుకు తుంటారు. అందుకని అదనంగా పెంచిన రెండు పర్సంటు టాక్స్‌ను తగ్గించనైన తగ్గించండి లేకపోతే డేరీ డెవలప్‌మెంటువారు వుత్పత్తి చేసే వెన్న మీద 6 పర్సంటు టాక్స్ అయినా విధిస్తే ఓపెన్ మార్కెట్టులో అగ్‌మార్కు నెయ్యికి గిరాకి వుంటుంది. ఆ విధంగా వారికి న్యాయం చేకూర్చాలని ఆర్థిక మంత్రి గారికి మనవి చేస్తున్నాను. ప్రకాశం జిల్లాలో ఫ్లోరిన్ కంటెంటు వున్న విషయము, దానికి కావలసిన మంచినీటి పథకము గురించి ఓట్ ఆన్ ఎకౌంటు సమయములో చెప్పాను. నెదర్‌ల్యాండ్ వారు దాదాపు 125 గ్రామాల్లో మంచినీటి పథకాలను చేపట్టారు. అయితే అవి అన్ని నిష్ప్రయోజనం అయిపోయినవి వైప్స్‌లో జరిగిన కుంభకోణాల కారణం వల్ల ఎన్నో గ్రామాలకు వరప్రసాదం అయిన యీ పథకము పూర్తిగా విఫలం అయి ఆ ప్రాంత ప్రజల పట్ల

విశాదంగా మారింది. ఈ స్కీములో వచ్చిన నష్టాన్ని పూడ్చడానికి తిరిగి వైప్స్‌ను రీప్లేస్ చేయడానికి ఎట్టి డబ్బును బడ్జెట్‌లో కేటాయించ లేదు. దానివల్ల మా ప్రాంత ప్రజలకు చాలా అన్యాయం జరిగిందని మనవి చేస్తున్నాను. మార్జిన్ మనీ, సబ్సిడి పథకాలకు చాలా డబ్బు కేటాయించారు. నేను దీనికి వ్యతిరేకిని కాను. ఈ పథకాలవల్ల చాలా అక్రమాలు జరిగే అవకాశం ఉంది. బర్రెలు, గొర్రెలు మొదలైనవి కొంటారు, అవి కాగితాల మీద ఉంటాయి కాని వాస్తవంగా కొనుగోలు చేయడం లేదు. అది మధ్య దళారీల చేతులకి పోతున్నది. సామాన్యుడికి అందడం లేదు. ఈ పథకాలలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చాలా అన్యాయాలు జరిగాయి. అందుచేత మార్జిన్ మనీ, సబ్సిడి పథకాలకు ఇంత డబ్బు కేటాయించకుండా ఇండస్ట్రీస్, ఇరిగేషను పథకాలు చేబడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. దీనివల్ల పేద వారికి శాశ్వత ఉపాధి కల్పన కలుగజేయడానికి అవకాశం ఉంటుంది. ఇరిగేషను పథకాల క్రింద ఒకటి, రెండు ఎకరాల వెట్ లాండు ఇస్తే కష్టపడి పండించుకొనడానికి అవకాశం ఉంటుంది. అదేవిధంగా ప్రభుత్వం కట్టించి ఇచ్చే గృహాలు వారినే కట్టించుకోమంటే వారే స్వయం కృషితో కట్టుకుంటారు. వికలాంగులకు ఒక డైరక్టరేట్‌ను ఏర్పాటు చేసి వారికి నిరుద్యోగ భృతిని కల్పించారు. ఇది చాలా హర్షించవలసిన విషయం. ఏకోపాధ్యాయ పాఠశాలలను ప్లూరల్ టీచర్స్ స్కూల్సుగా చేయడంవల్ల 80 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం కలిగింది. ఇది కూడా చాలా హర్షించవలసిన విషయం. ప్రభుత్వం 15 క్రొత్త డిగ్రీ కాలేజీలకు అమోదం ఇచ్చింది. 20 జూనియర్ కాలేజీలకు క్రొత్తగా అమోదం ఇచ్చింది. కాని వీటిని ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం కొన్ని నిబంధనలు పెట్టింది. ఆ నిబంధనలను ఏవో 1, 2 కాలేజీలు తప్ప మిగిలిన వారు సాటిస్‌ఫై చేయలేరని గుర్తు చేస్తున్నాను. వెనుకబడిన ప్రాంతాలలో విద్యావసతులు లేక చాలామంది ఇబ్బంది పడుతున్న విషయం అందరికీ తెలిసినదే. అందుచేత ప్రభుత్వమే ముందుకు వచ్చి డబ్బు చెల్లించలేని ప్రాంతాలలో ప్రభుత్వమే భరించి వారికి డిగ్రీ కాలేజీలు, జూనియర్ కాలేజీలు స్థాపించే విధానం రూపొందించాలని మనవిచేస్తున్నాను. ఈనాడు అనేక కార్యక్రమాలతో ఎంతో డబ్బు దుర్వినియోగం జరుగుతున్నది. వాటన్నింటినీ పోల్చి చూస్తే ఇది తక్కువ కనుక డిగ్రీ కాలేజీలను, జూనియర్ కాలేజీలను పెట్టుటకు వారికి స్తోమత లేకపోతే ప్రభుత్వమే భరించే విధానం రూపొందించాలని మనవిచేస్తున్నాను. ఈనాడు స్కూళ్లలో ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకం సంతృప్తికరంగా లేదు. అందుచేత ఈ పథకానికి బదులుగా పిల్లలకు దుస్తులు ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఈనాడు పాఠశాలలకు శాశ్వత భవనాలు లేనివి చాలా ఉన్నాయి. స్కూళ్లు లేని గ్రామాలు కూడా చాలా ఉన్నాయి. అందుచేత స్కూల్సు లేని చోట్ల స్కూల్సు పెట్టి శాశ్వత భవనాలు లేనిచోట్ల అవి ఏర్పాటు చేసే పథకం చేబడితే బాగుంటుందని మనవిచేస్తున్నాను. గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల సౌకర్యం లేదు. ఇది చాలా సీరియస్ విషయం. ఆ రోడ్లు

10 కిలో మీటర్లు ఉంటే అందులో రెండు కిలో మీటర్లు వేసి వదలివేసినవి చాలా ఉన్నాయి. ఒక గ్రామానికి లక్ష రూపాయలు ఇస్తే 10 వేల రూపాయలతో మట్టి పోసిన సందర్భాలు చాలా ఉన్నాయి. సరైన రోడ్డు సౌకర్యాలు లేక 6, 8 కిలో మీటర్లు నడచి వెళ్లవలసిన గ్రామాలు ఈనాడు కూడా చాలా ఉన్నాయి. ఈరోడ్డు సౌకర్యం సరిగా లేక పోవడంవల్లనే మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా నడవడం లేదు. ఎందుకంటే ఆయా గ్రామాలకు వెహికిల్సు పోకపోవడంవలన అధికారులు అక్కడికి వెళ్ళి తనిఖీ చేయలేకపోతున్నారు. రోడ్డు వసతి సక్రమంగా లేకపోవడంవల్లనే కిలో బియ్యంరెండు రూపాయలకు ఇచ్చే పథకం, గవర్నమెంటు అమలు చేసే సబ్సిడి పథకాలు విజయవంతం కాలేకపోతున్నాయని మనవిచేస్తున్నాను. ఈ రోడ్లు మారుమూల ప్రాంతాలకు సక్రమంగా వేసేవరకు ప్రభుత్వం చేబట్టిన ఏ కార్యక్రమం కూడా విజయవంతం కాదని మనవిచేస్తున్నాను. ఒక్కొక్క మారుమూల ప్రాంతంనుంచి హాస్పిటలుకు పోవాలంటే 10, 20 మైళ్ళ దూరం పోవలసిన పరిస్థితులు ఉన్నాయి. అచ్చటికి పోయేప్పటికి ప్రాణాలు పోయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇవన్ని దృష్టిలో ఉంచుకుంటే రోడ్ల ప్రాముఖ్యత ఎంత ఉందో తెలుస్తుంది. అసలు ఈనాడు గ్రామాల నుంచి చాలా మంది ప్రజలు పట్టణాలకురావాడానికిఇదేముఖ్యకారణం కావచ్చు. ఇప్పటికే గ్రామాలనుంచి 60 పట్టణాలకు తరలి వెళ్లారు. ప్రతిసంవత్సరం హైదరాబాద్ సిటీకి 2,3 లక్షలమంది గ్రామాలనుంచి వస్తే ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుంది. అందుచేత గ్రామసీమలకు కూడా తగు వసతులు కలుగచేయాలని మనవిచేస్తున్నాను వీటన్నింటినీ చేయుటకు ఇప్పుడు ప్రభుత్వానికి ఆర్థికస్థోమత లేదని నాకు తెలుసు అందుచేత వచ్చే సంవత్సరం అయినా సమగ్రమైన గ్రామీణాభివృద్ధి కోసం తగు నిధులు కేటాయించుటకు ప్రయత్నించాలని మనవి చేస్తున్నాను. ఈనాడు ఎస్.సి. ఎస్.టి, బి.సిలకు హాస్టల్సు ఉన్నాయి. సంతోషం. నేను వీటికి వ్యతిరేకిని కాను. వారికి చేయ వలసిందే. కాని ఆర్థికంగా వెనుకబడిన వారి పరిస్థితి ఏమిటి? ఇప్పుడు ప్రభుత్వం రెండు వర్గాలుగా విభజిస్తున్నదా అనే విమర్శ వస్తుంది వెనుకబడిన వారు అగ్రకులాలలో కూడా ఉన్నారు. వారికి 5% సీట్లు హాస్టల్సులో ఇస్తున్నారు. అదిఏమి సరిపోతుంది. నేను బలహీనవర్గాలకు వ్యతిరేకినికాను. కానిఅగ్రకులాలలో ఆర్థికంగా వెనుకబడినవారి పరిస్థితి గురించి కూడా ఆలోచించవలసిన అవసరం కూడా ఉందని మనవిచేస్తున్నాను. వారికి 5% సీట్లు ఏమాత్రమూ చాలవు, కాబట్టి 20 % సీట్లు అయినా హాస్టల్సులో ఇస్తే కాని వారికి సరిపోవు. ఈనాడు వారిలో నిరాశ నిస్పృహలు ఆవరించి ఉన్నాయి. కనుక ప్రభుత్వం ఈ విషయం గురించి ఆలోచించాలని మనవిచేస్తున్నాను. ఈ విషయాలన్ని దృష్టిలో వుంచుకొని గ్రామ సీమలకు వచ్చే బడ్జెటులో అయినా మంచి అభివృద్ధి పథకాలు చేబట్టాలని మనవిచేస్తూ ఈ బడ్జెటును సమర్థిస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ: అధ్యక్షా, మన రాష్ట్ర బడ్జెటు ప్రజలకు తెలుగుదేశం పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం రూపొందించలేదు.

దాదాపుగా ఆ వాగ్దానాలన్నిటినీ దాటవేసి తమ ఇష్టం వచ్చినట్లు ఈ బడ్జెటును రూపొందించినట్లుగా ఉందని మనవి చేయక తప్పదు. ఓట్ ఆన్ అకౌంటునాటికి ఈ ప్రభుత్వం అధికారంలోకివచ్చి కేవలం మూడుమాసాలే అయింది. అప్పుడు మేము ఏమి అన్నా మేము అధికారంలోకివచ్చి మూడుమాసాలేకదా అన్నారు. నిజమే మూడుమాసాలలో కొత్త ప్రభుత్వం ఏవిధంగాచేస్తుందో చెప్పడం కొంచెము కష్టమే. కాని ఈనాడు 8 మాసాలు గడిచినవి. ఎనిమిది మాసాల తరువాత డబ్బు బడ్జెట్, రాష్ట్రానికి కావలసినటువంటి బడ్జెట్‌ని ఇక్కడ ప్రవేశ పెట్టారు. ఈ బడ్జెట్ చూస్తే దీనిలో తెలుగుదేశం అధికారం లోనికి రావడానికి ముందు ఒక ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు చూపించింది. అందులో అనేక వాగ్దానాలు చేశారు. ఆ వాగ్దానాలకు తోడుగా ఒక 15 పాయింట్సు తరువాత జోడించి వీటిని వాటిని కలిపి అమలు చేయడానికి ప్రభుత్వం ప్రకటించింది. కాని ఆ రకంగా ఆచరణ కనబడడంలేదు. ఇక్కడ ఉన్నటువంటి లెక్కలను చూసినా నిధుల కేటాయింపులను చూసినా ఈ కేటాయింపుల యెడల వారు చూపిన శ్రద్ధగాని ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నటువంటి ఆరు కోట్ల మంది అభ్యున్నతికి వారి సంక్షేమానికి తగినట్లుగా లేదు. విశేషించి మనం చూసినట్లయితే ఇక్కడ తెలంగాణాలో వెనుక బడిన తనాన్ని తొలగించడానికి ఆ స్థానంలో అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి అక్కడ రాయలసీమలో ఉన్నటువంటి వెనుకబడిన తనాన్ని తెలంగాణాలో ఉన్నటువంటి వెనుకబడిన తనానికి ఏదైనా అర్థిక పరముగా అభివృద్ధి చేయాలి అంటే ఇందులో కేటాయించినటువంటి కేటాయింపులను మనం చూస్తే ఘోరమైనటువంటి అన్యాయానికి తలపడ్డది ఈ ప్రభుత్వం అని చెప్పక తప్పదు. ఎందుకంటే శ్రీశైలములో ఒక పెద్దప్రాజెక్టు ఉన్నది అనే సంగతి మీకు తెలుసు. దాని రైట్ బ్యాంకు కెనాల్ విషయంలో చూపి నటువంటి నిధులను చూసినట్లయితే ఇటు తెలంగాణా పైన సవతి తల్లి ప్రేమ ఉన్నది అనే విషయం ముఖ్యంగా కనబడుతూ ఉంది. అదే రకంగా తుంగభద్ర హైలెవెల్ కెనాల్‌కి కేటాయించినటువంటి కేటాయింపులను చూస్తే రాయలసీమ పైన ప్రభుత్వం ఒలకబోస్తున్నటువంటి ప్రేమాభిమానాలు ఎంతవరకు ఉన్నాయో తెలుస్తున్నది. రాయలసీమ అంటే అప్పుడు రాయలు ఏలిన సీమ రత్నాల సీమ కాని ఈవేళ మాత్రం రతనాల సీమలో లేదుఅది. అది కరువుల కాణాచిగా ఉన్నది. కరువులకు కాణచిగా ఉన్నటువంటి ఆ ప్రదేశాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చూపించినటువంటి శ్రద్ధ ఎన్నికలలో ఇచ్చినటువంటి వాగ్దానం పూర్తిగా భంగకరమైనటువంటిదిగా తరువాత ఈ రీజియన్‌లో ఉన్నటువంటి ప్రజలను అలక్ష్యము చేస్తున్నటువంటిదిగా ఉందని మాత్రం నేను మనవి చేయక తప్పదు. అందుకని రెండు మూడు విషయాలు చూసుకుందాము, ఈ అంకెల లోపలకు వెళ్లినప్పుడు. లోకాయుక్త బిల్లు ఒకటి మనం పాస్ చేసిన సందర్భంలో అందులో చీఫ్ మినిష్టరును అందులో ఒకరిని చేయాలి అనే విషయం వచ్చినప్పుడు మేము సెంటరుకి వ్రాస్తున్నాము అని అన్నారు. సెంటరువారు ఒక మంచి సూచనచేశారు. వారు ఒకటే మాట అన్నారు మీరె ఆర్డినెన్సు ద్వారా చీఫ్ మినిష్టరుని ఏడ్ చేసుకోవచ్చు అన్నారు. కొన్ని 5-30 p. m.

కార్పొరేషనులను రద్దు చేశారు ఆర్డినెన్సుల ద్వారా, ఏకీకృతము పాయింటు అన్నారు. వారే ఏకీకృతము చేయడానికో లేకపోతే ప్రజలమీద పన్నుల భారము వేసేటటువంటి ఒక ఆర్డినెన్సు తీసుకొని ఒక ఆర్డినెన్సు ఇష్యూచేశారు. లోకాయుక్త బిల్లులో చీఫ్ మినిష్టరుగారిని ఏక్ చేయడానికి ఆర్డినెన్సుఇవ్వడానికి ఎందుకని ప్రభుత్వం తాత్సారం చేస్తున్నారు? తాత్సారం చేయవలసిన అవసరం ఏమి ఉన్నది? ఎందుకని చీఫ్ మినిష్టరుని ఇందులో ఏక్ చేయడానికి వారిప్రయత్నము లోపిస్తున్నదో ప్రతిపక్షాలు అడుగుతూ ఉన్నారు. ఎందుకు త్వరపడి అందులో చీఫ్ మినిష్టరుని కూడా ఇన్‌వాల్వ్ చేయాలి అనే ప్రయత్నం చేయడంలేదో వారు ఆత్మపరిశీలన చేసుకోవాలి. మంత్రుల ఆస్తిపాస్తులన్నీ కూడా మేము ప్రకటిస్తాము అన్నారు. నెల నెలకి వారి ఆస్తులు ఎట్లా తరుగు తున్నవో పెరుగుతున్నవో ప్రకటిస్తామన్నారు. అట్లా చెప్పకపోతే మాయని గాని ఎనిమిది మాసాలు అయింది. వారు అన్న మాటే నేను అడుగుతున్నాను. ఎందుకు తాత్సారము జరుగుచున్నది. ఎందుకు విలంబన జరిగింది? ఎందుకని మంత్రుల ఆస్తిపాస్తులు ప్రకటించరు. తెలుగుదేశం మంత్రి వర్గంలో, ధనాఢ్య వర్గాలు ఎవరో మాకు తెలుసు. క్యాబినెట్ మంత్రులు చిన్న మంత్రులు. అయితే పెద్ద మంత్రుల ఆస్తుల వివరాలు తెలకనా? ముఖ్యమంత్రి ఆస్తుల వివరాలు తెలకనా? ఎందుకని ఇంతవరకు ఆస్తులు ప్రకటన చేయలేదు? ఎవరికి వున్నదో ఎవరికి లేదో అందరికి తెలుసు. తెలియనటువంటి రహస్యమేమి లేదు అందులో. ఇందులో జరుగు తున్నటువంటి జాప్యానికి కారణం వారు ఏనాడైనా చెప్పాలి. ఆరు కోట్ల మందికి. మన ముఖ్య మంత్రిగారు ఆరు కోట్ల ఆంధ్ర ప్రజలు అని అంటారు. ఆరు కోట్ల మంది ఆయన వెనక లేరు. లేకపోయినా ఆయన ఆరు కోట్ల మంది అని అంటు న్నారు. ఆరు కోట్ల మందికి కాకపోయి ఆయన వెనకాల ఉన్న ప్రజలకు. అయినా ఒకప్పుడు కాకపోతే ఒకప్పుడైనా వారు నిలదీస్తారు, అడుగుతారు. ఎందుకని అంటే వాగ్దాన భంగము జరిగాక అది చేసిన తరువాత తగుశాస్తి వున్నది. అదే విధంగా ఈ 8 మాసాలలో తెలుగు దేశం పరిపాలనలో సమ్మెల సంఖ్య పెరిగిపోయింది. నెల్లిమర్ల, జ్యూట్, రాజమండ్రి వంద రోజులు సమ్మె చేశారు. అదే రకంగా వేతన కార్యకర్తలు చేశారు, తరువాత కన్‌స్ట్రక్షను కార్పొరేషను లాంటిది రద్దు చేస్తూ వారిని నిరుద్యోగులుగా చేయడానికి యత్నిస్తున్నటువంటి విధానం, అంటే కార్మికులు సమ్మె చేస్తే పరిష్కారము కాదు. ఉన్నటువంటి భృతిని పోగొట్టడానికి కార్పొరేషనులను రద్దు చేస్తారు. మరి సమ్మెలు ఒకదాని తర్వాత ఒకటి హనుమంతుని తోకలాగ పెరిగిపోయిన తరువాత చివరి సమ్మె ఏదయ్యా అంటే పెద్ద సమ్మె ప్రవాహాలు వచ్చి కట్టలు తెగినట్లుగా వచ్చింది ఎన్.జి.ఓస్ సమ్మె. ఈ సమ్మెలో వారు అనుసరించి నటువంటి విధానం కార్మికుల యెడల ప్రభుత్వానికి ఉన్నటువంటి దానిని చూసినట్లయితే కార్మిక వ్యతిరేక విధానం కొట్టవచ్చినట్లుగా కానవస్తుంది ఎందుకని అంటే సమ్మె చేశారు. సమ్మెని నిషేధించారు. నిషేధించడమే కాదు. పోలీసులను పోగు చేసుకున్నారు. పోలీసులనే కాదు. మిలటరీని పోగుచేసుకున్నారు. సమ్మెలు

చేస్తున్నటువంటి ఎన్.జి.ఓ ల కోరికలను అణచడానికి దానిని కాలరాయడానికి నిరంకుశంగా బాగా సపోర్టు కూడా ఉంది అనేటటువంటి భావంతో మీరు ప్రేరేపించి నటువంటి బందుకు పిలుపు ఉందే అది పత్రికలలో పతాక శీర్షికలను అందుకొన్నది. ఎక్కడ కని విని ఎరుగనటువంటి విధంగా ఆంధ్ర దేశంలో ప్రభుత్వమే బందులకు పిలుపు ఇస్తుంది అని. అసలు బందులు బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా బందులకు పిలుపు ఇస్తే ఆ బందులకు పెద్దవిలువ ఉండేవి. ఆ బందు ఎక్కడ జరిగినా కూడా దానికి ఒక విశేషమైనటువంటి అర్థము ఉండేది. ఈ వేళ అధికారంలో వున్నటువంటి తెలుగు దేశం పార్టీ, ఎంతో కష్టించి చాల కాలం నుంచి ఎన్నో త్యాగాలు చేసి సంపాదించుకున్నటువంటి ఉద్యోగుల సమ్మె హక్కుని రద్దుపరచడానికి వారికి ఒక కౌంటర్ ప్లాను వేసుకొని చేశారు ఆంధ్ర దేశంలో ఏమీ ఫలితాలు వచ్చాయో ముఖ్యమంత్రిగారు చెప్పాలి, ఫైనాన్సు మినిష్టరు గారు చెప్పాలి. దాని వల్ల వారు బాగు పడ్డారా ? ఏమైనా నాకు చెప్పక పోయినా వారంతట వారు అయినా ఆత్మ పరిశీలన చేసుకోండి.

పోని యీ కేసెట్స్‌కోసం, పోస్టర్లకోసం వెచ్చించిన డబ్బు యే పద్దులో వేసినారని నేను అనడం లేదు. ఎందుచేతనంటే కొన్ని ఖర్చులను అణచడానికి వేరే ఎకౌంటు ఉంటుంది. అందువల్ల దీనిలో వ్రాయలేదు. ఒక వేళ వ్రాస్తే యే పద్దులో వ్రాసినారో చెప్పండి. ఎందుచేతనంటే ఆంధ్రప్రదేశంలో లక్షలాది పోస్టర్లు చూసినాము. ఎన్నో కేసెట్సు చూసినాము. దీనికి కావలసిన హంగులన్నీ డబ్బులేకపోతే రావు. ఈ డబ్బు యెక్కడ నుంచి వచ్చిందనేది తమ ద్వారా అడగకపోతే యింతకంటే అవకాశం దొరకదు. కార్మికులకు వ్యతిరేకంగా తీసు కున్న యీ స్టేండ్ మీరు కార్మికులకు యిచ్చిన వాగ్దానానికి చాలా భంగకరమైన విషయం. ఇక రైతులు మన అన్నగారికి రైతన్నలు. రైతన్నల మీద యెన్నికల ప్రణాళికలో ఒలకపోసింది నా దగ్గర చాలా పెద్ద పుస్తకం. చదవాలంటే అర్థ గంట పడుతుంది. టైము లేదు. కనుక రైతన్నలు యిచ్చిన పిలుపు పరాకాష్ట చెందింది. టంగుటూరులో పంటలకు గిట్టుబాటు ధర కోరినారు. ఒకనాడు చేసిన సమ్మె యేదో మునిగిపోయేదేమీ లేదు, యిదివరకు ఉన్న సమ్మెతో పోలిస్తే ధరవరలుకోసం పోరాడారు. కొనుగోలుకోసం కంపెనీలు ఓపన్ చేయించ మన్నారు. వారు గిట్టుబాటు ధరల కోసం చేసిన ఏజిటేషన్‌తో పోలీసులు గురి పెట్టి రైతులను కాల్పులు చేస్తే సంపన్నమైనకుంటుబాలలోని ఆడవారు అడ్డం వచ్చినా వారి పైన పడి జాకెట్లు పగిలిపోయేటట్లు కొట్టి అక్కడ ముగ్గురి ప్రాణాలు తీశారు. పోనియండి రైతులకు కానుక అదే. ఆంధ్రదేశానికి అన్నపూర్ణ అని ఉత్పత్తిలో చాలా బిరుదులు ఉన్నాయి. దేశానికి పట్టెడన్నం పెట్టగలిగిన రాష్ట్రం యిది. ఇక్కడ సహజ వనరులు ఉన్నాయి. ఇప్పుడిక్కడ పండించడానికి మంచి నిపుణులు ఉన్నారు. వారు పండిచిన పంటకు సరియైన రేటు కావాలంటే వారిచ్చిన కానుక అది. తర్వాత పొగాకు, గ్రౌండునట్ మొదలయిన పంటలు రైతులనుంచి కొనుగోలు చేసిన కంపెనీలు కాని, వాణిజ్య వ్యాపార సంస్థలు కాని ఆ రైతులకు యెన్ని లక్షలు రూపాయలు బకాయి చెల్లించాలి? ఆ బకాయిలు గురించి తీసుకొన్న

చర్య యేమిటి ? ఇంతవరకు పొగాకు డబ్బులు రాలేదు. వారు దీనిని కారు చౌకగా కొని వేశారు. ఈ బకాయిలు పడ్డ కంపెనీల పట్ల ప్రభుత్వ వైఖరి యేమిటి? అది కూడా తెలియజేయడం లేదు. ఇవన్నీ పాలసీలకు సంబంధించినవే. సిద్ధాంతపరమైన ఒక అవగాహనతో పరిపాలన చేస్తేనే అన్ని విధాల మేలు చేయడానికి, బడ్జెట్టులో ప్రతిబింబించడానికి వీలుంటుంది. అదేవిధంగా మిల్లర్లు లాభాలు గురించి వేస్తున్నారు. రైతులు గోడు వినిపించుకొనే వారు లేరు. గ్రౌండ్ నట్ కొన్న వారు కారు చౌకగా కొన్నారు. మంచినూనె ధర మార్కెట్లో చూస్తే సామాన్య ప్రజలు తాళింపుకు నోచుకోలేము. పచ్చడి కారంతో తింటున్నారు. ఆ విధంగా పేద ప్రజలకు అందుబాటులో లేకుండా ధరలు పెరిగిపోయినాయి దీనిని అదుపులో పెట్టవలసిన గురుతర బాధ్యత యీ ప్రభుత్వానికి ఉన్నట్లు యెక్కడా కనపడడం లేదు. ఇది యీ రకంగా కాకులను కొడుతున్నారు. గెద్దలకు వదిలిపెడుతున్నారు. రెండవది, యీ పన్నుల పైన కాని కార్మికుల ఎడల కాని వారి హక్కుల సాధనలో అనుసరించింది ఒక పెద్ద ఆయుధం ఎస్మాన్; ఉపయోగించినారు. ఇది అవమానకరమైనవిషయం. ఇందిరాగాంధీ కాంగ్రెసు-ఐ తో పోటీ పడి నడిచినటువంటి చిహ్నాలు యీ 8 నెలల్లో కనిపించినాయి. ఇందిరాగాంధీగారికి, వీరికి తేడా లేదు. ఇంత ఎక్స్ట్రీమ్‌కు యెందుకు పోతున్నానని నన్ను అనవచ్చును. ఎస్మాన్ మీది కాదు. ఎస్మాన్ వారు చేశారు. కార్మికులను అణచడానికి, ఉత్పత్తిని నష్టం చేయడానికి తలబెట్టిన కఠోరమైన ఎస్మాన్‌ను ఉపయోగించే దృక్పథం వీరిలో ఉందంటే పెద్ద తేడా యేమీ కనపడం లేదు. ‘‘ఇందిరాగాంధీగారి అడుగుజాడలలో నడిచేందుకు వీరి ప్రయత్నం యేదైతే ఉందో దానిని తప్పించుంకోకపోతే మీ గండం తీరదు. ప్రభుత్వానికి వనరులు లేవు. ప్రణాళికను మాత్రం ఘనంగా వ్రాసుకున్నారు. అసలు ఆంధ్రదేశం పారిశ్రామిక దేశం కాదు. మనది వ్యవసాయక రాష్ట్రం. భారతదేశంలో బెంగాలులో అనేక పరిశ్రమలు కలిగి మంచి సంపదను రూపొందించేటటువంటి వనరులు ఉన్నటువంటి అక్కడ రూ. 500 కోట్లు 600 కోట్లు కన్న యెక్కువ ప్రణాళిక లేదు. మన దగ్గర వనరులు లేవు. కాని మన బడ్జెట్టును మాత్రం చాలా ఘనంగా రూపొందించుకున్నాము. అసలు డబ్బు రాబడి లేకుండా ఖర్చు పెట్టడం అన్నది ఒక రాజకీయ దివాళాకోరు విధానం అని మనవిచేస్తున్నాను. పైగా ప్రజలకు, చెప్పకుండా గోముఖ వ్యాఘ్రములాగా సంచరించే విధానాన్ని అనుసరించినారనేది నాకు తోస్తున్నది. ఎందుచేతనంటే ఈ ప్రభుత్వం యీ 8 నెలల్లో సెల్సుటాక్సు పేరుతో మోటారు వాహనాలు మొదలైన వాటిమీద విధించిన అన్ని పన్నులు కూడా సేల్సుటాక్సు అంటే 100 ఆర్టికల్సు మీద పన్ను వేశారు. కాకులను కొట్టి గెద్దలకు వేసే చిన్న చిన్న పనులుకోసం రాష్ట్రాభివృద్ధి కార్యక్రమాల కోసం ఖర్చు పెట్టాలంటే వీరి దగ్గర ఒక రూపాయి కూడా లేదని తెలుసు ఒక రూపాయి కూడా లేకపోగా రూ. 100 కోట్లకు ప్లాన్ వేసి యిప్పుడు సేల్సుటాక్సును ప్రోగ్రామ్ మేట్ చేసి తద్వారా వసూలు చేసి పేద ప్రజలను హింసించడానికి తోడ్పడే విధానం

యిది. ఈ రకంగా చిల్లర పనులకోసం, సంక్షేమ కార్యక్రమాలకు అని గొప్పలు చెప్పుకొనే మాట సరియైనది కాదు. ఈ పద్ధతిలో మన రాష్ట్రాన్ని అభివృద్ధిపరచలేరని, మనవిచేస్తున్నాను. నిన్న, మొన్న యీ నాలుగు రోజులలో జరుగుతున్న చర్చలలో పెద్ద ప్రాజక్టుల విషయం మెదక్‌లో ప్రాజక్టు కాని యితర ప్రాజక్టులు కాని వీటికోసం సెంట్రల్ అసిస్టెన్స్ రావాలంటున్నారు. యిట్లా రూ. 100 కోట్లు దాకా చిల్లర పనుల కోసం పన్నులు వేసి యీ ప్రజలను హింసించే విధానాన్ని ఆంధ్రరాష్ట్రంలో ఈ పార్టీకి ఓటు వేసిన ప్రజలు అనుమతించరు. అందువల్ల దీనిని యెట్ల సెట్‌రైట చేసుకుంటారు? ప్రజలు దగ్గరకు వెళ్లి యెట్లా చెప్పుకుంటారో ఆలోచించండి. మధ్యాహ్న భోజన పథకం యిందులో చాలా ప్రివిలైజ్ యిస్యూ యిన్‌వాల్వ్ అయింది; నా వరకు, ప్రతిపక్ష నాయకులను మమ్ములనందరిని పిలిచారు. ప్రభుత్వం వారు దీనిని పెట్టలేరు, వద్దు అని, ఇందిరాగాంధీగారయితే యెందుకో యెన్నికల ముందు వాగ్దానం చేసినారు కాబట్టి ఆ వాగ్దానం అమలుపరచడానికి యే రాష్ట్రం నుంచి లేక యితర చోట్ల నుంచి తెచ్చి నడుపుతారు. మీకు మంచి గ్లేమర్ ఉంది. ప్రజలు మిమ్ములను అభిమానించినారు, ఓట్లు వేశారు రామారావుగారు యీ పని చేయవద్దు అని ఓట్ ఆన్ ఎక్కౌంటు జరిగినప్పుడు చెబితే నసెమిరా అని, యిప్పుడు ఆర్థికమంత్రిగారు అన్నదేమిటంటే మేము సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ ఉంటే పేదవర్గాలకు యిస్తున్నటువంటి యీ యొక్క సహాయాన్ని ప్రతిపక్షాలు ఏకోన్ముఖంగా వ్యతిరేకించడం మమ్ములను ఎక్స్‌పోజర్‌లో పెట్టారు. అట్లాపెట్టిన 8 నెలలకే వీరి తలతిరిగింది. తర్వాత మమ్ములను పిలిచినారు. దిల్‌కుషా మంజిల్‌లో మమ్ములను కూర్చోబెట్టారు. మేము అక్కడకు వెళ్లాము మమ్ములను చాలా అవమానము చేశారని నేను అభిప్రాయపడుతున్నాను. ఎట్లా అవమానమంటే, అయ్యా మీరు ఏమి చేయదలుచుకొన్నారు? ఎవరు ఏమి చెప్పారు. అని అన్నాము. వారన్నారు. ఏమి లేదు, మూడు పాయింట్లే విద్యార్థుల క్రమశిక్షణ (2) క్షామ పరిస్థితిని సమీక్షించడం (3) మధ్యాహ్న భోజన పథకము విషయంలో మీ అభిప్రాయాలు చెప్పండి అని అన్నారు. అంటే మధ్యాహ్న భోజన పథకము హాయిగా పెట్టండని అన్నాము. పెట్టిన రెండు నెలల్లోనే వారి తలకాయలు తిరిగాయని మాకు తెలుసు. వారికి ఈ డబ్బులు ఎక్కడ నుండి వస్తున్నవి? రు. 120 కోట్లు అవుతుంది. చింతామణి నాటకము లాగా ఇక్కడ జరిగింది. అందులో ఫ్రాడ్ 50 పర్సెంటు. పిల్లలు ఈ తిండి తింటారని పెద్ద గొప్పలు చెప్పి, నాటకం చూపితే, రెండు నెలలోనే దాని బ్రతుకు బయట పడింది. "ప్రతిపక్షాలులను పిలిస్తే అయ్యా రామారావు గారు ఈ మధ్యాహ్న భోజనము శుభ్రంగా మీరు పెట్టండి, పిల్లలకు చదువు చెప్పండి మా మీద ఎందుకు పడ్డారని అంటే" ఆ, మీరంతా యునానిమస్‌గా వచ్చారా అని అన్నారు. వారి దగ్గర డబ్బు లేదని మేము ఆనాడే అన్నాము. ఇపుడయినా ఎన్నికల వాగ్దానాము మీ ఇంటర్నల్ వాగ్దానాము. అధ్యక్షా ఆ సెక్రెట్ పైననే వారు పున్నారు కనుక వారి పుస్తకములో వ్రాసుకొన్నారు. అది వారి ఇంటర్నల్

పాయింట్. పోని వారి నిస్సహాయతను వ్యక్తం చేసి వుంటే ఎడ్యుకేషన్ దెబ్బ తింటుందని మేము స్మూత్ చేయడానికి ప్రయత్నము చేసేవాండ్లము. పరోక్షంగా ఆఫర్ కూడా చేశాము ఆమాట చెప్పివుంటే ఇంత డబ్బు పాడు కాకుండా చేస్తామని అనుకున్నాము. రు. 80 కోట్లు గంగలో పోయింది. తెలుగు గంగకు యిచ్చినా బాగుండేది. మేము డిస్పర్స్ కాకముందు వెంకయ్యనాయుడు గారు ఒక మాట అన్నారు. రామారావు గారు, భాస్కర రావు గారు, మీరు ఎప్పటికి ఎటూ తేల్చకుండా వున్నారు. మేము లేచిపోతున్నాము. గంగలో వేద్దామని మీరు సంస్థకు యిచ్చామని మీకు అనుకుంటూ వున్నారు. మేము వెళ్ళిన తరువాత మీరు నిర్ణయం చేసుకుంటే మా కందరకు చాలా బాధ కలుగుతుంది "అని అన్నారు. నిజంగా అది చాలా పెద్ద మాట అన్నారు. మిమ్ములనుఅడగకుండా మేము ఏమి చేయము" అని చెప్పారు. అది అనకూడదు కాని దానిని అన్యదా భావించ కూడదని అంటున్నాను. అది మాకు ఒక ప్రివిలేజిలాగానే స్వీకరిస్తున్నాను. ఈవాళ ఆపథకాన్ని తల్లి తండ్రి లేని అనాథగా చేశారు. ఆ పథకాన్ని సర్పంచిలకు అప్పజెప్పారు. వాళ్లు ఏమంటున్నారంటే ఎన్. టి. రామారావు గారినే వండి పెట్టమని అంటున్నారు. ఎవరు వండకపోతే శుభ్రంగా మానేసివేయమని కొంతమంది కల్‌క్టర్లు అంటున్నారు మధ్యాహ్న భోజన కార్యక్రమాల్లో మీరు అట్టర్లీ ఫెయిల్యూర్ అయినారు. వినసొంపుగా చక్కని పదాలు పెట్టి గొప్పలుగా చెప్పినప్పటికీ దీనిలోని విషయాన్ని గ్రహించని వారు ఆంధ్రదేశములో లేరని అనుకోవద్దు.

కె.జి. రెండు రూపాయల బియ్యం పథకము 6 వేల లోపల ఆదాయం వున్నవారికి మాత్రమే పరిమితం చేశారు. ప్రాక్టికల్ విషయాన్ని ఒకటి మీ దృష్టికి తెస్తున్నాను. ఖమ్మంజిల్లాలో మంచి నూనె, పంచదార, బియ్యం లిఫ్ట్ చేయడానికి ఒక డీలరు వుంటాడు. రెవిన్యూ మంత్రి గారికి బాగా తెలుసుననుకుంటాను. ఆ డీలరిషిప్ ఎస్. సి. ఎస్ టి.లకు యిచ్చారు. ఆ తరువాత బి.సి.లకు ఓ.సి. లకు యిచ్చారు. ఎవరి దగ్గరల కూడా డబ్బులు లేవు. 18 కోట్లకు బ్యాంకులకు అథరైజ్ చేశామని వారికామని వ్రాసుకొన్నారు. ప్రభుత్వము వ్రాసినా, కల్‌క్టర్లు వ్రాసినా ఏ బ్యాంక్ కూడా దాన్ని ఆనర్ చేయలేదు. ఈ డీలర్స్ అప్పు పెట్టమని అంటున్నారు. గ్రామానికి 100 బస్తాల బియ్యం ప్రభుత్వం పథకం ప్రకారం, ఆ తరువాత 20 బస్తాలు పంచదార, పామొలిన్ కావాలంటే 20 వేల రూపాయలు కావలెను, ఏ ఎస్.సి; ఎస్.టి; దగ్గర 20 వేల రూపాయలు వున్నాయో చెప్పండి. ప్రజల దగ్గర డబ్బులేదు, బియ్యాన్ని లిఫ్టు చేయలేకపోతున్నారు. ఖమ్మం జిల్లాలో 1800 గ్రామాలలో, 18 సమితులలో, అర్బన్ ఏరియాలో ఎత్తారు. మిగిలిన గ్రామాలలో, సమితులలో ఎత్తలేదు. మంత్రివర్యులు కలెక్టరు అల్లిన కట్టుకథల మీద సివిల్ సప్లయిస్ వారి కట్టుకథల మీద ఆధారపడి వున్నారు. కె.జి రెండు రూపాయల నినాదము మంచిదే. పేదవాడు బెనిఫిట్ అయినప్పుడు, గ్రామాలకు అది వెళ్ళినపుడు మాత్రమే మంచి

చేకూరుతుంది. నినాదాలు యిచ్చి గాలికివదిలివేసి, కుర్చీలో కూర్చొని మనకు యిబ్బందిలేదని అనుకొంటే ఇది పరిష్కారము కాదు. ఇప్పటివరకు జరుగుచున్న విధానము ఇది. ఆంధ్ర రాష్ట్రంలో బియ్యంకొరత లేకపోవచ్చు. మొదట ఈ బియ్యానికి వచ్చిన సంధి గ్రహాలు చాలా వున్నాయి. మిల్లర్సు బాగుపడ్డారు. ప్రభుత్వ కాంట్రాక్టర్లు బాగుపడ్డారు. ఇది నగ్న సత్యం. చిన్న వర్గాల వారు బెనిఫిట్ పొందలేదు. ఈ కార్యక్రమాల తీరుతెన్నులపై రెక్టిఫయి చేయడానికి ఎందుకు శ్రద్ధ చేయలేదు? ఎవరయినాగాని దీనిమీద సమీక్ష జరుగలేదు. ప్రజలు ఇదొక బోగస్ నినాదంగా భావిస్తున్నారు.

మంచినీరు విషయంలో మీరు తీసుకొన్న శ్రద్ధ ఏమి లేదని మనవి చేస్తున్నాను. మీరు నిధులు జూలైలో కేటాయించారు. అంటే దానిని గురించి మాట్లాడాలంటే చరిత చరణంగా పాటపాడాలి. రిగ్గు కంపనీ వాళ్లకు, లేదా ఇంజనీర్లకు లాభాలు చేసే పథకముగా మారింది ఈ నీటి పథకం. మంచినీరు మాత్రం రాలేదు. ఈ విధంగా మంచినీటి పథకానికి న్యాయంచేశామని ఒక పాలిషింగ్ మాట ఇందులో వ్రాశారు. చదువుకొన్న మేధావులు మిమ్ములను అర్థము చేసుకొన్నారు. అన్నమాటను నిలబెట్టుకోండి.

తెలుగు యూనివర్శిటీపై ఒకటి ప్రతిపాదన ప్రభుత్వం దగ్గర వుంది. ప్రకటనల మీద ప్రకటనలు చేస్తున్నారు. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా లేదా మా కమూనిస్టు పార్టీ ఆలోచనలో ఇది శుద్ధ తప్పు అని అంటున్నాము. తెలుగు యూనివర్సిటీ అనే వేరే ప్రాంతీయ దురభిమానాలకు దోహదము చేసే విధంగావుంది. హండ్రెడ్ పర్సెంట్ మేము దీనికి వ్యతిరేకము. తెలుగు దేశం పార్టీవారు యీ తెలుగు యూనివర్సిటీ అని పేరుపెట్టాలంటూ ప్రాంతీయ తత్వాన్ని, దురభిమానాన్ని పెంపొందడానికి తావు యిచ్చేవాటికి మా పార్టీ తరపున 100 శాతం వ్యతిరేకిని. ఏ సమస్య తీసుకున్నా ప్రాంతీయ తత్వము కాకుండా జాతీయ సమగ్రత కాపాడేలా చూడాలి. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ తెలంగాణా, రాయలసీమ, ఆంధ్ర అనే మూడు రీజియన్స్‌తో ఏర్పడినది కాబట్టి యీ తెలుగు యూనివర్సిటీకి మేము వ్యతిరేకిస్తున్నాము. తరువాత తెలుగు గంగ ప్రాజెక్టు విషయంలో మొట్టమొదటినుంచి కూడా మా పార్టీ వారు రాయలసీమకు మద్రాసుకు కూడా ఓపెన్ చానల్స్ ద్వారా తీసుకుపోవాలని ప్రీవియస్ గవర్నమెంటుకు మెమోరాండాలు, లెటర్సు కూడా వ్రాయడం జరిగింది. అందువల్ల అది యీనాటిదికాదు. దానివిషయంలో మద్రాసు గవర్నమెంటుతో ఎగ్రిమెంటు తీసుకునేటప్పుడు మమ్ములను పిలిచారు. అందులో నాయుడుగారు కూడా ఉన్నారు. కాని అగ్రిమెంటు చేసుకునే సమయంలో మమ్ములను ఉంచలేదు. కేవలం భోజనాల సమయంలో ఉంచారు. ఆ తెలుగుగంగ ప్రాజెక్టు అనేది రూపకల్పన చేయడం గ్రేట్ సిగ్నిఫికెంటు. అది మంచిపనే. దాని విషయంలో ఏఏ రాజకీయ పార్టీల వారు ఏ రకంగా ఆందోళన చేసినదీ యిక్కడ ఆలోచించాలి. దీర్ఘ కాలికమైన యీ సమస్యను పరిష్కరించడానికి యిద్దరు ముఖ్యమంత్రులు బయటి రాష్ట్రాల 6-00 p. m.

నుంచి వచ్చినపుడు మేము ఏమి చెప్పదలచుకున్నదీ కూడా మన ముఖ్యమంత్రి గారు అనర్ చేసి వినిఉండాలి. అంతేగాని ముఖ్యమంత్రిగారే యీ పని చేసి మమ్ములను భోజనాలకోసం పిలవడం మంచిది కాదు. అయినా యీ విషయంలో మేము డిస్ప్యూట్ తెలుపలేదు. ఇక కరెంటు, నీటి సరఫరా విషయంలో యిప్పటికి ఆర్థికమంత్రిగారు మెరుగులు దిద్దడానికి ప్రయత్నం చేసారు. కాని అది సరిపోదు. అపుడు జూరాల, భీమ, శ్రీశైలం, ఎడమ కాలువ ప్రాజెక్టులకు కావలసిన నిధులు ఎక్కువ చేసి తెలంగాణ, రాయలసీమ వెనుకబడిన తనాన్ని పోగొట్టాలని మనవిచేస్తున్నాను. తరువాత మన ముఖ్యమంత్రిగారికి అపోజిషన్ పార్టీ సంబంధించిన రాజశేఖరరెడ్డిగారికి మధ్య పెద్ద గందరగోళం పత్రికాముఖంగా జరిగింది. అది చిన్న విషయం కాదు. దానివల్ల ప్రజలలో పెద్ద కలవరం బయలుదేరింది. దానిని ప్రభుత్వం నివృత్తి చేయలంటే దానిమీద జుడిషియల్ ఎంక్వయిరి ద్వారా గాని, ఒక కమిటీని గాని వేసి ఆ గందరగోళం సారాంశం ఏమిటో, అందులో ఎవరు ఇన్వాల్వ్ అయి ఉన్నారో, ఎవరు కాలేదో తేల్చాలి. అట్లా కాకుండా ప్రజలలో ఉన్న అపోహాలను కప్పేసి మరుగున ఉంచాలని ప్రభుత్వం చూస్తే ఆ వ్యాధి ముదిరి దానిని తిరిగి మరణశయ్యపై పండపెట్టాలి. తరువాత పంచాయితీ సమితుల పునర్నిర్మాణము విషయంలో ప్రజాప్రతినిధులను పిలిచి వారి వాల్యుయబుల్ సజేషన్స్ అన్నీ కూడా తీసుకోకుండా మండలాలుగా వాటిని చేస్తే మంచిది కాదు. డెమొక్రటిక్ రైట్స్ క్వెచ్చన్ చేసే తలంపులు మంచిది కాదు. దానివల్ల చాలా అనర్థాలు వస్తాయి. ప్రజాస్వామ్య పద్ధతుల ద్వారా ఎన్నికయిన వాటికి అంజయ్యగారు పునరుద్ధరించారు. అందుకు ఆయనను గౌరవించాలి. అటువంటి పంచాయితీ సమితులను రద్దు చేద్దామని యీ ప్రభుత్వానికి ఉంది. ఎలక్టెడ్ బాడీస్‌ను రద్దుచేసి ఇంకొక పద్ధతికి పెడితే ప్రజలనుండి ఎన్నికై వచ్చిన మనమీదే మనము బురద జల్లుకున్నట్లు అవుతుంది. అది మంచి పద్ధతి కాదు. అది తెలుగుదేశం పార్టీవారు గుర్తించాలి. ఆ తరువాత విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో పోరాటాలు చేసి యిక్కడ పరిశ్రమలు స్థాపించుకున్న సంగతి అందరికీ తెలుసు. కాని అటువంటి భారీ పరిశ్రమకు సెంట్రల్ గవర్నమెంటు నిధులు యివ్వడం లేదు. దానిపైన మన ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల వారిని పిలిచి ఒక రిజల్యూషన్ పాస్ చేసుకొని ఢిల్లీకి వెళదాము. దీనివిషయంలో రాఘవరెడ్డిగారు కూడా ఆఫర్ యిచ్చారు. అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయింపులో తక్కువ చేస్తే సెంట్రల్ గవర్నమెంటు మీద ధ్వజం ఎత్తడానికి వెనుకాడవలసిన అవసరం లేదు. ఎందుకంటే నిధులు కత్తిరించే పద్ధతిని మనం ఎదుర్కోవాలి. అందువల్ల ముఖ్యమంత్రిగారు పిలుపు యిస్తే మా పార్టీకి సంబంధించిన వారము, యింకా ప్రజలను

కూడా యీ విషయంలో రాయబారానికి తీసుకురాగలము. ఈ విధుల కేటాయింపులో ఇందిరాగాంధీతో పోరాటం చేయాలంటే అందుకు సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి ఎస్. రాజకుమారి (సత్తెనపల్లి):—ఆంధ్రప్రదేశ్ విధానమండలికి 1983-84 సంవత్సరం తుది బడ్జటును సమర్పిస్తు 1983 ఆగస్టు 12 వ తేదిన ఆర్థికశాఖామాత్యులు శ్రీ భాస్కరరావుగారు ప్రవేశపెట్టిన బడ్జటును అభినందిస్తు కొన్ని విషయాలు చెప్పదలచుకొన్నాను. మనకు ఉన్నటువంటి ఆర్థికవనరులు బట్టి తెలుగుదేశం ప్రజలు ప్రభుత్వంమీద ఉంచిన విశ్వాసానికి తగ్గట్లుగా యీ బడ్జటు ప్రవేశపెట్టడం జరిగింది. గత ప్రభుత్వం అయితే యీ రాష్ట్రప్రభుత్వమును అప్పుల పాలు చేసినపుడు యీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నో పొదుపు కార్యక్రమాలు మంత్రుల తగ్గింపు, కారులు తగ్గింపు, దూర ప్రయాణాలు ఢిల్లీనుంచి హైదరాబాదుకు మొదలైనవి అడంబరాలు, అట్టహాసాలు తగ్గించి పొదుపు చేస్తు వచ్చింది. ఆ విధంగా ఉన్నటువంటి లోటు బడ్జటును మిగులు బడ్జటుగా చేయడానికి, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకుంటూ, నిర్భయంగా పాతప్రభుత్వం చేసిన లోటులను సరిదిద్దుతూ పోతూ ఉన్న బడ్జటుగా నేను భావిస్తున్నాను. తరువాత గ్రామీణ నీటిసరఫరా విషయంలో ఎక్కడెక్కడ ఏమి చేస్తున్నారని ప్రతిపక్ష గౌరవసభ్యులు ప్రశ్నిస్తున్నారు. వారిని నేను అడిగేది ఏమిటంటే గత 35 సంవత్సరాల నుంచి గ్రామాలలో నీరు లేక బాధపడుతున్నపుడు తెలుగుదేశం ఆ పంపులకు బిరడాలు కొట్టి ఆపివేసినదా అని ప్రశ్నిస్తున్నాను. గత 35 సంవత్సరాలుగా తెలంగాణా, రాయలసీమ, కోస్తా ప్రాంతాలలో గ్రామాలలో యీ నీటి సరఫరాకు సంబంధించిన కార్యక్రమాలు లేవు. బావులు, పైపులు, చెరువులు గ్రామాలలో లేని సమయంలో వాటి కొరకు యీ బడ్జటులో కేటాయింపులు ఎక్కువ చేయడం జరిగింది. అందుకు సంతోషం. ఆరు మాసాలైనా తిండి లేకుండా జీవించవచ్చును గాని నీరు లేకుండా జీవించలేరు పశువులు కూడా నీరు త్రాగి జీవిస్తాయి. అందువల్ల నీరు సరఫరా కాని ప్రాంతంలో నీరు అందించడం అత్యవసరంగా భావిస్తున్నాను. నీటిసరఫరా పథకాలకు ఎక్కువ కేటాయింపు చేసినందుకు ఆర్థికమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఇక గ్రామీణ పారిశుధ్యం విషయంలో గ్రామాలలో మరుగుదొడ్లు లేకపోవడం వల్ల అనారోగ్య పరిస్థితులు ఏర్పడుతున్నవి. పంచాయితీ సమితులకు మరుగుదొడ్లు కట్టించడానికి డబ్బు లేకపోవడంవల్ల గ్రామాలు అశుభ్రంగా ఉండి ప్రజలు అనారోగ్యంతో బాధపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్లు కట్టడానికి గాను ఎక్కువ మొత్తం యీ బడ్జటులో కేటాయించినందుకు కూడా ఆర్థికశాఖామాత్యులను అభినందిస్తున్నాను.

అట్లాగే సాంఘిక సంక్షేమం. చాలా మంది వెనుకబడిన వారున్నారు. కుటీర పరిశ్రమ ద్వారా వెనుకబడిన వర్గాల వారికి, స్త్రీలకూ, భర్త లేని వారికి పిల్లలు లేని వారికి, అంగవైకల్యం గల వారికి కొంత సహాయం

చేయడానికి గాను కొంత డబ్బును కేటాయించడం జరిగింది. అందుకు నేను ఆర్థిక మంత్రి గారిని అభినందిస్తున్నాను. అదేరకంగా చర్మకారులకు, కుమ్మరి పని వారికి, రజకులకు, తదితర వృత్తులకు చెందిన వారికి కావలసిన పని ముట్ల కొరకు రుణాల ద్వారా డబ్బును ఇప్పించే ఏర్పాటు చేయడాన్ని అభినందిస్తున్నాను. గ్రామాలలో చదువుకునే అవకాశం లేని వారికి ఇటువంటి వృత్తి విద్యలను నేర్చుకునే అవకాశం కల్పించడం ఎంతో అవసరం. అందరకూ ఎటూ ఉద్యోగావకాశాలు చూపించలేము కనుక బ్రతుకుతెరువు కోసం వృత్తి విద్యలను ప్రోత్సహిస్తే, తను బ్రతుకు తాము బ్రతుకుతారు, ఇతరుల కోసం కావలసిన వస్తువులను తయారు చేస్తారు. ఇటువంటి పరిశ్రమల కోసం ఎక్కువ డబ్బును కేటాయించడం అభినందించవలసిన విషయం. వికలాంగుల సంక్షేమం చాలా గొప్ప విషయం. సమాజంలో చాలా మంది వికలాంగులు అడుక్కుంటున్నారు. గత ప్రభుత్వం ఏ మాత్రం శ్రద్ధ చూపలేదు. దురదృష్టవంతులైన వికలాంగులు మన రాష్ట్రంలో ఎంతోమంది ఉన్నారు. ఈ అంగవైకల్యం ఆర్థిక బాధకంటే, అకలి బాధ కంటే ఎక్కువ. ఇటువంటి వారి కోసం హైదరాబాదు, విశాఖపట్టణం, తిరుపతి వంటిచోట్ల హాస్పటల్స్ పెట్టడం, వారు చేయగలిగే వృత్తులకు గాను డబ్బు కేటాయించడం చాలా మంచి పద్ధతి. వీరికి కావలసిన కృత్రిమ అవయవాల కోసం ఇంకా కొంత కేటాయింపు జరిగితే బాగుండేది. ఈ రకంగా వారికి లోపమైన అవయవాలను తయారు చేసి ఇవ్వడం వలన దురదృష్టవంతులను అదృష్టవంతులుగా చేసినట్లు అవుతుందని నేను భావిస్తున్నాను. బలహీన వర్గాల వారి కోసం గృహ నిర్మాణాలు చేస్తామని, ఇండ్ల స్థలాలు ఇప్పిస్తామనీ చెప్పింది గత ప్రభుత్వం మరి ఈ నాడు ఎక్కడకు వెళ్లినా అక్కడ ప్రజలు, మాకు ఇస్తామన్న భూములను భూస్వాములు తిరిగి ఆక్రమించుకుంటున్నారు. పట్టాల సంగతి "మాకు తెలీదు, మా స్థలమేదో మాకు తెలీదు" అంటున్నారు. ఈ రకంగా 30 సంవత్సరాలుగా ఉన్న పరిస్థితిని కేవలం 6 మాసాలలో పరిష్కరించాలమని ఆశించడం సమంజసము కాదు. త్వరలో ఈ బలహీన వర్గాల వారికి గృహనిర్మాణం జరుగుతుందనీ ఆశిస్తున్నాను. సముద్రతీరంలో ఉండేవారికి వర్షాలు ఎక్కువగా ఉంటాయి కనుక అక్కడి ఇండ్లు కూలిపోవడం జరుగుతోంది. సాంఘిక సంక్షేమం పథకం క్రింద కట్టిన ఈ ఇండ్లు తుపానుకి గాలివానకు నిలబడకుండా కూలిపోయాయి. అటువంటి పరిస్థితులలో, పక్కా ఇండ్ల నిర్మాణాన్ని, కనీసం 5 సంవత్సరాలలో పూర్తి చేయడానికి గాను కొద్ది కొద్దిగా మొదలు పెట్టారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఈ పథకం క్రింద వర్షానికి, గాలివానకూ తుపానుకూ కూలిపోకుండా ఉండే ఇండ్ల నిర్మాణం జరుగుతుందని నేను ఆశిస్తున్నాను. అన్ని సౌకర్యాలు అందరకూ అందకపోవచ్చును. కాని కనీసం ఉండడానికి ఇల్లు, తినడానికి తిండి, కట్టుకోడానికి గుడ్డ ఉండాలి కాబట్టి ఈ పక్కా ఇండ్ల నిర్మాణం సత్వరంగా జరగాలని కోరుకుంటున్నాను. అటువంటి బడ్జెట్టును ప్రవేశ

పెట్టిన ఆర్థిక మంత్రి గారిని నేను అభినందిస్తున్నాను. కానీ ఒక సూచన ఈ బడ్జెటులో మహిళా సంక్షేమానికి సంబంధించి ఏమీ లేదు. అదే బాధాకరమైన విషయం. ఇది ఎందుకు జరిగిందో కానీ దయచేసి మహిళా సంక్షేమం కోసం ప్రత్యేకంగా కొంత కేటాయింపు జరిగితే బాగుంటుంది. ఎందుకంటే ఈ తెలుగు దేశం ప్రభుత్వాన్ని తెచ్చింది మహిళలే. వారికి సమాన హక్కులు లేవు. కనుక వీరి జీవనోపాధి కోసం ఏవైనా వృత్తులు కానీ, చిన్న పరిశ్రమలు పెట్టుకోడానికి కానీ కొంత బడ్జెట్టు కేటాయిస్తే బాగుంటుంది. ఈ లోపం కూడా లేకుండా చూడాలని ఆశిస్తున్నాను. రైతుల సంక్షేమం అన్నారే కానీ, వారు విత్తనాలు, ఎరువులు మొదలైనవి కొనుక్కోవడానికి ఏమీ కేటాయింపు జరిగినట్లు కాన రాలేదు. ఎవరికైనా ఎంత చదువుకున్నా, అన్నివర్గాల వారికి తిండి పెట్టేది కేవలం సంపాదన మాత్రమే కాదు. సంవత్సరానికి సరిపడా తిండిని పండించి, వారు తినకుండా ఉండే గ్రామీణ రైతుల గురించి ఆలోచించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ ప్రభుత్వం రావడానికి కూడా కారకులైన వారు రైతులు. పంట పండినా లేకున్నా, శిస్తులు మాత్రం కట్టడం తప్పడం లేదు. అటువంటి పరిస్థితులలో రుణాలు ఇప్పించడానికి కొంత కేటాయిస్తే బాగుండేది. ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. రత్నబోస్ (గన్నవరం) :—అధ్యక్షా, 1988-84 సంవత్సరపు బడ్జెట్టును సమర్పించిన ఆర్థిక మంత్రి గారిని అభినందిస్తూ, ఈ బడ్జెట్టు తెలుగు దేశం పార్టీ ఆశయాలకు, ఆకాంక్షలకు ప్రతిబింబంగా ఉందని చెప్పడానికి నేను గర్విస్తున్నాను. ఎన్నికలలో చేసిన వాగ్దానాలను అమలు పరచడానికి తీవ్రంగా కృషి జరుగుతోందని, ఈ బడ్జెట్టును చూసి ప్రజలు గర్వపడతారని చెప్పడానికి గర్వపడుతున్నాము. మన ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదనీ, చేతల ప్రభుత్వం అనే ఈ బడ్జెటు నిరూపిస్తోంది. గతంలో ఎన్నడూ లేనంతగా, అన్ని వర్గాల వారికీ ఉపయోగించేటట్లు తయారుచేశారని చెప్పడానికి గర్వపడుతున్నాను. బలహీన వర్గాల వారికి శాశ్వత గృహనిర్మాణం కోసం నిర్దుష్టమైన పథకం ఏర్పాటు చేసారు. దీని క్రింద పల్లెసీమలలో, మెట్ట ప్రాంతాలలో రు. 6 వేలతో, మాగాణి ప్రాంతాలలో రు. 7 వేలతో ఇండ్ల నిర్మాణం చేయటానికి కేటాయింపు జరిగింది. పని కూడా మొదలయినది. కానీ మేము చెప్పేదేమంటే, వర్క్ ఇన్‌స్పెక్టర్లను వేశారు. వీరికి నెలకు రు. 100, పై మొత్తాల నుంచే ఇస్తున్నారు. ఇది ఎట్లా జరిగిందో నాకు తెలీదు కాని ఇది మాత్రం తప్పు. ఇది నిర్దుష్టమైన ప్రణాళిక. ఈ పక్కా ఇండ్లకు 6 వేలు, రు. 7 వేలు చాలవు మరొక వెయ్యి పెంచాలి. కిలో రెండు రూపాయలకు బియ్యం అమ్మే పథకానికి న్యాయం సరిగ్గా జరగకున్నా, మన ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లుగా కేవలం ఇది ఎన్నికల వాగ్దానానికి చేపట్టినది మాత్రం కాదు. ఈ పథకాన్ని ఎన్నికల వాగ్దానంగా కాంగ్రెసు వారు చేశారు కానీ, అది

దేశ వ్యాప్తంగా లేదు, అందు వలన ఇది ఎన్నికల వాగ్దానానికి మాత్రం కాదని నేను మనవి చేస్తున్నాను. ప్రతి కుటుంబానికి 25 కి. గ్రా. బియ్యం రెండు రూపాయల రేటును దొరికేట్లు ఆరు వేల రూపాయిల లోపల ఆదాయం వచ్చే వారందరికి వర్తించేటట్లు నిర్దుష్టమైన ప్రణాళికను తయారు చేశారు. ఈ స్కీము చక్కగా అమలు అవుతోంది కాని కొన్ని లోపాలున్నాయి. ఈ బియ్యాన్ని డీలర్ల ద్వారా అందించవలసి ఉన్నప్పుడు, ముందుగానే స్టాకు తెచ్చుకొని పెట్టుకోవాలంటే డీలర్లు ఎక్కువ పెట్టుబడి పెట్టవలసి వస్తున్నది. చాలా మంది డీలర్లకు అంత పెట్టుబడి పెట్టే స్తోమతులేదు. ప్రభుత్వం కాని బ్యాంకులు కాని వారికి రుణ సహాయం చేస్తేనే అది సాధ్యమవుతుంది. అప్పుడు డీలర్లు 75 శాతం స్పెడీ బియ్యం తీసుకోకపోతే డీలర్ షిప్ కాన్సిలు చేసే పద్ధతి ఉంటే బాగుంటుందని సూచిస్తున్నాను. మనది వ్యవసాయ ప్రధానమైన రాష్ట్రం. మన రాష్ట్రంలో బాపట్లలోను తిరుపతిలోను ఇక్కడ రాజేంద్రనగర్‌లోను మూడు అగ్రికల్చరల్ కాలేజీలున్నాయి. మన కుండే వ్యవసాయ వనరులకు తగినట్లుగా ఉండాలంటే ప్రతి జిల్లాకు ఒక వ్యవసాయ కళాశాల ఉండాలని సూచిస్తున్నాను. వ్యవసాయానికి సంబంధించిన పరిజ్ఞానం ఇంకా ఎక్కువ వ్యాప్తి చేయడంవల్ల ఇంకా ఎక్కువ అభివృద్ధికి ఉత్పత్తి పెరగడానికి అవకాశం ఉందని మనవి చేస్తున్నాను. మంచి నీటి సరఫరా విషయంలో వేసవి కాలంలో ఆర్థిక వనరులు ఎక్కువగా ఉండడం వల్ల రిగ్గులు మనకు తక్కువగా ఉండడం వల్ల అన్ని గ్రామాలకు నీరు సరఫరా చేయలేక పోయాం. ఈ కార్యక్రమాన్ని ఇంతటితో ఆపు జేయకుండా వచ్చే వేసవి దృష్టిలో పెట్టుకొని ఇంకా ఎక్కువ రిగ్గులు కాని అయినా ప్రతి గ్రామానికి మంచినీళ్ళు ఇవ్వాలనే ఉద్దేశంతో కృషి చేయడం అవసరం. గ్రామీణ పారిశుధ్యం విషయంలో ఎక్కువ డబ్బు కేటాయించారు. అనేక గ్రామాలలో మరుగు దొడ్లు లేక స్త్రీలు ఇబ్బంది పడుతున్నారు. అందువల్ల కాలువ క్రింద గ్రామాలలో రహదారుల ప్రక్కన అవస్థలు పడలేక సిగ్గుతో చెప్పుకోలేని స్థితిలో ఉన్నారు. అందు నిమిత్తమే ప్రత్యేకంగా డబ్బు కేటాయించి ప్రణాళికను రూపొందించాలని కోరుతున్నాను. మధ్యాహ్న భోజన పథకాన్ని గత ప్రభుత్వం ప్రవేశ పెట్టింది కాని పదో హడావుడిగా ఎన్నికల సమయంలో పెట్టి పాఠశాలలను పాకశాలలుగా మార్చడానికి మాత్రమే ఉపయోగపడిన స్కీము అది. ఈ కార్యక్రమాన్ని పాఠశాలల్లో పంతుళ్లకు కాకుండా సర్పంచ్‌లకు కాని ఇతర సాంఘిక సేవా కార్యకర్తలకు కాని అప్పగించి కట్టుదిట్టంగా అమలుచేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయమై ఉంది. చవక దుకాణాలకు చేసిన మాదిరిగానే ప్రతి గ్రామంలోను టెండర్లు పిలిచి ఇచ్చినట్లయితే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని భావిస్తున్నాను. ఎ.పి.ఎస్.ఆర్.టి.సి చాలా అధ్వానంగా ఉందని చెప్పడానికి సిగ్గుపడుతున్నాను. పట్టణాలలో లక్షలు ఖర్చు చేసి బస్సు స్టేషన్లు నిర్మిస్తున్నారు కాని పల్లెల విషయంలో చాలా అశ్రద్ధ చేస్తున్నారు. అక్కడ పాసింజర్లు చాలా ఇబ్బంది పడుతున్నారు. కనీస అవసరాలైనా కలుగచేస్తే ప్రయాణీకులు సంతోషిస్తారు. వారికి ఎటువంటి

సౌకర్యాలు కలుగచేయనందుకు సిగ్గుపడుతున్నాను. విజయవాడ వంటి పట్టణంలో బస్సు స్టాండులో మంచి నీటి వసతి లేదు. మంత్రి గారికి కూడా చెప్పాను. కూల్ డ్రింక్స్ షాప్స్ వారు కొబ్బరి బొండాల వాళ్లు వారి వ్యాపారం దెబ్బ తింటుంది కనుక మంచి నీళ్లు పెట్టడం లేదని ధైర్యంగా చెబుతున్నారు. మంత్రి గారు తక్షణం ఏర్పాటు చేస్తాం అన్నారు కాని విజయవాడ వంటి చోట మంచి నీరు ఏర్పాటు చేయలేదంటే సిగ్గుపడవలసిన విషయం. తాలూకా కేంద్రాలలో ఒకటి రెండు లక్షల ఖర్చుతో షెల్టర్లు అయినా ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ప్రతి తాలూకా కేంద్రంలోను ఫైర్ స్టేషన్లు ఏర్పాటు చేయాలి. ఇది వరకు ఇటువంటివి లేవు. మంచి నీరు కూడా దొరకని గన్నవరం వంటి మెట్ట తాలూకాల్లో ఫైర్ స్టేషన్లు ఏర్పాటు చేస్తే ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని భావిస్తున్నాను. ఉద్యోగుల పదవి విరమణ వయస్సు 55 సంవత్సరాలుగా నిర్ణయించారు. ఇది చాలా మంచి పద్ధతి. నిరుద్యోగులుగా ఉన్న వారికి ఇది చాలా ఆశలను కలిగించింది. గ్రామాధికారులుగా 80 సంవత్సరాలు నిండిన వారు కూడా మంచం మీద నుండి లేవలేకపోయినప్పటికి ఇంటికి రప్పించుకుని సంతకాలు పెట్టి రు. 20 నుండి రు. 50 ల వరకు తీసుకుంటున్నారు. అంతే కాని వారు ఉద్యోగాలు వద్దనడం లేదు. వారికి కూడా పదవి విరమణ వయస్సు నిర్ణయించాలి. వారికి కొన్ని బెనిఫిట్స్ ఇస్తే వాలంటరీగా ముందుకు వస్తారు. ఆ విధంగా చేయాలిని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. రామకృష్ణారావు:—(ఖమ్మం) అధ్యక్షా, క్రితం సారి వోట్ ఆన్ ఎకౌంట్ ఇప్పుడు పూర్తి బడ్జెటు ప్రవేశ పెడుతున్నారు. బడ్జెటు ప్రవేశపెట్టే టప్పుడు ప్రజల పక్షాన ప్రవేశ పెడుతున్నారా, లేక ప్రజలను దోచుకొనే దోపిడీదారుల పక్షాన ప్రవేశపెడుతున్నారా అనేది గీటురాయిగా చూడవలసి ఉంది. గత సంవత్సరం కంటె కేటాయింపులు ఎక్కువగా ఉన్నాయని అంకెలు చెప్పినంత మాత్రాన కాదు. కేటాయించిన మొత్తాలు ప్రజలవద్దకు పోతున్నాయా లేదా అనేది గీటురాయి. ప్రజలకుచేరకుండా, ఇక్కడ అంకెలు మాత్రమే ఇస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం చేసినట్లే ఉంటుంది. కుటుంబానికి ఒక ఉద్యోగం ఇస్తామని ఇందిరాగాంధి ఆగష్టు 15న చెప్పారు. అమలుజరిగినప్పుడే మనం దేనినైనా గుర్తించవలసి వుంటుంది కిలో రెండురూపాయలు చొప్పున బియ్యం పథకం మధ్యాహ్న భోజన పథకం కాని వైఫల్యమైనాయని గాని ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు. రెండురూపాయలకు కిలో బియ్యం సప్లయికి సంబంధించి ఈనాటి వరకు కొన్ని గ్రామాలలో కార్డులు పంచలేదు. తహసిల్దారులను అడిగితే మాకు ఉన్నది ఆర్ ఐ ఒక్కడు. దీనికి అవసరమైన స్టాఫ్ లేదంటున్నారు. దీని ఫలితంగా గ్రామాలకు పోవలసిన బియ్యం బ్లాకు మార్కెటులోనికి పెడుతున్నాయి.

తెలంగాణాలోని చాల గ్రామాలలో నాట్లు మొదలైన తర్వాత కూలీలకు ధాన్యరూపంలో యిస్తారు. దానివల్ల కిలో రెండురూపాయల బియ్యాన్ని కొనే వారు వుండరు, ఎండాకాలంలో కార్డులు ఎంతవరకు పంచారు. దీనిని ఎంత 6-30 p. m.

అమలుచేశారు అంటే లేదనే చెప్పాలి. ఈ రాష్ట్రము ప్రజాస్వామ్యయుతముగా నడవడములేదని చెప్పవచ్చు. ఇదికూడ ఆర్డినెన్సుల రాజ్యము. ప్రతిపక్షాలతో చర్చించి బిల్లులను పాస్ చేసుకుందామనే ఆలోచన లేదు: రిటైర్‌మెంటు వయస్సు 58 ఏళ్ళనుంచి 55కు తగ్గించడం వంటి చర్యలన్ని ప్రతిపక్షాలవారిలో చర్చించి చేయవచ్చు కదా. అసెంబ్లీ సమావేశమయ్యేవరకు వుండి తర్వాత ప్రకటిస్తే యిబ్బంది వుండదు. ఆనాడే రిటైర్ వేయించేదానికి 3 నెలల దర్వాత రిటైర్ చేయించేదానివల్ల పెద్దయిబ్బంది ఏమీలేదు. ఉద్యోగుల సమ్మె జరిగింది. 99 వస్తువులపై అమ్మకపు పన్ను పెంచారు, తర్వాత 12 వస్తువులపైన తగ్గించారు, అంటే ఎం. ఎల్. ఎ ఏడుకొండలు సినిమా జ్ఞాపకము వచ్చింది హోటల్ వారు 50 పైసలు పెంచుతామంటే కాదు 70 పైసలు పెంచు, తరువాత 50 పైసలకు తగ్గిస్తామని చెపిని నట్లుగావుంది. రిటైర్‌మెంట్ వయస్సు 58 నుంచి 55కి తగ్గించి దానిని స్ట్రెయిన్‌గ్తెన్ చేసుకోవడానికి ఎఫ్. ఆర్ 2ను రద్దుచేశారు. ఉద్యోగులు డబ్బుఎక్కువ కావాలచి అడగలేదే. మా పార్టీవారు సమ్మెను సమర్ధించలేదు. 19 రోజుల తరువాతి అంగీకరించేబదులు ముందుగానే అంగీకారానికి వస్తే 40 సర్వీసులను అత్యావసర క్రింద ప్రకటించివలసిన అవసరం వుండేది కాదు. ఈ సమ్మెల వల్ల ఎంత పని నష్టమైందో ఆలోచించిడి. 19 రోజుల సమ్మె తరువాత ముఖ్యమంత్రిగారు ఏదోపరిష్కరించి నట్లుగా భాస్కరరావుగారు తమ బడ్జెటు ఉపన్యాసములో పేర్కొన్నారు. అది-వాస్తవం కాదు. ఈ ప్రభుత్వము 6 వేలు 7 వేలు 10 వేలు రూపాయలతో యిళ్ళునిర్మించే పథకము ఆ డబ్బుతో పూర్తి కావు. దానిలో సగము డబ్బు ఇస్తాము తరువాత మిగతా సగము ఇస్తామంటున్నారు ధరలపెరుగుదలవల్ల ఇంకొక 2000 అయినా ఎక్కువ పెట్టవలసిన అవసరం ఏర్పడుతుంది. పోలీసుపైన డబ్బు ఖర్చు పెడుతున్నారు. పోలీసువారిలో కాంగ్రెస్ ప్రభుత్వ కాలము కన్న ఇప్పుడేమైనా మార్పు వచ్చినదా అంటే ఏమీ కన్పించదు. ఏదైనా పిటిషన్ వస్తే చాలు పోలీసుస్టేషనుకు తీసుకురావటానికి ప్రభుత్వం ఏమైనా చేసినదా అని అడుగుతున్నాము. శాంతిభద్రతలు కాపాడాటానికి పెట్టుకొన్న పోలీసుపైన చేస్తున్న ఖర్చు ఏవిధంగా వినియోగమవుతున్నది ఆలోచించాలి. ఇల్లెందు తాలూకా చీమలపాడు గ్రామములో మా పార్టి కార్యకర్త ఒక కరపత్రము వేస్తే దానిపైన ఒక భూస్వామి ఫిర్యాదు యిస్తే మా కార్యకర్తను పోలీసులు తీసుకువెళ్లి కొట్టినారు. దీన్ని గురించి ఉన్నత పోలీసు అధికారులకు దరఖాస్తు యిచ్చాము 800 మంది ఊరేగింపు తీసాము. ఇంతవరకు ఎస్. ఐ. పైన ఎటువంటి యాక్షన్ తీసుకొనలేదు. ఉద్యోగుల ట్రేడ్‌యూనియన్ హక్కును కాపాడానికి ఏవిధమైన చర్య తీసుకొనడంలేదు. కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏమీ చర్యలు తీసుకోలేదు. గృహ నిర్మాణం, మంచి నీటి పథకాలను చేపడుతున్నామన్నారు. చేసినది ఏమీ కన్పించడం లేదు. అధికారములోకి వచ్చి 8 నెలలయింది చేసినది ఏమీ కన్పించడం లేదు. ధరల పెరుగుదలకు కేంద్రములో ధికారములో వున్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా పెరుగుతున్న ధరలను పేదప్రజానీకానికి అందుబాటులోకి తీసుకురావటానికి తగిన చర్యలనైనా తీసుకొనవలసిన అవసరం వుంది.

మధ్యాహ్న భోజనపథకము. గ్రామాలలోని సర్పంచులకు అప్పగించారు. డీలర్సు దేశభక్తులుకారు. మోసము జరుగుతోంది. సర్పంచులు మోసముచేస్తే ప్రభుత్వము ఏమిచేయగలదు? హాస్టల్స్‌లో వార్డెనులు వున్నవిధంగా వార్డెనులను ఏర్పాటు చేసి మధ్యాహ్న భోజన పథకాన్ని అమలుచేస్తే మంచిది. యువత సంఘాలద్వారా, లేక మహిళామండలుల ద్వారా చేస్తామంటే మోసము చేయడానికి అవకాశం వుంటుంది అట్లా మోసము జరగకుండా చర్యలు తీసుకోవాలి.

డా. ఎం. ఎస్. ఎస్. కోటేశ్వరరావు (మంగళగిరి):—అధ్యక్షా, 1983-84 సంవత్సరానికి ఆర్థికమంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటును మనసారా సమర్థిస్తున్నాను. తెలుగుదేశంపార్టీ అధికారములోకి రాకముందు మన ఆర్థికపరిస్థితి ఎంత అస్తవ్యస్తముగా వుందో గుర్తుకు తెచ్చుకొనవలసిన అవసరం వుంది. దానిని ఈ ప్రభుత్వం ఏవిధంగా చక్కదిద్దు కొనివచ్చినది చూసినపుడు అది తెలుగుదేశం పార్టీ విజయముగా భావించాలని మనవిచేస్తున్నాను. ఏ ఆర్థికమంత్రి కూడ బడ్జెటును యింతకన్న చక్కగా రూపొందించలేరు. ఈ బడ్జెటులో రు 896 కోట్లకు అంచనాలను పెంచారు అంటే గర్వించదగిన విషయం. నీటిపారుదలకు రు. 80 కోట్లు ఎక్కువ చేశారు. విద్యుచ్ఛక్తికి రు. 15 కోట్లు ఎక్కువ చేశారు. మొత్తము మీద బడ్జెటు ప్రమాణాన్ని 42 శాతం పెంపు చేశారు. ఇంకా ఎన్నో ప్రణాళికలు తెలుగుదేశం ప్రభుత్వ ఆలోచనలో వున్నాయి. ఎంతో అమలుచేయవలసివుంది. నిరుద్యోగసమస్యా పరిష్కారానికి ఎన్నో ఆలోచనలు ఉన్నవి. జరిగిన కొద్దికాలంలో ఇంతకంటే చేయటానికి అవకాశంలేదు. పేదవర్గాల సంక్షేమానికి ఎక్కువనిధులను కేటాయించారు. అట్లాగే ఆర్.టి.సి. క్రొత్తగా 1200 బస్సులుకొనే ఏర్పాటు చేశారు. మంగళగిరి టైర్ ఫ్యాక్టరి గురించి బడ్జెటులో ప్రస్తావించినందుకు నా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఈ ఫ్యాక్టరి గురించి గత సమావేశంలో ప్రతి పక్షం వారు బుట్టదాఖలు అయిన దానిని తిరిగి తీసుకువస్తున్నందుకు హర్షం వెలిబుచ్చారు కాని ఈ సమావేశంలో ఈ రోజు ఫ్యాక్టరికి సంబంధించి 59 పర్సెంటు షేర్స్ ఒక ప్రైవేటు వ్యక్తికి, అమెరికా వాస్తవ్యుడైన శ్యామవర్మకు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించారు. దీని లైసెన్స్ రెన్యూవల్‌కి పోయిన నెల ఆరవ తేదిన కేంద్రప్రభుత్వానికి పంపినా ఇంతవరకూ రాలేదు. ఇందువల్ల ఈ ఫ్యాక్టరి నిర్మాణం చెడగొట్టే ఆలోచన జరుగుతున్నదా అనే అనుమానం కలుగుతున్నది. అటువంటి పరిస్థితులు రానివ్వకుండా, ఆ ఫ్యాక్టరి నిర్మాణానికి ఎలాంటి అడ్డు రాకుండా సభ్యులందరూ సమిష్టిగా కృషిచేయాలని కోరుతున్నాను. కేంద్రప్రభుత్వం రూపొందించిన రూల్స్ ప్రకారం 74 పర్సెంటు ప్రయారిటి సెక్టారులో వున్న ఇండస్ట్రీస్‌కు పెట్టుబడి పెట్టటానికి అవకాశం వుంది. నాన్ రెసిడెంట్ పెట్టటానికి అవకాశం వుంది. ఆ ప్రకారం కూడా శ్యామ వర్మకు ఆ అవకాశం ఇవ్వబడింది. విదేశాలలో వున్న భారతీయులు మన దేశానికి రావాలి, మన రాష్ట్రానికి రావాలి, వారి వద్ద వున్న

విధులలో ఇక్కడ ఇండస్ట్రీలు పెట్టాలి అని ఇంతకు ముందు వున్న ప్రభుత్వం కూడా కోరిన మాటను గుర్తు చేస్తున్నాను. కాని ఈ రోజు ఉదయం మన దేశంలో వున్నవారు పెట్టుబడి పెట్టేవారు ఎవరూ లేరా, వున్నారో లేదో తెలుసుకోటానికి ఎడ్వర్ టైజ్ చేశారా అని ప్రతిపక్ష నాయకులు ప్రశ్నించారు. 15 సంవత్సరాలుగా ఆలోచనలో వున్న ఈ ఫ్యాక్టరి నిర్మాణ విషయంలో ఎటువంటి సంకోచాలూ వెల్లుకాకుండా సభ్యులందరూ, అన్ని పార్టీల వారు దోహదం పడాలని మనవి చేస్తున్నాను.

ఇక, మన రాష్ట్రంలో బియ్యం పంపిణీ సక్రమంగా జరుగుతున్నది, మార్కెటులో మూడున్నర రూపాయలకు అమ్మే బియ్యం రెండు రూపాయలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్నది. మొదటి రెండు మాసాలు కాస్త ఇబ్బంది కలిగినా తరువాత ప్రతివారికి 25 కిలోల బియ్యం కిలో రెండు రూపాయలకు దొరకుతున్నాయి. ఎక్కడైనా అధికారులు అలక్ష్యం చేస్తే తప్ప 25 కిలోలు దొరుకుతున్నాయి.

ఇండ్ల స్థలాలకు పట్టాల పంపిణీ చాలా గ్రామాలలో జరుగుతున్నది. కాని ఈవిషయంలో చాలా కుంభకోణం జరుగుతున్నది. నిజంగా ఇండ్ల స్థలాలు కావలసిన వారికి దొరకడంలేదు. మధ్య దళారులు అవసరమైన నిరుపేదలకు వాటిని దక్కనీయకుండా వేరే వారికి అమ్ముతున్నారు. నా అభిప్రాయం పట్టాలు ఇవ్వకుండా ఇండ్లుకట్టుకున్న పిదప అమ్ముకోటానికి అవకాశం లేకుండా చేస్తే సద్వినియోగం అవుతుంది.

మధ్యాహ్న భోజన పథకం మంచిదే అయినప్పటికీ ఇందులో చాలా అవకతవకలు జరగటానికి అవకాశం వుంది. తల్లి కంటే రుచిగా వండిపెట్టేవారు ఎవరూ వుండరు కనుక ఎటెండ్ అయిన పిల్లలకు రోజుకు 200 గ్రాముల బియ్యమే ఇస్తే తమ తల్లుల చేత వండించుకుని తింటారు కనుక ఆ పద్ధతిని ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

డాక్టర్ల ఎపాయింట్‌మెంట్ విషయంలో ఇదివరకు సీనియారిటి బట్టి జరుగుతూవుండేది. కాని తమకు ఇష్టమైన వారిని ఎపాయింట్ చేసుకోవచ్చుననే ఉద్దేశ్యంతో దానిని మార్చి సీనియారిటి కాకుండా మెరిట్ సిస్టమ్ పెట్టారు, అలా కాకుండా సీనియారిటి ప్రకారం ఎపాయింట్ చేయాలని కోరుతున్నాను. కనకదుర్గ వారధివద్ద నాలుగు లైనుల బ్రిడ్జి శాంక్షన్ చేసి దానిని కేంద్రప్రభుత్వం రెండు లైన్సుకు తగ్గించడం దురదృష్టకరం. ఇప్పుడు ఫండ్స్ లేకపోయినా భవిష్యత్తులో నైనా పనికి వచ్చేవిధంగా, ముందు నాలుగు లైన్స్‌ను దృష్టిలో పెట్టుకొని పౌండేషన్ వేయాలని, ఇందుకు మన రాష్ట్రపార్లమెంటు సభ్యులు కూడా కృషి చేయాలని కోరుతున్నాను. మన రాష్ట్రంలో పత్తి ఎక్కువగా పండుతుంది కనుక ఎక్కువ స్పిన్నింగ్ మిల్స్ ఏర్పాటు చేయాలనీ, అలాగే సిగిరెట్ ఫ్యాక్టరీలు కూడా ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను. వ్యవసాయం తరువాత మన రాష్ట్రంలో వున్నది చేనేత పరిశ్రమ. కాని ప్రభుత్వందానికి ఎక్కువ కేటాయింపులూ

ఎక్కువ రాయితీలు ఇచ్చినట్లు కన్పించడం లేదు. వాటిని ఎక్కువ చేయాలి బోగస్ సొసైటీలు ఎక్కువగా వుండటం వల్ల కేటాయించిన నిధులు దుర్వినియోగం అవుతున్నాయి. బోగస్ సొసైటీలను రద్దు చేసి రాయితీలు కార్మికులకు చెందే విధంగా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

పంచాయితి రాజ్ వ్యవస్థకు నిధులు సంస్కారాల్ని కోపటానికి ఇంటిపన్ను తప్ప మరో ఆదాయం లేదు. వాటితో అవి నడవడం కష్టం. అవి కాలువసుంకం అని వసూలు చేస్తాయి కాటా సుంకం కూడా పంచాయితీ ఎకౌంట్‌కు జమ చేస్తే ఒక్కొక్క గ్రామానికి 25 వేల రూపాయలవరకూ వస్తుంది కనుక అటువంటి అవకాశం వాటికి ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

ఈ మధ్య స్కూలు భవనాలకు రు. 9 కోట్లు కేటాయించి ప్రతి గ్రామంలో స్కూలు భవనం లేని చోట 16-20 కొలకలలో స్కూలు భవనం కట్టటానికి రు. 28 వేలు అవుతుందని అంచనా వేసి 20 వేలు ప్రభుత్వం ఇచ్చి 8 వేలు ప్రజల నుండి విరాళంగా సేకరించాలని అన్నారు. ప్రతి గ్రామం విరాళం ఇవ్వడం సాధ్యపడదు కనుక పంచాయితి నిధుల నుండి రు. 8 వేలు తీసుకొనే అవకాశం కలుగచేయాలని కోరుతున్నాను పోతే దేవస్థానపు భూములు వున్నవి. చాలావరకు అవిఅన్యాక్రాంతం అయిపోయినవి. పేదలు యిండ్ల స్థలాలు అడిగినప్పుడు అవి అమ్మడానికి వీలు 6-30 p.m. లేదని ఎండోమెంట్సు అధికారులు అభ్యంతరం పెడుతూ వుంటారు. కాని వారి ఇష్టమున్న ప్రైవేటు వ్యక్తులకు సంస్థలకు విక్రయించడం జరుగుచున్నది. దానిని నిరోధించి యిండ్ల స్థలాలకు పనికి వచ్చే దేవస్థానము భూములను తప్పనిసరిగా పేదలకు యిండ్ల స్థలాల కొరకు యివ్వవలసినదిగా కోరుతున్నాను. ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి.హెచ్. వెంకటేశ్వరరావు (తణుకు) :— అధ్యక్షా, 1983-84 వ సంవత్సరానికి ఆర్థిక మంత్రి శ్రీ భాస్కర రావు ప్రవేశపెట్టిన బడ్జెటును పూర్తిగా బలపరుస్తున్నాను. ఎన్నికల్లో వాగ్దానం చేసినదానికనుగుణంగా యీ బడ్జెటును ప్రవేశపెట్టారని చెప్పడానికి సాహసిస్తున్నాను. ప్రస్తుత బడ్జెటును రు.324 కోట్ల నుంచి 896 కోట్లకు పెంచడం చాలా ఆనందదాయకం. దాదాపు 42 పర్సంటు వరకు ఎక్కువ చేశారు. నీటి పారుదల కొరకు రు. 80 కోట్లు, విద్యుచ్ఛక్తి కొరకు రు. 15 కోట్లు కేటాయించడం చాలా గౌరవప్రదమైన విషయం. అలాగే అట్టడుగున వున్న పేద ప్రజల కొరకు ఎప్పుడు లేని విధంగా రు. 142 కోట్లు ప్రభుత్వం వారి యిండ్ల కొరకు మిగతా సంక్షేమానికి కేటాయించడం చాలా ఆనందదాయకం ప్రస్తుతం అమలులో వున్న రెండు రూపాయలకు కిలో బియ్యం సరఫరా పథకము వల్ల తెలుగు దేశం పార్టీ ప్రజలందరి మన్ననలను పొందినదని చెప్పడానికి సహాసిస్తున్నాను. పేదలు ధరలు పెరుగుతున్న యీ రోజుల్లో బియ్యం కొనుక్కోలేక బాధపడుతున్న

యీ సమయములో ప్రభుత్వపరముగా కిలో రెండు రూపాయలకు బియ్యం అంద చేయడం చాలా మంచి విషయముగా భావిస్తున్నాను. కొంత మంది సభ్యులు పంపిణి సక్రమంగా జరగడం లేదు ప్రభుత్వపరముగా లోపాలున్నవని చెప్పడం జరిగింది. దానిని సరైన పద్ధతిలో ప్రవేశపెట్టి దానికి తగినవిధంగా శాసన సభ్యులుకూడ సహకారం చేసి సరిగా పంపిణి జరుగుతుందా లేదా అనేది చూడ డానికి శ్రద్ధ తీసుకుంటే బాగుంటుందని సభాముఖంగా చెబుతున్నాను. పోతే రాయలసీమ తెలంగాణ ప్రాంతాలలోని అనేక గ్రామాల్లో నీటిపారుదల సౌకర్యాలు సరిగా లేక త్రాగడానికి కూడ మంచినీరు లేక బాధపడుతున్న యీ సమయములో ప్రభుత్వం సాహసించి ఆ పద్దుకు ఎక్కువ డబ్బును కేటాయించడం చాలా మంచిదని భావిస్తున్నాను. అదే రకంగా బడుగు వర్గాలకు, యిండ్ల స్థలాల గురించి మిగతా వాటి గురించి అనేక రకాల రాయితీలను కల్పించారు. కాని ఒక విషయము. మా కోస్తా ప్రాంతములో భూములు చాలా ఖరీదు వుండడం వల్ల అవి సక్రమంగా యిండ్ల స్థలాలకు కేటాయించబడడం లేదు. కేటాయించినా ఆలస్యం జరుగుతున్నది. రైతులు గాని భూముల ఆసాములు గాని గిట్టుబాటు ధర లేకపోవడం వల్ల ప్రభుత్వం చేయకూడదనే వుద్దేశముతో కోర్టుకు వెళ్లడం జరుగుతున్నది. అందుకని తహసిల్దారు గాని లేక ప్రభుత్వ వుద్యోగి గాని ప్రభుత్వంద్వారా భూములను కేటాయిస్తే, ఎటువంటి చిక్కులు లేకుండా అవి అమలు చేయబడడానికి ఒక శాసనం తీసుకురావాలని కోరుతున్నాను. ఇచ్చినటువంటి పల్లపు భూముల్లో మెరక వేయడానికి మట్టి లేక అనేక ప్రాంతాలలో కేటాయించిన యిండ్ల స్థలాలు ఖాళీగా వున్నవని చెప్పడానికి సందేహించడం లేదు. పోతే విద్యుచ్ఛక్తి గురించి ఎక్కువ శ్రద్ధ తీసుకొని ప్రభుత్వం మంచి పనులు చేస్తున్నది. రైతులకు హార్స్ పవరకు 50 రూపాయల చొప్పున చేసిన మేలును వారు మరిచిపోరు. రైతు పంట పండించి దేశాభివృద్ధికి పాటుపడుతున్నాడు. దేశానికి రైతువెన్నెముక అని చెప్పిన ప్రభుత్వము రైతుకు యీ విధంగా సహాయం చేసిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను. టాక్సెస్ పెంచిన విషయం వుంది. వాటివల్ల యిండైరక్టుగా సామాన్య మానవుడు బాధపడే విషయం వుంది. దానిని ప్రభుత్వం మరొకసారి పరిశీలన చేయాలి. అలాగే సినిమా టాక్స్ పెంచాలనే వుద్దేశము వున్నట్లు తెలుస్తున్నది. సామాన్య మానవుడికి అదొకటే రిక్రియేషను, సాధారణంగా ఎక్కువ మంది సామాన్య ప్రజలకు సినిమా చూడడం హాబీ. అందు వల్ల దానిమీద టాక్స్ పెంచ కూడదని మనవి చేస్తున్నాను. ఇక యిండస్ట్రియల్ లైసెన్సు, ఇంచుమించు 518 యిండస్ట్రీస్‌ను లైసెన్సులు యివ్వడం జరిగింది. ప్రభుత్వం తగు శ్రద్ధ తీసుకొని వాటి అన్నింటిని ఒకే చోట పెట్టకుండా అనేక గ్రామీణ ప్రాంతాలలో పెట్టి తద్వారా గ్రామ ప్రజానీకానికి సేవ చేయాలని కోరుతున్నాను. ఎడ్యుకేషను చూస్తే, మన చదువులు ఎందుకు పనికి రాకుండా పోయి చదువుకున్న వారికి వుద్యోగాలు లేక అనేక నష్టాలు జరుగుతున్నాయి. వుద్యోగాలు కల్పించే విధంగా చదువులను ప్రవేశపెడితే బాగుంటుందని

చెబుతున్నాను. మధ్యాహ్న భోజన పథకము గురించి చాలామంది పెద్దలు చెప్పారు. దానివల్ల మన ప్రభుత్వానికి మంచి కీర్తి వచ్చింది. దాని అమలులో చాలా యిబ్బందులు వున్న మాట వాస్తవము. దాని క్రింద పిల్లలకు రెండు మూడు జతల బట్టలు, టెక్స్ట్ బుక్స్ వుచితంగా యివ్వడములాంటి సదుపాయాలు కలగ చేసి ఆవిధంగా వారిని వున్నత స్థితికి తీసుకురావాలని చెబుతూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. సత్యనారాయణ (తెనాలి):—అధ్యక్షా, 1983-84 బడ్జెటును బలపరుస్తూ ముఖ్యంగా రెండు మూడు విషయాల మీద మాట్లాడుతున్నాను. ఒకటి, మన రాష్ట్రములో సేల్స్‌టాక్స్ గతములో రు. 510 కోట్లు వచ్చేది, యివాళ కొన్ని వస్తువుల మీద సేల్స్‌టాక్స్‌ను పెంచాము. బియ్యాం, పప్పు ధాన్యాల మీద పెంచకుండా వుంచామని చెప్పారు, దానిగురించి వివరణ కోరతున్నాను. మన రాష్ట్రములో గతములో వేసిన సేల్స్ టాక్స్‌నే సరైన పద్ధతిలో బ్లాకు మార్కెటు జరుగకుండా చూసి, కలక్ట్ చేస్తే సుమారు వేయి కోట్లువచ్చేది. ఇప్పటికే 500 కోట్లు వస్తున్నది. దానిని డబుల్ చేయవచ్చు. టాక్స్ పెంచకుండానే — కాని కొన్నింటిమీద పెంచారు. బియ్యానికి, పప్పుధాన్యాలకు కాయ ధాన్యాలకు పెంచ లేదని చెప్పారు. కాని యివాళ బియ్యం కిలో కొంటే 18 పైసలు సేల్స్‌టాక్స్ పడుతున్నది, కనుక 18 పైసలు బీదవర్గాల మీద తీసి వేయడానికి అవకాశాలు వున్నవి. మన రాష్ట్రములో ఒక కోటి 20 లక్షల టన్నుల ధాన్యం పండుతున్నది 80 లక్షల టన్నులు రైతుల విత్తనాలకు గాని వారి వినియోగానికి గాని సరిపోతాయి. మిగతా 80 లక్షల టన్నులను మార్చుకున్నా 40 లక్షల టన్నుల బియ్యం అవుతవి. దీనిలో నుండి ప్రభుత్వం ఎఫ్.సి.ఐ. కి ప్రొక్యూర్ మెంటుక్రింద 10 లక్షలు యిస్తున్నది 10 లక్షలు యితర రాష్ట్రాలకు అమ్మితే తతిమ్మా 25 లక్షల టన్నులు ఏమి అవుతున్నది? లెక్కలోకి రాకుండా దొంగ రవాణా జరిగి వాటి మీద సేల్స్ టాక్స్ రూపములో ప్రభుత్వానికి డబ్బు అందడం లేదు. కనుక రాష్ట్రంలో ఈ వేళ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు 15 లక్షల టన్నుల ప్రొక్యూర్ మెంటు క్రింద ఇస్తున్నాము. 15 లక్షల టన్నుల బియ్యం ఇతర రాష్ట్రాలకు ఇస్తున్నాము. ఈ రాష్ట్రంలో 15 లక్షల టన్నులు అమ్మాలని అన్నాము. ఈ రాష్ట్రంలో వినియోగదారులకు ఇచ్చే బియ్యానికి, పప్పు ధాన్యాలకు సేల్సు టాక్సు ఎత్తి వేయాలి. ఇతర రాష్ట్రాలకు ఇచ్చే బియ్యం మీద, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇచ్చే బియ్యం మీద సేల్సు టాక్సు డబుల్ చేసిన పరవాలేదు. వారికి ఇచ్చే సరుకుల మీద సేల్సు టాక్సు ఎక్కువ వేయడానికి మాకు ఎటువంటి అభ్యంతరం ఉండదు. మన రాష్ట్రం లోని పేద ప్రజల మీద ఈ భారం పడకుండా చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. మన రాష్ట్రంలో ఈనాడు కిలో బియ్యం రెండు రూపాయలకు ఇస్తున్నాము. దీనిని గురించి కొంతమంది మిత్రులు రకరకాల ప్రశ్నలు వేయడం జరిగింది. ఈ స్కీమును సరైన పద్ధతిలో అమలు చేయడం లేదని అపోజీషనువారు అంటున్నారు.

అదేవిధంగా మిడ్ డే మీల్సు సరిగా అమలు కావడం లేదని అన్నారు. మా తెలుగు దేశం ప్రభుత్వం జనవరి 9 వ తేదీన ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది అప్పటికే రాష్ట్రంలో ప్రొక్యూర్ మెంటు అయిపోయింది. తరువాత తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చింది. వచ్చిన తరువాత 5 లక్షల టన్నులు ఎక్కువ తీసుకోవడం జరిగింది. లేకపోతే కిలో బియ్యం రెండు రూపాయలకు యివ్వడానికి ఆస్కారం ఉండేది కాదు. మన రాష్ట్రంలో ఎక్కువ వనరులు ఉన్నాయి. తప్పకుండా కిలో బియ్యం రెండు రూపాయలకు ఇచ్చే స్కీము అమలు జరుగుతుందని, దానికి మేమంతా కృషి చేస్తామని, వచ్చే సీజనులో ఇంకా ఎక్కువ బియ్యం ప్రొక్యూర్ చేసుకోవచ్చునని ఈ స్కీము తప్పకుండా విజయవంతమై తీరుతుందని, ఏమాత్రము ఫెయిల్ కాదని అపోజిషను మిత్రులకు మనవిచేస్తున్నాను. ఇది వరకటి గవర్నమెంటు ఫెయిర్ ప్రైయిస్ షాప్స్ పెట్టింది. వాటిని కూడా మా ప్రభుత్వమే నడపవలసి వచ్చింది. వాటికి వనరులు చూసుకోవలసిన అవసరం ఉంది. ఖమ్మం జిల్లాలో సుమారు 1100 గ్రామాలు ఉంటే 500 గ్రామాలకు మాత్రమే అందుతున్నాయి, మిగిలిన 600 గ్రామాలకు బియ్యం అందడం లేదని గౌరవసభ్యులు చెప్పారు, నిజమే. గత ప్రభుత్వం చేసిన లోటు పాట్లను సరిదిద్దడానికి 6 మాసాల వ్యవధి చాలదు. వచ్చే సంవత్సరం ప్రతి గ్రామానికి కిలో బియ్యం రెండు రూపాయలకు ఇవ్వగలమనే గట్టి విశ్వాసం మాకు ఉంది. దీనికి మేము పూర్తి సహకారం ఇస్తామని మనవి చేస్తున్నాను. అదే విధంగా ప్రతిపక్ష సభ్యులు కూడా పూర్తి సహకారం ఇస్తే పేద ప్రజలకు కిలో బియ్యం రెండు రూపాయలకు అమ్మడానికి వీలౌతుందని మనవిచేస్తున్నాను, మనది పంట పండించే రాష్ట్రం, ఒక కోటి 20 లక్షల టన్నుల పండుతుంది, దానికి అధికార పార్టీ, ప్రతిపక్షాలు అన్నీ పూర్తి సహకారం ఇవ్వాలి. ప్రతిపక్షాలవారు విమర్శించడం సహజం. కాని కాంగ్రెస్—ఐ వారు 35 సంవత్సరాలు పరిపాలనచేసి ఎన్నో ఒడుదుడుకుల పనులు చేసి ఈనాడు మా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. విమర్శించవచ్చు, విమర్శించే హక్కు వారికి ఉంది. ఆ విధంగా కాకుండా అది ఏ ప్రభుత్వం అయినా ప్రజలకు ఉపయోగపడేట్లు చేయాలి. మిడ్ డే మీల్సు పథకం గురించి చెప్పారు. దానిలో కొన్ని లోటు పాట్లు ఉన్నాయని అన్నారు, నిజమే. ఇండియాలో ఇందిరా కాంగ్రెస్ పాలనలో ఉన్న ఏ రాష్ట్రంలో కూడా ఈ ప్రోగ్రాం లేదు. అక్టోబరు మాసములో శ్రీ ఎన్.టి. రామరావుగారు మా పార్టీ అధికారంలోకి వస్తే మిడ్ డే మీల్సు అమలు చేస్తామని అంటే ఇందిరా కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడిగా నెలకు రు. 80 కోట్లు ఖర్చు చేసే పథకాన్ని ప్రవేశపెట్టారు వారు సరైన పంథాలో పెట్టలేదు కనుక అది ఫెయిల్ అయిన మాట నిజమే. ఈ స్కీము మద్రాసు రాష్ట్రంలో కన్నా మన రాష్ట్రంలో ఎక్కువ ఉపయోగపడుతుందని నా నమ్మకం. మద్రాసు రాష్ట్రంలో బాయిల్డు బియ్యం వాడుతున్నారు. వారు ఎక్కువగా సాంబారు వాడతారు. అందుచే వారు బాయిల్డు బియ్యం వండి అందులో సాంబారు కలిపి పొట్లాలు కట్టడంవల్ల అది పాడుకాదు. ఇక్కడ మనం వాడే బియ్యం,

బాయిల్డుని కాదు. కాని మనం ఇక్కడ ఆ విధంగా పొట్లాలు కడితే దాని రంగే మారిపోయి తినడానికి బాగుండకుండా ఉన్నట్లు కనుపిస్తున్నది. ఎవరో పెడుతున్నారని గత కాంగ్రెస్-ఐ ప్రభుత్వంవారు హడావిడిగా పెట్టారు కనుక ఆస్కీము విజయవంతం కాలేదు. ఈ రాష్ట్రంలో పేద విద్యార్థులు చదువుకోవాలని ఈ పథకం పెట్టారు. దానికి కొన్ని ఇతర మార్గాలు ఉన్నాయి వారు వచ్చి చదువుకోవడానికి. రాష్ట్రం మొత్తంగా వారికి డ్రెస్ ఇచ్చి, పుస్తకాలు ఇచ్చి చేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. అదేవిధంగా స్కూలుకు 100% హాజరు అయితే 100 రూపాయలు ఎక్కడ ఇవ్వండి. ఈ నాడు ప్రజలలోనికి మనం పోతే వారు ఒక మాట చెబుతున్నారు. మా పిల్లలకు మధ్యాహ్నపు భోజనం అవసరం లేదు, కిలో బియ్యం రెండు రూపాయలకు ఇస్తే చాలు, మేము మా పిల్లలను స్కూళ్ళకు పంపిస్తామని చెబుతున్నారు. మీరు మధ్యాహ్నపు భోజనం అని పెడుతూ ఉంటే అది మధ్య కొంతమంది కాజేస్తున్నారు, అది వేస్టు అవుతున్నదని చెబుతున్నారు. గత కాంగ్రెస్-ఐ ప్రభుత్వంవారు రాజకీయంగా ఎలక్షను స్టంటు కోసం ఈ స్కీమును ప్రవేశ పెట్టారు కనుక దానిని గురించి ఆలోచించాలని మనవిచేస్తున్నాను. మనకు అనేక రకాలైన వనరులు ఉన్నాయి. ఈనాడు నీటివనరులకు సుమారు రు. 210 కోట్లు కేటాయించారు. కాని ఈ బడ్జెటులో కొన్ని వివరాలులేవు. తెలుగుగంగ అని మరొక ప్రోజక్టు అని కొన్ని ప్రోజక్టులను చేబట్టుటకు నిర్ణయించారు. కట్టండి, తప్పులేదు. మొత్తం రాష్ట్రం అభివృద్ధి చెందాలి. కాని పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి, కృష్ణా, గుంటూరు—ఈ నాలుగు జిల్లాలకు చాలా అన్యాయం జరుగుతున్నది. ఆ నాలుగు రాష్ట్రాలలో బ్రిటిషువారు కట్టిన ప్రాజక్టులు తప్ప ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత కట్టినవి ఏమీ లేవు. ఇప్పటికే అక్కడ 22 లక్షల ఎకరాలు సాగు అవుతున్నది. రాష్ట్రంలో మిగిలిన ప్రాజక్టులు ఎంత పెట్టి కట్టినా ఆ నాలుగు జిల్లాలలో వుండే భూమి కన్నా తక్కువే కాని ఎక్కువ కాదు, అయినప్పటికి అక్కడ కనీసం మురుగు కాలువలు లేవు. మురుగు కాలువల నిమిత్తం ఇంజనీర్ల దగ్గరకు పోతే డబ్బు లేదని చెబుతున్నారు. అదేవిధంగా పంట కాలువలు పూడిపోయినవి త్రవ్వాలని అంటే ఇంజనీర్లు డబ్బు లేదని చెబుతున్నారు. గత 35 సంవత్సరాలు పరిపాలనలో ఏ శాసనసభ్యుడు ఇంజనీర్లను రైతుల దగ్గరకు తీసుకొని పోలేదు. ఇప్పుడు మేము తీసుకొని వెళ్లాము. గత 30 సంవత్సరాలలో ఈ పంట కాలువ త్రవ్వలేదు, ఈ మురుగు కాలువ త్రవ్వలేదు, పూడిపోయింది, ఎక్కువ వర్షాలు వస్తే మురుగు కాలువ సరిగా పారక మురుగు నీరు నిల్వ ఉండిపోయి వ్యవసాయములు దెబ్బతింటున్నాయని వారందరూ చెబుతున్నారు. గ్రామానికి ఒక 10 వేల రూపాయలు ఎస్టిమేటు అయితే అది కూడా లేదని ఇంజనీర్లు చెబుతున్నారు. డబ్బు లేదని వారు చెప్పారు, ఉన్న వారికి లెక్కల ప్రకారం ఊరికి 5000 రూపాయలు కూడా లేని పరిస్థితి ఉంది. ఈ నాలుగు జిల్లాలలోను 22 లక్షల ఎకరాలకి కొన్ని కోట్ల రూపాలయలు వసూలు చేశారు. బహుశః 2,3 సంవత్సరాలనుంచి

ఎత్తి వేశారేమో. కాని కాంగ్రెస్ ప్రభుత్వంలో కొన్ని కోట్ల రూపాయలు వసూలు చేశారు, ఆ డబ్బు అంతా ఎటు పోయిందో తెలియదు. ఈ వేళ డ్రయినేజి కాల్వ త్రవ్వాలి అన్న డబ్బు లేదు అంటున్నారు. ఏమి ఎలాట్ మెంటు ఇచ్చారంటే ఎకరానికి 10 రూపాయల లెక్కన ఎలాట్ మెంటు ఇచ్చారు అందులో సుమారు ఆరు రూపాయలవరకు ఉద్యోగస్థులకు వారి జీపులకు వారి జమానులకు నూటికి 60 రూపాయలు వారి క్రింద ఖర్చు అవుతోంది. తతిమా 40 రూపాయలతోను ఏమీ చేయడానికి వీలు లేదు. కనీసం ఆ నాలుగు జిల్లాలలో ఉన్న భూమికి ఎకరానికి 20 రూపాయలు డ్రయినేజి వర్కుకి ఇవ్వమని లోగడ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడిగాము. వారు ఏదో జి. ఓ. ఇచ్చారు. కాని అది అమలు లోనికి వచ్చింది లేనిది తెలియదు. దీంట్లో ఈ నాలుగు జిల్లాలకు ఎలాట్ మెంటు పెంచినట్లుగా కూడా లేదు. మొత్తం రాష్ట్రానికి పంట పండించి ఈ రాష్ట్రములో ఉన్నటువంటి ప్రజలకే కాకుండా ఇండియాలో ఉండే ప్రజలందరికొరకు 20 లక్షల టన్నుల బియ్యం ఇచ్చే ఈ నాలుగు మొన్న మొత్తం 14 లక్షల టన్నులు ప్రభుత్వానికి వచ్చింది. శనగ కాయకూడా అట్లాగే ఈ జిల్లాలలో పండే వేరు శనగ అంతా నూనె తీయింపించి చేస్తే మన రాష్ట్రంలో ఆయిలుకి కొరత ఉండదు. నాలుగు మాసాల క్రిందట నేను చీఫ్ మినిష్టరుగారికి కూడా చెప్పాను. ఇక్కడ 46 లక్షల టన్నులు శనగ కాయ పండుతుంది. సరి అయిన పద్ధతిలో జరగడం లేదు. సివిల్ సప్లయిసు ఉంది. ఏ ప్రభుత్వమైనా గాని తప్పులు చేయవచ్చు. కాని తప్పులు ఒప్పుకోవాలి. ఇప్పుడు నూనె ధర 16 రూపాయల దాకా పోయింది. మన రాష్ట్రంలో పండిన పంట అంతా పప్పు రూపంలో ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసుకొని ఇతర రాష్ట్రలలో పెద్ద పెద్ద సేట్లు లాభాలు పొందుతున్నారు. మనమే ఆయిలు తీయించి. నట్లయితే ఆయిలు మన ప్రజలకు బాగా ఉపయోగపడడమే కాక మనకు సేల్సు టాక్సు గూడా వచ్చేది. ఇటువంటి విషయాలలో ప్రయత్నం చేయాలని అటువంటి ప్రయత్నాలకు అపోజిషన్ పార్టీ వారు కూడా ప్రభుత్వం తో కలిసి చర్చలు జరిపి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎం. వి. శివరామకృష్ణారెడ్డి (దుగ్గిరాల) :— అధ్యక్షా, రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి నాదెండ్ల భాస్కరరావు గారు ప్రవేశపెట్టిన 1983-84 వ సంవత్సరపు తుది బడ్జెట్ ని నేను సంపూర్ణంగా సమర్థిస్తు మార్చి నెలలో ప్రవేశపెట్టిన వోట్ ఆన్ ఎక్కవుంటు బడ్జెట్ లో మొత్తం 826 కోట్ల రూపాయలు బడ్జెట్ గా ప్రవేశ పెట్టబడింది. దానికి గాను ఈ తుది బడ్జెట్ లో 896 కోట్లు హెచ్చించడం జరిగింది. దీనివల్ల సుమారుగా రు. 70 కోట్లు హెచ్చింపు కనబడుతూ ఉంది. బలహీన వర్గాల వారందరకి గృహనిర్మాణం కల్పించేందుకుగాను ఈ సంవత్సరం రు 2.20 లక్షలు శాశ్వత గృహాలకు ఈ ప్రభుత్వం ఈ బడ్జెట్ లో 142 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని

అంచనా వేసి 58 కోట్ల రూపాయలు కేటాయించింది. ఇది చాలా సంతోషించతగిన విషయం. గత ప్రభుత్వంలో హాట్టింగు ప్రోగ్రాము క్రింద రూ. 400, 600 ఇచ్చి విరిగిపోయినవి పుచ్చిపోయినవి బొంగులు తాటాకులు ఇచ్చి కట్టించినందువల్ల త్వరగా కూలిపోవడమో కాలిపోవడమో జరిగింది, ఇప్పుడు అలాంటి బాధలు లేకుండా ప్రభుత్వము 7000, 6000, 10,000 రూపాయలతో పక్కా గృహ నిర్మాణ కార్యక్రమం చేపట్టింది. ఇది చాలా బృహత్తరమైన కార్యక్రమంగా నేను భావిస్తున్నాను, ఆమోదిస్తున్నాను. అలాగే అమ్మకం పన్ను 1983 జూలై 5 వ తేదీన జారీ చేసిన ఆర్డినెన్సు వల్ల 9 రకాల మీద హెచ్చించడం జరిగింది. ఒక శాతం నుంచి 7 శాతం వరకు హెచ్చించడం జరిగింది. మన పొరుగున ఉన్న రాష్ట్రాలు కేరళ, తమిళనాడులతో పోల్చి చూసుకుంటే మన రాష్ట్రంలో ఈ పెంపుదల చాలా స్వల్పం అని ఈ పెంపుదల వల్ల సామాన్య మానవుడి మీద హెచ్చుగా పడదు. సామాన్యుడు ఉపయోగించే టటువంటి అవసరానికి పనికి వచ్చే వస్తువుల మీద దీని ప్రభావం చాలా తక్కువగా ఉంటుందని మనవి చేస్తున్నాను. అలాగే సబ్సిడీ బియ్యము. కిలో రెండు రూపాయల చొప్పున పంచిపెట్టడానికి గాను మన రాష్ట్రంలో ఇప్పటికి బలహీన వర్గాలకు 17 లక్షల 47 వేల టన్నుల బియ్యము సేకరించడం జరిగింది. అందుకని ఈ తుది బడ్జెట్ లో 80 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది ఇందులో కూడా కొన్ని లోటు పాట్లు ఉన్నాయి. మొట్టమొదట ప్రభుత్వము 60 లక్షల కార్డులు ఉంటాయని అంచనా వేసి 15 లక్షల టన్నుల బియ్యము సేకరించడం జరిగింది. అధికారుల అవకతవకలవల్లగాని ఎలాగైన గాని ఇది ఒక కోటి 80 లక్షల కార్డులకు పెరిగింది. రెండు వేల కార్డులు ఉన్న గ్రామంలో కనీసం 50 కార్డులు కూడా పసుపు పచ్చ కార్డులు లేవు. ఎందుచేతనంటే ఆరు వేల రూపాయలు ఆదాయం పైన బడిన వారికి పసుపు పచ్చ కార్డులు ఆరు వేల ఆదాయం లోబడిన వారికి ఆకుపచ్చ కార్డులుగా నిర్ణయం జరిగింది. మరి దీని వల్ల ప్రతి గ్రామంలో దాదాపు 95 పర్సెంటు వరకు ఆకుపచ్చ కార్డులు రావడం జరిగింది. అలా కాకుండా మరి ఆదాయం బేసిస్ మీద కాకుండా ఒక ఎకరా పైన పడినటువంటి రైతులకు లేకుండాను ఎకరా లోపు రైతులకు మాత్రమే ఈ ఆకుపచ్చ కార్డులు ఇచ్చే విధానం కూడా రూపొందిస్తే దాని వల్ల గ్రామాలకు న్యాయం జరుగుతుందని నేను అభిప్రాయ పడుతున్నాను. అలాగే గ్రామీణ నీటి సరఫరా పథకం క్రింద ఇంకో 8,206 గ్రామాలకు మంచి నీటి సరఫరా కావలసి ఉంది. ఈ ఆరవ పంచవర్ష ప్రణాళికా అంతానికి ప్రతి గ్రామానికి మంచి నీటి సరఫరా జరపాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం ఉంది. అందుకు గాను ఈ సంవత్సరానికి 1983-84 సంవత్సరానికి 27 కోట్ల 78 లక్షలు రూపాయలు కేటాయించడం జరిగింది. ఈ కేటాయింపు వల్ల 1,478 గ్రామాలకు మంచి నీటి సరఫరా జరుగుతోంది. మరి నా నియోజక వర్గంలో పెనుమర్రు కోడివర్రు తాడిగిరిపాడు

అప్పనగుడవల్లి, రావికంపాడు ఆవేలు గ్రామాలకు మంచి నీటి సమస్య అలాగే ఉండిపోయింది ఈ డబ్బుతో కేటాయించిన డబ్బుతో ఈ సంవత్సరం ఈ ప్రభుత్వం ఆ గ్రామాలకు వెంటనే మంచినీటి సౌకర్యం కల్పిస్తుందని నేను భావిస్తున్నాను. ఈ బడ్జెట్‌తో గ్రామీణ పారిశుధ్యం కు 227 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఈ డబ్బుతో గ్రామాలలో నివశించేటువంటి 2 లక్షల 99 వేల మందికి పారిశుధ్య సౌకర్యం కల్పిస్తుంది. మరి అలాగే ఇప్పుడు బలహీన వర్గాలలో ఉన్నటువంటి మహిళలకు బహుబనర్గాలవారికి మరుగుదొడ్డు కట్టిస్తే వారు సంతోషిస్తారు. మానవతా దృష్టితో ఈ విషయం ఆలోచించవలసిందిగా నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. అలాగే వెనుకబడ్డ జాతుల సంక్షేమం కొరకు ఇళ్ళ స్థలాల కొరకు గత ప్రభుత్వం గత సంవత్సరం రు. 11 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం దానికి రు 22 కోట్లు కేటాయించడం జరిగింది, అంటే రెట్టింపు మొత్తం కేటాయించడం జరిగిందన్నమాట. మరి గ్రామాలలో దీనివల్ల నాలుగు లక్షల మందికి ఇళ్ళ స్థలాలు ఈ సంవత్సరం సమకూరుతాయి. మరి నా అభిప్రాయం ఏమిటంటే వారికి మెరక పొలాలు యిచ్చినట్లయితే వెంటనే దాంట్లో గుడిసె వేసుకోడానికి అవకాశం ఉంటుంది. పల్లపు పొలాన్ని కనుక గవర్నమెంటు కేటాయించడం జరిగితే దానిని పూడ్చేందుకే నాలుగు రెట్లు భూమి ఖర్చుకు మించి అవుతుంది. కాబట్టి అలాంటిది కాకుండా సాధ్యమైనంత వరకు మెరకపొలాన్నే ఇళ్ళ స్థలంగా కేటాయించడం మంచిదని నేను ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను అలాగే వెనుకబడిన తరగతుల సంక్షేమం కొరకు గత ప్రభుత్వం రు 935 లక్షల 10 వేలు అయితే ఈ బడ్జెట్ ఒక కోటి 980 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది. ఇది చాలా హెచ్చు మొత్తం అని దీనిని కూడా

*-20 p.m. నేను సమర్థిస్తున్నాను.

గిరిజన సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రణాళికలో 1982-83 లో రూ. 4 కోట్ల, 59 లక్షలు, అయితే కేంద్ర పథకాల క్రింద రూ. 4 కోట్ల 84 లక్షలు, కాగా 1983-84లో రూ. 80 కోట్ల, 70 లక్షలు కేంద్ర పథకాల, క్రింద రూ. 6 కోట్ల 70 లక్షలు గిరిజన సంక్షేమం క్రిందచాలా హెచ్చు మొత్తం మన ప్రభుత్వం యీ బడ్జెట్టులో కేటాయించింది. దీనివల్ల వారి వెనుకబడినతనాన్ని తీసివేసి వారిని సమాజంలో నలుగురితోపాటు నడిచేందుకు, వారి స్థితులు బాగుపడడానికి దోహద పడుతుందని మనవిచేస్తున్నాను. అట్లాగే వికలాంగులకు రూ. 2700 లక్షలు కేటాయించడం జరిగింది. చెవిటి మూగ, గుడ్డి, అవిటి వారికి ఉద్యోగ భృతి క్రింద నెలకు రూ. 30 లు కేటాయించినట్లు యీ బడ్జెట్‌లో చెప్పడం జరిగింది ఇది చాలా హర్షించ దగినదే అట్లాగే మధ్యాహ్న భోజన పథకం యెన్నికల ప్రణాళికలో చెప్పిన విధంగానే ఓట్ ఆన్ ఎక్కౌంటు బడ్జెట్‌లో యీ. 60 కోట్లు కేటాయించడం జరిగితే యీ తుది బడ్జెట్టులో రూ. 50 కోట్లు కేటాయించడం జరిగింది. రూ. 3000 లు ఆదాయం పై బడిన వారి పిల్లలకు మధ్యాహ్నం భోజనం

పెట్టాలని గవర్నమెంటు చేసిన నిర్ణయాన్ని పూర్తిగా సమర్థిస్తున్నాను. సేద్యపు నీరు దీనికి ఓట్ ఆన్ ఎక్కౌంటులో రూ. 130 కోట్లు కేటాయించగా యీ తుది బడ్జెటులో రూ. 211 కోట్లు కేటాయించడం, యిందులో తెలుగు గంగకు రూ. 69 కోట్లు కేటాయించడం జరిగింది. దీనివల్ల కర్నూలు, కడప నెల్లూరు చిత్తూరు జిల్లాల్లో 5000 ఎకరములు సాగుబడి అవుతున్నది. ముఖ్యంగా చెప్పేదేమిటంటే కృష్ణా డెల్టా ప్రాంతంలో పంట కాల్వలు, మురుగు కాల్వలు పూడికపడి ఉండడం వల్ల పైర్లు వేసుకునే సమయంలో పంట కాల్వల ద్వారా నీరు పోక గుర్రపుడెక్కతో నిండి పొదలు పొదలుగా ఉండడం వల్ల కాల్వకు చివర ఉన్న పొలాలు సాగులోకి రావడం లేదు. అందువల్ల యీ కాల్వల మరమత్తుకు వచ్చే బడ్జెటులో యెక్కువగా కేటాయించాలని కోరుతున్నాను. అట్లాగే అక్కడ భారీ వర్షాలు పడడం వల్ల మురుగు కాల్వలు కూడా స్తంభించిపోయి నీరు పోకపోవడం వల్ల పైర్లు దెబ్బతిని రైతులు అలమటిస్తున్న పరిస్థితి మా కృష్ణా డెల్టా ప్రాంతంలో కనపడుతున్నది. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని వచ్చే బడ్జెటులో అయినా దీనికి హెచ్చు మొత్తాన్ని కేటాయించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి పత్తి మనిమ్మ (పెనుగొండ) :— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ విధాన సభకు ఆర్థికమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావుగారు ప్రవేశపెట్టిన 1983–84 తుది బడ్జెటును బలపరుస్తున్నాను. ముఖ్యంగా మా తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత గత 10, 15 సంవత్సరములు నుంచి అట్టడుగున ఉన్న బలహీనవర్గాలు, నిరుపేదలు అందురూ చాలా బాధపడుతున్న వారిని ఆదుకోవడానికి రామారావుగారు అన్ని రంగాలలో ప్రవేశపెట్టిన కార్యక్రమాలు యీ నాడు చక్కగా జరుగుతున్నాయి. కాని ప్రతిపక్షాల వారు కేవలం యిళ్లలో కూర్చుని వారు ఆ రకంగా అనడం మంచిది కాదు. ముఖ్యంగా నేను నా నియోజకవర్గంలో నిరుపేదలకు 30 దాకా ఫిల్టర్ పాయింట్స్ వేసి చక్కని సౌకర్యం కలిపించి వ్యవసాయం చేయిస్తున్నాము. అట్లాగే బలహీనవర్గాలకు యిళ్ల స్థలాల విషయంలో 4,5 గ్రామాలకు యిళ్ల స్థలాలు కేటాయింపు చక్కగా యేర్పాటు చేయిస్తున్నాము. మన బడ్జెటులో యింకా యెక్కువ రూ. 22 కోట్లు కేటాయించినట్లుగా ఉంది. అది తప్పనిసరిగా బడుగువర్గాలకు చాలా ఉపయోగకరంగా కనిపిస్తుంది. ముఖ్యంగా రూ. 2 లకు కిలో బియ్యం సరఫరా జరుగుతున్నదా అని ప్రతిపక్షాల వారు అంటున్నారు, మీ అందరి సహకారం ఉంటే తప్పనిసరిగా జరుగుతుంది. అది జరగడం లేదని చెప్పడం బాగా లేదు. మేము ప్రతి యింటికి వెళ్లి మీకు బియ్యం దొరాకుతున్నాయా? లేవా అంటే వారే మన్నారంటే రామారావుగారు వచ్చిన తర్వాత కిలో రెండు రూపాయలు బియ్యం 25 కిలోలు చొప్పున చక్కగా దొరుకుతున్నది, మహానాయకులు తినేటటువంటి బియ్యం యీ నాడు తినగల్గుతున్నామని యెంతో గర్వంగా చెప్పినారు. అటువంటి దానిని యీ నాడు మన ప్రతిపక్ష నాయకులు అట్లా విమర్శించడం భావ్యంగా లేదు. ఇక మంచినీటి సరఫరా విషయం చెప్పాలంటే దీనిని

గ్రామాలలో చక్కగా రూపొందించి ప్రతి ఒక గ్రామంలో గొట్టపు బావులు యేర్పాటు చేయలని బడ్జెట్టులో పెట్టినందుకు చాలా సంతోషం. కొన్ని గ్రామాలలో ఉప్పునీరుతో అవస్థపడుతున్నారు. అట్లాగే కానూరు గ్రామంలో కాల్వ దగ్గరగా ఉండి కూడా ఉప్పునీళ్లు త్రాగుతున్నారు. ఇటువంటి మంచినీటి పథకం బడ్జెట్టులో పెట్టినందుకు వారిని అభినందిస్తున్నాము. తర్వాత ముఖ్యంగా మన సాంఘిక సంక్షేమములో కూడా పొలాల నిమిత్తం కావలసిన పరికరాల కొరకు రూ.22 కోట్లు బడ్జెటులో పెట్టినందుకూ చాలా సంతోషం. తర్వాత వృత్తికి సంబంధించిన పథకాలలో కుటీర పరిశ్రమలు ముఖ్యంగా మహిళలకు ప్రాధాన్యం యివ్వవలసిన బాధ్యత ఉంది. ఎందుచేతనంటే కొంతమంది మహిళలు ఇండ్లలో ఉండి అనేక సమస్యలతో బాధపడుతూ సతమతమవుతున్నారు. భర్త తీసుకు వచ్చే ఆదాయంతోనే గడపాలంటే చాలా కష్టంగా వుంది. కనుక వారికి కుటీర పరిశ్రమల విషయంలో వారికి అత్యంత ప్రాధాన్యం యివ్వాలి. అట్లాగే వికలాంగులకు చూస్తే చాలా బాధగా ఉంది. మగవారు కాని ఆడవారు యెవరయినా కాని కాళ్లు చేతులు లేనివారు, చెవిటి వారు, గుడ్డి వారు అనేక బాధలు పడుతున్నారు. కేవలం వారికి వృత్తి చేసుకునేందుకు రూ. 1000 లు యిస్తే చాలదు. కనీసం రూ. 30 లు అన్నారు కాబట్టి తప్పని సరిగా గ్రాంటు చేయవలసిన అవసరం ఉంది. అట్లాగే వృద్ధాప్యపు పెన్షన్ అంటే బిడ్డలు లేకుండా చివరి క్షణములో వారిని చూసే యోగం లేదు కాబట్టి వారికి కూడా రూ. 50 లు ఉండేటట్లు చూస్తారని మన ప్రభుత్వాన్ని కోరుతున్నాను. బలహీనవర్గాలకు నేను 7,500 యిళ్లు కట్టిస్తున్నాను. వారెంతో ఆనందపడుతున్నారు. చిన్న చిన్న గుడిసెలు గాలికి ఎగిరిపోయేటటువంటి పథకాన్ని యింతకు ముందు ఉన్న కాంగ్రెసు ప్రభుత్వం వేసింది. అవి మొన్న వరదలు వచ్చినప్పుడు అన్నీ కొట్టుకుపోయినాయి. అట్లా లేకుండా యీ ప్రభుత్వం రూ.7,000 లు రూ.9,000 లతో యిళ్లు కట్టించే పథకాన్ని ప్రవేశ పెట్టినందుకు చాలా సంతోషంగా ఉంది. ఇక విద్య గురించి చెప్పాలంటే యీ సంవత్సరం 21 జూనియర్ కళాశాలలు, 15 డిగ్రీ కళాశాలలు స్థాపించినందుకు మన ప్రభుత్వాన్ని అభినందించవలసి ఉంది. ఎందుచేతనంటే మనకు బడ్జెట్టు లోటు ఉన్నా కాని యిటువంటి సదుపాయాలు యిస్తూ మన గ్రామాలు అభివృద్ధి చేస్తూ ఉంటే ప్రజలకు యెంతో ఆనందంగా ఉంటుంది. మనందరం ప్రభుత్వంతో సహకరించి పని చేస్తే సక్రమంగా కార్యక్రమాలు జరుగుతాయి. కనుక ఒకరిమీద ఒకరు విమర్శ చేసుకుంటూ కార్యక్రమాన్ని కుంటుపరచ వద్దు అని చక్కగా ముందుకు పోవాలని కోరుతూ యీ బడ్జెట్టును బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. లోకేశ్వరరావు (జగ్గయ్యపేట) :—మన ఆర్థికశాఖా మాత్యులు ప్రవేశ పెట్టిన యీ బడ్జెట్టును పూర్తిగా బలపరుస్తున్నాను. ఇది తెలుగుదేశం పార్టీ యిచ్చిన వాగ్దానాలలో రూ. 2 లకు కిలో బియ్యం సరఫరా, అట్లాగే బడుగువర్గాల కోసం కాని సామాన్య రైతుల కోసం, కార్మికుల కోసం యిచ్చిన వాగ్దానాలకు చాలా ముఖ్యమైనది. ఇంతకు ముందు యే ప్రభుత్వ

చేయలేని కృషి చేస్తూ రూ. 100 కోట్ల సబ్సిడీని భరిస్తూ యెంతమంది దీనిని విమర్శించినా యింతకంటే మంచిగా తయారు చేసే బడ్జెట్టు యింకొకటి ఉండదు. ప్రతిపక్షాల వారు దీనిని యేదో అంకెలగారడీ అని పైపెచ్చు రాజకీయ దురుద్దేశ్యంతో చేసినవని విమర్శలు చేయడం మంచిదికాదు. ఈనాడు కావలసిన కార్యాచరణలో యింతకంటే మంచి బడ్జెట్టు గత 35 సంవత్సరముల కాలంలో, యే ప్రభుత్వం తయారుచేసిందని అడుగుతున్నాను. బలహీన వర్గాలకు 2 లక్షల 20 వేల రూపాయలు కేటాయించాలనే వుద్దేశముతో తెలుగు దేశం ప్రభుత్వము ఎంతో వుంటదాగా, ముందుకు సాగిపోతూ వుంది. అయితే ఇదొకటే చాలదు. ఈ తయారు చేసిన బడ్జెటులో కొన్ని లోపాలున్నాయని నేను కూడా తప్పకుండా ఒప్పుకుంటూ, ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేస్తున్నాను. 7-30 p.m.

అమ్మకను పన్ను హెచ్చించాము. హెచ్చించిన వాటిలో కొన్ని అనవసరమైనవి అవసరమైనవి వున్నాయి. అయితే పన్నులు పెంచడం తప్పని నేను అనను. మెటారు వాహనాలపై పన్నులు విధించిన విషయంలో ప్రభుత్వము తిరిగి ఆలోచన చేయవలసిన అవసరముంది. గత మూడు నెలల కాలములో, విజయవాడ పట్టణములో 1400 లారీలు గోవా నుండి, పాండిచేరి నుండి, గుజరాత్ నుండి అస్సాము నుండి వచ్చి ఇక్కడ తిరుగుతున్నాయి. అక్కడ సేల్సుటాక్సు తక్కువగా వుంది. మన రాష్ట్రములో 14 పర్సెంట్ సేల్సుటాక్సు వుంటే గోవాలో 6 పర్సెంట్, గుజరాత్‌లో 2 పర్సెంట్, పంజాబులో కనీసము 1 పర్సెంటు కూడా లేని పరిస్థితులున్నాయి. ఆ రకంగా అక్కడా నుండి తీసుకొని వచ్చి ఈ రాష్ట్రములో వాహనాలను త్రిప్పుతున్నారు 14 పర్సెంటు ఉద్దేశముతో పెట్టుకొని కూర్చుంటే మనకు వచ్చే టర్నోవర్, ఆదాయం తగ్గుతుంది. దానిని ప్రభుత్వము పునఃపరిశీలన చేయాలని కోరుతున్నాను.

మధ్యాహ్న భోజన పథకము సఫలీకృతం అయ్యేవిధముగా చూడాలి. అందుకు, ఒకేసారి అంతటా చేయకుండా ఒకటో, రెండో జిల్లాలను ప్రయోగాత్మకంగా తీసుకొని అక్కడ సక్రమంగా అమలు జరిపి, దానిలోని బాగోగులను పరిశీలనచేసి, ఆ తరువాతనే బాగుంటే రాష్ట్రమంతటా వ్యాపింప చేయాలని కోరుతున్నాను. లోటు బడ్జెటు వున్నపరిస్థితులలో మనకున్న డబ్బులను సద్వినియోగము చేయాలనే ఉద్దేశముతో ఈ సూచనను చేస్తున్నాను. ఇంకనూ మనము ముందుకు పోతే, నీటి పారుదల ప్రాజెక్టులు, హైడ్రోఎలెక్ట్రిక్, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి విషయంలో ఈ ప్రభుత్వము చాలా ముందడుగు వేసిందని, సంపూర్ణంగా, ఆత్మస్థైర్యముతో మనము మన కాళ్లమీద నిలబడగల స్థితిలో వున్నాము. ఈ సందర్భములో ఒక విషయం గుర్తు చేసుకోవలెనని మనవి చేస్తున్నాను. క్రొత్త ప్రాజెక్టులను మొదలు పెట్టి సంతృప్తి పడితే చాలదు. వున్న ప్రాజెక్టుల యొక్క మరమ్మతులు చేయడం ఎంతయినా అవసరంగా కనబడుతున్నది. లేకపోతే 100 సంవత్సరాలుండే ప్రాజెక్టు, 50 సంవత్సరాలకే కూలిపోతుంది. నీటిపారుదల కాలువల మెయింటెనెన్స్ చాలా దీనావస్థలో వుంది. కొత్తవాటిని చేపట్టే ముందు, వున్నవాటిని మరమ్మత్తు చేయాలి. ఫార్థి

విభేదాలు మరచి మన కాంగ్రెసు సోదర సభ్యులు రాష్ట్రాభివృద్ధి కోసము సహకరించాలి. తెలుగు దేశం ప్రభుత్వము ముందుకు పోతే మన కేమి రాదనేది వుండకూడదని నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వము మన మీద చిన్న చూపు చూపుతున్నది. ఇందుకు తార్కాణము ఆయుధాల ఫ్యాక్టరీని మద్రాసుకు తరలించడమే స్పష్టంగా కనబడుతున్నది. మన కాంగ్రెసు నాయకులకు చీమ కుట్టినట్లు కూడా లేదు. వెంకట్రామన్‌గారి చలవతో రూ. 600 కోట్ల ఆయుధాల ఫ్యాక్టరీని మద్రాసుకు తరలించడం. ఒకరూ 250 కోట్లు పరిమితిగల ఫ్యాక్టరీని మన రాష్ట్రానికిచ్చి, 372 టాంకులు, మనకున్న వి.ఇ.లు అంతా ఒకటే అనే సాకుతో, 350 కోట్ల ఫ్యాక్టరీని మద్రాసుకు తరలిస్తున్నారు. కాబట్టి ఇక్కడ కాంగ్రెసు పెద్దలు, మద్రాసులో వున్న కాంగ్రెసు పెద్దలు ఏ విధంగానైతే వాళ్ళ రాష్ట్రానికి తెప్పించుకొనుటకు ప్రయత్నించి సహకరించారో, ఆ విధంగానే ఢిల్లీ ప్రభుత్వముతో గట్టిగా ప్రయత్నించి మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకొని పోయే విధంగా చేయాలని వారిని కోరుతున్నాను.

మంగళగిరి టైర్ల ఫ్యాక్టరీ ప్రవాసాంధ్ర భారతీయులకు కట్టిపెట్టి ఒక అడుగు ముందుకు వేశాం. నాగార్జున ఫర్టిలైజర్స్ ఎప్పటినుండో మూలబడిన పరిశ్రమలను తెరవబోతున్నాము. అందువల్ల తెలుగుదేశం ప్రభుత్వాన్ని సమర్థించడానికి ఏ పార్టీయూ వెనకాడకూడదని మనవి చేస్తున్నాను.

శాంతిభద్రతల విషయంలో ఈ ప్రభుత్వం ఏమిచేయలేదని ప్రతిపక్షసోదరులు విమర్శిస్తున్నారు. 35 సంవత్సరాల అనంతరం, 19 రోజులు సమ్మె జరిగితే ఒక అరెస్టు చేయడంగాని, దౌర్జన్యం, గూండాయిజం గాని ఎప్పుడైనా ఎక్కడయినా చూచారా? ఈవాళ ముఖ్యమంత్రిగారి హయాములో 19 రోజుల సమ్మె కాలంలో అనౌచిత్యం జరగకుండా బయటపడింది. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో గాని, శాంతి భద్రతలను కాపాడే విషయంలోగాని, ఈ ప్రభుత్వం ఎవరికి తీసిపోదని, అందరికి ఆదర్శ ప్రాయంగా వుంటుందని మనవి చేస్తున్నాను. ఏనాడో హరిజన గిరిజనుల కోసం పాటుపడడానికి గాంధీజీగారు అన్నారు. గ్రామంలో రామరాజ్యము స్థాపించినపుడే ఈ దేశము రామరాజ్యం అవుతుందని, భారత దేశం గ్రామాలలోనే బ్రతుకుతుందని, అదే ప్రజాస్వామ్యమని అన్నారు. వాళ్ళ అభివృద్ధినే ఈవాళ మనము కాంక్షిస్తున్నాము.

(స్పీకర్ ఇన్ ది చైర్)

దానికి అనుగుణంగానే ఈ ప్రభుత్వము బడ్జెటును తయారు చేసింది. బలహీన వర్గాల కోసం, హరిజన గిరిజనులకోసము, బడుగు వర్గాల కోసము 378 కోట్ల రూపాయలు బడ్జెటులో కేటాయించారు. ఈ విధంగా ఏనాడైనా, ఏ ప్రభుత్వమైనా చేసిందా? ప్రభుత్వము ఏదో చేస్తుంది, సాధిస్తుందని మనము వూరక వుందామని అనుకోవద్దు. ప్రతిపక్ష సోదర సభ్యులందరూ కలిసికట్టుగా పని చేసిననాడే ఈ రాష్ట్రము ముందుకు పోతుందని, మనవి చేస్తున్నాను.

వైద్య ఆరోగ్య విషయంలో ఎంతగానో వైద్యాన్ని అభివృద్ధి చేసుకొన్నాము. అయితే ఎక్కువ తాలూకా ఆసుపత్రులలో 6–12 పడకల ఆసుపత్రులు మాత్రమే వున్నాయి. ప్రభుత్వ స్టాండర్డు ప్రకారం కనీసము 32 పడకలుగల ఆసుపత్రి వుండాలి. అయితే ఈ కార్యక్రమానికి ఎవరు ప్రయత్నము చేయకుండానే ప్రభుత్వము తనంతటతానే ప్రతి తాలూకాలో 32 పడకలుగల ఆసుపత్రులు ఏర్పాటు చేయాలనే నిర్ణయానికి రావడం హర్షించతగ్గ విషయం. ఈ సదవకాశమిచ్చినందుకు అధ్యక్షులకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాను.

## ANNOUNCEMENT

re : Nomination of Member & Chairman of Committee on Amenities.

Mr. Speaker:— I am to announce to this House that I have nominated Sri Nallapareddy Srinivasul Reddy, Minister for Works and Legislative Affairs, to be the Member and Chairman of the Committee on Amenities, in place of Sri Y. Ramakrishnudu, Minister for Municipal Administration, who had resigned.

Now I adjourn the House to meet again at 8-30 a.m., to-morrow.

(The House then adjourned to meet again at 8-30 a.m., the next day i.e. on Saturday the 20th August, 1983).